24-07Pg1exHMNWJQEBPRCKLT.qxdo/p:24-07Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:28 AM Page 1



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

24-7-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 174 పేజీలు: 16 వెల: 6.50

నేడే మెగా పీటీయం 4.0



ఈరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్న భోజన సమయం వరకు
ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో జరిగే

మెగా పేరెంట్ టీచర్ సమావేశం 4.0కు
విద్యార్థుల తల్లితండ్రులందరికీ ఆహ్వానం

ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ
వరుసగా రెండో ఏడాదీ
తల్లికి వందనం సకాలంలో విడుదల



67,47,190 విద్యార్థుల కోసం
42,70,802 తల్లుల/ సంరక్షకుల
ఖాతాల్లో **రూ.10,120.78 కోట్ల**
తల్లికి వందనం నిధులు జమ

Mega PTM 4.0కు వచ్చి
మీ పిల్లల హోలిస్టిక్
ప్రోగ్రెస్ కార్డులను అందుకోండి





డొక్కా సీతమ్మ
మధ్యాహ్న భోజన పథకం కింద
మీ పిల్లలకు అందిస్తున్న **శ్రేష్ఠమైన**
పౌష్టికాహారాన్ని ఆస్వాదించండి



LEAP యాప్‌ను డౌన్‌లోడ్
చేసుకుని... **మీ పిల్లల పురోగతిని**
నిరంతరం పర్యవేక్షించండి



Donor పోర్టల్ ద్వారా
మీకు నచ్చిన పాఠశాలల
అభివృద్ధిలో భాగస్వాములవ్వండి



ఆటల్లో పాల్గొనండి...
బహుమతులు గెలుచుకోండి

జారీచేసిన వారు: సంచాలకులు, సమగ్ర శిక్ష సంబంధిత శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

విద్యావ్యవస్థను తీర్చిదిద్దడంలో మనందరం భాగస్వాములవుదాం-మన పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును ఇద్దాం

24-7pg2exHMNWJQE.qxd:24-7pg2exHMNWJQE.qxd 1/1/02 7:10 AM Page 1



గురువారం సిఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం పంజాబ్ నేషనల్ బ్యాంక్ మధ్య ఎంఒయు దృశ్యం

క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్

>> విద్యా సంస్థలు, స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలతో పాటు ప్రభుత్వ ఏజెన్సీలను కూడా ఒకే వేదికపైకి తెచ్చేలా క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్ పని చేయనుంది. క్వాంటం కంప్యూటింగ్ సహా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో పరిశోధనలు, నూతన ఆవిష్కరణల్ని ప్రోత్సహించేందుకు అవసరమైన నైపుణ్యాలను కూడా పెంపొందించేలా ఈ హబ్ పని చేయనుంది..

డిజిటల్ లిటరసీపై ప్రత్యేక కార్యాచరణ..

అమరావతిని క్వాంటం సహా డీప్ టెక్నాలజీలకు కేంద్రంగా మార్చాలని సంకల్పించామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఏక్యూవీలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ క్వాంటం ఏఐ ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయటం మరో కీలకమైన మైలు రాయి అవుతుందని సీఎం అన్నారు. బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించే వినియోగదారులతో పాటు ప్రజలకు డిజిటల్ లిటరసీ పెంచే దిశగా కృషి చేయాలని ముఖ్యమంత్రి పీఎన్ బీ ఉన్నతాధికారులకు సూచించారు. ఈ దిశగా ప్రభుత్వాలు బ్యాంకులు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయటంలో టెక్నాలజీ మరింత విస్తృతమవ్వాలని సీఎం సూచించారు. క్వాంటం టెక్నాలజీ ద్వారా డిజిటల్ లావాదేవీలకు భద్రతను అత్యుత్తమ స్థాయిలో అందించాలని సీఎం స్పష్టం చేశారు. డిజిటల్ బ్యాంకింగ్ ను మరింత పటిష్టంగా, సులభతరంగా సేవలు అందించేలా క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్‌ను అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్టు పంజాబ్ నేషనల్ బ్యాంక్ సిఇఒ ఎండీ అశోక్ చంద్ర ముఖ్యమంత్రికి వివరించారు.

పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

>> పెండింగ్‌లో ఉన్న నాలుగు కేసులను ఈ ఫాస్ట్‌ట్రాక్ కోర్టులకు బదిలీ చేయనున్నారు.నీట్ పేపర్ లీక్‌కు సంబంధించి ఈ కొత్త చట్టం కింద ఇప్పటికే నాలుగు ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటిలో రెండు కేసులు బాంబే హైకోర్టు పరిధిలోకి వస్తాయి. ఈ కేసుల విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలను, హైకోర్టులను కేంద్రం అధికారికంగా కోరనుంది. రోజువారీ విచారణ జరిపి, కేసులను త్వరగా పరిష్కరించాలని ఈ అభ్యర్థనలో పేర్కొననుంది. నీట్‌తో పాటు యుపిఎస్‌సి, ఎస్ఎస్‌సి, ఆర్ఆర్‌బి, ఐబిపిఎస్ వంటి ఇతర పోటీ పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పేపర్ లీకేజీలు కూడా ఈ కొత్త చట్టం పరిధిలోకి వస్తాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి.

రూ.29.30లక్షల కోట్ల పెట్టుబడులు

>> కోవడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమే ప్రధాన కారణం. దీనిని ప్రతి అధికారి చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆదేశించారు. నవంబర్ లో విశాఖపట్నంలో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్ లో మరిన్ని పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో కొత్తగా వచ్చే పరిశ్రమలకు పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధనం అవసరం, రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయాలని కోరారు. నిర్ణీత సమయంలో గ్రౌండ్ చేసిన ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహకాలు అందించేలా ఆటోమేటిక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. గత రెండేళ్లలో 1,20,897 ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహకాలు అందజేసినట్లు అధికారులు తెలిపారు. యువతకు ఎక్కువ ఉద్యోగావకాశాలు కల్పించే ఎంఎస్ఎంఇ యూనిట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగూరి నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రంపచోడవరంలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

పోలవరం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు రంపచోడవరం ఘన స్వాగతం లభించింది.ఐ పోలవరం జంక్షన్ వద్ద పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, మఠం విజయభాస్కర్ లోకేష్కు జ్ఞాపిక అందజేసి ఘనస్వాగతం పలికారు. రాత్రి 10.30 గంటలు దాటినా లోకేష్ కోసం కార్యకర్తలు వేచి చూశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మంత్రిని కలిసేందుకు వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు తమ సమస్యలను వివరిస్తూ అర్జీలు సమర్పించారు. వారి నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి, సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ పర్యటనకు సంబంధించి పార్టీ శ్రేణులు విస్తృత ఏర్పాట్లు చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా పోలవరం జంక్షన్ పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రికి స్వాగతం పలికారు.



నవీ ముంబయిలో ఘోడ్‌బందర్ పాటలీపాడ వంతెన మీద అదుపు తప్పి బోల్తా పడిన ట్రక్కును క్రేన్‌తో తరలిస్తున్న దృశ్యం

'నేతన్న సేవ'తో ఆర్థిక దన్ను

>> ఇందుకోసం బడ్జెట్ లో రూ.250 కోట్లు కేటాయించామని, ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నామన్నారు. రాష్ట్రం చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రజాబంధు ప్రగడ కోటయ్య జయంతిని ఈ నెల 26న రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నామన్నారు. రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించేలా కూటమి ప్రభుత్వం మరో శుభవార్త చెప్పిందన్నారు. నేతన్న సేవలో పథకానికి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఈ మేరకు కేబినెట్‌లో ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. చేనేతలకు ఆర్థిక దన్ను కలిగించేలా నేతన్న సేవలో పథకానికి శ్రీకారం చుట్టిన సిఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు.

నేతన్న కుటుంబానికి భారీ ఆర్థిక లబ్ధి

50యేళ్లు నిండిన 85,678 మంది చేనేతలకు రూ.4 వేల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. 51,952 మంది నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామన్నారు. మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు, మర మగ్గం నేతన్నలకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, యేడాదికి రూ.8,640లు, మర మగ్గం నేతన్నలకు నెలకు రూ.1800 చొప్పున యేడాదికి రూ. 21,600లు లబ్ధి కలుగుతోందన్నారు. మగ్గం నేతన్నలకు నేతన్న సేవలో రూ.25 వేలు, పెన్షన్ రూ.4 వేల చొప్పున రూ.48 వేలు, ఉచిత్ విద్యుత్‌తో రూ.8,640లు మొత్తం ఏడాదికి రూ. 81,640లు ప్రత్యక్ష ఆర్థిక లబ్ధి కలుగుతుందన్నారు. మర మగ్గం నేతన్నలకు నేతన్న సేవలో పథకం కింద రూ.25 వేలు, పెన్షన్ రూపంలో రూ.48 వేలు, ఉచిత విద్యుత్ కింద రూ.21,600లు కలిపి మొత్తం రూ.94,000 లబ్ధి కలుగుతోందన్నారు.కూటమి ప్రభుత్వం రాగానే నూతన టెక్స్‌టైల్స్ పాలసీ తీసుకొచ్చామని మంత్రి సవిత గుర్తుచేశారు.రాష్ట్రవ్యాప్తంగా టెక్స్‌టైల్స్ పార్కులు, క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేతన్నలకు గౌరవప్రద జీవనమే సిఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. యేటా త్రిఫ్ట్ ఫండ్ కింద రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నామని, నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామని తెలిపారు. చేనేతలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యమని, ఆప్కో చరిత్రలో మొట్టమొదటిసారిగా టిటిడితో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. చంద్రబాబు పాలన నేతన్నలకు ఎప్పుడూ స్వర్ణయుగమేనని మంత్రి సవిత కొనియాడారు.

3,168 ఉద్యోగాల భర్తీ!

>> చారు. సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ అయ్యింది. భుజానికి శస్త్ర చికిత్స కారణంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరు కాలేదు. దాదాపు 25కు పైగా అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బాపట్ల జిల్లా వేదుళ్లపల్లిలో వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గోదావరి పుష్కరాల కోసం భద్రతా ఏర్పాట్లకు రూ.50 కోట్లు మంజూరు చేసింది.పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా ఏపీ టూరిజం అథారిటీకి కీలక భూ బదిలీలు జరిగాయి. చిత్తూరు, కాకినాడ నగరాల్లో వరల్డ్ క్లాస్ రిసార్ట్స్, స్టార్ హోటళ్లు, సరికొత్త టూరిజం ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాలను బదిలీ చేస్తూ మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విజయనగరంలో యశశ్రీ విరోహ్ ఇంపెక్స్ సంస్థ ఆధ్వర్యంలో "రర్దీస్ రీజెనరేటివ్ హబ్" పరిశ్రమ ఏర్పాటుకు మార్గం సుగమం చేశారు. పుట్టపర్తిలో ఎస్ఎస్ఎస్ ఏరోస్పేస్ ప్రాజెక్టు స్థాపన కోసం శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ భూములపై ఉన్న 76.13 ఎకరాల నిషేధాన్ని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నారు.మంత్రివర్గ సమావేశంలో ల్యాండ్ పూలింగ్ రైతులకు న్యాయం చేయడంతో పాటు పలు మౌలిక వసతుల ఒప్పందాలకు సవరణలు చేశారు. అనకాపల్లి ల్యాండ్ పూలింగ్‌లో భాగంగా చెర్లపాలి ఖండం రైతులకు 1,800 చదరపు గజాలు లేఅవుట్ డెవలప్ చేసిన ప్లాట్లను పరిహారంగా ఇవ్వనున్నారు. విజయవాడ జెట్ సిటీ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లో స్థలాల కేటాయింపులకు ఆమోదం తెలిపారు. ఇండస్ట్రియల్ పార్కుల వేగవంతం కోసం ఏపీఐఐసీ - ఎన్ఐసీడీఐటీ మధ్య జరిగిన ఒప్పందాన్ని సవరించారు. అగ్నిమాపక శాఖ ఆధునీకరణకు ఆమోదం లభించింది. పరిశ్రమలు, విద్య, మౌలిక సదుపాయాలకు ఊతమిస్తూ వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, ఏపీ మార్క్‌ఫెడ్‌కు రూ.300 కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చింది. విష్ణు ఉమెన్స్ యూనివర్సిటీ, చలపతి యూనివర్సిటీలను ప్రైవేట్ యూనివర్సిటీల జాబితాలో చేర్చే ఆర్డినెన్స్ మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నీటిపారుదల రంగంలో నేరడి బ్యారేజ్ నిర్మాణానికి రూ.641 కోట్ల పరిపాలనా అనుమతి, హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్ -2 పనుల వ్యయాన్ని రూ.312 కోట్లకు పెంచే ప్రతిపాదనలకు ఆమోద ముద్ర పడింది.విశాఖలో ఏఐజీసంస్థ ఆధ్వర్యంలో నర్సింగ్, అలైడ్ హెల్త్ సైన్సెస్ కాలేజీలు, హాస్టళ్ల నిర్మాణానికి మంత్రివర్గ కమిటీ భూ కేటాయింపులు జరిపారు. నంద్యాల జిల్లాలో ఏఎం గ్రీన్ సంస్థ ఆధ్వర్యంలో 700 మెగావాట్ల సోలార్, 300 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టుల స్థాపనకు రెండు విడతల్లో భూములు కేటాయించారు. గండికోట పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు పరిధిలో అదానీ సంస్థ నిర్మిస్తున్న 18 వందల మెగావాట్ల భారీ విద్యుత్ ప్రాజెక్ట్ పనుల కోసం ఎన్ఆర్ఇడీసీఏపికు భూములు కేటాయించారు. కుప్పంలో శ్రేష్ఠ రెన్యూవబుల్స్ ఆధ్వర్యంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు, నంద్యాలలో ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్ మినీ హైడల్ ప్రాజెక్టుకు 33 ఏళ్ల లీజుపై భూములిస్తూ క్లియరెన్స్ ఇచ్చారు.శ్రీకాకుళంలోని బ్రహ్మకుమారీస్ సంస్థకు మున్సిపల్ స్థల లీజును కొనసాగించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పుష్కరాల నిర్వహణ, భద్రత, బందోబస్తు ఏర్పాట్ల కోసం రూ.50 కోట్ల నిధుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, ఏపీ మార్క్‌ఫెడ్‌కు సెంట్రల్ బ్యాంక్ నుంచి రూ.300 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇవ్వడం వంటి అంశాలకు మంత్రివర్గం నుంచి ఆమోదం లభించింది. విష్ణు ఉమెన్స్ యూనివర్సిటీ, చలపతి యూనివర్సిటీలను ప్రైవేట్ యూనివర్సిటీల జాబితాలో చేర్చే ఆర్డినెన్స్‌పై కూడా మంత్రివర్గం చర్చించింది. అలాగే నేరడి బ్యారేజ్ నిర్మాణానికి రూ.641.10 కోట్ల పరిపాలనా అనుమతుల మంజూరుపై చర్చ జరిగింది. హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్2 పనుల అంచనా వ్యయాన్ని రూ.241.20 కోట్ల నుంచి రూ.312 కోట్లకు పెంచేందుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది ఇక మంత్రి వర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ మదనపల్లిలో ఆగస్టు చివరి వారంలో ఉద్యానవనాన్ని ప్రారంభిస్తారని సీఎం చెప్పారు. గోదావరి పుష్కరాల ప్రారంభం రోజే పోలవరం ప్రారంభం గురించి ఆలోచిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. రెండో త్రైమాసికంలో అడుగుపెట్టినందున శాఖల వారీగా సమీక్షలు చేసుకోవాలని ఆదేశించారు. ఉత్తరాంధ్రలో వెనుకబాటుతనం ఉండకూడదని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై దృష్టి పెట్టాలని అన్నారు.

ల్యాండ్ లిటిగేషన్ ఫ్రీ రాష్ట్రంగా ఏపి

ఇచ్చి ట్యాంపర్‌ప్రూఫ్, సెక్యూరిటీతో లావాదేవీలు జరిగేలా బ్లాక్ చెయిన్ వ్యవస్థను తీర్చిదిద్దినట్టు వెల్లడించారు. ఇక భూ సమస్యలు ఉత్పన్నం కావడానికి డబుల్ రిజిస్ట్రేషన్లు ప్రధాన కారణంగా ఉన్నాయని, ఇకపై డబుల్ రిజిస్ట్రేషన్ సమస్యలను నివారించేలా బ్లాక్ చెయిన్ విధానం పని చేస్తోందని అధికారులు వివరించారు. భూ రికార్డులకు సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్‌గా ఉండేలా మీ భూమి బ్లాక్ చెయిన్ ప్రాజెక్టును అందుబాటులోకి తెచ్చామని, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ల శాఖలను ఒకే వేదిక మీదకు తెచ్చేలా ప్రాజెక్ట్ డిజైన్ చేశామని తెలిపారు. ఎన్ఐసి ఆంధ్రప్రదేశ్, ఎన్ఐసి బెంగళూరులోని సెంటరాఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సంస్థలు సంయుక్తంగా హైపర్ లెడ్జర్ ఫ్యాబ్రిక్ టెక్నాలజీతో 'మీ భూమి-బ్లాక్ చెయిన్'వ్యవస్థను అభివృద్ధి చేసినట్టు అధికారులు సిఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాజెక్టును కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కృష్ణా, తూర్పు గోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లోని ఒక్కో మండలంలో అమలు చేస్తున్నట్టు తెలిపారు. దీంట్లో భాగంగా ఆస్పరి, పెనుమూరు, రేపల్లె, గన్నవరం, కడియం, గుమ్మలక్ష్మీ పురం, కొత్తవలస మండలాల పరిధిలోని 89 రీసర్వే గ్రామాల్లోని 1,37,763 ల్యాండ్ పార్సెల్ మ్యాప్‌లు కవర్ చేసేలా 'మీ భూమి-బ్లాక్ చెయిన్' పైలట్ ప్రాజెక్ట్ అమలు చేయనున్నట్టు వివరించారు. 'మీ భూమి-బ్లాక్ చెయిన్' అమలు జరిగే తీరును వివరించే వీడియోను అధికారులు ప్రజెంట్ చేశారు. ఇదే విధానంలో క్యూ ఆర్ కోడ్, ఆధార్‌ను అనుసంధానించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు.

అధ్యయనం చేయాలి... లోపాలు సరిదిద్దాలి

'మీ భూమి-బ్లాక్ చెయిన్' పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ "భూ రికార్డులు సరిగా లేకపోవడం వల్ల విలువైన భూముల విషయంలో మోసాలు జరుగుతున్నాయి. తెలంగాణతో పోల్చుకుంటే ఏపిలో ల్యాండ్ లిటిగేషన్లు తక్కువే. కానీ గత ప్రభుత్వ విధానం వల్ల ఏపిలోనూ భూ తగాదాలు, వివాదాలు పెరిగాయి. 22ఏ పేరుతో కక్ష సాధింపులకు పాల్పడ్డారు. ప్రక్షాళన, విముక్తి, భద్రత వంటి అంశాలపై దృష్టి సారించి భూ సమస్యలను పరిష్కరిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా సర్వేలు చేపడుతున్నాం.. రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం... పట్టాదార్ పాస్ పుస్తకాలు రాజముద్ర వేసి ఇస్తున్నాం. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కంగుంది, గుటుపల్లి వంటి గ్రామాల్లో దశాబ్దాలుగా వివాదంలో ఉన్న భూములకు విముక్తి కల్పించాం. ఇప్పుడు ప్రారంభించిన 'మీ భూమి-బ్లాక్ చెయిన్' ప్రాజెక్టు ద్వారా భూములకు శాశ్వత భద్రత దక్కుతుంది. భూ రికార్డులకు సంబంధించి ట్యాంపర్ ప్రూఫ్ వ్యవస్థను తెస్తున్నాం.. పటిష్టమైన భద్రత కల్పిస్తున్నాం. బ్లాక్ చెయిన్ ద్వారా రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలు ఒకే వేదిక మీదకు వస్తాయి... ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రయ విక్రయాలు చేసుకోవచ్చు. రెండు నెలల పాటు ఈ పైలెట్ ప్రాజెక్టు అమలును పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. ఈ వ్యవస్థ అమల్లో ఏమైనా లోటుపాట్లు ఉంటే వాటిని నమోదు చేసుకోవడానికి ఓ కంప్లైంట్ సెల్ పెట్టాలి... దానికి అనుగుణంగా బ్లాక్ చెయిన్ ప్రాజెక్టులో మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఇప్పటి నుంచి సర్వే పూర్తి అయిన గ్రామాలు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ వ్యవస్థలోకి వెళ్తాయి. నవంబర్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 'మీ భూమి-బ్లాక్ చెయిన్' టెక్నాలజీ వ్యవస్థ అందుబాటులోకి వచ్చేలా చూడాలి. భూ సమస్యలకు ఫుల్ స్టాప్ పెట్టేలా రెవెన్యూ వ్యవస్థను తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సమస్యలకు పరిష్కారం చూపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. భూ సమస్యలకు పరిష్కారం చూపితే ఫిర్యాదుల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, సిఎస్ సాయిప్రసాద్, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, ఏడు జిల్లాల కలెక్టర్లు, ఎపి ఎన్ఐసి, బెంగళూరుఎన్ఐసి ప్రతినిధులు హాజరయ్యారు.

అంపోలు జైలుకు అప్పలరాజు

>>పోలీసులు ఉన్నా వాహనాల రాకపోకలు సంభింపచేసినా కాలిబాటన, పొలాల్లోంచి జనం పలాసకాశీబుగ్గ పట్టణానికి చేరుకుని డాక్టర్ కు తమ సంఘీభావంను తెలియజేశారు.. అప్పలరాజు అరెస్టు హైడ్రామా 24 గంటల పాటు నడిచింది.

ఆరోపణలతో అక్రమ కేసులు

మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు చేసిన యాక్సిడెంట్ లో గొర్రెల కాపరి దానయ్య మృతి చెందగా.. సాక్షాలను తారుమారు చేసేందుకు ప్రయత్నం చేశారనే అభియోగంతో మాజీ మంత్రి సీదిరిని బుధవారం రాత్రి కాశీబుగ్గ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రోడ్డు ప్రమాదంలో అప్పలరాజు కుమారుడు అరవ వర్మ సిద్దార్థ త్యాడీలను పదిరోజుల క్రితం అరెస్టు చేసి జైలుకు పంపిన పోలీసులు ఇదే కేసులో ఏ3గా పేర్కొంటూ డాక్టర్ అప్పలరాజును బుధవారం సాయంత్రం అరెస్టు చేశారు. అరవవర్మ సిద్ధార్థ త్యాడీలను అరెస్టు చేసిన రోజు నుంచి అప్పలరాజు ఇంటి వద్ద పోలీస్ స్టే పెద్దసంఖ్యలోనే ఉంది. బుధవారం సాయంత్రం నాటికి ఎసిపి, ముగ్గురు డిఎస్పిలు, పలువురు సిఐలు, ఎస్సైలు, వందలాది మంద పోలీస్ కానిస్టేబుళ్లు కాశీబుగ్గలోని అప్పలరాజు ఇంటివద్దకు చేరుకున్నారు. పోలీస్ బలగాలు బుధవారం సాయంత్రం నుంచి పెద్ద ఎత్తున సీదిరి ఇంటివైపు కదిలిరావడంతో పరిసర ప్రాంతాల్లో ప్రజలు కార్యకర్తలు కూడా అక్కడకు చేరుకొనే ప్రయత్నం చేశారు. అయితే అరెస్టుకు ముంచే పోలీస్ యంత్రాంగం పలాస, కాశీబుగ్గ పట్టణంలో పెద్ద ఎత్తున వలయాలు ఏర్పాటు చేయడంతో పాటు స్టేషన్ వైపు ఎవరూ రాకుండా జారగేడ్లు ఏర్పాటు చేశారు. అప్పలరాజును అరెస్టు చేసిన సమయంలో పోలీసులకు, వైకాపా నేతలు, కార్యకర్తలు, అభిమానులకు వాగ్వివాదం చోటు చేసుకుంది. మాజీ మంత్రి అప్పలరాజును బలవంతంగా పోలీసులు తీసుకొని వెళ్లడానికి చేసిన ప్రయత్నం ను కార్యకర్తలు, అభిమానులు తీవ్రంగా అడ్డుకున్నారు.. ఆయన సోదరుడు సీదిరి త్రినాథ్‌ను పోలీసులు నెట్టేయడం కూడా కార్యకర్తల ఆగ్రహం మరింత పెరగడానికి కారణమయ్యింది.

అప్పలరాజును రాత్రంతా పోలీస్ స్టేషన్లోనే ఉంచారు

ఇదే ఘటనలో అప్పలరాజును తీసుకెళ్తున్నప్పుడు అడ్డుకొనేందుకు ప్రయత్నించిన టెక్కలి వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్‌ను కూడా పోలీస్ స్టేషన్‌కు తీసుకొనివెళ్లారు. గురువారం ఉదయం పలాస నియోజకవర్గంలోని వజ్రపు కొత్తూరు, మందస, పలాస మండలాలతో పాటు పలాస, కాశీబుగ్గ పట్టణానికి చెందిన జనం కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు. జిల్లా నలు మూలల నుంచి మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన వారు, సీదరి అప్పలరాజు అభిమానులు వైసిపి శ్రేణులు, పలాస కాశిబుగ్గ వాహనాలతో రాకపోకలను పోలీసులు అడ్డుకోగలిగినప్పటికీ కాలిబాటన జనం మాత్రం వేల సంఖ్యలో గుమిగూడిపోయారు. మఫ్టీలోనూ, యూనిఫామ్ తోను వందలాది మంది పోలీసులు అరెస్టు చేయడావికి అక్కడకు వచ్చిన జనాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించడాన్ని జనం చర్చించుకుంటున్నారు. పలాస, ఇచ్ఛాపురం, టెక్కలి నియోజకవర్గాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో జనం హాజరై అప్పలరాజు అరెస్టును ఖండించారు. బుధవారం రాత్రి నుంచి గురువారం సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్‌లోనే మాజీ మంత్రి అప్పలరాజును ఉంచడాన్ని ముక్త ఖంఠంతో ఖండిస్తున్నారు. సాయంత్రం ఐదు గంటల తరువాత అప్పలరాజును కోర్టులో ప్రవేశపెట్టడంతో జడ్జి బెయిల్ తిరస్కరించి 14 రోజుల రిమాండ్ ను చెప్పడం శ్రీకాకుళం దగ్గర అంపోలు సబ్ జైలుకు తరలించారు.

వారం - వర్జ్యం

24-07-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పుష్యమి కార్తె
దశమి ఉ.9.13, అనూరాధ తె.4.36
వర్జ్యం : ఉ.6.12-ఉ.8.00
దు.ఉ.8.20-ఉ.9.12, 2)మ.12.39-మ.1.31
శుభసమయం : ఉ.5.00-6.00
రాహుకాలం - ఉ.10.30-12.00

వార్తాఫలం

మేషం: పారిశ్రామిక రంగాలలో వారికి పదవులు, హోదాలు లభిస్తాయి. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

వృషభం: కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. రెండు, మూడు విధాలుగా ధన లాభం పొందుతారు. కోర్టు కేసుల నుండి బయటపడతారు.

మిథునం: క్రీడారంగం యందు ఆసక్తి కలిగివుంటారు. మొండిబాకీలు రాబట్టు కోవడానికి కొత్తగా మార్గాలు అవలంభిస్తారు.

కర్కాటకం: పురోభివృద్ధిలో స్వల్ప మందగమనం ఏర్పడిందని గుర్తించి కొత్త వ్యూహాలను అనుసరిస్తారు. ఆ దిశగా కొంత పురోభివృద్ధి సాధిస్తారు.

సింహం: నూతనవ్యక్తులు పరిచయమై మాట సహాయసహకారాలు అందిస్తారు. అప్రయత్నంగా కలిసివస్తాయి. ఉద్యోగాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

కన్య : క్రయవిక్రయాలు, దూరప్రాంత ప్రయాణాలు, పెట్టుబడులు కొంతకాలం వాయిదావేయటం అన్నివిధాలా మంచిది.

తుల: స్థిరాస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. రాజకీయ రంగాలలోని వారు విదేశీ పర్యటనలు పొందుతారు.

వృశ్చికం: సేవకా సిబ్బంది వలన, సహోద్యోగుల వలన నష్టములు వాటిల్లవచ్చు, తగు జాగ్రత్తలు పాటించండి.

ధనుస్సు: సంతానం గురించి అధికంగా ఆలోచిస్తారు. వారి పురోభివృద్ధికి కావలసిన వనరులను సమకూరుస్తారు.

మకరం: దూరప్రాంతాలలోని ఆత్మీయుల నుండి ఆనందాయకమైన సమాచారం అందుకుంటారు. వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభం: వ్యవహారాల తాలూకు చికాకులను ఇంట్లో ప్రదర్శిస్తారు. ఇది లాభించే అంశం కాదు. కనుక తగుజాగ్రత్తగా ఉండండి.

మీనం: ప్రతి చిన్నవిషయానికి శ్రమించి చివరకు పూర్తిచేస్తారు. క్రయవిక్రయాలలో మెలుకువ అవసరం.ఆరోగ్యం జాగ్రత్త.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

మాఫియా మూలాలను తుడిచేయండి

>> నాడు రాష్ట్రాల్లో అక్రమంగా నిల్వ చేసిన ఎర్రచందనాన్ని గుర్తించి, ఆయా రాష్ట్రాల పోలీసు, అటవీ శాఖల సమన్వయంతో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి 35.6 మెట్రిక్ టన్నుల ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గతప్రభుత్వ హయాంలో ఇటువంటి అంతర్రాష్ట్ర ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించ లేదని పేర్కొన్నారు. అలాగే, ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల్లో గతంలో కన్విక్షన్ రేటు 3 శాతం కంటే తక్కువగా ఉండేదని, 95 శాతం కేసుల్లో నిందితులకు కోర్టులు శిక్షలువిధించే స్థాయికి కన్విక్షన్ రేటు పెరిగిందని వివరించారు. గతంలో స్మగ్లర్లపై పిడి చట్టం అమలు చేయని పరిస్థితి ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 12 మంది స్మగ్లర్లపై పిడి చట్టం కింద చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

సమన్వయం తక్షణ అవసరం

ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే ప్రత్యేకించిన అటవీ సంపద... ఎర్రచందనం. కాపాడుకోవడం మనందరి బాధ్యత. ఎర్ర చందనం స్మగ్లింగ్‌పై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. ప్రభుత్వం అవలంబిస్తున్న జీరో టాలరెన్స్ విధానాన్ని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టంగా అమలు చేయాలి. దేశంలో ఎక్కడ ఎర్రచందనం అక్రమ నిల్వలు ఉన్నా ఆయా రాష్ట్రాల అధికారులతో సమన్వయం చేసుకుని వాటిని స్వాధీనం చేసుకోవాలి. ఇతర రాష్ట్రాల పోలీసు, అటవీ శాఖ అధికారులతో సమన్వయం తక్షణ అవసరం. స్మగ్లింగ్ మూలాల వెనుక ఉన్న కింగ్ పిన్స్, ఫైనాన్సియర్స్‌పైనా దృష్టి సారించాలి. బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రానికి చెందిన విలువైన ఎర్రచందనం సంపదను రక్షించేందుకు అత్యాధునిక సాంకేతికత, డ్రోన్ల పరిజ్ఞానాన్ని వినియోగించుకొంటూ నిఘాను మరింత విస్తృతంగా వినియోగించాలి. అంతర్రాష్ట్ర సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు అన్ని శాఖలు సమష్టిగా పనిచేయాలి" అని పేర్కొన్నారు.

సవాల్‌గా తీసుకోండి!

>> చొరవ తీసుకోవాలని సిఎం చంద్రబాబు సూచించారు. క్షేత్రస్థాయికి వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేవరకు ఇన్చార్జ్ మంత్రులదే బాధ్యత అని స్పష్టం చేశారు. భోగాపురం ప్రధాని పర్యటన వివరాలు మంత్రులకు సిఎం వివరించారు. ఉత్తరాంధ్ర 6 జిల్లాల్లో ఫించన్లు ఒకరోజు ముందే ఇచ్చేసి ఆగస్టు 1న పూర్తి స్థాయిలో ప్రధానమంత్రి కార్యక్రమంలో నిమగ్నం కావాలని చంద్రబాబు ఆదేశించారు. అలాగే ప్లానింగ్ బోర్డు సమావేశాలను తరచూ నిర్వహిస్తూ, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్షలు చేయాలని సూచించారు. 'మీ శాఖల్లో ఉన్న సమస్యలను మీరే పరిష్కరించే విధంగా చొరవ చూపాలి. రెండేళ్ల ప్రభుత్వ విజయాలపై మంత్రులు మీడియా సమావేశాలు నిర్వహించినప్పటికీ, వాటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లలేకపోయార్లు అని చెప్పుకొచ్చారు. పలాసలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడికి సంబంధించిన ఘటన, తిరుపతిలో ఆంజనేయస్వామి విగ్రహం చోరీ కేసుల్లో సిసిటివి కెమెరాల ఆధారంగా నిందితులు దొరికిపోయారని ముఖ్యమంత్రి చెప్పారు. డిఎస్సీ పరీక్షల అంశంలో ప్రతిపక్షం చేసిన ఆరోపణలను ప్రజలు నమ్మలేదని, కోర్టులోనూ వారికి అనుకూల ఫలితం రాలేదని వ్యాఖ్యానించారు. ఈ అంశాన్ని ఢిల్లీలో జరిగిన నీట్ ఉద్యమంతో ముడిపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇలాంటి అంశాల్లో మంత్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

గోదావరి పుష్కరాలు, పోలవరం ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని ఒకే రోజు నిర్వహించే అంశంపై కేబినెట్‌లో చర్చ జరిగింది. పోలవరం ప్రాజెక్టు వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని సిఎం పేర్కొన్నారు. పోలవరం ప్రారంభోత్సవం, గోదావరి పుష్కరాల ప్రారంభ కార్యక్రమాలను విడివిడిగా నిర్వహిస్తే బాగుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు సమావేశంలో చెప్పినట్లు సమాచారం.

మెగా డిఎస్సీకి, ఢిల్లీ ఆందోళనలకు ముడిపెట్టాలని వైఎస్సార్సీపీ యత్నిస్తోందని మంత్రులు సిఎం దృష్టికి తీసుకెళ్లారు. గొడ్డలి పార్టీ కుట్రల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లేని వివాదాలు సృష్టించటమే ఆ పార్టీ నైజం అని చంద్రబాబు మండిపడ్డారు. ప్రో యాక్టివ్‌గా మంత్రులు ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం పొగాకు రైతుల కోసం తీసుకున్న చర్యలను ప్రజలకు ముందుగానే వివరించాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలకు ముందే తెలియజేస్తే ప్రతిపక్షానికి అవకాశం ఉండదని పేర్కొన్నారు. ఆగస్టు చివరి వారంలో ఉద్యాన హబ్‌ను మదనపల్లిలో ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆగస్టు మొదటి వారంలో ఉత్తరాంధ్రలో భోగాపురం ప్రారంభోత్సవం ఉంటే, చివర్లో రాయలసీమలో ఉద్యాన హబ్ ప్రారంభం ఉంటుందన్నారు.


ఇళ్ల పట్టాలు పంపిణీకి లోకేశ్ ప్రత్యేక చొరవ

జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రి, కలెక్టర్ కలిసి పనిచేస్తే మెజారిటీ సమస్యలు పరిష్కారం అయినట్టేనని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు తెలిపారు. యేళ్ల తరబడి పెండింగ్ సమస్యల పరిష్కారం అయినవి ఎమ్మెల్యేలు, మంత్రులు ఓనర్షిప్ తీసుకోవాలని సూచించారు. మంగళగిరిలో ఇళ్ల పట్టాలు పంపిణీకి లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు.

రాజాపై ఎస్సీ, ఎస్టీ కేసు

>> 2024వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల ముందు బద్వేల్ టికెట్ కోసం వైకాపా నాయకుల కాళ్ల చుట్టూ తిరిగారని ఇలాంటి అవినీతిపరులకు, లంచగొండిలకు టిక్కెట్ ఇవ్వమని ఎడమ కాలనీలతో బయటకు తన్నేసామంటూ అత్యంత అవమానికారంగా ఆయన మాట్లాడారు.భూ వివాదాల కోసం, మాట్కా దందాల కోసం కర్నూలు మూడో పట్నం పోలీస్ స్టేషన్లో శేషయ్య పోస్టింగ్ ఇచ్చారని వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లపాటు ఒంటిమీద చొక్కా ఉంటే ఒట్టు అని హెచ్చరించారు.ఇంటి గేటు దగ్గర నిలబడి ఎండలో వానలో విధులు నిర్వహించే పోస్టును ఇప్పిస్తామని చెప్పారు. జక్కంపూడి రాజా చేసినవి సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారాయి. విషయం ఎస్సీ కమిషన్ దృష్టికి వెళ్లడంతో జక్కంపూడి రాజాపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ కె జవహర్ ఆదేశాలు జారీ చేశారు. ఆయా ఆదేశాలు ప్రకారం బి.ఎన్.ఎస్ 351(2)ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద ఈ ఏడాది మే నెల 28వ తేదీన కేసు నమోదు చేశారు.దీనిపై నోటీసులు జారీ చేశారు.

24-7Pg3exHMNWJQE.qxd:24-7Pg3exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-7-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 174 పేజీలు: 16 వెల: 6.50

దేశంలో ముగిసిన ప్రజాస్వామ్యం: ప్రియాంక గాంధీ 5లో

ప్రధాని మోడీతో పవార్, సుప్రియ భేటీ

పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

ప్రధాని మోడీ హామీ... గంటల్లోనే కార్యాచరణ

ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాట్లు కేంద్రం చర్యలు

కొత్త యాంటీచీటింగ్ చట్టం కింద కేసుల విచారణ

దోషులుగా తేలితే ఐదేళ్లు జైలు, రూ.10 లక్షల జరిమానా

తొలి దశలో 4 రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 23: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేపర్ లీకేజీ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా, వేగంగా న్యాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించిన గంటల వ్యవధిలోనే ఈ ప్రక్రియను మొదలుపెట్టింది. నీట్ పేపర్ లీకేజీ కేసులో నిందితులను కొత్తగా తీసుకొచ్చిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్ 2024 కింద విచారించనున్నారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చట్టం కింద దోషులుగా తేలిన వారికి గరిష్ఠంగా 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. ఈ కేసుల విచారణ కోసం తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. బాంబే, కోల్‌కతా, ఢిల్లీ, మధ్యప్రదేశ్ హైకోర్టుల పరిధిలో ఈ ప్రత్యేక కోర్టులు పనిచేయనున్నాయి. ఇప్పటికే >>2

ఉపేక్షించబోం!



"మన యువత సంక్షేమం, భవిష్యత్తు కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. పరీక్షా పత్రాల లీకేజీకి పాల్పడిన వారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా చూసేందుకు 'ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ను ఏర్పాటు చేయాలని తాము నిర్ణయించాము. ఈ దిశగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించాము. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షి ంచేందుకు తాము చేపడుతున్న వరుస చర్యలలో ఇది మరొకటి. మన యువత భవిష్యత్తుకు హాని కలిగించడానికి ప్రయత్నించే వారిని ఏమాత్రం ఉపేక్షి ంచబోమ్ము

- నరేంద్రమోడీ, ప్రధానమంత్రి

దెబ్బతీసింది మీరే!



"మన యువత భవిష్యత్తును అత్యంత తీవ్రంగా దెబ్బతీసింది మీరే.మన విద్యా వ్యవస్థను పూర్తిగా తమ గుప్పిట్లోకి తీసుకుని నాశనం చేసేలా మీరు అనుమతించారు, ప్రోత్సహించారు. అంతేకాక, అందుకు బాధ్యులైన ప్రతి ఒక్కరినీ మీరు కాపాడారు. విద్యార్థుల డిమాండ్లు స్పష్టంగా ఉన్నాయి. ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలి. విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి. తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సి

- రాహుల్‌గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత

భవిత కోసమే పోరు!



"అన్నిటికంటే ముందుగా మీరు యువత డిమాండ్లను నెరవేర్చాలి.ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి, అవినీతి వ్యవస్థను సంస్కరించాలి, విద్యార్థులందరి నుండి క్షమాపణ కోరాలి. ప్రధానమంత్రి గారూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడుతున్నది మీ సొంత దేశానికి చెందిన యువత్నే

- కాక్రోచ్ జనతా పార్టీ



చర్చలకు సిద్ధం

- కేంద్ర మంత్రులు జెపి నడ్డా, జితేంద్ర సింగ్ వెల్లడి
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేస్తేనే చర్చలు: సిజెపి
- ఆ చర్చలు తటస్థ వేదికపైనే జరగాలని స్పష్టీకరణ

పార్లమెంట్‌లోనూ రెఢీ!

- కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, రిజిజు ప్రకటన
- నాల్గవ రోజూ ఉభయ సభల్లో 'నీట్' రభస
- పార్లమెంట్ వెలుపలా అధికార, విపక్షాల ఆందోళన





తగ్గేదేలే!: సిజెపి

- విద్యార్థులకు మద్దతు ప్రకటించిన సినీ ప్రముఖులు
- విద్యార్థులు ఒంటరివారు కాదు మేం వాళ్లతో ఉన్నాం
- ఢిల్లీలో కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళన
- జంతర్‌మంతర్ నిరసనల్లో విద్రోహ శక్తులు
- పలు ప్రాంతాల్లో ఆంక్షలు విధించిన ఢిల్లీ పోలీసులు
- ఢిల్లీ పోలీసుల సంచలన పోస్టులు
- పోలీసులకు ప్రత్యేక అధికారాలు కల్పించిన కేంద్ర హోంశాఖ
- సిజెపి ఆందోళనకు విదేశీ నిధులు...
- కాంగ్రెస్ తీరుపై వాంగ్‌చుక్ భార్య గీతాంజలి మండిపాటు
- బిజెపి కార్యకర్తలు రాళ్లు విసిరారు
- రాజకీయాల కోసం విద్యార్థులను వాడుకోవద్దని హితవు
- సిజెపి చీఫ్ అభిజిత్ దీప్కే ఆరోపణలు
- నేడు దేశవ్యాప్త ఆందోళనలకు సిజెపి పిలుపు
- జంతర్‌మంతర్ దగ్గర ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిపివేత
- భారీగా పోలీసులు మోహరింపు... ఆంక్షలు

ఎల్ నినో సంక్షోభాన్ని సవాల్‌గా తీసుకోండి!

లోటు వర్షపాతం నమోదవుతోంది

తాగునీటికి తొలి ప్రాధాన్యతివ్వండి


పశుగ్రాసానికి తదుపరి ప్రాధాన్యం

ప్రత్యామ్నాయ పంటలేయండి

రైతులకు అవగాహన కల్పించాలి

కేబినెట్ భేటీలో విస్తృత చర్చ

మంత్రులకు సిఎం దిశానిర్దేశం



విజయవాడ, జులై 23 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదవుతుందనే సమాచారం నేపథ్యంలో వ్యవసాయ రంగం జలవనరులు, పౌరసరఫరాలు, పరిశ్రమలు, పంచాయతీరాజ్, ఆర్థిక శాఖలు సమన్వయంతో సంక్షోభాన్ని సవాలుగా తీసుకోవాలని మంత్రులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర మంత్రివర్గం భేటీలో అజెండా అంశాలు ముగిశాక లోటు వర్షపాతం, ఎల్‌నినో ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించారు. తాగు నీటికి తొలిప్రాధాన్యం, పశుగ్రాసానికి తదుపరి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు మంత్రులు వివరించాలన్నారు. ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. కృష్ణా, గుంటూరు డెల్టాలో వరి సాగు వేయకుండా రైతుల్ని చైతన్య పరచాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులు పై రైతులకు అర్థమయేలా వివరించేందుకు అవగాహన కార్యక్రమాలుచేపట్టాలని వెల్ల డించారు. ఏసమస్య ఎక్కడతలెత్తినా ఇన్‌చార్జ్ మంత్రులు >>2

'నేతన్న సేవ్లతో ఆర్థిక దన్ను

- చేనేతలకు యేటా రూ.25 వేల ఆర్థిక సాయం
- 51,952 మంది నేతన్నలకు ఆర్థిక లబ్ధి
- ఇప్పటికే ఉచిత విద్యుత్ పథకం అమలు
- 50 యేళ్లు నిండిన చేనేతలకు రూ.4 వేల పెన్షన్లు
- చంద్రబాబు పాలన నేతన్నలకు స్వర్ణయుగమే
- చేనేతల తరపున సిఎంకు మంత్రి సవిత ధన్యవాదాలు



విజయవాడ, జులై 23 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో చేనేత కళాకారులు గౌరవప్రదమైన జీవనం సాగించడమే సిఎం చంద్రబాబు లక్ష్యమని, ఇందులో భాగంగా నేతన్నలకు ఆర్థిక దన్ను కలిగేలా 'నేతన్న సేవ్ల'లో పథకానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడించారు. నేతన్న సేవలో పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 51,952 మంది నేతన్నలకు ఆర్థిక లబ్ధి కలిగేలా ఏటా రూ.25 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. >>2

మరింత అధ్యయనం తర్వాత 3,168 ఉద్యోగాల భర్తీ!

కేబినెట్ భేటీలో కీలక నిర్ణయం

25కు పైగా అంశాలపై చర్చ, ఆమోదం

పుట్టపర్తిలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ భూములపై నిషేధం ఎత్తివేత

కుప్పంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు

విజయవాడ జెట్ సిటీ ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లో స్థలాల కేటాయింపులకు ఆమోదం

గండికోటలో 18 వండల మెగావాట్ల భారీ విద్యుత్ ప్రాజెక్ట్‌కు భూములు కేటాయింపు

విజయవాడ, జులై 23 ప్రభాతవార్త ప్రతినిధి: ఉద్యోగాల కల్పన, సంక్షేమం, విద్య, నీటిపారుదల రంగాల వంటి కీలక అంశాలకు ఆమోదం తెలపటమే అజెండాగా సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. రెండో దశలో 3,168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంశంపై మరింత అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఈ అంశాన్ని మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించి, తదుపరి కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని సిఎం సూచిం >>2

ఎర్రచందనం మాఫియా మూలాలను తుడిచేయండి



- డ్రోన్‌లతో నిఘా.. స్మగ్లింగ్ పూర్తిగా అరికట్టాల్సిందే
- కింగ్ పిన్‌లపైనా ఉక్కుపాదం మోపండి
- జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలి
- మన ఎర్ర చందనాన్ని దేశంలో ఎక్కడ దాచినా వదలవద్దు
- అటవీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశం

విజయవాడ, జులై 23 ప్రభాతవార్త ప్రతినిధి: "రాష్ట్రంలో ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా తుడిచిపెట్టే లక్ష్యంతో అటవీ శాఖ ప్రణాళి కలకు మరింత పదును పెట్టాలి. ఇందుకోసం స్మగ్లింగ్ ముఠాలపై నిఘా పెంచాలి. డ్రోన్ పరిజ్ఞానం, అత్యాధునిక సాంకేతికత వినియోగించు కొంటూ నిఘా పటిష్టం చేయాల్సి అని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యా వరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. స్మగ్లింగ్ ముఠాల నెట్‌వర్క్‌ను మూలాలతో సహా నిర్మూలించేలా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అక్రమ రవాణాకు ఎలాంటి అవకాశం లేకుండా జీరో టాలరెన్స్ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధం, రెండేళ్లలో ఏమేరకు స్మగ్లింగ్ నిరోధించారు, భవిష్యత్ కార్యా చరణ తదితర అంశాలపై అటవీశాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సమీక్షి ంచారు. ఈసందర్భంగా గడచిన రెండేళ్లలో ఎర్ర చందనం అక్రమరవాణాను అరికట్టేందుకు అటవీశాఖ తీసుకున్న చర్యలు, సాధించిన ప్రగతి, నమోదైనకేసుల వివరాలను అధికారులు వివరించారు.

506 కేసులు... 1239మంది అరెస్టు

గత రెండేళ్లలో ఎర్రచందనం అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపట్టినట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి అధికారులు వివరిం చారు. 506 కేసులు నమోదు చేసి, 1,239 మందిని అరెస్ట్ చేయగా, 372 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే, 12మంది ప్రధాన స్మగ్లర్లపై పిడిచట్టం కింద చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. గుజరాత్, ఢిల్లీ, కర్ణాటక, తమిళ >>2



అంపోలు జైలుకు అప్పలరాజు

బెయిలు తిరస్కరణ

14 రోజుల రిమాండ్

పలాసలో హైడ్రామా

రోజంతా పోలీస్ స్టేషన్‌లోనే

భారీగా పోలీసు బందోబస్తు

పలాస, జులై 23, ప్రభాతవార్త : మాజీ మంత్రి వైకాపా నేత డాక్టర్ సీదిరి అప్పలరాజు అరెస్టుతో పలాసకాశీబుగ్గ జంట పట్టణాలు అట్టుడికిపో యాయి. అప్పలరాజు అరెస్టు వార్త బుధవారం సాయంత్రం జనానికి తెలిసిపోవడంతో పరిసర ప్రాంతాలనుంచి జనం పెద్దఎత్తున తరలివ చ్చారు. గురువారంసాయంత్రం వేలాది సంఖ్యలో జనం పలాస కాశీబుగ్గ పట్టణానికి చేరుకున్నారు. వందలాది మంది >>2

అమరావతిలో పిఎన్‌బి క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్

సిఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం

విజయవాడ , జులై 23.ప్రభాతవార్తప్రతినిధి: అమరావతి క్వాంటం వ్యాలీలో మరో కీలకమైన ప్రాజెక్టు ఏర్పాటుకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ముందుకు వచ్చింది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ లో క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసేందుకు ఎపి క్వాంటం మిషన్‌పంజాబ్ నేషనల్ బ్యాంక్ మధ్య ఒప్పందం కుదిరింది. సిఎం చంద్రబాబు నాయుడు పిఎన్‌బి సిఇఒ, ఎండి అశోక్ చంద్ర సమక్షంలో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. దేశంలో బ్యాంకింగ్ రంగం కోసం ప్రత్యేకంగా క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న మొట్ట మొదటి బ్యాంక్‌గా పంజాబ్ నేషనల్ బ్యాంక్ నిలిచింది. బ్యాంకింగ్ సేవల్లో సైబర్ భద్రతను పటిష్టం చేయటంతో పాటు ఆర్థిక మోసాలను ముందుగా గుర్తించే వ్యవస్థ ఏర్పాటు, భవిష్యత్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్ని సురక్షితంగా నిర్వహించేందుకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఈ క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తోంది. పరిశ్రమలు, >>2

జక్కంపూడి రాజాపై ఎస్సీ, ఎస్టీ కేసు

28న విచారణకు రావాలంటూ వైసిపి నేతకు నోటీసులు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి, జులై 23.ప్రభాతవార్త: కర్నూలు మూడవ పట్టణ సిఎగా విధులు నిర్వహిస్తున్న శేషయ్యను ఉద్దేశించి అత్యంత అభ్యంతరంగా మాట్లాడిన వైయస్ఆర్‌సిపి యువత విభాగం రాష్ట్ర అధ్య క్షుడు జక్కంపూడి రాజాకు కర్నూలు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 28వ తేదీన ఉదయం 11 గంటలకు వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని డిఎస్‌పి రాఘవేంద్ర ఆయ నకు నోటీసులు పేర్కొన్నారు. వైకాపా యోజన విభాగం కర్నూలు నగర అధ్యక్షుడు బాలును పోలీసులు వేధిస్తున్నారంటూ వైకాపా నాయ కులు మే 14వ తేదీన కలెక్టరేట్ దగ్గర ధర్నా చేశారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ పోలీసులు కాకి చొక్కాలు వేసు కుని తప్పు చేస్తున్నారని తాము కొట్టే దెబ్బ చావుదెబ్బలాగా ఉంటుందని హెచ్చరించారు. సిఐ శేషయ్య తాను సంపాదించిన అక్రమ సంపాదనతో రాజకీయాల్లోకి రావాలని చూశారని జక్కంపూడి ఆరోపించారు. >>2

రెండేళ్లలో రూ.29.30లక్షల కోట్ల పెట్టుబడులు



గురువారం రంపచోడవరంలో మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చిత్తశుద్ధితో అమలు చేయాలి

పరిశ్రమల గ్రౌండింగ్‌లో ప్రతినెలా పురోగతి కన్పించాలి

20లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రుల బృంద సమావేశంలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం

విజయవాడ.జులై23.ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు రూ.29,30,357 కోట్ల పెట్టుబడులతో 1037 పరిశ్రమలు ముందుకు వచ్చాయి. వీటిద్వారా 24,66,165 మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించే అవకాశంఉంది. ప్రతి ప్రాజెక్టును ఎప్పటి కప్పుడు ట్రాక్ చేస్తూ త్వరితగతిన గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటైన మంత్రుల బృందం సమావేశం మంత్రిలోకేష్ అధ్యక్షతన ఉండవల్లిలో జరిగింది. సమా వేశంలో లోకేష్ మాట్లాడుతూ... పరిశ్రమలకు భూకేటాయింపులు, అనుమతులు, ప్రోత్సాహకాల విషయంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రతినెలా నిర్వహించే సమీక్షలో పురోగతి కన్పించాలని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థలు ఎపిని ఎంచు >>2

ల్యాండ్ లిటిగేషన్ ఫ్రీ రాష్ట్రంగా ఎపి

భూ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

భూ రికార్డులకు శాశ్వత భద్రత కల్పించేలా 'మీ భూమి-బ్లాక్ చెయిన్'

ట్యాంపర్ చేయలేని విధంగా ల్యాండ్ రికార్డులకు హై సెక్యూరిటీ

'మీ భూమి-బ్లాక్ చెయిన్' పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన సిఎం చంద్రబాబు

విజయవాడ, జులై 23 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రక్షాళన-విముక్తి- భద్రత అంశాలుగా భూ సమస్య లకుశాశ్వతపరిష్కారంచూపేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ల్యాండ్ లిటిగేషన్ ఫ్రీ రాష్ట్రంగా ఎపిని తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నామని సిఎం తెలిపారు. దీనికి అనుగుణంగానే భూ రికార్డు లకు శాశ్వత భద్రత కల్పించేలా 'మీ భూమి-బ్లాక్ చెయిన్' ప్రాజెక్టును తెచ్చామని సిఎం చంద్రబాబు చెప్పారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి 'మీ భూమి-బ్లాక్ చెయిన్' పైలెట్ ప్రాజెక్టును వర్చువల్‌గా సిఎం ప్రారంభించారు. ఈ మేరకు ఈ ప్రాజెక్టులో ఉన్న ఫీచర్స్, ప్రత్యేకత లను సిఎస్ సాయిప్రసాద్, రెవెన్యూ శాఖ అధికారులు సిఎం చంద్రబాబుకు వివరించారు. భూ రికార్డులకు శాశ్వత భద్రత కల్పించేలా ముఖ్యమంత్రి చంద్ర బాబు సూచనల మేరకు బ్లాక్‌చెయిన్ విధానాన్ని రెవెన్యూశాఖ రూపొందించినట్లు తెలిపారు. భవిష్య త్తులో భూ సమస్యలకు చెక్ పెట్టేలా ప్రతి ల్యాండ్ పార్సెల్‌కు ప్రత్యేక డిజిటల్ ఐడి >>2

24-7pg4.qxd:24-7pg4.qxd 1/1/02 7:12 AM Page 1

భూమ్మీద మనిషంత గొప్పవాడు ఎవడూ లేడు. మనిషిలో మెదడంత గొప్ప అవయవం మరొకటి లేదు.

న-విలియం హామిల్టన్

'ఉచితాల' కోసం ఎన్ని తిప్పలో!

ఎన్నికల్లో లబ్ధిపొందడమే లక్ష్యంగా రూపొందుతున్న పథకాలు ఏలిన వారికి విజయం సాధించి పెట్టినా, ఆ వెంటనే అభాసుపాలు చేస్తున్నాయి. చిత్తశుద్ధికీ లక్ష్య సిద్ధికి లంగరు అందడం లేదు. అనర్హులకు చిక్కుతున్నా యి. ప్రభుత్వ ఖజానాలకు చిల్లుపెడుతున్నాయి. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో ఏరాజకీయ పార్టీ అధికారంలోఉన్నా అవలంభించాల్సిన ఎన్నికల తంత్రం ఇదేనన్నట్లు చరిత్ర శిలాక్షరాలు రాసిపెట్టేసినట్లుంది. ఉచితాలనేవి తాత్కాలిక ప్రయోజనం ఆశించి గుప్పించే 'ఎర'మాత్రమే.అంతకన్నా వేరుగా విశ్లేషించలేం. కాలక్రమేణ అదే విషయం నిరూపితమవుతోంది. మహారాష్ట్రలో మహిళల కోసం మొన్న ఎన్నికలప్పుడు అమలు చేసిన సంక్షేమ పథకం ఇప్పుడు ఆ రాష్ట్ర కోశాగారానికి కన్నం పెట్టిందనే చెప్పాలి. అనర్హులకు తామరతంపరగా ఆర్థికలబ్ధి చేరిపోయింది.ఇదేదో కుడి ఎడమైతే పర్వాలేదని పరాకుగా తెచ్చినపథకంకాదు. కానీ మహా కోశాగారం ఖాళీ అయిపోయింది. మహారాష్ట్ర ప్రభుత్వం పేదమహిళల ఆర్థిక పరిపుష్టి కోసం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'ముఖ్యమంత్రి మాఝీలాడ్కీ బహీన్ యోజన'లో వెలు గుచూసిన ఆరోపణలు, బడ్జెట్ ఉల్లంఘనలు, నకిలీ లబ్ధిదారుల ఉదంతం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.


ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో పారదర్శకత లోపిస్తే, ప్రజాధనం ఏ విధంగా దుర్వినియోగమవుతుందో తెలి పేందుకు ఈ ఘటన ఒక ఉదాహరణ. కాగ్ నివేదికతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సమగ్ర తనిఖీల్లో ఈ పథకంలో జరిగిన లోపాలు స్పష్టమయ్యాయి. ప్రాథమిక దశలో కఠినమైన భౌతిక తనిఖీలు లేకుండా కేవలం స్వీయ పత్రాల ఆధారంగా ఆదరబాదరగా నిధులు విడుదల వల్ల నకిలీ ఖాతాలు వెలిశాయి. నిరుపేద మహిళలకు నెలకు రూ.1,500 ఇచ్చే ఈపథకంలో సుమారు 14వేల మంది కి పైగా పురుషులు మహిళలుగా నకిలీపత్రాలతోనమోదు చేసుకుని నిధులు పొందినట్లు తేలింది.దీనివల్ల సుమారు రూ.21.44 కోట్ల నిధులు పక్కదారి పట్టాయి. అర్హత లేకపోయినా దాదాపు 2,600 మందికి పైగా ప్రభుత్వ మహిళా ఉద్యోగులు (క్లాస్3, క్లాస్4) ఈ ఆర్థిక సహాయాన్ని అక్రమంగా పొందారు. దాదాపు 29వేల మంది పురుషులు, సుమారు 8వేల మంది ప్రభుత్వఉద్యోగులు అనర్హులు అయినప్పటికీ లబ్ధి పొందినట్లు తేలింది.నిధుల కేటాయింపుల్లో అనుమతించిన బడ్జెట్ కంటే దాదాపు రూ.3,541 కోట్ల మేర అదనపు వ్యయం జరిగిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. ఈ స్థాయిలో అక్రమాలు జరగడానికి ప్రభుత్వ యంత్రాంగం,డిజిటల్ వ్యవస్థల్లో ఉన్న లోపాలే ప్రధాన కారణం. ఎంప్లాయ్ డేటాబేస్ , ఆధార్ సీడింగ్‌ను సరిగ్గా సరిపోల్చకపోవడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు సైతం సులభంగా లబ్ధిదారులుగా మారి పోయారు. లోపాలు బయటపడిన తర్వాత ప్రభుత్వం కఠిన తనిఖీలు చేపట్టి,ఆన్‌లైన్ ఈకెవైసి ప్రక్రియ ద్వారా దాదాపు 92లక్షల నకిలీ, అనర్హమైన ఖాతాలను తొలగించింది. అలాగే అక్రమంగా నిధులు పొందిన వారి నుండి రికవరీ చర్యలను ప్రారంభించింది. తొలగించబడిన లబ్ధిదారులు సుమారు రూ.14వేలకోట్లు అందుకున్నారు. ఈ ఘటన ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీ పథకాలనిర్వహణపై అనేక సందేహాలను రేకెత్తిస్తోంది. ఎన్నికల సమయాల్లో హడావుడిగా తగినంత బడ్జెట్ అంచనాలు లేకుండాప్రవేశ పెట్టే పథకాలు రాష్ట్ర ఆర్థికపరిస్థితిని దెబ్బతీస్తాయి. ఒకేసారి లక్షలాది పేర్లను తొలగించే క్రమంలో,డిజిటల్ పరిజ్ఞానం లేని కొందరు నిజమైన పేద మహిళలు కూడా ఈకెవైసి సమస్యల వల్ల ప్రయోజనాలు కోల్పోతున్నారనే ఆందోళన ఉంది. లడ్కీబహీన్ యోజన కింద నమోదు చేసుకున్న ప్రతి 10మంది మహిళల్లో దాదాపునలుగురిని తొలగించినట్లు ప్రభుత్వ రికార్డుల సమీక్షలో వెల్లడైంది. ఈపథకం నుండి 92 లక్షలకు పైగా లబ్ధిదారులను తొలగించారు. ఇది మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు బహిరంగంగా వెల్లడించిన సుమారు 80లక్షల తొలగింపులను మించిపోయింది. ఇలాంటి వాటిపై ఎన్నో చర్చోపచర్చలు జరుగుతాయి. కానీ ఫలితం శూన్యం. వారి కుటుంబాల వార్షిక ఆదాయం పథకం అర్హత గరిష్ట పరిమితి అయిన రూ.2.5లక్షలను మించిపోయినందున,దాదాపు 16లక్షల మంది లబ్ధిదారులను తొలగించారు.ధృవీకరణ సమయంలో మరో 4.42లక్షల మంది లబ్ధిదారులు, తాము గానీ లేదా తమ కుటుంబ సభ్యులలో ఒకరు గానీ ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నారని ప్రకటించారు. వీరిలో సుమారు3.6 లక్షల మంది ఇప్పటికే సంజయ్‌గాంధీ నిరాధర్ యోజన కింద సహాయం పొందుతుండగా, దాదాపు 2.5 లక్షల కేసులలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరికంటే ఎక్కువ మంది లబ్ధి పొందుతున్నారు. రికార్డుల ప్రకారం, సుమారు 1.8 లక్షల మంది లబ్ధిదారులు 65ఏళ్ల గరిష్టఅర్హతా పరిమితి కంటే ఎక్కువ వయస్సుగలవారని,జిల్లా స్థాయి ధృవీకరణ సమయంలో దాదాపు 1.7లక్షల మందిని గుర్తించినట్లు వెల్లడైంది. ఈపథకం కింద, సంవత్సరానికి రూ.2.5 లక్షల కంటే తక్కువ సంపాదించే కుటుంబాలకు చెందిన 21నుండి 65 సంవత్సరాల మధ్యవయస్సు గల మహిళలు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) ద్వారా నెలకు రూ. 1,500 పొందుతారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులు , కొన్ని ఇతర సంక్షేమ పథకాల లబ్ధిదారులను దీని నుండి మినహాయించారు. ధృవీకరణ ప్రక్రియలోని వివిధ దశలలో లబ్ధిదారులు సుమారు 10 నెలల పాటు సహాయం పొందారని అధికారులు తెలిపారు. కేవలం ఓట్ల లబ్ధికోసం వేగంగా నిర్ణయాలు తీసుకోవడం

ఇరవైయేళ్ల వయసుంటేనే యువకుడి కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించే వారే యువకులు.



థామస్ ఫుల్లర్

మహనీయుడు మరణాసన్న దశలో మామూలు మాటలు మాట్లాడినా అవి దైవ వాక్యాలుగానే పరిణమిస్తాయి.



లియో టాల్‌స్టాయ్

ప్రజావాక్కు

ప్రభుత్వ భూములాక్రమిస్తే జైలే గతి

ఈ మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబుప్రభుత్వ భూములు ఆక్రమిస్తే జైలే గతి అని ప్రకటించారు.అప్పుడే అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అటవీ భూములు ఆక్రమిస్తే తాట తీస్తాం అన్నాడు.. ఇద్దరి ప్రకటనలు చాలా బాగున్నాయి. అయితే అవి ఉత్తుత్తి ప్రకటనలుగానే మిగిలిపోయాయి అన్న అనుమానం వస్తుంది.ఎందుకంటే రాష్ట్రంలో దొంగ స్వాములు ప్రకాశంజిల్లాలో దొంగస్వామి, తిరుపతి జిల్లాలో కల్కి ఇద్దరు ప్రభుత్వ భూములు, దళితులభూములు, అటవీ భూములు అసైన్డ్ భూములు ఆక్రమించి ఆశ్రమాల పేరుతో రకరకాలుగా మోసం చేస్తున్నారు. ప్రకాశం జిల్లాలోని దొంగస్వామి ఆక్రమించిన భూముల ను స్వాధీనం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ 2021లో ఆదేశం ఇచ్చింది. ఇంతవరకు అతీగతీ లేదు.కల్కి వంద లాదిఎకరాలు అసైన్డ్‌పేదల భూములుఆక్రమించి ఆశ్రమం నిర్మించాడు.కలెక్టరు ఖాళీచెయ్యమంటే కోర్టుకు వెళ్ళాడు. అటవీ భూమిలో కట్టేపుల్ల విరిస్తే జైల్లో పెడతాం అనే అటవీశాఖవారు కల్కి విషయంలో ఎందుకీ మౌనం?

- నార్నె వెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

విద్యార్థుల గురించి ఆలోచించాలి?

జిల్లా కేంద్రంలో ఉన్నకాలేజీలు,అందులో కొన్నిఆర్ట్స్ గ్రూపులు గ్రామాలకు తరలించడం అనే ప్రచారం జరుగుతుంది. జులై 31వరకు అడ్మిషన్లు ఇంకా కొనసాగుతున్నాయి. 40 సీట్లు భర్తీ కాలేదు. తగిన వసతులు లేవు. ట్రైబల్ విద్యార్థులు ఏజెన్సీ దూర గ్రామీణ ప్రాంతాల నుండి వస్తున్నారు. ఆగష్టు మొదటి వారంలో టెస్టులు నిర్వహించడం కోసం షెడ్యూల్ వచ్చింది. నోట్ బుక్స్, టెక్ట్స్‌బుక్స్,స్టడీమెటీరియల్,యూనిఫామ్‌లుఇంకారాలేదు. అరకొర వసతులతో ఎలా చదవడం ?గ్రామాలలో తగిన రవాణా వసతులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఉన్నతవిద్యలతో ఉద్యోగాలుపొందేఅవకాశం కలిపించాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

రేషన్ కేవైసీ చేసుకోవాలి

రాష్ట్రంలోని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ త్వరితగతిన రేషన్ కార్డులో పేరు కలిగిన అందరూ వేలిముద్ర ద్వారా ఈ కేవైసీ చేసుకోవాలి.రేషన్ కార్డు ఈ చేసుకోకపోతే రేషన్ నుండి పేరుతొలగించే అవకాశం లేకపోలేదు. కావున అందరూ చేసుకుని పథకాలకు అర్హులుగా ఉండగలరని అధికారులు సూచిస్తున్నారు.

- ఎం. శివకుమార్, రంగారెడ్డిజిల్లా

సరైన నిర్ణయం కాదు!

దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక సంస్థను ఏర్పాటు చేసుకోవడానికి, అన్యాయం జరిగినప్పుడు న్యాయం కోరడానికి,హక్కులు నిరాకరించబడినప్పుడు పోరాడేందుకు, అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి రాజ్యాంగం అందరికీ హక్కులను కల్పించింది. అందుకే 'నీట్'సహా వివిధ పోటీ పరీక్షలలో ప్రశ్నాపత్రాలు లీక్ కుంభకోణం, అవకతవకలకు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు జరుగుతున్నాయి. నీట్ పునఃపరీక్ష కారణంగా చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు.తమపిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ప్రతిరోజూ కన్నీరు కార్చుతూ ఎంతో దుర్భరమైన పరిస్థితుల్లో జీవిస్తున్నారు.దీనికికారణం అవినీతిమయమైన విద్యా వ్యవస్థ కేంద్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యం. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్ సమంజసమైనదే.

- దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం

కరోనా నిజమేనా?

మెడికల్ మాఫియా లేక కరోనా అనేది నిజమా అని నిర్ధారణ చేసుకోలేని స్థితిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరోనా కేసులు నమోదు గురించి సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అధికారికంగా ఆంధ్రప్రదేశ్ వైద్యఆరోగ్యశాఖ, భారత ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వ శాఖ లేదా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ గాని ఎలాంటి ప్రకటన చేయలేదు. విజన్ కలిగిన ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిముందు జాగ్రత్త చర్యగా సోషల్ డిస్టెన్స్ పాటించే విధంగా లాక్‌డౌన్ ప్రకటించకుండా మహిళల ఉచిత బస్సు సౌకర్య ప్రయాణాన్ని రద్దు చేయాలి. ముఖ్యంగా కూరగాయలు చిరు వ్యాపారస్తులు స్నానపానాలు లేకుండా బస్సులు ఎక్కి మిగతా ప్రయాణికుల ఆరోగ్యంతో ఆటలాడుకుంటూ ఉన్నారు.ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు లేకుండా చేస్తే అంత రద్దీ ఉండదేమో ప్రభుత్వం ఆలోచించాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

పెరుగుతున్న పర్యావరణ సమస్యలు

వైశాల్యంలో దేశంలోనే కీలక నగరంగా ఉన్న విశాఖపట్నం నేడు తీవ్రమైన పర్యావరణ సమస్యలను ఎదుర్కొంటోంది అని పలునివేదికలు తెలియచేస్తున్నాయి.ఇప్పటికే ఉన్న కాలుష్యానికితోడు, ప్రైవేట్‌రంగంలోని పోర్టు ను ఒడి వెలువడుతున్న కాలుష్యం గాజువాక, మల్కాపురం తదితరప్రాంతాలను పూర్తిగా కమ్మేయడం వలన ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు.విలీన ప్రాంతాల్లో రోడ్లు, మంచినీటి సదుపాయాలు,వీధిలైట్లు,డ్రైనేజీవ్యవస్థ నేటికీఅధ్వాన్నంగా ఉన్నాయి.

-సి. రాజేందర్ , విశాఖపట్నం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

ఒక దీక్ష... ఎన్నో ఆలోచనలు!

ప్రభుత్వాలకు కూడా ఒక చారిత్రక బాధ్యత ఉంది. శాంతియుత నిరసనలను బల హీనతగా కాకుండా ప్రజాస్వామ్య శక్తిగా చూడాలి. విభేదాలను అణచివేయడం తాత్కాలిక నిశ్శబ్దాన్ని తెచ్చిపెట్టవచ్చు. కానీ సంభాషణ మాత్రమే శాశ్వత విశ్వాసాన్ని నిర్మిస్తుంది. ప్రజాస్వామ్యం అనేది గెలుపుఓటమి రాజకీయాల కంటే, పరస్పర విశ్వాసం మీద నిలిచే వ్యవస్థ. సోనం వాంగ్‌చుక్ ఉద్యమం చివరకు విజయం సాధిస్తుందా? కాలమే సమాధానం చెబుతుంది. కానీ ఈ ఉద్యమం ఇప్పటికే ఒక విజయాన్ని సాధించింది. అది లక్షలాది మందిని ఆలోచింప జేసింది. అభివృద్ధి అంటే ఏమిటి? ప్రకృతితో మన సంబంధం ఎలా ఉండాలి? యువత పాత్ర ఏమిటి? ప్రభుత్వ బాధ్యత ఎక్కడ ప్రారంభమై ఎక్కడ ముగుస్తుంది? అనే ప్రశ్నలను మళ్లీ మన ముందుంచింది.

ఎం కె కుమార్

చరిత్రలో కొన్ని క్షణాలు ఉంటాయి. అవి యుద్ధాల వల్ల కాదు. ఎన్నికల వల్ల కాదు. ఒక మనిషి మౌనంగా కూర్చోవడం వల్ల పుడతాయి. మాట్లాడకపోవడం వల్ల వినిపిస్తాయి. తినకపోవడం వల్ల దేశాన్ని ఆలోచింపజేస్తాయి. సోనం వాంగ్‌చుక్ నిరాహార దీక్ష అలాంటి క్షణాల్లో ఒకటి. ఆకలి సాధారణంగా శరీరానికి సంబంధించిన విషయం. కానీ కొన్నిసార్లు ఆకలి ఒక రాజకీయ భాష అవుతుంది. ఒక నిరసన అవుతుంది. ఒక నైతిక ప్రశ్నగా మారుతుంది. ఒక వ్యక్తి తన శరీరాన్నే వాదనగా మార్చుకున్నప్పుడు,అతని శక్తి కండరాల్లో ఉండదు. అతని బలం అతని నిశ్శబ్దంలో ఉంటుంది. ఆ నిశ్శబ్దం అధికారాన్ని అవమానించదు. కానీ ప్రశ్నిస్తుంది. సమాధానం కోరుతుంది. ఈ దేశం నిరాహార దీక్షలను కొత్తగా చూడలేదు. మహాత్మా గాంధీ కాలం నుంచి ఈ నేల ఒక విచిత్రమైన రాజకీయ సత్యాన్ని తెలుసుకుంది. కొన్నిసార్లు ఖడ్గం చేయలేని పనిని ఉపవాసం చేస్తుంది. శబ్దం చేయలేని మార్పును మౌనం తీసుకొస్తుంది. అయితే ప్రతి నిరాహార దీక్ష చరిత్రలో నిలవదు. ప్రజల హృదయాలను తాకినప్పుడే అది ఉద్యమమవుతుంది. సోనం వాంగ్‌చుక్ విషయంలో ఆసక్తికరమైన విషయం ఆయన వ్యక్తిత్వంకాదు. ఆయన లేవనెత్తిన ప్రశ్నలు. అభివృద్ధి అంటే ఏమిటి? ప్రకృతి కేవలం వినియోగించాల్సిన వనరేనా? పర్వతాలు రాళ్ల కుప్పలా? నదులు కేవలం నీటి పైపులా? లేక ఇవన్నీ మన నాగరికతకు ఊపిరా? ఈ ప్రశ్నలు ఒక్క ప్రాంతానికి సంబంధించినవి కావు. ఇవి భవిష్యత్తు తరాల ప్రశ్నలు. మన కాలంలో అభివృద్ధి అనే పదం అత్యంత ఎక్కువగా వినిపిస్తోంది. కానీ అదే సమయంలో అడవులు తగ్గుతున్నాయి. నదులు ఎండిపోతున్నాయి. పర్వతాలు కోతలకు గురవుతున్నాయి. గాలి భారంగా మారుతోంది. అభివృద్ధి మనిషి కోసం జరగాలి. మనిషి ప్రకృతిని కోల్పోయేలా జరిగితే, అది అభివృద్ధి కాదు, భవిష్యత్తుపై అప్పు. ఈ ఉద్యమంలో మరో ఆశ్చర్యకరమైన అంశం జెన్‌జెడ్ యువత స్పందన. ఈ తరాన్ని చాలామంది మొబైల్ స్క్రీన్‌ల తరం అంటారు. కానీ అదే స్క్రీన్‌ల నుంచి ఒక సామాజిక చైతన్యం కూడా పుట్టవచ్చని ఈ సంఘీభావం చూపించింది. వారు కేవలం ఒక వ్యక్తికి మద్దతు ఇవ్వడం కాదు. ఒక ప్రశ్నకు మద్దతు ఇస్తున్నారు. 'భవిష్యత్తు ఎలా ఉండాలి?' అనే ప్రశ్నకు. యువత ఉద్యమాల్లో చేరడం కొత్త విషయం కాదు. కానీ నేటి యువత భావోద్వేగాలకంటే సమాచారంతో ముందుకు వస్తోంది. వారు పర్యావరణంపై చదువుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలను గమనిస్తున్నారు.తమ భవిష్యత్తు వాతావరణ మార్పులతో ముడిపడి ఉందని అర్థం చేసుకుంటున్నారు. అందుకే వారి సంఘీభావాన్ని కేవలం సోషల్ మీడియా ట్రెండ్‌గా తీసిపారేయలేం. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాల బాధ్యత కేవలం పాలించడం కాదు.వినడం కూడా. ప్రతి నిరసన సరైందని చెప్పలేం. ప్రతి డిమాండ్‌ను అంగీకరించాల్సిన అవసరం కూడా లేదు. కానీ శాంతియుతంగా ప్రశ్నించే పౌరులను వినడం ప్రజాస్వామ్య పరిపక్వతకు సూచిక. ప్రశ్నలను అణచివేయడం కంటే వాటితో సంభాషించడం ఎప్పుడూ మెరుగైన మార్గం. ఈ ఉద్యమాన్ని చూసి మరో ప్రశ్న కూడా మన ముందుకొస్తుంది.మనం ప్రకృతిని ప్రేమిస్తున్నామా? లేక అవసరమైనంత వరకు మాత్రమే ఉపయోగించుకుంటున్నామా? హిమాలయాలు కేవలం పర్యాటక ప్రాంతాలు కావు. అవి భారతదేశ జలవనరుల హృదయం. వాటి ఆరోగ్యం దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉంది. అక్కడ జరిగే మార్పులు వేల కిలోమీటర్ల



దూరంలో ఉన్న ప్రజల జీవితాలను కూడాప్రభావితం చేయగలవు. సోనం వాంగ్‌చుక్ గెలుస్తారా? ఓడిపోతారా? ఈ ప్రశ్నకు సమాధానం భవిష్యత్తు చెబుతుంది. కానీ ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. ఆయన ఒక చర్చను ప్రారంభించారు. ఒక దేశం తన అభివృద్ధి నమూనాను మరోసారి పరిశీలించాలా అనే ప్రశ్నను ముందుంచారు. అదే ఒక ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన పని. ఎందుకంటే ప్రజాస్వామ్యం అంటే కేవలం ఐదేళ్లకు ఒకసారి ఓటు వేయడం కాదు. ప్రతి రోజు మన భవిష్యత్తు గురించి మాట్లాడుకోవడం. ప్రకృతి గురించి ఆలోచించడం. భిన్నాభిప్రాయాలను వినడం. అధికారాన్ని ప్రశ్నించడం. సమాధానాలను కలిసి వెతకడం. ఒక మనిషి ఆకలి ఎన్నిరోజులు కొనసాగుతుందో తెలియదు. కానీ ఆ ఆకలి ఒక దేశపు మనస్సాక్షిని మేల్కొలిపితే, ఆ నిరాహార దీక్ష చరిత్రలో ఒక రాజకీయ సంఘటనగానే కాదు, ఒక నైతిక సంభాషణగా కూడా నిలి చిపోతుంది. ఒక దేశం బలం దాని సైన్యంలో మాత్రమే ఉండదు. దాని సంపదలో మాత్రమే ఉండదు. ఆ దేశంలో ఒక సాధారణ పౌరుడు అధికారాన్ని ప్రశ్నించగల ధైర్యంలో ఉంటుంది. ప్రశ్నించిన వ్యక్తిని శత్రువుగా కాకుండా, సంభా షణకు ఆహ్వానించే రాజకీయ సంస్కృతిలో ఉంటుంది. ఈ కారణంగానే సోనం వాంగ్‌చుక్ నిరాహార దీక్ష కేవలం ఒక ఉద్యమంగా మిగలలేదు. అది భారత ప్రజాస్వామ్యానికి ఒక అద్దంగా మారింది. నేడు ప్రపంచమంతా అభివృద్ధి గురించి మాట్లాడుతోంది. ఎత్తైన భవనాలు, విశాలమైన రహదారులు, వేగవంతమైన రైళ్లు, కృత్రిమ మేధస్సు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ఇవన్నీ అభివృద్ధి సూచికలుగా మారాయి. కానీ ప్రకృతి నిశ్శబ్దంగా ఒక ప్రశ్న అడుగుతోంది. 'ఈ అభివృద్ధిలో నాకు చోటుందా?' అనే ప్రశ్న. ఆ ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా మనం ఎంత దూరం పరిగెత్తినా, ఒకరోజు అదే ప్రకృతి మనల్ని ఆపుతుంది. ప్రపంచ చరిత్ర చెబుతున్న ఒక నిజం ఉంది. ప్రకృతిని జయించాలని ప్రయత్నించిన నాగరికతలు చివరికి ప్రకృతి ముందు తలవంచాయి. నదులకు బంధించిన సమాజాలు వరదలను చూశాయి. అడవులను నరికిన దేశాలు కరవును అనుభవించాయి. పర్వతాలను పేల్చిన నాగరికతలు భూకంపాల భయాన్ని ఎదుర్కొన్నాయి. ప్రకృతి ప్రతీకారం తీర్చుకోదు. కానీ తన నియమాలను మాత్రం మార్చదు. ఈ నేపథ్యంలో యువత స్పందనకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఒకప్పుడు రాజకీయాలు పెద్దల విషయం అనుకునేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. వాతావరణ మార్పులు, ఉపాధి, విద్య, సాంకేతికత, స్వేచ్ఛ ఇవి యువత భవిష్యత్తును నేరుగాప్రభావితం చేస్తున్నాయి. అందుకే వారు ప్రేక్షకులుగా ఉండటానికి సిద్ధంగా లేరు. వారు ప్రశ్నిస్తున్నారు. చర్చిస్తున్నారు. భాగస్వాములు కావాలని కోరుకుంటున్నారు. అయితే ప్రతి ఉద్యమానికి ఒకప్రమాదం కూడా ఉంటుంది. అది వ్యక్తి చుట్టూ తిరగడం. ప్రజాస్వామ్యంలో వ్యక్తులు ముఖ్యమే. కానీ వ్యక్తుల కంటే విలువలు ముఖ్యమైనవి. ఒక ఉద్యమం ఒక నాయకుడి జీవితంతో ముగియకూడదు. అది సమాజంలో ఆలోచనగా మిగలాలి. పర్యావరణం గురించి, ప్రజల భాగస్వామ్యం గురించి, బాధ్యతాయుతమైన పాలన గురించి చర్చలు కొనసాగాలి. అదే ఒక ఉద్యమం నిజమైన విజయం. మీడియా పాత్ర కూడా ఇక్కడ అత్యంత కీలకం. వార్తలను చెప్పడం మాత్రమే కాదు. ప్రజలకు వివిధ కోణాలను అందించడం కూడా మీడియా బాధ్యత. ఒక ఉద్యమాన్ని పొగడడమో, పూర్తిగా ఖండించడమో కాదు దాని వెనుక ఉన్న ప్రశ్నలను సమాజం ముందు ఉంచడమే ప్రజాస్వామ్య మీడియా ధర్మం. ప్రజలు అన్ని వాదనలు విని తమ అభిప్రాయాన్ని ఏర్పరచుకునే అవకాశం కల్పించాలి. ప్రభుత్వాలకు కూడా ఒక చారిత్రక బాధ్యత ఉంది. శాంతియుత నిరసనలను బల హీనతగా కాకుండా ప్రజాస్వామ్య శక్తిగా చూడాలి. విభేదాలను అణచివేయడం తాత్కాలిక నిశ్శబ్దాన్ని తెచ్చిపెట్టవచ్చు. కానీ సంభాషణ మాత్రమే శాశ్వత విశ్వాసాన్ని నిర్మిస్తుంది. ప్రజాస్వామ్యం అనేది గెలుపుఓటమి రాజకీయాల కంటే, పరస్పర విశ్వాసం మీద నిలిచే వ్యవస్థ. సోనం వాంగ్‌చుక్ ఉద్యమం చివరకు విజయం సాధిస్తుందా? కాలమే సమాధానం చెబుతుంది. కానీ ఈ ఉద్యమం ఇప్పటికే ఒక విజయాన్ని సాధించింది. అది లక్షలాది మందిని ఆలోచింపజేసింది. అభివృద్ధి అంటే ఏమిటి? ప్రకృతితో మన సంబంధం ఎలా ఉండాలి? యువత పాత్ర ఏమిటి? ప్రభుత్వ బాధ్యత ఎక్కడ ప్రారంభమై ఎక్కడ ముగుస్తుంది? అనే

ఆదాయపు పన్ను.. ప్రజల ఆర్థిక బాధ్యత



రామ కిష్టయ్య సంగన భట్ల

భారత ఆర్థిక చైతన్యానికి సంకేతంగా నిలిచే జులై 24 ఆదాయపు పన్ను దినోత్సవం. ఇది కేవలం ఓ చట్టబద్ధమైన విధానం రోజు కాదు. ఇది ప్రజల ఆర్థిక బాధ్యతను, ప్రభుత్వానికి పౌరుల భాగస్వామ్యాన్ని, నైతికతను, పారదర్శకతను గుర్తుచేసే చైతన్య దినం. భారత దేశంలో ఆదాయపు పన్ను చట్టం మూలాలు బ్రిటిష్ కాలంలోకే వెళ్తాయి. 1857 సిపాయిల తిరుగు బాటుతో ఏర్పడిన ఆర్థిక లోటును తీర్చేందుకు 1860 జూలై 24న బ్రిటన్ ఆర్థిక మంత్రి సర్ జేమ్స్ విల్సన్ పర్యవేక్షణలో ఆదాయపు పన్ను విధానం రూపొందించబడింది. గవర్నర్ జనరల్ లార్డ్ కేనింగ్ మద్దతుతో తొలిసారిగా భారత దేశంలో ఆదాయపు పన్ను అమలులోకి వచ్చింది. ఈ చరిత్రాత్మక నిర్ణయం భారత ఆర్థిక పరిపక్వతకు నాంది పలికింది. ఈ చారిత్రికతకు గౌరవ సూచకంగా భారత ఆదాయపు పన్నుశాఖ 2010 నుంచి ప్రతి సంవత్సరం జూలై 24ను ఆదాయపు పన్ను దినంగా అధికారికంగా నిర్వహిస్తోంది.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పన్ను చెల్లింపుదారుల పట్ల కృతజ్ఞత ప్రకటిస్తూ అవగాహన కార్యక్రమాలు, సాంకేతిక శిక్షణలు, విజేతల సన్మానాలు నిర్వహించబడుతున్నాయి. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయపు పన్ను చట్టం 1961నాటి చట్టం, ఇది 1962 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చింది. ఈచట్టం ప్రకారం వ్యక్తులు, కంపెనీలు, భాగస్వామ్య సంస్థలు తమ ఆదాయానికి తగిన విధంగాపన్ను చెల్లించాల్సి ఉంటుంది. పన్ను వసూళ్లను పర్యవేక్షించే ఆదాయపు పన్ను శాఖ దీనిని నిష్పత్తో అమలు చేస్తోంది. భారత ఆర్థిక వ్యవస్థలో ఆదాయపుపన్ను కీలకమైన వన రుగా నిలుస్తోంది. దేశానికి వచ్చే మొత్తం పన్ను ఆదాయం లో సగానికి పైగా



ఆదాయపు పన్నుల ద్వారానేలభిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మాత్రమే ఆదాయపు పన్నుల ద్వారా రూ.10లక్షల కోట్లకు పైగా ఆదాయం నమోదైంది. ఈ ఆదాయంతోనే ప్రభుత్వం ఆరోగ్యం, విద్య, రక్షణ, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడు లు పెడుతోంది. పన్ను చెల్లించే వారికి సౌకర్యవంతంగా ఉండేలా ఆదాయపు పన్ను శాఖ అనేక సంస్కరణలను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా ఫేస్‌లెస్ అసెస్మెంట్ విధానం ద్వారా అవినీతి నివారణ, ఇఫైలింగ్ వేదిక ద్వారా సులభత, ప్రీఫిల్డ్ రిటర్న్‌లతో ప్రజలకు సమయాన్ని ఆదా చేసే మార్గం, డిజిటల్ చెల్లింపు పద్ధతుల ద్వారా పారదర్శకత పెరిగింది. అంతేకాక, ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుని పన్ను చెల్లింపుదారుల అనుభవాన్ని మెరుగుపరచడం జరిగింది. పన్ను విధానంలో సామాజిక సమతుల్యతకూ ప్రాధాన్యం ఇచ్చారు. అధిక ఆదాయం కలిగిన వారు అధిక పన్నుచెల్లిస్తే, తక్కువ ఆదాయం కలిగినవారు మినహాయింపులను పొందే విధంగా వ్యవస్థ రూపుదిద్దుకుంది. ఫలితంగా, సమాజంలోని బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయి.2023-24లో దేశవ్యాప్తంగా 8.2 కోట్లకు పైగా పన్ను చెల్లింపుదారులు నమోదయ్యారు. వారిలో 60శాతం పాత పన్నువిధానాన్ని ఎంచుకోగా, మిగిలిన వారు కొత్త పన్ను విధానాన్ని అనుసరించారు. ఇది ఆదాయ స్థాయిలను బట్టి వ్యక్తులు ఎంచుకునే స్వేచ్ఛను సూచిస్తుంది. ఇదే ప్రజల ఆర్థిక చైతన్యానికి నిదర్శనం. పన్ను చెల్లించడాన్ని నేరుగా చట్టబద్ధ కర్తవ్యంగా కాక, దేశానికి చేసే సేవగా భావించాల్సిన అవసరంఉంది. ప్రతి పౌరుడు తన ఆదాయానికి తగిన విధంగా పన్ను చెల్లిస్తే మాత్రమే సమాజంలో సమతుల్యత, అభివృద్ధి సాధ్యమవుతుంది. ఆదాయపు పన్ను దినం అంటే కేవలం పన్ను చట్టాన్ని గుర్తు చేసే రోజు కాదు. ఇది ప్రజల ఆర్థిక బాధ్యతకు గుర్తుగా నిలిచే అవిశ్రాంత పిలుపు. ఈ సందర్భంగా పన్ను చెల్లించు - దేశాన్ని నిర్మించు అనే నినాదం ప్రజల మనసుల్లో నాటుకోవాలి. జూలై 24 - ఇది దేశాభివృద్ధిలో పౌర సహకారానికి ఒక నిశ్చల గుర్తింపు, భవిష్యత్ భారత నిర్మాణానికి ప్రజల నైతిక

ఉపాధ్యాయుడే భవిష్యత్ మార్గదర్శి

తరిగోపుల నారాయణస్వామి

విద్య అనేది ఏ రాష్ట్రానికైనా సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధికి పునాది. ఆ పునాదిని నిర్మించే ప్రధాన శిల్పి ఉపాధ్యాయుడు. ఉపాధ్యాయుడు ప్రశాంతంగా, ఆత్మ విశ్వాసంతో, వృత్తిపరమైన గౌరవంతో పనిచేసినప్పుడే విద్యార్థి అభ్యసన ఫలితాలు మెరుగుపడతాయి. కానీ ఆంధ్రప్రదేశ్‌లో నేడు అనేక మంది ప్రభుత్వ ఉపాధ్యాయులుఎదుర్కొంటున్న పరిస్థితులను పరిశీలిస్తే, బోధన కంటేబోధనకు ఆటంకాలు ఎక్కువగా కనిపిస్తున్నాయనే భావన కలుగుతుంది. ఈ పరిస్థితి కేవలం ఉపాధ్యాయుని వ్యక్తిగత సమస్య కాదు, అది విద్యార్థి భవిష్యత్తు, పాఠశాల వాతావరణం, సమాజ అభివృద్ధితో ముడిపడి ఉన్న అంశం. ఒక ఉపాధ్యాయుని ప్రధాన బాధ్యత తరగతిగదిలో విద్యార్థులను బోధించడం. కానీ వాస్తవ పరిస్థితుల్లో బోధనేతర కార్యక్రమాలు రోజురోజుకూ పెరుగుతున్నాయనే అభిప్రాయం ఉపాధ్యాయుల్లో విస్తృతంగా వినిపిస్తోంది. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, సమావేశాలు, నివేదికలు, డేటా నమోదు, ప్రత్యేక కార్యక్రమాలు, పరిపాలనా పనులు వంటి బాధ్యతలుబోధన సమయాన్నే ప్రభావితం చేస్తున్నాయని పలువురు ఉపాధ్యాయులు భావిస్తున్నారు. తరగతి గదిలో గడపాల్సిన సమయం కార్యాలయ సంబంధిత పనుల్లో గడిస్తే, విద్యార్థుల అభ్యసన నాణ్యతపై దాని ప్రభావం సహజంగానే ఉంటుంది.విద్యార్థి ముందు నిలబడే ఉపాధ్యాయుడు కేవలం పాఠ్యపుస్తకాన్ని బోధించే వ్యక్తి కాదు. ఆయన ఆలోచింపజేసే మార్గదర్శి. విలువలను నాటే వ్యక్తిత్వ నిర్మాత. అలాంటి బాధ్యతలను నిర్వర్తించాలంటే ఉపాధ్యాయునికి మానసిక ప్రశాంతత అత్యవసరం. అయితే నిరంతర పరిపాలనా ఒత్తిళ్లు, తరచూ మారే ఆదేశాలు, అదనపు బాధ్యతలు, అనిశ్చితి వంటి అంశాలు బోధనపై ప్రభావం చూపే అవకాశాన్ని విస్మరించలేం. ఇటీవలి కాలంలో యాభై సంవత్సరాలు దాటిన ఉపాధ్యాయుల్లో కూడా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్‌కు సంబంధించిన ఆందోళనలు కనిపిస్తున్నాయి. అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులు మళ్లీ పరీక్షలకు సిద్ధం కావాల్సిన పరిస్థితి మానసిక ఒత్తిడిని పెంచుతుందని వారు భావిస్తున్నారు.జీవిత అనుభవం, బోధనా అనుభవం, కుటుంబ బాధ్యతలు, ఆరోగ్య సమస్యలు,వయస్సు వంటి అంశాల మధ్య పరీక్షలకు సిద్ధమవడం సులభం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. నాణ్యమైనవిద్య లక్ష్యం ఎంత ముఖ్యమో, ఆలక్ష్యాన్ని అమలు చేసే విధానం లో మానవీయ కోణం కూడా అంతేముఖ్యమనే చర్చ అవస రం. జిల్లాల పునర్వ్యవస్థీకరణ తరువాత ఉపాధ్యాయుల్లో కేటాయింపులపై ఏర్పడిన అనిశ్చితి కూడా చాలామందిలో ఆందోళనకు కారణమైంది. ఏ జిల్లాలో సేవలు కొనసాగు తాయో తెలియని పరిస్థితి కుటుంబ జీవితం, పిల్లల చదు వులు, వృద్ధుల సంరక్షణ వంటి అనేక అంశాలను ప్రభావి తం చేస్తుంది. ఉపాధ్యాయుడు పాఠశాలలో చిరునవ్వుతో కనిపించినా, మనసులో అనిశ్చితి ఉంటే అది బోధనలో ప్రతిఫలించే అవకాశం ఉంటుంది. ఆర్థిక అంశాలు కూడా ఉపాధ్యాయుల మనోధైర్యంపై ప్రభావం చూపుతాయి. పెండింగ్ డీఏలు, వేతన సవరణ ఆలస్యం, ఇతర ఆర్థిక అంశాలపై ఉపాధ్యాయ సంఘాలు తరచూ తమ ఆందోళ నలను వ్యక్తం చేస్తున్నాయి. ఆర్థిక భద్రత ఉద్యోగ సంతృ ప్తికి ఒక ముఖ్యమైన ఆధారం. కుటుంబ అవసరాలు,పిల్లల ఉన్నత విద్య, వైద్య ఖర్చులు, ద్రవ్యోల్బణం వంటి పరిస్థి తుల్లో ఆర్థిక అనిశ్చితి ఉద్యోగి మానసిక ప్రశాంతతను ప్రభావితం చేయవచ్చు. ఆర్జిత సెలవులు మంజూరులో ఆలస్యం లేదా పరిమితులపై కూడా ఉపాధ్యాయుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. విశ్రాంతి అనేది విలా సం కాదు, అది వృత్తి సామర్థ్యాన్ని నిలబెట్టే అవసరం. శారీరకంగా, మానసికంగా పునరుత్తేజం పొందిన ఉపా ధ్యాయుడే తరగతి గదిలో ఉత్సా హంగా బోధించగలడు. ఆదివారాలు, పండుగ సెలవులు, ఇతర విశ్రాంతి రోజుల్లో కూడా అధికారిక కార్యక్రమాలకు హాజరు కావాల్సి వస్తోం దని పలువురు ఉపాధ్యాయులు చెబుతున్నారు. కుటుంబం తో గడపాల్సిన సమయం తగ్గిపోతే కుటుంబ బంధాలపై ప్రభావం పడుతుంది. ఉపాధ్యాయుడు కూడా ఒక కుటుంబ సభ్యుడే. ఆయనకు కూడా వ్యక్తిగత జీవితం ఉంటుంది. వృత్తి, కుటుంబం మధ్య సమతుల్యత కోల్పోతే ఉద్యోగంపై ఆసక్తి తగ్గే ప్రమాదం ఉంది. పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం అవసరమే. కానీ అదే సమయంలో మిగతా తరగతుల విద్యార్థుల అభ్యసన కూడా సమానంగా ముఖ్యమే. ప్రారంభ తరగతులలో బలమైన పునాది ఏర్పడకపోతే పదో తరగతిలో మంచి ఫలితాలు ఆశించడం కష్టమే. కాబట్టి విద్యా విధానం మొత్తం పాఠశాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకోవాలి. ఒకే తరగతిపై అధిక దృష్టి కేంద్రీ కరిస్తే మిగతా తరగతుల అభ్యసనలో ఖాళీలు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. విద్య అనేది పరీక్షల కోసం మాత్రమే కాదు. జీవితాన్ని నిర్మించడానికి. పరీక్షలు అవసరమే కానీ పరీక్షలే విద్యకు కేంద్రబిందువుగా మారకూడదు. విద్యార్థిలో ప్రశ్నించే స్వభావం, సృజనాత్మకత, సహకార భావం, విలు వలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించడమే అసలు విద్య లక్ష్యం. ప్రభుత్వ పాఠశాలలపై సమాజం నమ్మకం పెరగాలంటే మొదట ఉపాధ్యాయుడిపై వ్యవస్థ నమ్మకం చూపాలి. ప్రతిసమస్యకు ఉపాధ్యాయుడినే బాధ్యు డిగా చూడకుండా, ఆయనకు అవసరమైన వనరులు, సమయం, శిక్షణ,మానసిక భరోసా, పరిపాలనా సహకారం అందించడం మరింత ప్రయోజనకరం. ఉపాధ్యాయుడు భాగస్వామి, కేవలం ఆదేశాలు అమలు చేసే ఉద్యోగి మాత్రమే కాదు. విద్యా విధానాల రూపకల్పనలో తరగతి గదిలో బోధిస్తున్న ఉపాధ్యాయుల అనుభవాలను కూడా వినాలి. పాఠశాల వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని నిర్ణయాలు తీసుకుంటే అమలు సులభమవుతుంది. పైస్థాయిలోరూపొందిన విధానాలు నేలస్థాయిలో ఎలాపని చేస్తున్నాయో నిరం

తిరుమల సమాచారం

31న టిటిడి ఖాళీ గోనె సంచుల ఇ-వేలం



తిరుమల,జులై 23ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలవేంకటేశ్వరస్వామి ఆలయంతో బాటు టిటిడి అనుబంధ ఆలయాల్లో వినియోగించిన ఖాళీ గోనె సంచులను ఇ వేలం వేయనున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి 2027 మార్చి 31 వరకు "రేట్ కాంట్రాక్ట్" ప్రాతిపదికన విక్రయించేందుకు ఈనెల 31న ఇ వేలం నిర్వహించనున్నట్లు టిటిడి తెలిపింది. ఈ వేలంలో పాల్గొనదలచిన ఆసక్తిగల వ్యక్తులు, సంస్థలు ఈనెల 30వ తేదీ సాయంత్రం లోపు కొనుగోలు పోర్టల్ ద్వారా 30వేల రూపాయలు ఇఎండీ చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.ఈ వేలానికి సంబంధించిన పూర్తి వివరాలను హెచ్‌టిటిపిఎస్://కొనుగోలు.ఎపి.జివొవి.ఇన్" వెబ్‌సైట్ ను సందర్శించవచ్చు. అదనపు సమాచారం కోసం టిటిడి జనరల్ మేనేజర్ (వేలాలు) కార్యాలయాన్ని 0877-2264429 నంబర్‌లో సంప్రదించగలరు.

శ్రీవాణి బ్రేక్ భక్తులకు తిరుమలలో లాంజ్

తిరుమల,జులై 23ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొం డలవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులతోబాటు ప్రతిరోజూ శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనానికి విచ్చేస్తున్న 1,500మంది భక్తులకు సులభంగా విశ్రాంతి తీసుకునేలా లాంజ్ ఏర్పాటుచేయాలని టిటిడి భావిస్తోంది. విమా నాశ్రయంలో ప్రయాణీకులు వేచివుండే లాంజ్‌లా తిరుమలలోనూ శ్రీవాణి భక్తులకు కల్పించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పరిశీలించారు. ఉదయం టిక్కెట్‌లు అందుకునే భక్తులేగాక ముందుగా ఆన్‌లైన్‌లో విడుదలైన ఈ దర్శన టిక్కెట్లతో వస్తున్న భక్తులకు గదులు సమకూర్చడం కొంత క్లిష్టంగా మారింది. ఈ నేపథ్యంలో ఉదయం నుండి సాయంత్రం 4గంటల వరకు దర్శనానికి వెళ్ళే వరకు ఈ భక్తులు ఎక్కడ విశ్రాంతి తీసుకోవాలనేది సమస్యగా మారింది. శ్రీవాణి భక్తుల కోసం నూతన ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం శ్రీవాణి దర్శన టికెట్లు మూడు నెలల ముందు 500 ఆన్ లైన్‌లో ,ప్రతి రోజు 500 కరెంట్ బుకింగ్ ఆన్‌లైన్‌లో, మరో 300 గతంలో విరాళాలిచ్చి టికెట్లు పొందని వారి కోసం కేటాయిస్తున్నారు. మరో 200 టికెట్లు రోజూ తిరుపతి విమా నాశ్రయంలో ఆఫ్ లైన్‌లో ఇస్తున్నారు. ఈ టికెట్లు పొందిన భక్తులకు గదులు కేటాయిస్తున్నారు. కరెంట్ బుకింగ్ లో టికెట్లు పొందిన వారికి అదే రోజు సాయంత్రం 4 గంటలకు టిటిడి దర్శనం కల్పిస్తోంది. ఉదయం 9 గంటలకు టికెట్లు తీసుకున్న భక్తులు సాయంత్రం 4 గంటల వరకు వేచి ఉండాల్సి వస్తోంది. వారికి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో విమా నాశ్రయం తరహాలో శ్రీవాణి భక్తులు వేచి ఉండేందుకు లాంజ్ నిర్మాణం చేయాలని ఆలోచన చేస్తున్నారు. రానున్న టిటిడి బోర్డు సమావేశంలో ఈ ప్రతిపాదనలు తయారుచేసి ఆమోదించే అవకాశం ఉంది.

భవిష్యత్తులో ఇలాంటి అపచారాలు పునరావృతం కాకుండా చర్యలు: మంత్రి ఆనం

తిరుమల,జులై 23ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల మొదటిఘాట్ రోడ్డులోని 7వ మైలు వద్ద ఇంజనేయస్వామి ఒక అడుగు విగ్రహ అపహరణకేసును కొన్ని గంటల్లోనే తిరుమల పోలీసులు చేదించడం అభినందనీయమని రాష్ట్రదేవాదాయమంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. నిందితుడ్ని పట్టుకున్న పోలీసులు దేవాలయాల వద్ద భద్రతను పటిష్టం చేయాలని ఆయన ఆదేశాలిచ్చారు. పక్కా ప్రణాళికతో వేగవంతమైన దర్యాప్తు జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో బాటు, స్వామి విగ్రహాన్ని సురక్షి తంగా స్వాధీనం చేసు కోవడం పోలీసుల సమర్థతకు, అంకితభావానికి నిదర్శనమని ఆయన కొనియాడారు.తిరుమల వంటి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రాల్లో భద్రతా వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అన్నారు. తిరుమలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన దేవాలయాల వద్ద భద్రతా ఏర్పాట్లను తక్షణమే పటిష్టం చేయాలని సంబంధిత దేవాదాయ, పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణాల్లో సిసిటీవీ నిఘాను నిరంతరం పర్యవేక్షి ంచాలని, భద్రతా సిబ్బంది గస్తీని పెంచి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. దేవతా విగ్రహాలను అపహరించడం,ఆలయ ఆస్తులు, సెంటిమెంట్లతో ఆడుకునే దుశ్చర్యలకు పాల్పడే వారిపై కూటమి ప్రభుత్వం అత్యంత కఠినమైన వైఖరిని అవలంబిస్తుందని మంత్రి హెచ్చ రిం చారు. కోట్ల మంది భక్తుల నమ్మకాలకు, భావోద్వేగాలకు భంగం కలిగించే ప్రయ త్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని తేల్చిచెప్పారు. భవి ష్యత్తులో ఏ పుణ్యక్షేత్రంలోనూ ఇలాంటి అపచారాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన




శాస్త్రోక్తంగా ఆంజనేయవిగ్రహం పునఃప్రతిష్ట

తిరుమల,జులై 23ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని ఏడో మైలు వద్ద ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం సమీపంలో చోరీకి గురైన ఆంజనేయ స్వామి విగ్రహాన్ని గురువారం ఉదయం యధావిధిగా శాస్త్రోక్తంగా పున: ప్రతిష్టాపన చేశారు. ఇక్కడ పూజలందుకునే విగ్రహాన్ని చోరీ చేసిన విషయం విదితమే. పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో టిటిడి అర్చకులు తిరిగి అంతే వేగంగా పున:ప్రతిష్టించే పనులు చేపట్టారు. టిటిడి ఆగమ సంప్రదాయాల ప్రకారం పుణ్యాహ వచనం, జల సంప్రోక్షణం తదితర శాస్త్రోక్త క్రతువులు నిర్వహించి, గురువారం ఉదయం అదే ప్రదేశంలో విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించినట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెల్లడించారు. ఈ ఘటనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సిసి కెమెరాల నిఘా, విజిలెన్స్ సిబ్బంది అప్రమత్తత, జిల్లా పోలీసులతో సమన్వయం కారణంగా అత్యంత తక్కువ సమయంలో నిందితుడిని గుర్తించి విగ్రహాన్ని తిరిగి తీసుకురావడం సాధ్యమైందని అదనపు ఇఒ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఘాట్ రోడ్డులోని చిన్న దేవాలయాలు, విగ్రహాలకు రక్షణగా గ్రిల్స్ ఏర్పాటు చేయడంతో పాటు మరింత నాణ్యమైన సిసి కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి ్మ,తిరుమల ఎఎస్పీ రామకృష్ణ,వివిఎస్‌ఒ సురేంద్ర, ఇతర అధికారులు,అర్చకులు పాల్గొన్నారు.

విగ్రహం మాయం వెనుక భూమన హస్తం

జనసేన నేత కిరణ్ రాయల్ సంచలన వ్యాఖ్యలు



తిరుపతి,జులై 23ప్రభాతవార్తప్రతినిధి: అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉన్న తిరుమల ఘాట్‌లో ఏడవమైలు వద్ద ఆంజనేయస్వామి విగ్రహాన్ని చోరీచేసుకెళ్ళిన ఘటన వెనుక వైసిపి నేత భూమన హస్తం ఉందని జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి నేత కిరణ్‌రాయల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమల నడక మా ర్గంలో విగ్రహ మాయంపై భూమన అనవసర రార్థాంతం చేశాడని,ఆవిగ్రహం మాయం చేయడం వెనుక భూమన హస్తం ఉందన్న అనుమానం ఉందని ఆరోపణలు చేశారు. 2019 -24మధ్య వైసిపి హయాంలో భూమన తిరుపతి పరిసరాల్లో భారీగా భూకబ్జాలకు పాల్పడ్డారని, 1వందకోట్ల విలువచేసే భూ ములను కబ్జా చేశారని ఆరోపించారు. తిరుపతి పరిసరాల్లోని మంగళం, తిరుచానూరులో 16ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించారని కిరణ్‌రాయల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తిరుపతి, పరిసర ప్రాంతాల్లో భూమన బాధితులు చాలా మంది ఉన్నారని, భూమన బాధితులు ముందుకు రండి భూకబ్జాకు పాల్పడలేదని భూమన ఇప్పుడు ప్రమాణం చేయగలడా..? అని ప్రశ్నించారు.

క్వాంటం పరిశోధనలకు అమరావతి అత్యుత్తమం

సిఎం చంద్రబాబుతో క్వాంటినమ్ టెక్నాలజీస్ సిఇఒ రాజీబ్ హజ్రా భేటీ



సీఎం చంద్రబాబుతో భేటీ అయిన క్వాంటినమ్ టెక్నాలజీస్ సీఈఓ రాజీబ్ హజ్రా

విజయవాడ, జులై 23,ప్రభాతవార్తప్రతినిధి: క్వాంటం కంప్యూటింగ్ సహా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి టెక్నాలజీలు రాష్ట్ర, దేశాభివృద్ధికి తోడ్పడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భవిష్యత్ టెక్నాలజీగా క్వాంటం కంప్యూటింగ్ రంగాన్ని గుర్తించి అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం పని చేయటం ప్రారంభిస్తుందని, ఇప్పటికే క్వాంటం టెస్టింగ్ ఫెసిలిటీలు ఏపీలో పని ప్రారంభించాయని వెల్లడించారు. అంతర్జాతీయస్థాయి ఫుల్‌స్టాక్ క్వాంటం కంప్యూటింగ్ కంపెనీ క్వాంటినమ్ సంస్థ సీఈఓ రాజీబ్ హజ్రా సహా ఆ సంస్థ ప్రతినిధులు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అమరావతి క్వాంటం వ్యాలీని క్వాంటం ఇన్నోవేషన్ సహ పరిశోధనలు తదితర అంశాల్లో కీలకమైన హబ్ గా తయారు చేసేందుకు వ్యూహాత్మక భాగస్వామ్యాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో క్వాంటినమ్ సంస్థ సీఈఓ చర్చించారు. జాతీయ క్వాంటం మిషన్‌కు అనుగుణంగా ప్రపంచస్థాయి ఎకోసిస్టంను అభివృద్ధి చేసేందుకు ఏపీతో భాగస్వామ్యం కుదుర్చుకునేందుకు క్వాంటినమ్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. క్వాంటం నైపుణ్యాలు, ఏఐ ఎనేబుల్డ్ క్వాంటం అప్లికేషన్లు, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ రీసెర్చి, స్టార్టప్ ఇంక్యుబేషన్ టెక్నాలజీలపై పనిచేయాలని సీఎం సూచించారు. గతంలో ఐటీని ప్రోత్సహించామని ఇప్పుడు ఏఐ, క్వాంటం టెక్నాలజీల ద్వారా వేగంగా సమస్యలకు పరిష్కారం అందించాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. క్వాంటం పరిశోధనలకు ఏపీ అమరావతి అత్యుత్తమ ప్రాంతమని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీలో క్వాంటం కంప్యూటర్ పరికరాల ఉత్పత్తితో పాటు అల్గారిథమ్స్ వరకూ సహకారం అందించేందుకు తాము సిద్ధమని క్వాంటినమ్ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఉపాధ్యక్షుడు సీతారామకృష్ణ, అమరావతి క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్ తదితరులు హాజరయ్యారు.

గోదావరి, కావేరి నదుల అనుసంధానంతో

నీటి సమస్యలకు చెక్: మంత్రి పార్థసారధి




మంత్రి పార్థసారధి, కమిషనర్ విశ్వనాథన్


విజయవాడ.జులై23,ప్రభాతవార్తప్రతినిధి: గోదా వరి, కావేరి నదుల అనుసంధానంతో మంచి, సాగునీటి సమస్యలకు చెక్ పెట్టవచ్చని రాష్ట్ర సమాచార,పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గురు వారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పార్థసారథి వెల్లడించారు. క్యాబినేట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పలు సమస్యలపై దిశానిర్దేశం చేశారని ముఖ్యంగా ఎల్ నినో ప్రభావంతో రైతులు సాంప్రదాయ పంటలు వేయటం వల్ల సకాలంలో సాగు నీరు అందక పోతే నష్టపో తారన్న అభిప్రాయం ముఖ్యమంత్రి వ్యక్తం చేశారని తెలిపారు.ఈ ఏడాది ఎల్ నినో ప్రభా వం ఆగస్టు తరువాత మరింత తీవ్రంగా ఉం డనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు.ఈ ఏడాది సాధారణం కంటే 51 శాతం కంటే ఎక్కువగా వర్షపాతం తగ్గదల ఉంటుందని, దీంతో రైతులు సాగునీటి కష్టాలు ఎదుర్కోనే పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కావున రైతులు ఈ ఏడాది నీటి ఎద్దడిని ఎదుర్కొనే ఆరుతడి పంటల సాగు వైపు మొగ్గు చూపాలని తద్వారా ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం నుండి తప్పించుకోవచ్చని సూచిం చారు. అంతేకాకుండా భూగర్భ జలాలు సైతం అడుగంటే ప్రమాదం పొంచి ఉందని హెచ్చ రించారు.బోర్లు వేసి వ్యవసాయం చేద్దాం అనే ఆలోచనను రైతులు చేయవద్దని కోరారు.దీంతో భూగర్భ జలాలు మరింత అటుగంటే ప్రమాదం పొంచి ఉందని మంత్రి పార్థసారథి అన్నారు. పోలవరం వద్ద గోదావరి నది ప్రతి ఏడాది ఈ సమయానికి దాదాపు లక్ష క్యూసెక్కుల వరద నీరు ప్రవహించేదని కాని ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా పడటంతో ఈ ఏడాది కేవలం 35 నుండి 38వేల క్యూసెక్కుల వరద నీరు మాత్రమే ప్రవహిస్తోందని దీంతో గోదావరి,కృష్ణా పరివాహక ప్రాంతాల్లో సాగు నీరు అందని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఒక వేళ మంచి వర్షాలు పడితే మంచిదే కాని ఎల్ నినో ప్రభావం పై రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గోదావరి, కృష్ణా జలాలతో సాగు చేసే రైతులు ఇప్పటికే 70శాతం మంది రైతులు నాట్లు వేశారని, కాని ఇప్పటి వరకు నాట్లు వేయని రైతు లు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. గోదావరి, కావేరి నదుల అనుసంధానంపై కేం ద్రం సానుకూ లంగా ఉండటం హర్షనీయమన్నారు. నదుల అనుసంధానం తెలంగాణా,ఏపి,తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు ప్రయోజనకరంగా ఉం టుందని, అంతే కాకుండా ఈ నాలుగు రాష్ట్రా ల్లోని రైతులకు మరింత ప్రయోజనం చేకూరు తుందని ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నా రన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు గేమ్ ఛేంజర్ గా నిలవనుందని, ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమానా శ్రయాన్ని ప్రారంభించ నున్నారని మంత్రి పార్థసారథి తెలిపారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రభు త్వం సిద్ధం చేస్తోందన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సం చాలకులు కెఎస్.విశ్వనాథన్ పాల్గొన్నారు.

రూ.5,092కోట్లతో ట్రాన్స్‌కో గ్రిడ్ బలోపేతం

ప్రాజెక్టుల పురోగతిపై విజయానంద్ సమీక్ష



విజయవాడ, జులై 23,ప్రభాతవార్తప్రతినిధి: భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ప్రసార వ్యవస్థను మరింత బలోపేతం చేసి, అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏపీట్రాన్స్‌కో చేపడుతున్న 400 కేవీ, 220 కేవీ, 132 కేవీ ఎక్స్‌ట్రా హై వోల్టేజ్ ప్రసార ప్రాజెక్టుల పురోగతిపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపిట్రాన్స్కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్ , డైరెక్టర్లు ఏ వి కె భాస్కర్, జీవి రావు, వెంకట రమణ మూర్తి, సీ ఈలు, యస్‌ఈలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అమలులో ఉన్న ప్రాజెక్టుల పురోగతి, రానున్న పెట్టుబడులు, భవిష్యత్ కార్యాచరణ, కీలక ప్రసార మౌలిక సదుపాయాల నిర్మాణాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రూ.5,092 కోట్ల అంచనా వ్యయంతో 60 ప్రధాన ప్రసార ప్రాజెక్టులు వివిధ దశల్లో అమలులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రానికి అదనంగా 14,296 ఎంవీఏల ట్రాన్స్‌ఫర్మేషన్ సామర్థం, 1,760 సర్క్యూట్ కిలోమీటర్ల ప్రసార లైన్లు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. దీంతో విద్యుత్ ప్రసార సామర్థం మరింత పెరగడంతో పాటు ప్రాంతాల మధ్య గ్రిడ్ అనుసంధానం బలోపేతమై, రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా, విశ్వసనీయంగా మారనుందని వివరించారు. త్వరలో పూర్తి కానున్న ప్రాజెక్టులపై కూడా విజయానంద్ సమీక్ష నిర్వహించారు. రూ. 3,507 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 36 ప్రధాన ప్రసార ప్రాజెక్టులు (400 కేవీ, 220 కేవీ, 132 కేవీ) రానున్న ఆరు నెలల్లో ప్రారంభానికి సిద్ధమవుతున్నాయని తెలిపారు.



నవమల్లెతీగను ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత

సామాజిక ప్రయోజనమే సాహిత్యానికి హేతువు: మంత్రి సవిత

విజయవాడ,జులై23,ప్రభాతవార్తప్రతినిధి: సామాజిక ప్రయోజనమే సాహిత్యానికి హేతువుగా నిలవాలని ఏపీ చేనేత,జౌళి,హస్తకళలు,బీసీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్.సవిత అన్నారు.ఏ ప్రక్రియలో రాసినప్పటికి సాహిత్యం జనజాగృతంగా ఉండాలన్నారు.సమకాలీన పరిస్థితులతో పాటుగా,గతాన్ని గుర్తు చేస్తూ, వర్తమానంలో చోటు చేసుకున్న అవగతం చేసుకుంటూ రేపటి తరానికి మంచి వారధిని నిర్మించే దిశలో రచనలు ఉండాలన్నారు.రచయిత,రచయిత్రి స్వేచ్ఛగానే తమ భావవక్తీకరణ చేయాలని, అయితే ఇతరుల భావోద్వేగాలకు భంగం కలిగించకూడదన్నారు. కలిమిశ్రీ సంపాదకత్వంలో నవమల్లెతీగ శత సంచికని ఏపీ సచివాలయంలో సవిత ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ప్రముఖ చిత్రకారుల ముఖచిత్రాలతో ఇలాంటి ప్రత్యేక సంచికలు వెలువరించేవన్నారు. ప్రచురణలు కనుమరుగవుతున్న నేటి కాలంలో ప్రత్యేక సంపుటికి తీసుకురావడం గొప్ప సాహసమన్నారు. సాహిత్యాన్ని ప్రధానంగా చేసుకుని సాహితీవేత్తలతో పాటు యువతను, మహిళలను అన్నిరకాల పాఠకుల్ని ఆకట్టుకునే విధంగా పత్రికను రూపొందిస్తున్న సంపాదకులను అభినందించారు.

జొన్నగిరి ఇకపై 'స్వర్ణగిరి' గోల్డ్ మైన్స్

అధికారికంగా పేరు మార్చిన రాష్ట్ర ప్రభుత్వం

విజయవాడ, జులై 23,ప్రభాతవార్తప్రతినిధి: కర్నూలు జిల్లాలోని జొన్నగిరి గోల్డ్ మైన్ పేరును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 'స్వర్ణగిరి గోల్డ్ మైన్'గా మార్చింది. జొన్నగిరి గోల్డ్ మైన్ పేరును అధికారికంగా మార్చాలని రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి చేయగా ఆ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఈ మేరకు ఆదేశాలు ఇచ్చారు. ఇకపై మైనింగ్ ప్లాన్లు, చట్టపరమైన అనుమతులు, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ , పర్యావరణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ తదితర అధికారిక రికార్డుల్లో కూడా స్వర్ణగిరి గోల్డ్ మైన్' పేరును నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రైవేట్ రంగంలో ఏర్పాటైన తొలిబంగారు గనిగా గుర్తింపు పొందిన ఈ గని భవిష్యత్తులో ప్రముఖ బంగారం ఉత్పత్తి కేంద్రంగా ఎదిగే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. కర్నూలుజిల్లా తుగ్గలి మండలం పరిధిలోని పగిడి రాయి, జొన్నగిరి, ఎర్రగుడి గ్రామాల సరిహద్దుల్లో ఈ బంగారు గని విస్తరించి ఉంది. మొత్తం 597.820 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఈ గనిలో ప్రధానంగా బంగారాన్ని వెలికితీస్తున్నారు. దీంతో పాటు వెండి, రాగి, సీసం, జింక్ వంటి ఇతర ఖనిజాలనుకూడా తవ్వుతున్నారు.బంగారం వెలికితీత కోసం జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ప్రభు త్వం 30 సంవత్సరాల మైనింగ్ లీజును మంజూరు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈయేడాది జూన్‌లో గనిని సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన ప్రాసెసింగ్ ప్లాంట్‌లో వాణిజ్య బంగారం ఉత్పత్తిని లాంఛనంగా ప్రారంభించారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా అమరావతి: మంత్రి గొట్టిపాటి



విజయవాడ.జులై23,ప్రభాతవార్తప్రతినిధి: అమరావతి త్వరలోనే ఒక అంత ర్జాతీయ స్థాయి ఎడ్యుకేషన్ హబ్‌గా మారబోతోందని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేసారు. త్వరలోనే ఇక్కడ భారీ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీతో పాటు ప్రముఖ కళాశాలలు ఏర్పాటు కాబోతున్నాయని వెల్లడించారు. అమరావతిలో భవనాల నిర్మాణాలు అద్భు తంగా సాగుతున్నాయని, భవిష్యత్తులో ఇది అత్యంత అద్భుతమైన నివాస యోగ్యమైన నగరంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ఐకానిక్ భవనాలకు సంబంధించిన మొదటి డైమండ్ నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి 12 ఫ్లోర్లు సిద్ధమవుతాయని ప్రకటించారు. రాజధాని విషయంలో వైసీపీ అధినేత జగన్ అనవసర గందరగోళం సృష్టిస్తూ ప్రజలను తికమక పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. జగన్ కనీసం ఒక్కసారైనా నేరుగా వచ్చి అమరావతిలో జరుగుతున్న అభివృద్ధిని కళ్లారా చూడాలని హితవు పలికారు. రాజధాని నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రైతుల చలవ వల్లే ఈరోజు అమరావతిలో ఇంతటి భారీ నిర్మాణాలు సాధ్యమ వుతున్నాయని మంత్రి కొనియాడారు. వారి త్యాగాలను కూటమి ప్రభుత్వం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు.

మాజీ మంత్రి అప్పలరాజు అరెస్టుతో

పలాస-కాశీబుగ్గలో ఉత్కంఠ

144 సెక్షన్ అమలు, పోలీస్ స్టేషన్‌కు వెళ్లే రహదారులన్నీ దిగ్బంధం

పేరాడ తిలక్‌పై పోలీస్ కేసు నమోదు

పలాస (శ్రీకాకుళం జిల్లా), జులై 23 ప్రభాతవార్త :పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ఇంగిలిగాం పారిశ్రామిక వాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని కూడా రాజకీయ కక్ష సాధింపు కోసం ఆయుధంగా మార్చుకునే స్థాయికి కూటమి ప్రభుత్వం దిగజారిపోయిందనే ఆరోపణలు పలాస నియోజక వర్గం వైసిపి శ్రేణుల్లో వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు రెండవ కుమారుడు 18 యేళ్ల అరవ్ వర్మ ద్విచక్ర వాహనం నడుపుతూ రోడ్డు ప్రమా దానికి కారకుడయ్యాడన్న ఆరోపణలపై రోడ్డు ప్రమాదానికి సంబంధించిన సెక్షన్లు కాకుండా, ఏకంగా హత్యానేరం అభియోగాలు మోపి అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపించడం జరిగింది. అయితే అదే కేసులో ఏ3 ముద్దాయిగా ఉన్న డా. సీదిరి అప్పలరాజును బుధవారం రాత్రి అరెస్టు చేయడం చూస్తే ఒక మత్స్యకార వైసీపీ నాయకుడి కుటుంబాన్ని రాజకీయంగా వేధించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా మారిందని ఈ సంఘటనతో తేటతెల్లమైందని వైసిపి నాయకులు పేర్కొంటున్నారు. మరి టీడీపీ నాయకులు, మంత్రులు, వారి కుటుంబ సభ్యులు, అనుచరుల వలన జరిగిన రోడ్డు ప్రమాదాలన్నింటికీ ఇదే సిద్ధాంతం వర్తింపజేస్తారా..? అని వైసీపీ శ్రేణులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి, ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రశ్నిస్తున్న నాయకులను కేసుల్లో ఇరికించి వారి గొంతునొక్కాలన్నదే ఈ అరెస్టుల వెనుక కనిపిస్తున్న కుట్ర అని పలువురు పేర్కొంటున్నారు.


వైసిపి నాయకుడు పేరాడ తిలక్ అరెస్ట్ : మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించిన సందర్భంగా బుధవారం రాత్రి సుమారు 2 గంటలకు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో మాజీ మంత్రి డా. సీదిరి అప్పలరాజు అరెస్టును నిరసిస్తూ కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ వద్ద వైసీపీ పార్టీ కి చెందిన పేరాడ తిలక్ మరి కొంత మంది అనుచరులతో కలిసి నినాదాలు చేస్తూ మానవహారం నిర్వహించి సాధారణ ప్రజానీకం రాకపోకలను అడ్డుకొన్నారు. ఈ సమయంలో అక్కడ ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది మానవహారం చేయవద్దని తెలిపారు. అయితే అక్కడ నుండి తప్పుకోమని పోలీసులను బెదిరించి వారి విధులకు ఆటంకం కలిగించడం వలన విధులలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ వైసీపీ నాయకులు తమ విధులకు ఆటంకం కలిగించారని పేరాడ తిలక్, అతని అనుచరులు కొంత మందిపై కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో



ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి వైసీపీ నేత పేరాడ తిలక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని కాశీబుగ్గ పోలీసులు తెలిపారు.

పలాసలో 144 సెక్షన్ అమలు: మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అరెస్ట్ కు నిరసనగా పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యగా కాశీబుగ్గ పోలీసులు 144 సెక్షన్ ను అమలు చేశారు. ఎమర్జెన్సీ ని తలపించే విధంగా పోలీస్ స్టేషన్ కు వెళ్లే రహదారులలో బారికేడ్లు పెట్టి భారీగా పోలీసు లను మోహరించారు. దీని వలన ఆయా ప్రాంతాల్లో నివసించే ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. కాగా రాత్రి అదుపులోకి తీసుకున్న డాక్టర్ అప్పలరాజును గురువారం 12 గంటల వరకు పోలీస్ స్టేషన్ లోనే ఉంచారు. ఈ సమాచారం తెలుసుకున్న వైసిపి పార్టీ శ్రేణులు పోలీస్ స్టేషన్ కు తరలి వచ్చేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. డాక్టర్ అప్పలరాజుకు వైద్య పరీక్షలు అనంతరం పలాస కోర్టు కు తీసుకువెళ్లి సబ్ జడ్జి ముందు హాజరు పరిచారు.

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎన్డీయే పక్షాల నిరసన



విశాఖపట్నం, జులై 23: న్యూఢిల్లీ పార్లమెంట్ భవన ప్రాంగణంలో ఎన్డీయే కూటమికి మద్దతుగా, కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా పలువురు ఎంపీలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ తరఫున రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం మోసపూరిత వైఖరితో దేశంలోని యువతను పక్కదోవ పట్టిస్తోందని, వారి భవిష్యత్తుతో ఆడుకుంటోందని ఎంపీలు మండిపడ్డారు. ఎన్డీయే పక్షాల ఎంపీలతో కలిసి రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ నిరసన తెలపడమే కాకుం డా, యువతను వంచి స్తున్న కాంగ్రెస్ పాలసీ లను తీవ్రంగా నిరసిం చారు.దేశ ప్రయోజ నా లు, యువత సంక్షే మం దృష్ట్యాఎన్డీయే ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

నేడు పోలవరం జిల్లాకు సిఎం చంద్రబాబు

యం.పి.టి.యం సమావేశ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

పోలవరం జిల్లా ప్రతినిధి జులై 23 ప్రభాత వార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు పోలవరం జిల్లాలో(రంపచోడవరం)లో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన పురస్కరించుకొని మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. హెలిప్యాడ్, యం. పి. టీ. యం సమావేశం నిర్వహించే పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, సి. యం. ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వరావు,జె. సి. ప్రశాంత్ కుమార్,రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి, మఠం విజయ్ భాస్కర్,ఉమ్మడి విశాఖ జిల్లా డీసీఎంస్ చైర్మన్, రంపచోడవరం పరిశీలకులు కోట్ని బాలాజీ, అరకు పార్లమెంట్ టీ డి పి అధ్యక్షురాలు తేజవతి, మాజీ యం యల్ ఏ బాబురామేష్,సుభాని, పెద్దిరాజు తదితరులు ఉన్నారు.




24-7Pg6exHMNWJQE.qxd:24-7Pg6exHMNWJQE.qxd 1/1/02 7:14 AM Page 1

జి.ఓ నం.3ని పునరుద్ధరిస్తాం

గిరిజనుల ప్రయోజనాలు పరిరక్షిస్తాం: మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



విజయవాడ,జులై 23,ప్రభాతవార్తప్రతినిధి: గిరిజన హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా బలమైన చట్టం తీసుకొస్తామని ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. గిరిజన సంఘాల నుంచి వచ్చిన సూచనలు, వినతులను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గుమ్మిడి సంధ్యారాణి, ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ జీవో నంబర్3 పునరుద్ధరణతో పాటు గిరిజనుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. జీవో నంబర్3కు కూటమి ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగానీ ఏనాడూ వ్యతిరేకం కాదని, ఆదివాసీలకు శాశ్వత న్యాయం జరిగేలా చట్టపరంగా బలమైన పరిష్కారం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. జీవో3 చరిత్రను వివరిస్తూ.. 1986లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జీవో275 ద్వారా గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. అనంతరం 2000 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీవో నంబర్3ను ప్రవేశపెట్టి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులను 100 శాతం స్థానిక గిరిజనులకే కేటాయించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. సుప్రీంకోర్టులో జీవో నంబర్ 3 రద్దుకు గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని మంత్రి విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీవో3 పునరుద్ధరణకు నూటికి నూరు శాతం సానుకూలంగా ఉన్నారని, ఈసారి తీసుకొచ్చే చట్టం కోర్టుల్లోనూ నిలిచేలా అందరూ సహకరించాలని మంత్రి కోరారు. గిరిజనుల భూహక్కులను పరిరక్షించే 1/70 చట్టం ఉందని అది వారి ప్రాథమిక హక్కు అని, దానిని ఏ ప్రభుత్వం కూడా పక్కన పెట్టబోదని మంత్రి స్పష్టం చేశారు. ఈ అంశంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను గిరిజనులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.



గురువారం న్యూఢిల్లీలో బిజెపి కార్యనిర్వాహక కార్యదర్శి బిఎల్ సంతోష్‌తో జనసేన ఎంపిలు

బిఎల్ సంతోష్‌ని కలిసిన జనసేన ఎంపీలు

విజయవాడ.జులై 23,ప్రభాతవార్తప్రతినిధి: భారతీయ జనతాపార్టీ ప్రధాన (ప్రచార) కార్యదర్శి బిఎల్ సంతోష్ ని గురువారం ఢిల్లీలో జనసేన ఎంపీలు లింగమనేని రమేష్ , వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా సంతోష్‌ని జనసేన ఎంపీలు సత్కరించారు. మోదీ నాయకత్వంలో భారత దేశ అభ్యున్నతికి కూటమి పక్షాలన్ని సంఘటితంగా కృషి చేద్దామని సంతోష్ వ్యాఖ్యానించారు.

విజయవాడ, విశాఖపట్నంలో కేంద్ర జిఎస్‌టిఎటి బెంచ్‌ల ప్రారంభం

విజయవాడ,జులై23,ప్రభాతవార్తప్రతినిధి: కేంద్ర గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (జీఎస్‌టీఏటీ) విజయవాడ, విశాఖపట్నం బెంచ్‌లు గురువారం ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమాన్ని కేంద్ర జీఎస్‌టీఏటీ ఉపాధ్యక్షులు. సభ్యులు (న్యాయ), (ఆంధ్రప్రదేశ్) భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంచ్‌ల ప్రారంభోత్సవం ఒక చారిత్రక మైలురాయి అన్నారు. రెండు బెంచ్‌లలోనూ అప్పీళ్ల విచారణలు ప్రారంభోత్సవం జరిగిన అదే రోజే ప్రారం భమయ్యాయన్నారు. పన్ను చెల్లింపుదారులకు వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవం తమైన న్యాయాన్ని అందించడంతోపాటు, కేంద్ర జీఎస్‌టీ అప్పీళ్ల విచారణలో ఏకరూపత, సమర్థతను నిర్ధారించడం పట్ల ట్రిబ్యునల్ నిబద్ధత కలిగి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌టీఏటీ (ఆంధ్రప్రదేశ్) సభ్యులు (సాంకేతిక) సతీష్ కుమార్ అగర్వాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ ఎ.బాబు, స్పెషల్ కమిషనర్ నూతులపాటి సౌమ్య, కమిషనర్ (అప్పీ ల్స్) దేవేష్ గుప్తా, కమిషనర్ (కస్టమ్స్) ఆర్కే రామన్, కమిషనర్ (సీజీ ఎస్‌టీ) అరుణ్ రిచర్డ్, అదనపు కమిషనర్ (కస్టమ్స్) లక్ష్మీ నారాయణ, అదనపు కమిషనర్ (సీజీఎస్‌టీ) జి రాజుయాదవ్, డిప్యూటీ రిజిస్ట్రార్ (జీఎస్‌టీఏటీ ఏపీ) వివిఎస్ కిషోర్ రాయలు,కోర్టుఅధికారి (జీఎస్‌టీఏటీ ఏపీ) వినయ్ కృష్ణ దాసి, కోర్టు అధికారి (జీఎస్‌టీఏటీ ఏపీ) సి.హెచ్.ప్రత్యూష, అకౌంట్స్ అధికారి (జీఎస్‌టీఏటీ ఏపీ) శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు చెందిన ట్యాక్స్ బార్ సీనియర్ సభ్యులు, ట్యాక్స్ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆఫీస్‌పై దాడిని ఖండిస్తున్నాం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

విజయవాడ.జులై23,ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై బిజెపి మూకల దాడిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఈశ్వరయ్య నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. రాహుల్, ప్రియాంక గాంధీ అరెస్టులకు నిరసనగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ర్యాలీపై బిజెపి ఘర్షణకు దిగటం దుర్మార్గం. నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా ఒక బాధ్యతాయుత స్థానంలో ఉన్నారనే విషయాన్ని విస్మరించి, కేవలం బిజెపి నేతగానే శ్రేణులు చూడటం అవివేకమన్నారు. బిజెపి దాడుల వెనక రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఉండి ఉంటుందన్న పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు లేకుండా ఏపీలో బిజెపి దాడులకు తెగబడే సాహసం చేయలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులు, ఉన్మాద చర్యలు అత్యంత హేయం. దాడికిపాల్పడిన బిజెపి మూకలను తక్షణమే అరెస్ట్ చేయాలని కోరుతున్నామన్నారు.

నాగరాజు పోలీసు కస్టడీ విచారణపై తీర్పు రిజర్వ్

విజయవాడ,జులై 23,ప్రభాతవార్తప్రతినిధి: గాదె సాయికృష్ణ కేసులో నిందితుడిగా ఉన్న కృష్ణలంక పీఎస్ సస్పెండెడ్ సీఐ నాగరాజు పోలీసు కస్టడీ విచారణపై సుప్రీంకోర్ట్ తీర్పు రిజర్వ్ చేసింది. సిఐడి కస్టడీలో నాగరాజును విచారించేందుకు హైకోర్టు షరతులు విధించింది. హైకోర్టు షరతులను సుప్రీంకోర్టులో ఏపీ సీఐడీ సవాలు చేసింది.జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం సీఐడీ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ విచారణకోసం నాగరాజును 160కి.మీ. తీసుకొచ్చి మళ్లీపంపించాల్సి ఉంటుందని సీఐడీ స్పష్టం చేసింది.

ఇలా చేస్తే కేసు దర్యాప్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని సీఐడీ తెలిపింది. ఇరు వర్గాల వాదనల తర్వాత సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలు రద్దు చేయండి: హైకోర్టు

విజయవాడ.జులై 23,ప్రభాతవార్తప్రతినిధి: వైఎస్సార్సీపీ నాయకుడు పేర్ని నాని, ఆయన కుమారుడు మచిలీపట్నంలో పంపిణీ చేసిన నకిలీ ఇంటి పట్టాలను రద్దు చేయడానికి నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉన్నతాధికారులను ఆదేశించింది. రోడ్లు, శ్మశాన వాటికలు,డ్రైనేజీ, పోరంబోకు వంటి ప్రభుత్వ భూముల్లో పట్టాల అక్రమ పంపిణీకి సంబంధించిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న అధికారులపై తీసుకున్న చర్యల గురించి నివేదిక సమర్పించాలని కూడా కోర్టు ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఈమేరకు ఉత్తర్వులిచ్చింది. మచిలీపట్నంలో ఎన్నికలకు ముందు వైఎస్సార్సీపీ నేత నాని, ఆయన కుమారుడు కిట్టు, వైఎస్సార్సీపీ నాయకులు నకిలీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ ఈ వ్యవహారంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు జాప్యం చేస్తున్నారంటూ టీడీపీ నేత ఐ. దిలీప్‌కుమార్ గతేడాది హైకోర్టులో పిల్‌వేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాది మల్లవోలు నిఖిత వాదనలు వినిపించారు. నకిలీ పట్టాలు పంపిణీ చేసింది వాస్తవమేనంటూ అధికారులు తేల్చారన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం నకిలీ పట్టాల రద్దుకు నాలుగు వారాల్లో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. పేర్ని నాని తరఫున న్యాయవాది వై.నాగిరెడ్డి వాదనలు వినిపించారు. రాజకీయ ప్రయోజనం కోసం ఈ పిల్ దాఖలు చేశారన్నారు. పిటిషనర్‌పై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ విషయాలను పిల్‌లో దాచి పెట్టారన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం వాస్తవాలను గోప్యంగా ఉంచి పిల్ దాఖలు చేసినట్లు తేలితే పిటిషనర్‌కు ఖర్చులు విధిస్తామని స్పష్టం చేసింది.

ఎండుతున్న పంటలు..కుములుతున్న రైతులు

ఎల్‌నినోతో తగ్గిన నీటిమట్టం

ఫసల్ బీమాకు అధికారులు సూచనలు

శ్రీకాళహస్తి,జులై 23 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి,ఏర్పేడు మండలాల్లో గురువారం ఆచార్య ఎన్.జి రంగా యూనివర్శిటీ సీనియర్ శాస్త్రవేత్తలు క్షేత్ర స్థాయిలో వరి పంటను పరిశీలించారు. ముందస్తు ఖరీఫ్ సీజన్‌లో శ్రీకాళహస్తి వ్యవసాయడివిజన్లో రైతులు సుమారు 33వేల ఎకరాల్లో వరిపంటను వేసారు. శ్రీకాళహస్తి వ్యవసాయ సబ్‌డివిజన్‌లో రైతులు ప్రభుత్వం, వ్యవసాయశాఖ ఆదేశాలను ఖాతరు చేయక వరిపంటను పోలో మని సాధారణ విస్తీర్ణంకన్నా అధికంగా పంటలు వేసారు. ఎల్‌నినో ప్రభావంతో పంట పిలక దశ నుంచి పరిపక్వత దశకు చేరుకుంది. ఈ పరిస్థితిలో నీటి కొరతతో చేతికొచ్చిన పంట కళ్ళ ముందే ఎండుతుంటే రైతులు తల్లడిల్లుతున్నారు. అనూహ్యంగా బోర్లలో నీరు అడుగింటడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతుండటంతో వ్యవసాయశాఖ సహాయ సంచాలకు రమేష్‌రెడ్డి వారి సహచరులతో అన్ని మండలాల్లో పంటల పరిస్థితిని పరిశీలించారు. నివేదికలు తయారు చేస్తున్నారు. ంరైతులకు అవగాహన కల్పిస్తూ 'పంటల భీమాను' తప్పని సరిగా చేసుకోవాలని ఆగస్టు 15వరకు అవకాశం ఉందని చైతన్య పరుస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు శ్రీకాళహస్తి మండలంలోని కమ్మకొత్తూరు, ఏర్పేడు మండలంలోని దుర్గిపేరి గ్రామాల్లో చేతికొచ్చిన వరి పంట ఎండుతుండటంతో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా దిక్కుతోచని స్థితిలో ఉన్న అన్నదాతలు మాట్లాడుతూ తాము ముందస్తుగానే మేనెలలోనే వరి పంటను వేస్తా మన్నారు. జూన్ నెలలో ఊహించని విధంగా ఎండలతో చెరువులు ఎండాయని బోర్ల నీరు అడుగింటి పోయిందని శాస్త్రవేత్తలకు వివరించారు.



గురువారం వరి పంటను పరిశీలిస్తున్న ఆచార్య రంగా వర్సిటీ శాస్త్రవేత్తలు

రైతులకు పలు సూచనలు:

ఎండుతున్న పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు అన్నదాతలకు పలు సూచనలు చేస్తూ విత్తనాలు,పురుగుమందులు, ఎరువులు కొనుగోలు చేయాలన్నా అన్నదాత సుఖీభవ, ఎఎంకిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన స్కీం కింద ఇన్సు రెన్స్ లబ్ధి పొందాలన్నా, తప్పని సరిగా ప్రతి ఒక్క రైతు సమీప రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్ర దించాలన్నారు. అంతేకాక ఎల్‌నినో ప్రభావంతో ఎండలుఅధికమై నీరు ఆవిరిగా మారి బోర్లు ఎండిపోయాయన్నారు. ప్రభుత్వం సహాయం అందాలంటే ప్రతి రైతు తమ పంటకు సంబంధించి బీమా చేసుకోవాలని సూచిం చారు. ఈ పరిశీలనల్లో సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రతిమ, డాక్టర్ సం ధ్యారాణి, సహాయ సంచాలకులు ధనంజయరెడ్డి, శ్రీకాళహస్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పి.రమేష్ౌండ్డితో కలసి విస్తృతంగా పరిశీలించారు. ఏర్పాట్లను వ్యవసాయాధికారి మమతారెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది తేజస్విని, మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సమస్యలు విన్నవించిన ఉద్యోగ సంఘాల జెఎసి

శ్రీకాళహస్తి,జులై 23 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నర సం వత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు రాష్ట్ర ప్ర భుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించలేదని ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతూ రాష్ట్ర జేఏసి నాయకులు ఎంఎల్‌ఏలకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ జేఏసి చైర్మెన్ చల్లా చెంచురత్నం యాదవ్ సారథ్యంలో ఉద్యోగులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల బాధలను చెంచురత్నం యాదవ్ వివరించారు. ఉద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చారన్నారు. అయితే ఇప్పటి వరకు ఉద్యోగులకు ఇవ్వాల్సిన పిఆర్‌సికి సంబంధించి కమిషన్ వేయటంలో చొరవ చూపలేదన్నారు ఇక ఐఆర్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఉద్యోగులకు 5డిఏలు పెండింగ్‌లో ఉన్నాయని సరెండర్ లీవ్‌కు సంబంధించి కూడా అపరిష్కృతంగా ఉందన్నారు. ఈ సమస్యలను ఎంఎల్‌ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు ఉద్యోగులతో సహాకరించాలని కోరారు. జేఏసి నాయకుల అభ్యర్ధనను స్వీకరించిన శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు బాసటగా నిలుస్తుందన్నారు. నేడు రాష్ట్ర జేఏసి సంఘ నాయకులు అందించిన వినతి పత్రంలోని డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామన్నారు. రాబోవు శాసనసభ సమావేశాల్లో ఉద్యోగుల సమస్యలకు సంబంధించి చర్చించి పరిష్కరించేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఉద్యోగ సంఘాల జేఏసి చైర్మెన్ చల్లా చెంచురత్నం యాదవ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు సురేష్,కార్యదర్శి వెంకటమని, శ్రీనివాసులు, బాలు తదితరులు పాల్గొన్నారు.



గురువారం ఎంఎల్ఎ బొజ్జల సుధీర్ రెడ్డిని కలసి ఉద్యోగ సంఘాల నాయకులు



డెన్మార్క్ ప్రతిష్టాత్మక డారా పిహెచ్‌డి ఫెలోషిప్‌ను దక్కించుకున్న విమల

విజయవాడ.జులై 23ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శాస్త్రవేత్త విమల బత్తినేని అరుదైన ఘనత సాధించారు. డెన్మార్క్ ప్రతిష్టాత్మక డారా పీహెచ్‌డీ ఫెలోషిప్‌ను దక్కించుకున్నారు. దీని విలువ సుమారు 25 లక్షల డానిష్ క్రోనార్లు (దాదాపు రూ.3.6 కోట్లు). 2026 సెప్టెంబర్ నుంచి యూనివర్సిటీ ఆఫ్ సదర్న్ డెన్మార్క్‌లో మూడేళ్ల పీహెచ్‌డీ ప్రారంభించనున్నారు. సామాజిక మాధ్యమం లిం క్డిన్‌లో ఈ విషయాన్ని విమల వివరిస్తూ ఈ విజయం వెనుక ఎన్నో తిరస్కరణలు, అనిశ్చితి దాగి ఉన్నాయని చెప్పారు. అనేక పీహెచ్‌డీ దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని, డారా ఫెలోషిప్‌కు చేసిన తొలి ప్రయత్నం కూడా విఫలమైందని గుర్తు చేశారు. అయితే ప్రతి తిరస్కరణ తనకు కొత్త పాఠం నేర్పిందని పేర్కొన్నారు. విమల 2019 నుంచి 2023 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని రేకులకుంట హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో శాస్త్రవేత్తగా పనిచేశారు. అనంతరం భర్త ఉద్యోగరీత్యా డెన్మార్క్‌కు వెళ్లడంతో, అక్కడే పరిశోధన రంగంలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆమె చేపట్టనున్న ఫాబా లూప్ పరిశోధనలో ప్రొటీన్ అధికంగా ఉండే ఫాబా బీన్స్ సాగును విస్తరించడం ద్వారా సోయా దిగుమతులపై డెన్మార్క్ ఆధారపడడాన్ని తగ్గించవచ్చా అనే అంశాన్ని అధ్యయనం చేయనున్నారు.

గ్లోబల్ లూనార్ మిషన్‌కు ఎపి విద్యార్థిని ఎంపిక

ధవళేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కందుల జెస్సీ

జెస్సీకి మంత్రి లోకేష్ అభినందన



విజయవాడ.జులై23,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అరుదైన అంతర్జాతీయ ఘనతను సొంతం చేసుకుంది. తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కందుల జెస్సీ, ప్రపంచంలోనే మొట్టమొదటి గ్లోబల్ ఆల్‌గర్ల్స్ లూనార్ క్యూబ్‌శాట్ మిషన్ అయిన 'మిషన్ శక్తిశాట్' కు ఎంపికయ్యారు. ఈ విజయంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. జెస్సీని అభినందిస్తూ ఎక్స్(ట్విట్టర్) వేదికగా ప్రశంసలు కురిపించారు. 'విద్యా రంగంపై మేం ఎందుకు ఇంతగా పెట్టుబడి పెడుతున్నామో అప్పుడప్పుడు ఇలాంటి కథలు గుర్తుచేస్తుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాల నుంచి అంతర్జాతీయ అంతరిక్ష మిషన్‌కు ఆమె ప్రయాణం, కలలు కనే ప్రతి యువతకు స్ఫూర్తిదాయకం' అని పేర్కొన్నారు.' జెస్సీ, నువ్వు ఆంధ్రప్రదేశ్ గర్వపడేలా చేశావు. చంద్రుడిని, ఆపై శిఖరాలను అందుకోవాలని ఆశిస్తూ నీకు శుభాకాంక్షలు' అంటూ లోకేశ్ తన పోస్టులో అభినందనలు తెలిపారు. ఈ మిషన్‌లో భాగంగా జెస్సీ శాటిలైట్ రూపకల్పనలో అంతర్జాతీయ శాస్త్రవేత్తలతో కలిసి పని చేయనున్నారు. ఈ శాటిలైట్‌ను అక్టోబర్ 11న శ్రీహరికోటలోని షార్ కేంద్రం నుంచి ప్రయోగించనున్నారు. ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అంతరిక్ష ప్రయోగంలో భాగస్వామి కావడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది.

చెరువు కబ్జా చేసిన భూమన: టిడిపి జెబి శ్రీనివాస్



తిరుపతి, జులై 23 ప్రభాతవార్తప్రతినిధి: వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి మొత్తం బతుకు కబ్జాతోనే ప్రారంభమైందని. భూమి లాక్కుని ఇల్లు కట్టావని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జెబి శ్రీనివాస్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గురువారం సాయంత్రం తిరు పతిలో మీడియా సమావేశం నిర్వహించారు. తిరుచానూరులో స్వర్ణ ముఖి నది ఒడ్డున భూమిని కబ్జా చేసిన ఘనత భూమనదేనన్నారు. గతంలోనే ఈ విషయం చెప్పానని, ఇప్పుడు విజిలెన్స్ విచారణతో రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారని అన్నారు. కోట గోడలు కట్టి స్వర్ణ ముఖి నదిని పూడ్చి మొత్తం 9 ఎకరాలు ఆక్రమించుకున్నావని ఆరోపించారు. అది మాదే అని మీడియాతో చెబుతు న్నావన్నారు. 24 ఎకరాలు మీదే అయితే. 2024 ఎన్నికల అఫిడవిట్ లో సుమారు 15ఎకరాలు మాత్రమే మీ కుటుంబ పేరుతో పొందుపరిచావని, మిగిలిన 9 ఎకరాలు ఆక్రమించినట్టు ఒప్పుకున్నటేగా అని వ్యాఖ్యలు చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కుమారమ్మ ,అన్నా అనిత, తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్, తిరుపతి క్లస్టర్ ఇన్చార్జులు శ్రీధర్ వర్మ, దంపూరి భాస్కర్ యాదవ్, మునిశేఖర్ రాయల్, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

థాయ్‌లాండ్‌లో మెరిసిన పద్మావతి వర్సిటీ విద్యార్థినులు

తిరుపతి, జులై 23 ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి పద్మావతి మహిళావిశ్వవిద్యాలయంకు చెందిన ఇద్దరు విద్యార్థినులు థాయ్‌లాండ్‌లో జరిగిన అంతర్జాతీయ నాయకత్వ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. బయోటెక్నాలజీ విభాగానికి చెందిన పి. హరిణి సూర్యం, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగానికి చెందిన జి. శ్రీ సాయి హర్షిత థాయ్‌లాండ్‌లోని ప్రిన్స్ ఆఫ్ సాంగ్‌క్లా యూనివర్సిటీ (పీఎస్‌యూ), పట్టానీ క్యాంపస్ నిర్వహించిన ఐదు రోజుల "లీడర్‌షిప్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్" అంతర్జాతీయ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత్, మలేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ దేశాలకు చెందిన విద్యార్థులతో కలిసి వీళ్ళునాయకత్వ లక్షణాలు, బృందంగా పనిచేసే విధానం, భిన్న సంస్కృతుల గురించి అవగాహన పెంపొందించుకున్నారు. అలాగే ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అనుభవాత్మకంగా నేర్చుకున్నారు.

హరిణి సూర్యం మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై మంచి అవగాహనతో పాటు కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం లభించిందని చెప్పారు. సాయి హర్షిత మాట్లాడుతూ, ఇతర దేశాల విద్యార్థులతో కలిసి పనిచేయడం వల్ల కమ్యూనికేషన్ నైపుణ్యాలు, జట్టుగా పనిచేసే సామర్థ్యం, ప్రపంచ దృక్పథం మరింత మెరుగుపడ్డాయని తెలిపారు. విద్యార్థినులను వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమా వెన్నం, రిజిస్ట్రార్ ఆచార్యఆర్. ఉషా, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ ఆచార్య పి. విజయలక్ష్మి ్మ అభినందించారు.



అంతర్జాల సదస్సుకు ఆచార్య రాచపాలెం

తిరుపతి, జులై 23 ప్రభాతవార్తప్రతినిధి: ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం నిర్వహిస్తున్న అంతర్జాల సాహిత్య సదస్సుకు ముఖ్యఅతిథిగా కేంద్ర సాహిత్యఅకాడమీ అవార్డుగ్రహీత, రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి హాజరు కానున్నారు. తెలుగు సాహిత్య విమర్శ "నాడు నేడు" అనే అంశంపై ఆయన కీలక ప్రసంగం చేస్తారు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంటకు ఈ వెబినార్ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. "నెలనెలా తెలుగు వెన్నెల" పేరుతో ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం "సాహిత్య వేదిక" వెబినార్ సదస్సును నిర్వహిస్తోంది. ఈనెల 26వ తేదీ జరిగే 228 వ అంతర్జాల సాహిత్య సదస్సుకు ముఖ్య అతిథిగా ఆచార్య రాచపాలెంను ఆహ్వానించినట్లు సంఘం అధ్యక్షులు మాధవి లోకిరెడ్డి, సమన్వయకర్త దయాకర్ మాడ వెల్లడించారు. మాతృభాషను అభిమానించి, తెలుగు సాహిత్యాన్ని ఆస్వాదించాలని వారు కోరారు.

నిరుద్యోగులను మోసగించిన కేసులో ముసునూరి సౌజన్య, శ్రీనివాస్‌లకు రిమాండ్

విజయవాడ,జులై 23,ప్రభాతవార్తప్రతినిధి: నిరుద్యోగులను మోసం చేసిన కేసులో నిందితులు ముసునూరి సౌజన్య, శ్రీనివాస్‌లను విజయ వాడ న్యాయస్థానం గురువారం రెండు వారాల పాటు రిమాండ్ విధిం చింది. నిందితులను విజయవాడ పోలీసులు హైదరాబాద్‌లో అదు పులోకి తీసుకున్నారు. వారిని విచారించిన తరువాత బుధవారం అధికారికంగా పోలీసులు అరెస్టు చేసినట్లు ప్రకటించారు. వారిని బుధవారం రాత్రే న్యాయస్థానానికి తరలించారు. అయితే సమయం ముగియడంతో న్యాయమూర్తి ఇంటికి తీసుకెళ్లారు. రిమాండ్ రిపోర్టును పరిశీలించిన న్యాయమూర్తి అందులో మార్పులు చేయాలని దర్యాప్తు అధికారికి సూచించారు. నివేదికలో మార్పులు చేసి గురువారం ఉదయం న్యాయస్థానంలో ప్రవేశపెట్టాలని సూచించడంతో నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రిమాండ్ రిపోర్టులో మార్పుల అనంతరం నిందితులను కోర్టులో ప్రవేశపెట్టగా వారి న్యాయమూర్తి రిమాండ్ విధించారు. విజయవాడ శివారులోని పెదపులిపాక గ్రామానికి చెందిన ముసునూరి శ్రీనివాస్, సౌజన్యలు భార్యాభర్తలు. సౌజన్య గతంలో పటమట పంటకాలువ రోడ్డులోని ఒక సంస్థలో పని చేసింది. స్టూడెంట్ వీసా ప్రాసెస్ గురించి తెలుసుకుని నిరుద్యోగులను మోసం చేయవచ్చని భావించింది. ఒక పథకం ప్రకారం భర్తతో కలిసి విజయవాడ, విశాఖపట్నం, హైద రాబాద్‌లో ఫ్లైయింగ్ బోర్డర్స్ కన్సల్టెన్సీ కార్యా లయాలను ఏర్పాటు చేసింది. సోషల్ మీడియా, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో విస్తృతంగా ప్రచారం చేసి నిరుద్యోగులను ఆకర్షించారు. ఈ నెల 19న అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండే షేక్ సలమా అనే యువకుడికి విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తామంటూ మోసం చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందితులను అరెస్టు చేసినట్లు విజయవాడ డీసీపీ గుణ్ణం రామకృష్ణ తెలిపారు. ఇక స్కిల్డ్, సెమీ స్కిల్డ్, అన్ స్కిల్డ్ కేటగిరిల పేరుతో యూరప్ దేశాలైన నెదర్లాండ్స్, ఐర్లాండ్, లక్సెంబర్గ్, ఫిన్లాండ్‌తదితర దేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వారిని నమ్మించారు. ఒక్కొక్కరి వద్ద రూ. 8 లక్షల నుంచి రూ. 13లక్షల వరకు వసూలు చేశారు. ఇలా విజయవాడలో 700 మంది నుంచి రూ.11 కోట్లు, విశాఖపట్నంలో 130 మంది నుంచి రూ.2.2 కోట్లు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లో దాదాపు 2,400 మంది వీరి కార్యాలయానికి వచ్చినట్లు గుర్తించారు. అక్కడ ఎంత మందిని మోసం చేసింది ఇంకా తెలియరాలేదు. నిరుద్యోగుల నుంచి ప్రాసెసింగ్ రుసుములు వసూలు చేసి, వారికి నకిలీ ఇంటర్వ్యూలు నిర్వహించే వారు. తమ సంస్థ ప్రతినిధులనే విదేశీ కంపెనీ ప్రతినిధులుగా నటింపచేసేవారు. తర్వాత ఇంటర్వ్యూల్లో ఫెయిల్ అయ్యారని అభ్యర్థులకు నకిలీ ఫీడ్‌బ్యాక్ ఇచ్చేవారు. దీనిపై కొంత మంది అనుమానం వ్యక్తం చేయగా వారి చరవాణి నంబర్లను బ్లాక్ చేశారు. ఇలా తెలుగు రాష్ట్రాల్లో అనేక మందిని మోసం చేశారు. మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో ఈ మోసం డొంక కదిలింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగానే అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మరో కేసు నమోదైంది. దీంతో పోలీసులు నిందితులను గుర్తించి ఆకస్మాత్తుగా దాడి చేసిఅరెస్టు చేశారు. భార్యాభర్తలపై మొత్తం 8 కేసులు నమోదయ్యాయని పోలీసులు వెల్లడిం చారు. 2011లోనే సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక మోసం కేసు నమోదైంది. 2024లో మాచవరం పీఎస్‌లో, 2025లో అన్న మయ్య జిల్లా పీలేరు పోలీస్ స్టేషన్‌లో, 2026లో తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల మహిళా పీఎస్, బేగంపేట పీఎస్, కామారెడ్డి జిల్లా బిక్నూర్ పీఎస్, విజయవాడ మాచవరం, సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన డబ్బులతో కారు లోన్ (రూ.3.3 లక్షలు), రూ.71.45 లక్షల విలువైన బంగారం, రూ.2.25 కోట్ల విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇంకా ఏమైనా కొనుగోలు చేశారా అనే దానిపై వాకబు చేస్తున్నారు,

స్కేటింగ్ పోటీలలో నర్సీపట్నం విద్యార్థుల ప్రతిభ

సభాపతి అయ్యన్నపాత్రుడు అభినందనలు



నర్సీపట్నం, జూలై 23, ప్రభాతవార్త :

ఇటీవల కాకినాడ లో నిర్వహించిన 13వ ర్యాంకింగ్ ఓపెన్ నేషనల్ స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నర్సీపట్నం రోలర్ స్కేటింగ్ అసోసియేషన్‌కు చెందిన క్రీడాకారులు పతకాల పంట పండించారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థులు గురువారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడిని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయాలు సాధించిన క్రీడాకారులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ జాతీయ స్థాయి పోటీలలో 7వ తరగతి విద్యార్థి వృషాంగ్ సూర్యవంశి రింక్ 1000 మీటర్ల విభాగంలో స్వర్ణ పతకం సాధించడంతో పాటు రింక్ 200 మీటర్లు, రోడ్ 500 మీటర్ల విభాగాల్లో రెండు రజత పతకాలను సొంతం చేసుకున్నాడు. అలాగే నీట్ విద్యార్థి (తరువాయి 8వ పేజీలో)

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌తో నూతన ఎంపీ

చింతకాయల విజయ్



న్యూఢిల్లీ, జూలై 23, ప్రభాతవార్త :

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన నూతన ఎంపీలు సానా సతీష్, భాష్యం రామకృష్ణ , చింతకాయల విజయ్ గురువారం రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌ని సెషన్ విరామ సమయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల నిర్వహణ, రాజ్యసభ సెషన్స్ వేళ చర్చకు రానున్న వివిధ ప్రధాన అంశాలు మరియు పార్లమెంటరీ విధానాలపై వారు సమగ్రంగా చర్చించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలుగా సభలో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటించాల్సిన సభా నియమావళిపై రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌తో వారు ప్రత్యేకంగా మాట్లాడారు. దీనితో పాటు రాష్ట్ర ప్రయోజనాలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక విషయాలపై కూడా ఈ సమావేశంలో ఫలప్రదమైన చర్చలు జరిగాయి.

కాంగ్రెస్ పార్టీ వైఖరికి చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న

రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్



న్యూఢిల్లీ, జూలై 23, ప్రభాతవార్త :

పార్లమెంట్ భవన ప్రాంగణంలో ఎన్డీయే కూటమికి మద్దతుగా, కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా పలువురు ఎంపీలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ తరపున రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వైఖరితో దేశంలోని యువతను పక్కదోవ పట్టిస్తోందని, వారి భవిష్యత్తుతో ఆడుకుంటోందని ఎంపీలు మండిపడ్డారు. ఎన్డీయే పక్షాల ఎంపీలతో కలిసి రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ నిరసన తెలపడమే కాకుండా, యువతను వంచిస్తున్న కాంగ్రెస్ పాలసీలను తీవ్రంగా నిరసించారు. దేశ ప్రయోజనాలు, యువత సంక్షేమం దృష్ట్యా ఎన్డీయే ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

ఉమ్మడి విశాఖ జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్‌గా

డాక్టర్ వి.జానకి

విశాఖపట్నం, జూలై 23 ప్రభాత వార్త :



విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల మైనారిటీ సంక్షేమ అభివృద్ధి అధికారి ఇగా డాక్టర్ వి.జానకి నియమితులయ్యారు. ఆనందపురం మండల అభివృద్ధి అధికారిగా ఇప్పటి వరకు పని చేసిన ఆమెకు ఈ నెలలో ప్రభుత్వం డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా పదోన్నతి ని కల్పించి విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నియమించింది. ఈ మేరకు డాక్టర్ జానకి గురువారం విశాఖ జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త కిషోర్ ను మర్యాద పూర్వకంగా కలసి తన జాయినింగ్ రిపోర్ట్ ను అందజేసి వెంటనే ఉమ్మడి విశాఖ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి గా విధుల్లో చేరి భాద్యతలు చేపట్టారు.

గిరి ప్రదక్షిణకు ప్రత్యేక ఆకర్షణగా

'శ్రీహరి నమామి గిరి పౌర్ణమి' గేయం

కలెక్టర్ కార్యాలయంలో గేయ సీడి ని ఆవిష్కరించిన కలెక్టర్, సీపి, జీవీఎంసీ కమీషనర్‌లు



విశాఖపట్నం, జూలై 23 ప్రభాత వార్త :

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదక్షిణ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన "శ్రీహరి నమామి గిరి పౌర్ణమి" గేయానికి సంబంధించిన సీడీని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్,జిల్లా మేజిస్ట్రేట్ ముట్టింబాక అభిషిక్త్ కిషోర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ (తరువాయి 8వ పేజీలో)

భవన నిర్మాణ అనుమతుల్లో కార్మిక సెస్ వసూళ్లపై

పిఏసి కమిటీ సమీక్ష

- **విఎంఆర్‌డిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ నేతృత్వంలో సమగ్ర వివరాలు సమర్పణ**



విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త :

విఎంఆర్‌డిఎ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు అధ్యక్షతన గురువారం ఉదయం సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు విష్ణు కుమార్ రాజు, బి.రామాంజనేయులు, శ్రీ రామ్ రాజు గోపాల్ , కోళ్ల లలిత కుమారి, ఏజీ కార్యాలయం డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ సాయి కృష్ణ రెడ్డి, జాయింట్ సెక్రటరీ విజయరాజు, విఎంఆర్‌డిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ పాల్గొని పలు అంశాలు చర్చించారు. విఎంఆర్‌డిఎ ద్వారా భవన నిర్మాణ అనుమతులకు సంబంధించి కార్మిక సెస్ వసూళ్ల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నారని, సెస్ వసూళ్లపై అంతర్గత సమీక్ష వివరాలు, వసూలు చేసిన సెస్ బదలాయింపు అంశాలపై చర్చించారు. వీటికి సంబంధించి విఎంఆర్‌డిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ నేతృత్వంలో ప్రధాన ప్రణాళిక అధికారిణి దివ్యలత వివరాలు అందించారు. భవన నిర్మాణానికి సంబంధించిన దరఖాస్తులు ఆయా స్థానిక సంస్థల నుంచి రాగా, వాటికి విఎంఆర్‌డిఎ ద్వారా భవన నిర్మాణాలకు కేవలం సాంకేతిక అనుమతులు మాత్రమే ఇవ్వటం జరిగిందని, కార్మిక సెస్ వసూళ్ళు, వాటి బదలాయింపు వంటివి ఆయా స్థానిక సంస్థలు పర్యవేక్షణలో ఉన్నాయని వివరించారు. ఐతే ఆయా స్థానిక సంస్థలు కార్మిక సెస్ వసూళ్లపై సమగ్ర వివరాలతో నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు బి.రామాంజనేయులు విఎంఆర్‌డిఎ లే అవుట్ల అభివృద్ధి చేసిన తర్వాత రైతులకు కేటాయించిన స్థలాల విషయంలో ఉన్న న్యాయపరమైన అంశాలపై చర్చించారు. అనంతరం విఎంఆర్‌డిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ



కోర్టు పరిధిలో ఉన్న అంశాలను తెలియజేశారు. కార్యక్రమంలో విఎంఆర్‌డిఎ అదనపు కమిషనర్ దాట్ల కీర్తి, ఎస్టేట్ అధికారి దయానిధి, కార్యదర్శి మురళీ కృష్ణ, ఓ ఎస్ డి కృష్ణ నాయక్, ముఖ్య గణాంక అధికారి హరి ప్రసాద్, డి ఎఫ్ ఓ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



కమిటీ చైర్మన్, సభ్యులకు సత్కారం

ఆంధ్రపదేశ్ శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, సభ్యులను వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విఎంఆర్‌డిఎ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌హెచ్-16లో ప్రమాదాల నివారణకు

పకడ్బందీ చర్యలు

- **ఇచ్ఛాపురం-ఆనందపురం మధ్య 37 బ్లాక్‌స్పాట్లలో సౌర హైవే లైట్లు..**
- **రూ.6.75 కోట్ల పనులకు ఎన్‌హెచ్‌ఏఐ గ్రీన్‌సిగ్నల్**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఆంధ్రప్రదేశ్‌లోని జాతీయ రహదారి-16పై తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో వాహనదారుల భద్రతను మరింత మెరుగు పర్చేందుకు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి విశాఖపట్నం జిల్లా ఆనందపురం వరకు ఉన్న జాతీయ రహదారి విభాగంలో ప్రమాదాలు అధికంగా నమోదవుతున్న 37 ప్రాంతాల్లో సౌరశక్తి ఆధారిత హైవే లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి రూ. 6.75 కోట్ల వ్యయంతో పనులకు లెటర్ ఆఫ్ అక్సెప్టెన్స్ (ఎల్ఓఏ) జారీ చేసింది. ఈ ప్రాజెక్టు పరిధిలో ఇచ్ఛాపురం-నరసన్నపేట-రణస్థలం-ఆనందపురం మధ్య దాదాపు 197 కిలోమీటర్ల మేర (కిలోమీటర్ 484 నుంచి 681 వరకు) ఉన్న జాతీయ రహదారిలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ సౌర విద్యుత్‌తో పనిచేసే ఆధునిక హైవే లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలను తగ్గించడం, వాహనదారులకు మెరుగైన దృశ్యమానత కల్పించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

ప్రస్తుతం జాతీయ రహదారిపై పలు కూడళ్లు, యూటర్న్‌లు, సర్వీస్ రోడ్ల కలయిక ప్రాంతాలు, గ్రామాల సమీపంలోని బ్లాక్‌స్పాట్లలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో సౌరశక్తితో పనిచేసే హైమాస్ట్, ఎల్ఈడీ హైవే లైట్లను ఏర్పాటు చేయడం ద్వారా రాత్రి సమయంలో (తరువాయి 8వ పేజీలో)

సమన్వయంతో గిరి ప్రదక్షిణకు

పకడ్బంది ఏర్పాట్లు

- **32 కి.మీ. మార్గంలో 7 జోన్లు, 28 సెక్షన్లు.. 7 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు**
- **గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై తుది విడత సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్**
- **28న ఆనందపురం నుంచి నగరంలోకి భారీ వాహనాలకు అనుమతి లేదు : జేసీ**



విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త :

ఈ నెల 28, 29 తేదీల్లో నిర్వహించనున్న సింహాచలం గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. సుమారు 32 కిలోమీటర్ల మేర జరిగే గిరి ప్రదక్షిణకు 5 నుంచి 6 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ట్రాఫిక్, భద్రత, తాగునీరు, వైద్యం, పారిశుద్ధ్యం, విద్యుత్, రవాణా తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఏర్పాట్లపై తుది విడత సమీక్ష కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం సాయంత్రం ఆయన అధ్యక్షతన జరగ్గా పలు అంశాలు చర్చకు వచ్చాయి. గిరి ప్రదక్షిణ మార్గాన్ని 7 జోన్లు, 28 సెక్షన్లుగా విభజించి ప్రతి సెక్షన్‌కు పోలీసు, జీవీఎంసీ అధికారులను ఇన్‌చార్జులుగా ఉండాలని పేర్కొన్నారు. 27వ తేదీ నుంచి 29వ తేదీ ఉదయం వరకు ఆరు షిఫ్టుల్లో అధికారులు, (తరువాయి 8వ పేజీలో)

తూర్పు ప్రాంతాన

సౌర ప్రగతి

- **88,561 మంది వినియోగదారులకు 475.33 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు**
- **2025-26లో రికార్డు స్థాయిలో 51,583 వ్యవస్థల ద్వారా 197.09 మెగావాట్లు గ్రిడ్‌కు అనుసంధానం**
- **ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్, ఐపిఎస్**

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త:1

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) పరిధిలో రూఫ్‌టాప్ సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు వేగంగా విస్తరిస్తోందని, ఈ ఏడాది జూన్ 30 నాటికి సంస్థ పరిధిలో మొత్తం 88,561 మంది వినియోగదారులు 475.33 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసి గ్రిడ్‌తో అనుసంధానించారని ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ తెలిపారు. గత నాలుగు ఆర్థిక సంవత్సరాల గణాంకాలను పరిశీలిస్తే రూఫ్‌టాప్ సోలార్ విస్తరణలో ఏపీఈపీడీసీఎల్ ప్రతి ఏడాది గణనీయమైన పురోగతిని నమోదు చేసిందని ఆయన పేర్కొన్నారు. 2022-23లో 864 మంది వినియోగదారులకు సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు ద్వారా 17.39 మెగావాట్లు, 2023-24లో 980 సోలార్ సిస్టమ్స్ ద్వారా 30 మెగావాట్లు, 2024-25లో 8,307 సోలార్ సిస్టమ్స్ ద్వారా 70.25 మెగావాట్లు, (తరువాయి 8వ పేజీలో)



భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లను

పరిశీలించిన పీవీఎన్ మాధవ్



విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త:

భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ గురువారం పరిశీలించారు. ఆగస్టు 1న ఉదయం 11 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా విమానాశ్రయాన్ని (తరువాయి 8వ పేజీలో)

పంచదారల కొండను నాశనం చేయడం

యాదవుల్ని నాశనం చేసినట్టే

డాక్టర్ తుళ్ళి చంద్రశేఖర్ యాదవ్



విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త :

పంచదారల కొండను నాశనం చేయడం అంటే యాదవుల్ని నాశనం చేయడమేనని ఆల్ ఇండియా యాదవ్ మహాసభ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ తుళ్ళి చంద్రశేఖర్ యాదవ్ పేర్కొన్నారు. పంచదారలో మైనింగ్ను వెంటనే నిలిపి వేయాలని యాదవులకు పురావస్తు పవిత్రమైన ధర్మ లింగేశ్వర స్వామి ఆలయానికి పవిత్రతను కాపాడాలి కోరారు. పంచదారుల కొండల నుండి తాగడానికి పంచదార లాగా మంచి నీటి వస్తూ ఉండేదని, ఈరోజు బురద నీరు రావడానికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి డిమాండ్ చేశారు. యాదవులు గొర్రెలు కాపు కుంటూ ఉంటున్న హరిపురం , వెంకటాపురం గ్రామం, దారగోప భోగాపురం గ్రామం, ఎదురువాడ, మూసాయి పేట, గొల్ల కొత్తూరు, చౌడపల్లి వాక, సంతపాలెం, ముత్తా కొత్తూరు గ్రామ ప్రజలు యాదవులు తరతరాలుగా గొర్రెల్ని ఆవుల్ని మేపుకుంటూ జీవన జీవనాధారం చేసుకుంటా ఉన్నారని వివరించారు. కానీ ఈ రోజున ఈ మైనింగ్ వల్ల గొర్రెలకు మేత లేక చనిపోతు న్నాయి ఆ పాపం ఊరికే పోదు. గొర్రెలు కాపరులు ఆర్థికంగా చిదిగిపోయి కొన్ని సార్లు ఈ (తరువాయి 8వ పేజీలో)

రక్తదాన శిబిరానికి

విశేష స్పందన



విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త :

సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా విఎంఆర్‌డిఎ, నేరెడ్కో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గురువారం విఎంఆర్‌డిఎ చిల్డ్రన్ ఏరిన లో జరిగిన ఈ శిబిరాలను విఎంఆర్‌డిఎ చైర్మన్ (తరువాయి 8వ పేజీలో)

స్కేటింగ్ పోటీలలో నర్సీపట్నం విద్యార్థుల ప్రతిభ

(7వ పేజీ తరువాయి)

జాన్సన్ పుట్టపల్లి రోడ్ 500 మీటర్లు, రింక్ 500ండీ విభాగాల్లో రజత పతకాలు, రింక్ 1000 మీటర్ల విభాగంలో కాంస్య పతకం సాధించాడు. 4వ తరగతి విద్యార్థిని మాన్విత గొల్లు రింక్ 500ండీలో రజతం, రోడ్ 1 ల్యాప్ మరియు రింక్ 1000 మీటర్లలో కాంస్య పతకాలు గెలుపొందింది. 5వ తరగతి విద్యార్థిని జాహ్నవి వేచలపు రింక్ 800 మీటర్లలో రజతం, రోడ్ 500 మీటర్లు మరియు రింక్ 500ండీ లలో కాంస్య పతకాలు సాధించగా, 6వ తరగతి విద్యార్థి అనీష్ కన్నూరి రింక్ 1000 మీటర్ల విభాగంలో రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. జాతీయ స్థాయిలో నర్సీపట్నం పేరును నిలబెట్టిన క్రీడాకారులను, వారి శిక్షకులను పలువురు ప్రముఖులు కొనియాడారు. ఈ కార్యక్రమం లో కోచ్ కురచ మణికంఠ కళ్యాణ్ మరియు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్-16లో ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

(7వ పేజీ తరువాయి)

ప్రయాణ భద్రత గణనీయంగా మెరుగుపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

పనులు పూర్తయిన అనంతరం ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో రాత్రివేళల్లో వాహనదారులకు రహదారి స్పష్టంగా కనిపించడంతో పాటు, వాహనాల రాకపోకలు మరింత సురక్షితంగా, సాఫీగా సాగుతాయని తెలిపారు. దీంతో ప్రమాదాల సంఖ్య తగ్గడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో స్పందన కూడా మెరుగుపడే అవకాశం ఉందని వివరించారు.

దేశవ్యాప్తంగా రహదారి భద్రతను పెంపొందించడం, జాతీయ రహదారుల మౌలిక సదుపాయాలను ఆధునికీకరించడం, ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టడం లక్ష్యంగా ఎన్‌హెచ్ఏఐ పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి ఆర్.కే. సింగ్ (ఐఈఎస్), చీఫ్ జనరల్ మేనేజర్ (టెక్నికల్) వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉత్తరాంధ్రలోని ఈ కీలక జాతీయ రహదారి విభాగంలో ప్రయాణ భద్రత మరింత మెరుగుపడనుంది.

గిరి ప్రదక్షిణకు ప్రత్యేక ఆకర్షణగా 'శ్రీహరి నమామి గిరి పౌర్ణమి' గేయం

(7వ పేజీ తరువాయి)

శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు, పాల్గొని గేయ సీడీని విడుదల చేశారు. భక్తి, ఆధ్యాత్మికత, సింహాచల క్షేత్ర మహిమను ప్రతిబింబించేలా ఈ గేయాన్ని రూపొందించారు.గేయ రచన, స్వరకల్పన, నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించిన జయప్రభాశర్మను, గానం చేసిన సత్యశ్రీ, రితికలను జిల్లా కలెక్టర్ అభిషేక్ కిషోర్ సాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి శ్రీ స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గిరి ప్రదక్షిణలో పాల్గొనే లక్షలాది మంది భక్తుల్లో భక్తి భావాన్ని మరింత పెంపొందించేలా రూపొందించిన ఈ గేయం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అన్నారు. శ్రీ స్వామివారి కృపతో గిరి ప్రదక్షిణ కార్యక్రమం విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు ,అధికారులు, పోలీస్ శాఖ, జీవీఎంసీ అధికారులు మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

(7వ పేజీ తరువాయి)


ఎం.వి.ప్రణవ్‌గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ రక్తదానం చేయటం అంటే ప్రాణదానం చేసినట్లే అని పేర్కొన్నారు. సాటి మనిషి ప్రాణాలు కాపాడటం లో రక్తదానానికి మించింది లేదన్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన రక్తదాతలకు అభినందనలు తెలిపారు. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి రక్తదానం చేయాలని, ఇందుకు యువత ముందుకు రావాలని కోరారు. మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ వీఎంఆర్‌డీఏ సహకారంతో నేరెడ్కో ఇలాంటి రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేయటానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్.భరత్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఆయన స్ఫూర్తితో పలువురు వీఎంఆర్‌డీఏ ఉన్నతాధికారులు కూడా స్వచ్ఛందంగా పాల్గొని రక్తదాన శిబిరంలో వీఎంఆర్‌డీఏ ఉన్నతాధికారులు కూడా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా 365 యూనిట్ల రక్తం సేకరించారు. కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పట్టాభిరామ్, నేరెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు చక్రధర్ , ప్రతినిధులు రమేష్ బాబు , హుస్సేన్, పాపారావు, సుబ్బారావు, పరశురామయ్య, పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన పీవీఎన్ మాధవ్

(7వ పేజీ తరువాయి)


జాతికి అంకితం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ, విమానాశ్రయం ప్రవేశ ద్వారం వద్ద స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఉత్తరాంధ్ర సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఏటికొప్పాక బొమ్మలు, బొబ్బిలి వీణ, జానపద కళారూపాలు, ప్రతిమలను విమానాశ్రయంలో ఏర్పాటు చేశామని చెప్పారు. భోగాపురం విమానాశ్రయంలో అరకు కాఫీ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని, ఉత్తరాంధ్ర ప్రత్యేకతను దేశానికి పరిచయం చేసేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రధాని పాల్గొనే సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు

విశాఖ చేరుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



విశాఖపట్నం, జూలై 23 ప్రభాత వార్త : మూడు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాత్రి నగరానికి చేరుకు న్నారు. విశాఖ విమానాశ్రయంలో రవాణా శాఖ, ఆర్టీసీ, క్రీడా శాఖల ఉన్నతాధికారులు జేటీసీ శ్రీదేవి, డీటీసీ జయ ప్రకాశ్, ఎంవీఐ రాజారాం, డిఎస్డిఒ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

దస్తావేజు లేఖరుల ఆందోళనకు సంఘీభావం



ఆనందపురం, జూలై 23, ప్రభాతవార్త: రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఆనందపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరులు నిర్వహిస్తున్న పెన్‌డౌన్ ఆందోళనకు గురువారం పలువురు ప్రముఖులు సంఘీభావం తెలిపారు. బూర్ల జయరాం, కంటి మహంతి దామోదర పట్నాయక్ ఆందోళన శిబిరాన్ని సందర్శించి దస్తావేజు లేఖరుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దస్తావేజు లేఖరులు దశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తున్నారని, రిజిస్ట్రేషన్ వ్యవస్థ ఆధునికీకరణ పేరుతో వారి జీవనోపాధికి భంగం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త విధానంలో దస్తావేజు లేఖరుల పాత్ర, బాధ్యతలు, ఉపాధి భద్రతపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఏనుగుల సత్యారావు కోరారు. సంఘాలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మరుపిల్ల ప్రసాదరావు, వి.వి. వేణుగోపాల్, కే.ఎస్.ఎన్. మూర్తి, మరుపిల్ల సూర్యనారాయణ పాత్రుడు, అగ్నిహోత్రం పార్థసారథి, పి. గణేష్, ఎస్.వి. రవికుమార్, ఏ. గణేష్, పి. రామకృష్ణ, కే. చిన్నారావు, పి. సంతోష్, బి. జగదీష్, ఎస్. తాతారావు, వి. ప్రశాంత్, ఎన్. కనకరాజు, బి. మధు, లోకిరెడ్డి లచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తెలుగుదేశం విజయవంతం చేయాలి

చింతకాయల రాజేష్ పిలుపు



నర్సీపట్నం, జూలై 23, ప్రభాతవార్త : ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం' కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ఘనంగా విజయవంతం చేయాలని నర్సీపట్నం పట్టణ పార్టీ అధ్యక్షుడు చింతకాయల రాజేష్ పిలుపునిచ్చారు. గురువారం నర్సీపట్నంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో గ్రామ స్థాయి నాయకుల నుంచి బూత్ ఇన్‌చార్జులు, క్లస్టర్ ఇన్‌చార్జుల వరకు అందరూ చురుగ్గా పాల్గొనాలని కోరారు. గత రెండు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అలాగే నర్సీపట్నం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన కృషిని ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కరపత్రాలను చింతకాయల రాజేష్ విడుదల చేశారు. నియోజకవర్గంతో పాటు రాష్ట్ర స్థాయి అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేయాలని ఆయన కార్యకర్తలకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జడ్పీటీసీ రమణమ్మ, లాలం శ్రీరంగస్వామి, అడిగర్ల నానిబాబు, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లోని నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన నూతన ఎంపీలు సానా సతీష్ గారు, భాష్యం రామకృష్ణ గారు, చింతకాయల విజయ్ గారు సెషన్ విరామ సమయంలో గురువారం భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌తో భేటీ అయ్యారు. ఉపరాష్ట్రపతి నూతనంగా పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఎంపీలకు ఆయన ఈ సందర్భంగా పలు సూచనలు చేస్తూ, ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

తూర్పు ప్రాంతాన సౌర ప్రగతి

(7వ పేజీ తరువాయి)



2025-26లో రికార్డు స్థాయిలో 51,583 సోలార్ సిస్టమ్స్ ద్వారా 197.09 మెగావాట్లను గ్రిడ్‌తో అనుసంధానం చేసినట్లు తెలిపారు.

ఒక్క 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 51,583 రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటుతో 197.09 మెగావాట్ల సామర్థ్యాన్ని నమోదు చేసి, ఏపీఈపీడీసీఎల్ చరిత్రలో అత్యధిక వార్షిక ప్రగతిని సాధించిందని సీఎండీ పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన వినియోగంపై ప్రజల్లో పెరుగుతున్న అవగాహనతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహక పథకాలపై విశ్వాసం పెరగడమే ఈ విజయానికి ప్రధాన కారణమని ఆయన అన్నారు. రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకునే వినియోగదారులకు అవసరమైన సాంకేతిక సహకారం, గ్రిడ్ అనుసంధానం, నెట్ మీటరింగ్ ప్రక్రియలను వేగవంతంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నామని పృథ్వీతేజ్ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద 1 కిలోవాట్‌కు రూ.30,000, 2 కిలోవాట్లకు రూ.60,000, 3 కిలోవాట్లకు రూ.78,000 వరకు సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. అర్హులైన 2 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 2 కిలోవాట్ల సామర్థ్యం గల రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల గృహ వినియోగదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకోవాలని సీఎండీ పిలుపునిచ్చారు. రూఫ్‌టాప్ సోలార్ ద్వారా విద్యుత్ బిల్లుల భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే హరిత విద్యుత్ ఉత్పత్తిలో ప్రతి వినియోగదారుడు భాగస్వామి కావచ్చని ఆయన పేర్కొన్నారు.

పంచదారల కొండను నాశనం చేయడం యాదవుల్ని నాశనం చేసినట్టే

(7వ పేజీ తరువాయి)

మైనింగ్ వల్ల గొర్రెల కాపరులు గుంతల్లో పడి ఎంతోమంది ప్రాణాలు కూలిపోయారు ఈ విషయం బయటికి రాలేదు, ఇలా ఎంతమంది చనిపోయారు ఎవరికీ తెలియదు. ఈ ప్రభుత్వాన్ని విన్నవించుకునే దొకటే పవిత్రమైన పంచదారల కొండను కాపాడ వలసిందిగాగ అలాగే తక్షణం మైనింగ్ ఆపేయాలి అని చెప్పి ఆర్డర్ ఇవ్వాల్సిందిగా మనవి చేసుకుంటా ఉన్నాం. ముఖ్యంగా చెప్పాలంటే ఈ తెలుగుదేశం ప్రభుత్వం అనకాపల్లి ఎంపీ మైనింగ్ వ్యవ హారంలో సూత్రధారు అని అందరూ భావి స్తూనే ఉన్నారు. తెలుగుదేశం ప్రభుత్వానికి యాదవుల్ని కొట్టడం యాదవులు కడుపు మీద కొట్టడం వాళ్ళ జీవనోపాధ్యాన్ని నాశనం చేయడం ఈరోజుల్లో చాలా ఎక్కువ అయింది. తెలుగుదేశం పార్టీ నిలబడింది యాదవుల అండతో అని గుర్తు పెట్టుకోవాలి. దయచేసి ప్రభుత్వానికి విన్నవించుకుంటు న్నాం యాదవులంటే చేతకాని వారు కాదు వాళ్ళు సౌమ్యంగా ఉన్నంతవరకే అందరికీ మంచిది లేకుంటే యాదవులు తిరగబడితే తెలుగుదేశం పార్టీ భూస్థాపితం అయిపోయింది. ఎంతవరకు తెలుగుదేశానికి అండతండాక ఉన్న యాదవులంతా మీ ప్రభుత్వం వైఖరికి దూరమవుతానే ఉన్నారు. దయచేసి యాదవుల మీద దాడులు అలాగే యాదవులు పొట్ట కొడితే యాదవులు సహించేది లేదని హెచ్చరిస్తా ఉన్నాం. పంచదార కొండలను దాదాపు 67 ఎకరాలు పైగా మైనింగ్ చేసి కొండలను అపవిత్ర చేశారు. దయవుంచి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి మేము విన్నవించుకుం టున్నాం ప్రార్థించుకుం టున్నాం తక్షణమే మా యాదవుల బతుకు తెరువు అయినటువంటి పంచదారల కొండమీద తక్షణం మైనింగ్ ఆపవలసిందిగా విన్న విచ్చుకుంటున్నాం. లేదంటే యాదవులు మొత్తం పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిత్యాల్సి వస్తది తక్షణ మైనింగ్ ని ఆపివేయాల్సిందిగా కోరుతున్నాం అలాగే కోల్పోయిన యాదవ కాపరులకు నష్టపరిహారం కూడా చెల్లించవలసిందిగా ప్రార్థిస్తున్నాం.

క్షణికావేశం.. పాత కక్షలతో వ్యక్తి హత్య

రాయితో ముఖంపై దాడి చేసి హతమార్చిన యువకుడు ... నిందితుడి అరెస్ట్



ఆనందపురం, జూలై 23, ప్రభాతవార్త: పాత గొడవలు, ఇంటి ద్వారబంధం పనికి సంబంధించిన మనస్పర్థల నేపథ్యంలో యువకుడు ఓ కార్పెంటర్‌ను రాయితో ముఖంపై పలుమార్లు కొట్టి హత్య చేసిన ఘటన ఆనందపురం మండలం చిన్నదబ్బంద గ్రామంలో చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నదబ్బంద గ్రామానికి చెందిన కుర్మోజు కామేశ్వరి (46) తన భర్త సూరిబాబు, కుమార్తెతో కలిసి నివసిస్తోంది. సూరిబాబు కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 22న కామేశ్వరి పనికి వెళ్లి సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో ఇంటికి తిరిగి వచ్చింది. అదే సమయంలో ఆమె బావ కుమారుడు ఫోన్ చేసి సూరిబాబు తీవ్ర రక్తగాయాలతో దబ్బంద టిట్కో ఇళ్ల సమీపంలో పడి ఉన్నట్లు సమాచారం అందించాడు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే సూరిబాబును అంబులెన్స్‌లో విశాఖపట్నంలోని కేజీహెచ్‌కు తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుడి భార్య కామేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో చిన్నదబ్బంద గ్రామానికి చెందిన లెంక వంశీ (20)కి సూరిబాబుతో గతంలో ఇంటి ద్వారబంధం పనికి సంబంధించిన విషయమై, అలాగే పాత గొడవల కారణంగా మనస్పర్థలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో సూరిబాబుపై కక్ష పెంచుకున్న వంశీ, ఈ నెల 22న అనువైన సమయం చూసి రాయితో సూరిబాబు ముఖంపై పలుమార్లు బలంగా కొట్టడంతో తీవ్ర గాయాల కారణంగా సూరిబాబు మృతి చెందినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్టు నార్త్ సబ్ డివిజన్ ఏసిపి ఎస్. అప్పలరాజు తెలిపారు. కేజీహెచ్ ఆసుపత్రి వద్ద పోలీసులు మృతదేహానికి శవపంచనామా నిర్వహించారు. కేసుని పిఎమ్ పాలెం ఇంచార్జ్ సీఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆనందపురం ఎస్ ఐ పందిరి శివ దర్యాప్తు చేస్తున్నారు.

లింగన్నపేట వేదమాత గాయిత్రీ ఆలయంలో ఘనంగా ముగిసిన వారాహి నవరాత్రి ఉత్సవాలు.



పద్మనాభం, జూలై 23, ప్రభాతవార్త: మండలంలో లింగన్నపేట గ్రామం లో కొలువదేరిన వేదమాత గాయత్రి ఆలయంలో గత తొమ్మిది రోజుల నుండి జరుగుతున్న వారాహి అమ్మవారి నవరాత్రు ఉత్సవాలు గురువారంతో ఘనంగా ముగుసాయి. ఆలయ నిర్వాహకు లు రామకృష్ణ సత్యవతుల ఆధ్వ ర్యంలో ఈ ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు అమ్మవారికి లలితా పారాయణం కనక పారాయణము చేస్తూ అభిషేకాలు, కుంకుమ పూజలు, హోమాలు నిర్వహించారు. అలాగే చివరి రోజున మహిళలు 109 కొబ్బరికాయలతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరము ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజలను చేశారు. అమ్మవారిని ప్రత్యేక పూలమాలలతో అందంగా అలంకరించి పూజలు చేశారు.

పద్మనాభంలో కుక్కకి పెద్దకర్మ చేసిన సర్పంచ్ దంపతులు



పద్మనాభం, జూలై 23, ప్రభాతవార్త: మనుషులు వలె మూగ జీవులు కూడా పద్మనాభంలో గ్రామ సర్పంచి దంపతులు పెద్దకర్మ చేశారు. దీంతో గ్రామస్తులు అందరూ కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే పద్మనాభం గ్రామ సర్పంచ్ తాళాడ పాప భర్త పద్మనాభం సుమారు ఐదు సంవత్సరాల క్రితం పెంపుడు కుక్కను పెంచుకున్నారు. ఇది ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కుక్క చూపించిన విశ్వాసాన్ని మరువలేక గురువారము పెద్దకర్మ చేశారు. ఈ సందర్భంగా సుమారు 250 మందికి ఆ దంపతులు అన్నదానం చేశారు. కుక్క చిత్రపటం వద్ద స్వీట్స్ పండ్లు ఉంచి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సుమారు ఐదు సంవత్సరాల నుంచి తాము ఇల్లు విడిచి బయటకు వెళ్ళినప్పుడు తలుపులు కూడా వేసే వారం కాదని, అంతగా ఇంటికి కాపలా కాసేదని పద్మనాభం చెప్పారు. సొంత పిల్లల వలె కుక్కను కూడా పెంచామని అన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న భారీ ట్రాలర్

ట్రాఫిక్ తీవ్ర అంతరాయం



ఆనందపురం, జూలై 23, ప్రభాతవార్త: ఆనందపురం మండలంలోని శొంఠ్యాం వద్ద జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం భారీ ట్రాలర్ అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొనడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇనుప సామగ్రి లోడుతో ఆనందపురం నుంచి పెందుర్తి వైపు వెళు న్న ట్రాలర్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని రహదారికి అడ్డంగా నిలిచిపోయింది. దీంతో ఇరువైపులా సుమారు మూడు కిలోమీటర్ల మేర వాహనాలు భారీగా నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ ఎస్ ఐ పాపారావు, సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రత్యేక యంత్రాల సహాయంతో రహదారికి అడ్డంగా ఉన్న ట్రాలర్‌ను తొలగించడంతో వాహనాల రాకపోకలు పునరుద్ధరించారు. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడిపినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వడ్లపూడిలో కన్నులపండువగా వారాహి నవరాత్రులు



గాజువాక,జూలై 23,ప్రభాతవార్త : జీవీఎంసీ 87వ వార్డ్ వడ్లపూడి ఈ-సేవా కేంద్రం మైదానంలో శ్రీశ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాజపా రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్, గాజువాక నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జి కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణార్థం వేదపండితులు శ్రీ హరీష్ శర్మ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ప్రత్యేక పూజలు, హోమాలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారికి సారె సమర్పించారని, అనంతరం ఉత్సవ విగ్రహాలను వడ్లపూడి పుర వీధుల్లో ఘనంగా ఊరేగించారని పేర్కొన్నారు.

సమన్వయంతో గిరి ప్రదక్షిణకు పకడ్బందీ ఏర్పాట్లు

(7వ పేజీ తరువాయి)

సిబ్బంది విధులు నిర్వహించాలని చెప్పారు. తొలిపావంచ, అడవివరం జంక్షన్, హనుమంతువాక, అప్పుఘర్, మాధవధార, ఎన్ఎస్‌టీఎల్ గేట్, గోపాలపట్నం ప్రాంతాల్లో ఏడు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, భక్తుల సౌకర్యార్థం 28 సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి తాగునీరు, వాలంటీర్లు, వైద్య సిబ్బంది, భద్రతా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని చెప్పారు. మొత్తం 31 వైద్య శిబిరాలు, 595 తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు కొండపై అందుబాటులో ఉన్న మరుగుదొడ్లను కూడా వినియోగంలోకి తీసుకురావాల న్నారు. అప్పుఘర్ వద్ద భక్తుల కోసం షవర్ బాత్ సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులకు చెప్పారు.

వృద్ధులు, పిల్లలు తప్పిపోకుండా ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్ లు

భక్తుల రద్దీని కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో పర్యవేక్షించే విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గిరి ప్రదక్షిణ మార్గంలో 70 తాత్కాలిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని అన్ని కంట్రోల్ రూమ్‌ల డ్యాష్‌బోర్డులకు అనుసంధానం చేయాలని సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్‌లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. నగరం వెలుపల నాలుగు క్లస్టర్లలో 58 పార్కింగ్ ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా మార్గ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, బారికేడింగ్‌ను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.

గిరి ప్రదక్షిణ మార్గంలో దాతలు ఏర్పాటు చేసే ఫుడ్ స్టాల్లను రహదారులపై ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి స్టాల్‌కు తప్పనిసరిగా అనుమతి ఉండేలా చూడాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా, అగ్నిమాపక వాహనాల నిలిపే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని సూచించారు. గిరి ప్రదక్షిణ జరిగే రోజుల్లో మద్యం దుకాణాలను మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల రవాణా కోసం ఈ నెల 28, 29 తేదీల్లో ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని, ప్రత్యేక బస్టాండ్ లు ఏర్పాటు చేయాలన్నారు. గిరి ప్రదక్షిణ అనంతరం భక్తులు తమ గమ్యస్థానాలకు సులభంగా చేరుకునేలా ప్రత్యేక సర్వీసులు నడపాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో తాత్కాలిక బస్ స్టాప్‌లు ఏర్పాటు చేయాలన్నారు. 29వ తేదీన దేవస్థానం బస్సులతో పాటు 50 ఆర్టీసీ బస్సులను ఉచిత రవాణాకు వినియోగించనున్నట్లు ఈ క్రమంలో ఈవో తెలిపారు. తొలిపావంచ తరహాలో న్యూ టోల్‌గేట్ తదితర ప్రాంతాల్లో ప్రతిరూప దేవాలయాలను ఏర్పాటు చేసి భక్తుల రద్దీని ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కాకుండా చూడాలని సూచించారు. 29వ తేదీన భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే అవకాశం ఉందని, సుమారు 80 వేల మంది స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక: పోలీస్ కమిషనర్

నగరం లోపల, వెలుపల ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపులు, వాహనాల నిలుపుదల, పార్కింగ్ ప్రాంతాలు, ప్రత్యామ్నాయ మార్గాలపై ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. 28వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 29 మధ్యాహ్నం వరకు సింహాచలం వైపు వచ్చే భారీ వాహనాలపై ఆంక్షలు విధించనున్నట్లు తెలిపారు. శొంఠ్యాం వైపు నుంచి వచ్చే బస్సులను అడవివరం జంక్షన్ వద్ద నిలిపివేయనున్నట్లు, ప్రహ్లాదపురం వైపు నుంచి వచ్చే బస్సులను పెట్రోల్ బంక్ నుంచి వేపగుంట వైపు మళ్లించనున్నట్లు చెప్పారు. వాహనదారులు ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకునేలా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరి ప్రదక్షిణ మార్గంలో ఏర్పాటు చేసే 70 తాత్కాలిక సీసీ కెమెరాలతో పాటు కీలక ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానం చేసి పర్యవేక్షించనున్నట్లు చెప్పారు. ఏఐ ఆధారిత రద్దీ పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేసి అవసరమైన చోట్ల పోలీసు బలగాలను, ట్రాఫిక్ సిబ్బందిని మోహరించనున్నట్లు చెప్పారు.

అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలు, అంబులెన్సులు, ఇతర అత్యవసర సేవలు వేగంగా చేరుకునేలా ప్రత్యేక మార్గాలను నిర్ధారించనున్నట్లు పేర్కొన్నారు. అప్పుఘర్, జోడుగుళ్లపాలెం ప్రాంతాల్లో సముద్ర స్నానాలకు వచ్చే భక్తుల భద్రత కోసం ప్రతి షిఫ్ట్‌లో 30 మంది చొప్పున మొత్తం 90 మంది నిపుణులైన ఈతగాళ్లను మోహరించనున్నట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖ వాహనాలు, సిబ్బందితో పాటు అవసరమైన పరికరాలను సిద్ధంగా ఉంచనున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు.

28న భారీ వాహనాలకు నగరంలోకి అనుమతి లేదు : జేసీ

గిరి ప్రదక్షిణ ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించి జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆధ్వర్యంలో నియమించిన రెండు కమిటీలు రెండు అడ్వైజర్లను వెల్లడించాయి. 28న శ్రీకాకుళం, విజయనగరం వైపు నుంచి ఆనందపురం జంక్షన గూండా నగరంలోకి భారీ వాహనాలకు అనుమతి లేదని జేసీ విద్యాధరి తెలిపారు. సబ్బవరం, అసకపల్లి, అనకాపల్లి కూడలి, లంకెలపాలెం నుంచి నగరంలోకి చేరుకోవాల్సి ఉంటుందని సూచించారు. అలాగే నగరం నుంచి శ్రీకాకుళం, విజయనగరం వెళ్లే భారీ వాహనాలు షీలానగర్, గాజువాక, లంకెలపాలెం, అనకాపల్లి కూడలి, అసకపల్లి, సబ్బవరం, ఆనందపురం మీదుగా వెళ్లాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నగరం లోపల ఆ రోజు మధ్యాహ్నం 2.00 గంటల నుంచి ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. హనుమంతువాక నుంచి మద్దిలపాలెం వరకు 28వ తేదీ మధ్యాహ్నం 2.00 నుంచి అర్ధరాత్రి 12.00 గంటల వరకు నో వెహికల్ జోన్ అమలవుతుందన్నారు. బీచ్ రోడ్లోని కురుపాం జంక్షన్ నుంచి అప్పుఘర్ వరకు నో వెహికల్ జోన్ ఉంటుదని చెప్పారు. భీమిలి ప్రాంతం నుంచి వచ్చే వారు విశాఖ వ్యాలీ జంక్షన్ నుంచి హైవేకి చేరుకొని వెనక్కి తిరగాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ అడ్వైజరీని పోలీసు అధికారులు, భక్తులు, ప్రజలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సూచించారు. చివరిగా గిరి ప్రదక్షిణకు సంబంధించిన గీతాన్ని ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

రేపటితో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ ముగింపు

జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారులకు ఆదేశాలు

పాడేరు,జూలై23, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను ఈ నెల 24వ తేదీ శుక్రవారం నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి జిల్లా ఎన్నికల నమోదు అధికారులు సహాయ ఎన్నికల నమోదు అధికారులు అదనపు సహాయ ఎన్నికల నమోదు అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ కేంద్రాల హేతు బద్ధీకరణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ప్రతిపాదనను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్లో ఉన్న అంశాలను వెంటనే పరిష్కరించి, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయా లని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు ఎన్నికల సిబ్బందితో సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో అవసరమైన ధృవీకరణలు పూర్తి చేయాలని, ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రక్రియ ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైనదని పేర్కొంటూ, ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు పూర్తి బాధ్యతతో పని చేసివ నెల 24వ తేదీ నాటికి హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేసి, వెంటనే నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రత్యేక సవరణ కార్యక్రమంలో రాష్ట్రంలో అగ్రస్థానంలో ఏఎస్ఆర్ జిల్లా ఈ నెల23 నాటి స్టేటస్ షీట్ ప్రకారం, ప్రత్యేక సవరణ కార్యక్రమం అమలులో అల్లూరి జిల్లా రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే అత్యుత్తమ పనితీరును కనబరిచింది. జిల్లాలో మొత్తం 4,99,752 మంది ఓటర్లు ఉండగా, అందుకు సంబంధించిన 4,36,109 ఎన్యూమరేషన్ ఫారాలు విజయవంతంగా డిజిటైజ్ చేయ బడ్డాయి. డిజిటైజేషన్కు సంబంధించి పెండింగ్లో ఒక్క ఫారం కూడా లేదు. రోల్‌బ్యాక్ పెండింగ్లో కేవలం 5 ఫారాలు మాత్రమే ఉండగా, ఆన్‌లైన్ ద్వారా అందిన ఫారాల పెండింగ్ కూడా శూన్యంగా ఉంది. అలాగే 'నో మ్యాపింగ్' కేసులు కేవలం 45 (0.01 శాతం) మాత్రమే నమోదై రాష్ట్రంలోనే అత్యల్పంగా ఉన్నాయి. మొత్తం అన్‌కలెక్టబుల్ కేసులు 63,643 (12.73 శాతం) కాగా, అనామలీలు కేవలం 6,461 (1.29 శాతం) మాత్రమే ఉండి, రాష్ట్రంలోని 28 జిల్లాల్లో అత్యల్ప శాతంగా నమోదు కావడం విశేషం. గత ఒక్క రోజులోనే 1,578 అనామలీలను తగ్గించడం ద్వారా జిల్లా ఎన్నికల యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి నట్లు స్పష్టమైంది. జిల్లాలో డిజిటైజేషన్ పెండింగ్ శూన్యం, నో మ్యాపింగ్ కేసులు కేవలం 45, అనామలీలు కేవలం 1.29 శాతం మాత్రమే నమోదవడం జిల్లా కలెక్టర్ టి. నిశాంతి మార్గదర్శకత్వంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం, ఈఆర్‌వోలు ఏఈఆర్‌వోలు అదనపు ఏఈఆర్‌వోలు, బూత్ లెవల్ అధికారులు మరియు సంబంధిత సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయిలో చేసిన కృషికి నిదర్శనమని జిల్లా యంత్రాంగం తెలిపింది.

జీవో నంబర్-3పై నిర్దేష్టమైన ప్రతిపాదనలు లేకుండా చర్చలు ఏంటి?

నూరు శాతం రిజర్వేషన్‌పై ప్రత్యామ్నాయం ..జీఓ ఇవ్వండి

పాడేరు,జూలై23, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, జీవో నంబర్-3 పునరుద్ధరణ దిశగా ఒక్క ఖచ్చితమైన అడుగు కూడా ముందుకు పడలేదని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస మండిపడ్డారు. పాడేరు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యాలయం లో లిఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు జీవో-3ను రద్దు చేసిన నేపథ్యంలో, న్యాయపరంగా నిలబడే బలమైన చట్టం తీసుకొస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి సంధ్యారాణి పదేపదే ప్రకటనలు చేస్తున్నా, ముసాయిదా బిల్లు గానీ, నిర్దిష్ట కాలపరిమితి గానీ ఇప్పటివరకూ ప్రకటించకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిపై అనుమానాలు రేకెత్తిస్తోందని పేర్కొన్నాయి. 9 ఐటీడీఏల పరిధిలో అభిప్రాయ సేకరణ పేరుతో నిర్వహిస్తున్న సమావేశాలు కేవలం కాలయాపన కోసమేనని, వేలాది మంది గిరిజన ఉపాధ్యాయ ఉద్యోగార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని సంఘాలు ఆరోపిస్తున్నాయి. జీఓ నెంబర్ 3 ను ప్రభుత్వం పునరుద్ధరణ చేయకపోవడంతో 2025 మెగా డిఎస్సి వల్ల గిరిజన గురుకులం విద్య సంస్థలో ఉన్న ఉద్యోగాలు కోల్పోయి సుమారు 600 మంది గెస్ట్ ఫ్యాకల్టీ రోడ్డు మీద పడ్డారు. జీఓ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం నియమించిన గిరిజన సంక్షేమ డైరెక్టర్ తో కూడిన కమిటీ సమర్పించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం బహిర్గతం చేయకుండా గిరిజన సంఘాలతో సమావేశం నిర్వహించడం ఆదివాసీలను మోసం చేయడమే అవుతుందన్నారు. జీవో-3 రద్దుకు గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మంత్రి చేసిన వ్యాఖ్యలను గిరిజన సంఘాలు ఖండించాయి. అధికారంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పించుకునేందుకు గత ప్రభుత్వంపై నెపం మోపడం సరికాదని, ఇప్పటికే రెండేళ్ల సమయం గడిచినా పరిష్కారం చూపని ప్రస్తుత ప్రభుత్వానిదే అసలైన వైఫల్యమని ఆయన పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, మహిళా సంఘం నేత విమల, గిరిజన సంఘం నాయకులు దాసు, గుండ్వానా దండగానే పార్టీ నాయకులు రాజు, నిరుద్యోగుల సంఘం నిరుద్యోగుల సంఘం జిల్లా నాయకులు భాను సిహెచ్ రావు కర్ర వై కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ అధ్యక్షులు జీవన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణ, చిన్నారావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై లాఠీఛార్జ్ నిరసనగా నేడు విద్యాసంస్థలు బంద్

పాడేరు,జూలై23, ప్రభాతవార్త;




నీట్ పరీక్ష పేపర్ లీక్‌కు నైతిక భాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి రాజీనామా చేయాలనీ, ఈ నెల 24న జరిగే విద్య సంస్థల బంద్ కు జయప్రదం చేయాలనీ విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సమితి పిలుపునీచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కె కార్తీక్, మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజ్ ఘటన లక్షలాది మంది విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్నారు. సంవత్సరాల పాటు కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తులతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం అత్యంత బాధ్యతారాహిత్యమైన చర్య అన్నారు. పారదర్శకంగా, నిష్పక్షికంగా జరగాల్సిన జాతీయ స్థాయి పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కావడం వల్ల విద్యా వ్యవస్థపై విద్యార్థుల్లో విశ్వాసం దెబ్బతిందన్నారు. ఇలాంటి తీవ్రమైన వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ సంబంధిత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. డిల్లీ లో శాంతియుతంగా నిరసన చేస్తున్నా విద్యార్థిని విద్యార్థులపై లాటిచార్జ్, బాష్ప వాయువు ప్రయోగించి వారి జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం క్షమాపణ, సమాధానం చెప్పాలన్నారు. లీకేజీకి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుని, పూర్తి స్థాయి నిష్పక్షిక విచారణ నిర్వహించి, బాధ్యులందరినీ చట్టపరంగా శిక్షించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల నిర్వహణలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలనే లక్ష్యంతో ఈ నెల 24వ తేదీన ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ పిలుపునిస్తున్నమన్నారు. దేశ విద్యా వ్యవస్థలో పారదర్శకత, న్యాయం కోసం, జవాబుదారీతనం కోసం, జరుగుతున్న ప్రజాస్వామ్య నిరసనయే ఈ బంద్ అన్నారు. విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, అధ్యాపకులు ఈ బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వి కృష్ణ, ఎస్ఎఫ్ఐ జీవన్ మరియు విద్యార్థి సంఘాల సింహాద్రి, ఇసాక్, వినీత్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర ఆంధ్ర కార్యక్రమంలో అభ్యాసకుల నమోదు వేగవంతం చేయాలి

ఎంపీడీవో వీసం ప్రసాద్

అరకు రూరల్, జులై 23, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కలెక్టర్ నిశాంతి. టి ఆదేశాల మేరకు గురువారం అరకు లోయ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో వీసం. ప్రసాద్ అధ్యక్షతన అక్షర ఆంధ్ర కార్యక్రమం అమలుపై సమన్వయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీసం ప్రసాద్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాకు మొత్తం 7 వేల14 వందల 68 మంది అభ్యాసకుల నమోదు లక్ష్యం ఉండగా అరకులోయ మండలానికి 8 వేల 578 మంది అభ్యాసకుల నమోదు లక్ష్యం నిర్దేశించబడిందన్నారు. ఇప్పటివరకు 962 మంది మాత్రమే నమోదు కావడంతో ఇంకా 7 వేల 616 మంది అభ్యాసకులను నమోదు చేయాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుతం మండల ప్రగతి 11.21 శాతం మాత్రమే ఉన్నందున నమోదును అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీవోఏలు, వీఆర్పీలు, అక్షర ఆంధ్ర వాలంటీర్లు మరియు సంబంధిత సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నిరక్షరాస్యులను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరినీ వెంటనే నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీకి రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి, నమోదుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, మండలాన్ని జిల్లాలో ముందంజలో నిలిపేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపీడీవో సూచించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని పేర్కొంటూ, తమ పరిసరాల్లోని నిరక్షరాస్యులను గుర్తించి కార్యక్రమంలో నమోదు చేయించేందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర ఆంధ్ర సూపర్వైజర్ గరికిన పరదేశి, ఏపీవో జగదీశ్వరరావు, స్వర్ణ గ్రామా వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, వి బి జి రామ్- జి ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు వీవోఏలు, వీఆర్ పిలు పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం

జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

పాడేరు,జూలై23,ప్రభాతవార్త:



జిల్లాలో నిర్వహించనున్న "మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, జిల్లా జాయింట్ కలెక్టర్ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి విసి ద్వారా సంబంధిత విద్యాశాఖ అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యశాఖాధికారి, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మోడల్ /కెజిబివి పాఠశాలల ప్రిన్సిపాళ్లు, జిల్లా స్థాయి అధికారులకతో పిటిఏం ఏర్పాట్ల పై ఆదేశాలు జరిసేసారు. ఈ కార్యక్రమంలో సమగ్ర ఏర్పాట్లు జిల్లాలోని నేడు అనగా 24న శుక్రవారం అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్, కేజీబీవీ పాఠశాలల్లో పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ ప్రణాళికాబద్ధంగా, అట్టహాసంగా నిర్వహించాలని తమ జిల్లా కలెక్టర్ టి.నిశాంతి తెలియజేశారు. ఈ సమావేశానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం తప్పనిసరి అని, ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు హాజరుకావాలని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు వివరాలు నమోదుతో పాటు, లీప్ ఎఫ్ ద్వారా తప్పనిసరిగా నమోదు చేయాలని పేర్కొన్నారు. సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు 100% హాజరయ్యేలా ఏంఈఓలు, హెచ్ఎంలు ముందస్తు చర్యలు చేపట్టాలని చూచించారు. ఆహ్వాన పత్రికలు లేదా మెసేజ్ల ద్వారా ప్రతి విద్యార్థి ఇంటికి సమాచారం అందించాలని, ప్రగతి నివేదికల పంపిణీ, విద్యార్థుల చదువు, ప్రవర్తన, హాజరుకు సంబంధించిన ప్రగతి, వివరాలను తల్లిదండ్రులకు స్పష్టంగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి అన్ని మౌలిక వసతులు, తాగునీరు, సమావేశానికి వచ్చే తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాలల్లో తాగునీరు, నీడ, కూర్చునేందుకు సరైన వసతులు కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన, మన బడి – మన బస్తీ, పాఠశాలల అభివృద్ధి, మధ్యాహ్న భోజన పథకం, ప్రభుత్వం అందిస్తున్న విద్యా కానుకలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. పాఠశాలల వికాసంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఈ మెగా పీటీఎమ్‌ను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తీర్చిదిద్ది విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్కూల్ ఆవరణలో పిల్లలకి ఇచ్చే కిట్లను ప్రదర్శనలో ఉంచాలని, స్కూల్ పరిధిలోని ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమం హాజరయ్యే విధంగా చూడాలని, అదేవిధంగా స్కూల్ బాగు కోసం పాటుపడే డిన్నర్లకు ఈ కార్యక్రమంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజా, జిల్లా విద్యాశాఖ అధికారి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పిబికె పరిమళ, ఏపిసి, ఎస్ఎస్సి స్వామి నాయుడు, ఓఎస్డి గురుకులం మూర్తి, మండలాల నుండి ఎంఈఓస్ కళాశాల ప్రధాన ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన చట్టాలను నిర్వీర్యం చేసి

ఆదివాసి సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,జూలై23,ప్రభాతవార్త



ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేసి గిరిజన సంపదను కార్పొరేట్లకు కట్టబట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, పాడేరు మాజీ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ గిరిజన నాయకు లంతా కలిసి గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 2002లో జీవో నెంబర్ 3కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే దానిపై 2020లో జీవో నెంబర్ మూడును ఉన్నత న్యాయస్థానం కొట్టేసింది అన్నారు. 2002లో జీవో నెంబర్ 3కు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలైన 2002 నుంచి 2004, 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వమే అధికారంలో ఉన్నా సరే 2020లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని తామే నిర్లక్ష్యం చేశామని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. 2002లో కేసులు వేస్తే ఏడేళ్లు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం ఏం చేసిందని ఆమె నిలదీశారు. జీఓ 275, జీవో నెంబర్ 3 తామే తీసుకువచ్చామని చెబుతున్న మీరు గిరిజన సంపదను దోచుకోవడానికి చంద్రబాబు తీసుకొచ్చిన జీవో నెంబర్ 97 కూడా తామే తీసుకొచ్చామని ఎందుకు ధైర్యంగా చెప్పలేకపోతున్నారన్నారు. గిరిజనుల బతుకలనే భయంకరంగా మార్చే ఆ జీవోను మీరే తీసుకొచ్చారు అన్న విషయం ఎందుకు చెప్పడం లేదన్నారు. గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న 1/70 చట్టం నిర్వీర్యం చేసే పరిస్థితి కనిపిస్తుందన్నారు. దానిపై ఆ చట్టం రక్షణకు సంబంధించి కనీసం కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. 1700 మంది భూ బదలాయింపు చట్టానికి వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేస్తే ఈ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు స్పందన లేదన్నారు. 1/70 చట్టం పటిష్టంగా అమలు చేస్తామని గాని గిరిజనులకు రక్షణగా నిలుస్తాం అనగానే ఒక్క ప్రకటన కూడా ఎవరి దగ్గర నుంచి రాలేదన్నారు. పోలవరంలో భారీ వరదలు వచ్చినప్పుడు జగన్ పరామర్శకు వస్తే గిరిజనేతరులు కూడా ఇల్లులు కోల్పోయిన గిరిజనులతో సమానంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరితే వారికి సున్నితంగా వివరించి షెడ్యూల్ ఏరియాలో గిరిజనులకు తప్ప గిరిజన ఇతరులకు ఇవ్వడం సాధ్యం కాదని మరొక రూపంలో సహకారం అందించగలమని చెప్పిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గుర్తు చేశారు. గిరిజన సమస్యల పట్ల నిబద్ధత ఉన్నటువంటి వ్యక్తి తమ నాయకులు జగన్మోహన్ రెడ్డి అన్నారు. గిరిజన చట్టాలను మార్చి ఆదివాసి సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తే అభివృద్ధి చెందుతుందని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా చెప్పడం వెనక కూటమి ప్రభుత్వ కుట్ర బయటపడిందన్నారు. అందుకే ఈరోజు గిరిజన ప్రాంతంలో ఇంత రెవల్యూషన్ వచ్చిన ప్రభుత్వంలో కనీసం చల్లడం లేదన్నారు. ఎందుకంటే ప్రభుత్వ ఆలోచన విధానం గిరిజన చట్టాల నిర్వీర్యం చేయాలని, ఆ సంపదను కార్పొరేట్లకు అప్పగించాలనే దుర్మార్గమైన ఆలోచన ఉందన్నారు. 1/70 చట్టం జీవో నెంబర్ 3 అమలకు గిరిజన ప్రజానీకమంతా ఐక్యంగా ఉద్యమం చేస్తే వాళ్ళ గొంతులు నొక్కాలని ఎక్కడికక్కడ కేసులు బనాయించారన్నారు. ఎవరు నోరెత్తితే వారిపై కేసులు బనాయిస్తున్నారని ఆమె ఆరోపించారు. గిరిజన చట్టాలను నిర్వీర్యం చేసి మా హక్కులను కాలరాసే ప్రయత్నం కూటమి ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. గిరిజన చట్టాల జోలికొస్తే ఊరుకోబోమని భాగ్యలక్ష్మి హెచ్చరించారు.

పల్లా శ్రీనివాస్ దృష్టికి వారపు సంతల సమస్యలు

షెడ్లు నిర్మాణానికి హామీ : ఏఎంసి చైర్మన్ బి బి లక్ష్మి

అరకులోయ, జూలై 23, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతం లో గిరిజనులకు ఆధారంగా నిలుస్తున్న వారపు సంత ల్లో గిరిజన చిరు వ్యాపారుల సౌకర్యార్థం షెడ్లు నిర్మించాలని, టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర తో కలిసి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కోరామని, దీనికి ఆయన సానుకూలం గా స్పందించినట్లు అరకులోయ నియోజకవర్గం ఏఎంసీ చైర్మన్ బొరి బొరి లక్ష్మి తెలిపారు. గురువారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వారపు సంతల్లో చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ముఖ్యంగా వారపు సంతల్లో శాశ్వత షెడ్లు లేకపోవడం వలన గిరిజన చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశామన్నారు . శాశ్వత షెడ్లు లేకపోవడం వలన వర్షాకాలంలో గిరిజన చిరు వ్యాపారులు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పల్లా దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. దీనికి పల్లా శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించి గిరిజన చిరు వ్యాపారుల ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటా మని, వారపు సంతల్లో శాశ్వత షెడ్లు నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలియజేశారు. అరకులోయ నియోజకవర్గ పరిధిలోని కాశీపట్నం, అనంతగిరి, దముకు, గుమ్మ కోట, సుంకరమెట్ట , అరకు సంత బయలు, కించమండ, హుకుంపేట , పెదబయలు, ముంచింగ్ పుట్టు, బంగారం మెట్ట తదితర వారపు సంతల్లో షెడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేసినట్లు ఆమె చెప్పారు.

నేడు పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్


ముమ్మర ఏర్పాట్లలో పాఠశాలల యాజమాన్యాలు

కొయ్యూరు జూలై 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 24న మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణకై ఆయా పాఠశాలల యాజమాన్యాలు బొమ్మల ఏర్పాటు చేసారు. మండలంలోని పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలతో పాటు, గురుకుల పాఠశాల, కళాశాల, కేజీబీవీ, పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, ఏకలవ్య, ప్రభుత్వ ఉన్నత, జిల్లా పరిషత్ తదితర పాఠశాలల్లో ఈ సమావేశ నిర్వహణకై ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక గ్రామ పెద్దలకు ప్రత్యేక ఆహ్వానాలు అందించారు. ఈ మెగా పిటిఎం ను వేడుకలా నిర్వహించేందుకు పాఠశాలల యాజమాన్యాలు కృషి చేస్తుండడంతో, విద్యార్థులలో నూతనోత్తేజం కనిపిస్తుంది.

సీపీఈటీ స్థాపన అధ్యయనానికి నోడల్ అధికారిగా రమణ

పీఎం పాలెం,ప్రభాతవార్త



రాష్ట్రంలో కేంద్ర పెట్రోకెమికల్ ఇంజినీరింగు అండ్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ (సీపీఈటీ) స్థాపనకు ప్రతిపాదనలు, అనుకూలతలపై సమగ్ర నివేదిక తయారు చేసేందుకు నోడల్ అధికారిగా కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగు ఇనిస్టిట్యూట్ (గ్రెస్) ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరమణను నియ మించారు. ఈ మేరకు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. చెన్నై- విశాఖ పెట్రో కారిడార్లో భాగంగా రాష్ట్రంలో ఈ సీపీఈటీ సంస్థను ఏర్పాటు చేయనున్నారు. విశాఖ దీనిని నెలకొల్పడానికి ఉన్న సానుకూల పరిస్థితులపై డాక్టర్ కె.వెంకటరమణ నేతృత్వంలో అధ్యయనం జరగనుంది.



అగాపే లవ్ అండ్ కేర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో చేతిపంపు ఏర్పాటు...!

త్రాగునీటి సమస్య పరిష్కరించడంతో బూదరాళ్ళ గ్రామ ప్రజల హర్షం

కొయ్యూరు, జూలై 23 ప్రభాతవార్త



మండలంలోని బూదరాళ్ల గ్రామంలో అగాపే లవ్ అండ్ కేర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చేతిపంపును ఘనంగా ప్రారంభించారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిని గుర్తించిన సంస్థ, స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు వెంటనే స్పందించి ఈ చేతిపంపును ఏర్పాటు చేసి తాగునీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. సంస్థ డైరెక్టర్ అరవింద్, హేప్సీబా ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న బూదరాళ్ల గ్రామ ప్రజలకు ఈ చేతిపంపు ద్వారా ఉపశమనం లభించడం సంతోషంగా ఉందన్నారు. కాలినడకన దూరప్రాంతాలకు వెళ్లి నీటిని తెచ్చుకునే పరిస్థితి నుండి విముక్తి కల్పించి, తమ ఊరిలోనే సురక్షితమైన తాగునీటిని అందించినందుకు బూదరాళ్ల గ్రామ ప్రజలు అగాపే లవ్ అండ్ కేర్ సేవా సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సూపర్వైజర్లు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

30న పెట్రోల్ బంక్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చలో కలెక్టరేట్

అరకు రూరల్, జులై 23, ప్రభాత వార్త



అల్లూరి జిల్లా లో ఉన్న ఐఓసీ, హెచ్ పి సీఎల్, జిసిసి, ఐటీడీఏ నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ పంపు ఆపరేటర్స్ సమస్యలు పరిష్కారం కై ఈ నెల 30 తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్ వద్ద సి ఐ టి యు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు యూనియన్ నాయకులు రంగారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ జిసిసి ఐటిడిఏ నిర్వహిస్తున్న బంకుల్లో కనీస వేతనాలు చెల్లించడం లేదని ఇచ్చే వేతనం, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా లేకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కనీస వేతన చట్ట ప్రకారం 26 వేల రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సామాజిక భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఎనిమిది గంటల పని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారానికి ఈ నెల 30 వ తేదీన జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలని కార్మికులను విజ్ఞప్తి చేశారు.

మాజీ సీఎం జగన్‌ను కలిసిన గొడ్డేటి మాధవి దంపతులు

కొయ్యూరు, జూలై 23, ప్రభాతవార్త



వైసిపి అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌ను గుంటూరు జిల్లా, తాడేపల్లిలోని వారి స్వగృహంలో గురువారం అరకు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాధవి కుమార్తెలను జగన్ ప్రేమ పూర్వకంగా, ఆప్యాయంగా అక్కున చేర్చుకుని ఆశీర్వదించారు. చిన్న కుమార్తె పుట్టిన తరువాత మొదటిసారిగా జగన్ వద్దకు వచ్చి ఆశీస్సులు తీసుకున్నారు. చిన్నారిని జగన్ నుదుటిపై ముద్దాడి,దీవించారు. అనంతరం అల్లూరి జిల్లాలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాల గురించి కూలంకశంగా చర్చించినట్టు మాధవి తెలిపారు. ఏజెన్సీలో పార్టీ మరింత బలోపేతం చేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని ఇరువురి మధ్య సుదీర్ఘంగా మంతనాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ ఫౌండర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఘోరం

కన్నకొడుకుపై చాకుతో దాడి చేసిన తండ్రి

గూడెం కొత్తవీధి జూలై 23 ప్రభాతవార్త



మద్యం మత్తులో ఓ తండ్రి కన్నకొడుకుపైనే చాకుతో దాడి చేసిన ఘోర సంఘటన దామనపల్లి పంచాయతీ బోర్రమామిడి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పీటీజీ, సామాజిక వర్గానికి చెందిన కిల్లో రంగారావు (తండ్రి), అతని కుమారుడు కిల్లో కృష్ణ (30)ల మధ్య గురువారం 'కొర్ర కొత్తలు' పండుగ సందర్భంగా ఘర్షణ జరిగింది. పండుగ వేడుకల్లో భాగంగా పూర్తిగా మద్యం సేవించిన తండ్రీకొడుకులు తీవ్ర వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో తండ్రి రంగారావు, తన వద్ద ఉన్న సన్నటి చాకుతో కుమారుడు కృష్ణ ఎడమ ఛాతి కింది భాగంలో బలంగా పొడిచాడు. కత్తిపోటు తీవ్రంగా ఉండటంతో కృష్ణ రక్తపు మడుగులో విలవిలలాడాడు. గాయం లోపలి భాగం వరకు బలంగా తగలడంతో అతను తీవ్ర నొప్పితో కేకలు వేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం కృష్ణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న పేర్రాజు (బాబు) మృతి

విషాదంలో గునుపూడి, వేంపాడు గ్రామాలు.. పలువురు సంతాపం..

నక్కపల్లి ,ప్రభాతవార్త



సీనియర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు) గురువారం సాయంత్రం విశాఖపట్నంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గత పది రోజుల నుంచి అనారోగ్యని గురి విశాఖ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామాల అభివృద్ధి విషయంలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న సొసైటీ పరిధిలో పలు గ్రామాలతో పాటు ఆయన ప్రాతినిధ్యం వహించిన గునుపూడి, వేంపాడు గ్రామాల్లో ఆయన మృతి చెందిన వార్త వ్యాపించడంతో ఒక్కసారిగా విషాదం చోటుచేసుకుంది. మా రాజుగారు మృతి చెందార అంటూ నమ్మలేకపోతున్నా అంటూ కన్నీరు మున్నీరై ఆయన ఇంటికి కడసారి చూసేందుకు పరుగులు పెట్టారు. అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు) రాజకీయాల్లో అడుగుపెట్టినప్పటి నుంచి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతూ ఇటీవల గునుపూడి గ్రామ సర్పంచ్ గా ఉంటూ వచ్చారు. బాబు కాంగ్రెస్ పార్టీలో స్వర్గీయ ద్రోణం రాజు సత్యనారాయణ శిష్యుడిగా మాజీ మంత్రి, ప్రస్తుత అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అనుచరులుగా ఉంటూ రెండుసార్లు సర్పంచ్ గా, రెండుసార్లు ఉప సర్పంచ్ గా, నీటి సంఘాల అధ్యక్షులుగా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేయడమే కాకుండా గ్రామంలో ఆధ్యాత్మికమైన కార్యక్రమాలతో పాటు వేంపాడు గ్రామానికి ముఖద్వారాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి హఠాత్తుగా దూరం అవ్వడంతో గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రజలు కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు. అయినంపూడి పేర్రాజు (బాబు), అకాల మరణం ఊహించలేకపోతున్నామని, ఇటీవల కాలంలో మండలంలోని గునుపూడి గ్రామానికి చేసిన అభివృద్ధికి గ్రామస్తులు రుణం తీర్చుకునేందుకు అభినందించిన కార్యక్రమం మరువక ముందే ఈ విధంగా జరగడం బాధాకరమైన విషయం అని పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సంతాపంలో పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల పాయకరావుపేట నియోజకవర్గం వైకాపా ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడేటి శంకర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుమ్మెల్ల గోవిందు, పిఎసిఎస్ అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు, కొప్పిశెట్టి బుజ్జి, మాజీ జెడ్పిటిసి కొండబాబు లతోపాటు లోడగల చంద్రరావు, గింజల లక్ష్మణరావు, ఎల్లేటి సత్యనారాయణ, ఆకేటి గోవిందరావు, గోసల శ్రీకాంత్, కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు), కుంచే మధు, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, సూరకాసుల గోవిందు, పేకేటి రాజారావు, కురం దాసు నూకరాజు, గింజల వెంకటరమణ, కల్లేపల్లి వెంకటపతి రాజు, నాగుల రాజు, నక్కపల్లి కి చెందిన బాల డాక్టర్ లతోపాటు పలువురు సంతాపంలో పేర్కొన్నారు.

కశింకోటలో 'అభయ' అవగాహన కార్యక్రమం



కసింకోట, జూలై 23, ప్రభాతవార్త

కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ జాన్స్ హైస్కూల్లో గురువారం మహిళలు, బాలికల భద్రత, రక్షణపై 'అభయ' అవగాహన కార్యక్రమం కస్కోట సీఐ అల్లుస్వామి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు (112, 181, 1098) గురించి అవగాహన కల్పించారు. ఎలాంటి వేధింపులు జరిగినా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఎస్సై లక్ష్మణరావు, కానిస్టేబుళ్లు ఉమామహేశ్వరరావు, అప్పలరాజు, పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

కృష్ణావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథ స్వామి

అనకాపల్లి, జులై 23, ప్రభాతవార్త



స్థానిక గవరపాలెం అగ్రిమరిచెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ్ స్వామివారి రథయాత్ర మహోత్సవ భాగంగా గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్రజ్యుమమ్మ హాలు వద్ద కొలువైన సుభద్రా బరభద్ర జగన్నాథ స్వామి వారు గురువారం భక్తులకు కృష్ణావతారంలో దర్శన మిచ్చారు. ఆలయ మండపంలో శ్రీ కాశీ విశ్వేశ్వర దేవస్థానం భక్తి బంధం వారిచే పారాయణం, శివ కేశవ అన్నమయ్య కోలాటం వారిచే కోలాటం, శ్రీ భాగవత శిరీష రాణి శిష్య బృందం చే జానపద నృత్యం, భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కె చంద్రతేజ, ఆలయ కమిటీ ధర్మకర్తలు. బుద్ధ ఆదిలక్ష్మి, యల్లబిల్లి ధనలక్ష్మి, కాండ్రేగుల మహాలక్ష్మి, పేకేటి తులసి, భుగాతా కోటేశ్వరరావు, యండపల్లి చంద్రశేఖర్, మంగళపల్లి వివి సుబ్రహ్మణ్యం,బోడ్డేడ వెంకట చలపతిరావు,తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి వికాస తరంగణి శాఖ వారు విష్ణు సహస్రనామ పారాయణ



అనకాపల్లి, జులై 23, ప్రభాతవార్త

ఆధ్యాత్మికవేత్త ప్రవచనకర్త నంది అవార్డు గ్రహీత .ఏ.బాల సౌజన్య కుమారి ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామి వారి ఆలయంలో శ్రీకృష్ణ అవతారం సందర్భం గా 108 మందితో పారాయణం అర్థంతో జరుపబడినది. అత్యంత మహిమోపేత మైన అవతరణ ఎనిమిదవ అవతారం గురువారం అష్టమ గర్భంలో పుట్టిన శ్రీ కృష్ణ అవతారం. కృష్ణ తత్వం అనగా సమయాపాలను పాటించడం, ఎక్కువ వినడం తక్కువ మాట్లాడటం కర్మ ను మనం చేసి ఫలితాన్ని కృష్ణుడికి వదిలివేయడమే కృష్ణ తత్వం. 18 అధ్యాయాలు 700 శివకాలలో మన జీవితాన్ని ఎలా నడిపించు కోవాలి. ఎలా నడుచుకోవాలి ఎలా ఆలోచించాలి ఎలా ఆలోచింపజేయాలి అనేటువంటి విషయాలను భగవద్గీత రూపంలో కృష్ణుడు మనందరికీ ఇచ్చారు అని సౌజన్య మాట్లాడుతూ తన యొక్క ఆధ్యాత్మిక వాక్కులను ప్రజలకు పంచారు. దేవాది దేవుడైన కృష్ణుడు తన శక్తితో పూతన తన సకటాచారులను వధిశీచి తన యొక్క పదునైనటువంటి ఆలోచన ను అందరికి ఉపయోగ పడేలా చేసేరు. యావత్ ప్రపంచానికి కృష్ణతత్వం ఉండాలి, కృష్ణం వందే జగద్గురు అనేటువంటి ఆధ్యాత్మిక విషయాలను తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి సాంస్కృత కార్యక్రమాల కమిటీ అధ్యక్షులు దాడి వాసు సౌజన్య ని వారి యొక్క బృందాన్ని శాలువాతో సత్కరించారు.

ప్రభుత్వ పథకాలకు ఆలయ నిధులు ఖర్చు పెట్టడం అన్యాయం

విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డిడి నాయుడు

అనకాపల్లి జూలై 23, ప్రభాతవార్త



దేవాలయ నిధులు ధార్మిక కార్యక్రమాలకు, వేద విద్యకు, ధర్మ ప్రచారానికి మాత్రమే ఖర్చు చేయవలసి ఉండగా ప్రభుత్వ పథకాలకు వెచ్చించడం అన్యాయమని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి డి నాయుడు పేర్కొన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ దేవాలయ నిధులు ఒకే కులానికి చెందినవి కావు, హిందువు లలో ఉన్న అన్ని కులాల వారు హుండీలో దక్షిణలు వేస్తేనే ఆలయాలకు ఆదాయం వస్తుండగా ఆలయ ఆదాయం ఒక కార్పొరేషన్ పేరుతో ప్రభుత్వం ఖర్చు చేయడం సరి కాదని వ్యక్తం చేశారు.తల్లికి వందనం స్కీం కొరకు ఎండోమెంట్ శాఖ ద్వారా డబ్బు తీసుకోవడం విశ్వహిందూ పరిషత్ పూర్తిగా వ్యతిరేకి స్తున్నది అన్నారు. ప్రభుత్వం 19వ తేదీన జారీ చేసిన 1243 ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గానికి చెందిన పంచదారల కొండను మైనింగ్ నిషిద్ధ ప్రాంతంగా ప్రకటించినందుకు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కి అభినందనలు తెలియజేస్తున్నట్లు డాక్టర్ డిడి నాయుడు తెలిపారు.

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు విశాఖ కేంద్రంగానే ఉండాలి

ఎమ్మెల్యే కొణతాలకి వినతి నిచ్చిన లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు



అనకాపల్లి జూలై 23, ప్రభాతవార్త

విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు కావాలని మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ, ఆధ్వర్యంలో లోక్ సత్తా, సిపిఐ, సీపీఎం, ప్రజా సంఘాలు చేసిన ప్రజా ఉద్యమంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి దక్షిణ కోస్తా (సౌత్ కోస్టు)రైల్వే జోన్ ఏర్పాటు చేశాయని, జూన్ ఒకటి నుండి పరిపాలన కార్యక్రమాలు కూడా ప్రారంభం కావడం ఆనందం కలిగిందని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. గురువారం మాజీ మంత్రి అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణకి వినతి పత్రం అందచేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల విశాఖపట్నంకి రావలసిన రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) ని అమరావతిలో ఏర్పాటు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం చాలా బాధకలిగిందని దీని వలన ఉత్తరాంధ్రలోని యువతకి తీరని అన్యాయం జరిగినట్టేనని భీశెట్టి అన్నారు. ఏపీ లోక్ సత్తా ఆధ్వర్యంలో త్వరలోనే దీనికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం నిర్మిస్తామని ముందుగా ఉత్తరాంధ్రలోని ఎమ్మెల్యేలు,ఎంపీలు, మంత్రులను కలిసి చంద్రబాబుతో పాటు కూటమి ప్రభుత్వంపై వత్తిడి తెమ్మని వినతి పత్రాలు అందచేస్తామని ఆగస్టు మొదటి వారంలో విశాఖపట్నం లో రౌండ్ టేబిల్ సమావేశం ఏర్పాటు చేస్తామని రైల్వే జోన్ ప్రధాన కేంద్రం ఎక్కడ ఉంటుందో అక్కడే రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు ఉండటం అవసరమని దేశ వ్యాప్తంగా అదే పద్ధతి కొనసాగుతుందని భీశెట్టి అన్నారు. ప్రజా ప్రతినిధులు తమ గొంతు విప్పాలని ఆయన కోరారు.

నేడు యలమంచిలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ఎలమంచిలి, జూలై 23, ప్రభాతవార్త

మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నేడు (శుక్రవారం) ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.దీపిక ఒక ప్రకటనలో తెలిపారు. ?స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో, మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు రాజాన సూర్య చంద్ర శేషగిరి రావు అధ్యక్షతన ఈ సమావేశం జరగనుందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, మండల పరిధిలోని వివిధ శాఖల ప్రగతి, ప్రజా సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. కావున మండల పరిషత్ సభ్యులు, ఆయా శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు అందరూ తమ తమ శాఖల నివేదికలతో సకాలంలో ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

అమరావతి ఛాంపియన్ షిప్ -2026 నియోజవర్గ స్థాయి ఎంపిక

గొలుగొండ జూలై 23 ప్రభాతవార్త

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో అమరావతి ఛాంపియన్ షిప్ -2026కు ఎంపిక ప్రక్రియ జరుగుతుంది అని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈమేరకు ఆయన గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హాకీ క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది ఆగస్టు 29న నిర్వహించే క్రీడా వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార శాఖ సంస్థ(షాప్) ఆధ్వర్యంలో అమరావతి ఛాంపియన్షిప్ జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు అండర్ -17, అండర్ -23,(బాలుర బాలికల) విభాగాలలో వేరువేరుగా ఎంపికలు జరుగుతాయి అన్నారు. ప్రధానంగా ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్బాల్, చెస్,హాకీ, కబడ్డీ,కోకో, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్ క్రీడలతో పాటు యోగా పోటీలు నిర్వహించేందుకు యోగా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలు నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆసక్తి కలిగిన క్రీడాకారులు మండలం నుంచి అధిక సంఖ్యలో నమోదు చేసుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జూలై 28లోపు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని, జూలై 29 పోటీలలో పాల్గొనేందుకు సిద్ధం కావాలన్నారు. గొలుగొండ మండలం నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని గుర్తింపు తీసుకురావాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు.

గ్రంధాలయాలకు వెళ్లి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



అనకాపల్లి, జూలై 23, ప్రభాతవార్త

నిరుద్యోగులు యువత గ్రంథాలయాలకు వెళ్లి అక్కడ సేవలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పిలుపునిచ్చారు. జిల్లాలోని పాఠకులకు నాణ్యమైన విజ్ఞానాన్ని అందుబాటు లోకి తీసుకురావాలనే ఉద్దేశంతో విజయవాడకు చెందిన ఎమ్మెస్కో బుక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి ఉచితంగా అందజేసిన వివిధ నూతన పుస్తకాలను గురువారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వి.సతీష్ కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎమ్మెస్కో సంస్థ అందించిన పుస్తకాలు విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, పాఠకులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ పుస్తకాలను జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాలయాలకు సర్క్యులేట్ చేసి, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రంథాలయాల వినియోగాన్ని ప్రజలు మరింతగా పెంచుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.

కాశీ-అయోధ్య యాత్ర విజయవంతం

యాత్రికులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి జూలై 23, ప్రభాతవార్త



అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఆధ్యాత్మిక, ధార్మిక చైతన్యాన్ని పెంపొందించే సదుద్దేశంతో పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ నేతృత్వంలో, కాశీ- అయోధ్య రైలు తీర్థయాత్ర కార్య క్రమం ముగించుకొని గురువారం తిరుగు వచ్చిన యాత్రికులకు మాజీ మంత్రి అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ స్థానిక రైల్వే స్టేషన్‌లో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాశీ-అయోధ్య పుణ్యక్షేత్రాల యాత్ర విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఎంపీ సీఎం రమేష్ ఇచ్చిన హామీ మేరకు సుమారు 1400 మంది భక్తులకు ఉచితంగా పుణ్యక్షేత్రాల దర్శనం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. యాత్రలో పాల్గొన్న భక్తులకు కాశీ విశ్వేశ్వర స్వామి, అయోధ్యలో శ్రీరామ దర్శనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగాయని తెలిపారు. ప్రయాణం నుంచి వసతి, భోజనం, దర్శన ఏర్పాట్ల వరకు ప్రతి అంశాన్ని ఎంతో సమర్థతతో నిర్వహించారని కొనియాడారు. అయోధ్యలో ఎంపీ సీఎం రమేష్ స్వయంగా భక్తులతో కలిసి దర్శన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల యాత్రికులు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ యాత్ర విజయవంతం కావడంతో మరొక విడతలో కూడా పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. అవకాశం లభించిన ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆధ్యాత్మిక యాత్రలు నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో పూర్తి క్రెడిట్ ఎంపీ సీఎం రమేష్‌కే చెందుతుందని తెలిపారు. దాదాపు ఐదు దశాబ్దాల క్రితం అనకాపల్లి నుంచి ఉత్తర, దక్షిణ భారత పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక రైలు యాత్రలు నిర్వహించిన చరిత్రను గుర్తు చేస్తూ, అంతటి స్థాయిలో మళ్లీ ఆధ్యాత్మిక యాత్ర నిర్వహించడం అనకాపల్లి ప్రజలకు శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని, మరింత మంది భక్తులకు సేవ చేసే అవకాశాన్ని కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

అనకాపల్లి, జూలై 23, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి పట్టణం, మండల పరిధిలో ఉన్న అన్ని యాజమాన్య పాఠశాలల్లోనూ మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం జరగనుందని మండల విద్యాశాఖ అధికారులు ఎం కె శ్రీదేవి, బి కే ఎస్ విశ్వేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, సమాజం భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి మండలం, పట్టణ పరిధిలోని అన్ని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించబడుతుందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొంటారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా పురోగతి, హోలీస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టు, హెల్త్ కార్డులు, పాఠశాల అభివృద్ధి అంశాలపై తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చలు జరుగుతాయని తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాల నుండి ఆయా గ్రామాల ఆవాస ప్రాంతాల నుండి ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని ఈ మెగా పేటీఎం జయప్రదం చేస్తారు. ఇందుకోసం అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కమిటీ చైర్మన్లు వారందరికీ ఆహ్వానం పంపించి తప్పనిసరిగా రాజకీయాలకు అతీతంగా పాలు పంచుకోమని విజ్ఞప్తి చేశారు.

వంటావార్పుతో దస్తావేజు లేఖర్లు నిరసన

నక్కపల్లి/ అడ్డు రోడ్డు, ప్రభాతవార్త



దస్తావేజు లేఖరులు చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట నాలుగో రోజు వంటావార్పు తో వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖలు చేస్తున్న ఆందోళనకు మద్దతు పలికిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని ,దీనివల్ల దస్తావేజు లేఖర్లు తమ వృత్తిని కోల్పోయి వీధిన పడతారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, రానున్న రోజుల్లో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. తక్షణం జీవో నెంబర్ 396 ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పొడగట్ల పాపారావు, వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గొర్ల గోవిందు, సంఘం గౌరవాధ్యక్షుడు కొంగర చిన కృష్ణమూర్తి, అధ్యక్షుడు దాతారం మురళీకృష్ణ, కార్యదర్శి బత్తుల శ్రీను, ఉపాధ్యక్షుడు ఎన్వి రమణ, కోశాధికారి లోవరత్నం, సహాయ కార్యదర్శి డిఎంపి కుమార్, రాంబాబు, సూర్యనారాయణ, బొంతు రాజు, రమేషు, గోవిందు, వరహాలు, శేఖర్, నూకరాజు, త్రినాధ్, ముద్ద బాబ్జి, నవీన్,హేమంత్, లక్ష్మి, చిరంజీవి పాల్గొన్నారు.

ఆరోగ్యానికి కనీస జాగ్రత్తలు అవసరం -ఆయుర్వేద వైద్యాధికారి డా.రఘు

నక్కపల్లి, జూలై 23, ప్రభాతవార్త

పిల్లల నుంచి పెద్దల వరకూ ఆరోగ్యానికి, సీజనల్ వ్యాధులు సోకకుండా కనీస జాగ్రత్తలు తీసుకోవాలని వేంపాడు ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ కె.రఘు సూచించారు. గురువారం నక్కపల్లి మండలం రేబాక గూడుపమ్మతల్లి ఆలయం వద్ద ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని నిర్వహించారు. రోగులకు పలు ఆరోగ్య సలహాలిచ్చారు. వర్షాలు కురిసే సమయంలో కూలింగ్ వాటర్, కూల్ డ్రింక్స్, ఐస్క్రీములు పిల్లలకు ఇవ్వకూడదన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. వేంపాడు ఆయర్వేద ఆస్పత్రిలో అన్ని రోగాలకు మందులు అందుబాటులో వున్నాయని ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్యం ఆయుర్వేదమన్నారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ ఫార్మసిస్ట్ భీశెట్టి రామకృష్ణ, యోగా టీచర్లు డీఎస్వీ సాయి, రాంబాబు, రేబాకకు చెందిన సాదిరెడ్డి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడే ప్రభుత్వ పెన్షనర్స్ సమావేశం

ఎలమంచిలి, జూలై 23, ప్రభాతవార్త

యలమంచిలి తాలూకా యూనిట్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని సంఘ అధ్యక్షుడు సీహెచ్. సోమేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశం ఎన్జీవోస్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పెన్షనర్స్ అందరూ హాజరుకావాలని కోరారు

రాంబిల్లిలో డెంగ్యూ వ్యతిరేక అవగాహన ర్యాలీ

రాంబిల్లి, జులై 23, ప్రభాతవార్త



డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలలో భాగంగా గురువారం గోకివాడ, మూలజంప గ్రామం లో అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్ఎస్‌వివిఎన్ రాజు (శ్రీను శిలపరశెట్టి) మాట్లాడుతూ డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు ఈనెల జూలై 31వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. మూలజంప ఉన్నత పాఠశాల విద్యార్థులకు డెంగ్యూ కారక దోమ పెరిగే ప్రదేశాల గురించి అవగాహన కల్పించారు. నిల్వ ఉన్న నీరు, టైర్లు, పూల కుండీలలో, నీరు నిలవ ఉంచవద్దు అని సూచించారు. అనంతరం విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయులు కలిసి దోమ పుట్టకూడదు పుట్టిన కుట్టకూడదు దోమరహిత గ్రామాన్ని నిర్మించుకుందాం అనే నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి శుక్రవారం డ్రైడే (పొడి దినము)గా పాటించి ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అధికారి పిలుపునిచ్చారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బంది విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మూలజంప ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఈ. ఎల్లయ్య బాబు, ఆశా కార్యకర్త నూకరత్నం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నేడు ప్రభుత్వ పాఠశాలల్లో పండుగ వాతావరణంలో 'మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్ 4.0

ఎలమంచిలి, జూలై 23, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యలో సరికొత్త విప్లవానికి శ్రీకారం చుడుతూ, నేడు (జూలై 24న)రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న మెగా పేరెంట్-ఉపాధ్యాయుల సమావేశం 4.0 మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అంగరంగ వైభవంగా, విద్యా పండుగ వాతావరణంలో నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లి దండ్రుల భాగస్వామ్యాన్ని పెంచడం విద్యార్థుల సమగ్ర వికాసానికి పరస్పరం సహకరించుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని మండల విద్యా శాఖ అధికారులు సుసర్ల సూర్య ప్రకాష్, పెనుమల్ల అరుణ్ కుమార్ తెలిపారు. గత సమావేశాల కంటే ఈసారి జరిగే సమావేశం అత్యంత ప్రత్యేకమైనదని, ప్రతి ఒక్కరూ తప్పక హాజరుకావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు ఆధునిక బోధనా విధానాల్లో ఎంతగా ముం దంజలో ఉన్నాయో తెలుపుతూ, ఈసారి తల్లిదండ్రులందరికీ డిజిటల్ ఆహ్వానాలు పంపినట్లు వెల్లడించారు. విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా, వారి సమగ్ర వికాసం, చదువు, నైపుణ్యాలు , ప్రవర్తనకు సంబంధించిన ప్రతి అంశాన్ని తల్లిదండ్రులు తమ చేతిలోని ప్రత్యేక యాప్ ద్వారా ప్రత్యక్షంగా పరిశీలిం చవచ్చని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పొందిన మార్కులు, హాజరు శాతం, విద్యా ప్రమాణాలతో కూడిన ప్రగతి నివేదికలను ఈ సమావేశంలో నేరుగా అందజేయనున్నారు. గత విద్యాసంవత్సరం అమలు చేసిన పునాది అక్షరాస్యత , సంఖ్యా శాస్త్రం కార్యక్రమం ద్వారా ప్రాథమిక పాఠశాలల్లో అత్యుత్తమ అభ్యాసన ఫలితాలు సాధించినట్లు అధికారులు వివరించారు. మండలంలో ప్రత్యేకంగా చేపట్టిన 100 రోజుల విద్యా ప్రణాళిక అద్భుత ఫలితాలను అందించిందని, దీని ద్వారా మండలం జిల్లాలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా, ఏకంగా 12 మంది విద్యార్థులు ప్రతిష్ఠాత్మక ట్రిపుల్ ఐటీ లలో సీట్లు సాధించి చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. ఈ విశేష ఫలితాల కారణంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు అత్యధికం గా పెరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాఠశాలల్లో కల్పించిన మౌలిక వసతులు, పరిశు భ్రత, తరగతి గదుల నిర్వహణపై తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులతో సమగ్రంగా చర్చించి వారి సలహాలు, అభిప్రాయాలను సేకరించనున్నారు. పాఠశాలల అభివృద్ధి, నిర్వహణ మరియు బోధనా ప్రమాణాల ఆధారం గా స్టార్-రేటింగ్ విధానం ద్వారా మూల్యాంకనం చేసి పాఠశాలల ప్రగతిని అంచనా వేస్తారు. పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు అందించే ప్రతి విలువైన ఫీడ్ బ్యాక్ ను సేకరించి, తగిన తదుపరి చర్యల కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని అధికారులు తెలిపారు. నేడు జరగనున్న ఈ వేడుకకు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, విద్యాభిమానులందరూ సకుటుంబంగా విచ్చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యా శాఖ తరపున వారు పిలుపునిచ్చారు.

నేటి రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి - ఎస్ఎఫ్ఐ పిలుపు

ఎలమంచిలి, జూలై 23, ప్రభాతవార్త



నేడు రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయ ప్రదం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులతో కలిసి బంద్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకుడు జయరాజ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ బంద్‌కు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి బంద్‌లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధు, కార్తీక్ తదితర ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫసల్ బీమా యోజనకు రైతుల నుంచి విశేష స్పందన

ఆగస్టు 15లోగా నమోదు చేసుకోవాలి -ఎకరాకు రూ.84 చెల్లిస్తే చాలు..

రెవెన్యూ గ్రామం యూనిట్‌గా పరిహారం : ఏడీఏ శ్రీధర్ వెల్లడి



ఎలమంచిలి, జూలై 23, ప్రభాతవార్త

మండలంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం పట్ల రైతుల నుంచి మంచి స్పందన వస్తోందని వ్యవసాయ సహాయ సంచాలకులు, జిల్లా రిసోర్స్ సెంటర్ అధికారి శ్రీధర్ తెలిపారు. మండలంలో వరి సాగు చేస్తున్న ప్రతి రైతూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మండలంలోని రైతులందరూ సాధ్యమైనంత త్వరగా, ఆగస్టు 15వ తేదీ లోపు పంటల బీమా కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు ఎకరాకు కేవలం 84 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు లేదా ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా పంట నష్టపోతే, రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి రైతులందరికీ ఈ బీమా ద్వారా పరిహారం అందుతుందని వివరించారు. రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ కార్డు, స్వీయ ధృవీకరణ పత్రాలతో సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్లు లేదా రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ద్వారా బీమా నమోదు చేసుకోవచ్చని శ్రీధర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

9 మంది అరెస్ట్, 35,220 నగదు స్వాధీనం

కసింకోట, జూలై 23, ప్రభాతవార్త;



కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని కశింకోట మండలం, వెదురుపర్తి గ్రామ శారద నది సమీపంలోని అవుట్‌స్కర్ట్స్‌లో గురువారం పేకాట స్థావరంపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. కశింకోట సీఐ అల్లుస్వామి నాయుడుకి అందిన విశ్వసనీయ సమాచారంపై, ఎస్సై సతీష్ కుమార్, సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 9 మంది నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.35,220 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఏపీ గేమింగ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టారు. ప్రజలు ఎలాంటి అక్రమ జూద కార్యకలాపాలకు పాల్పడవద్దని, అలాంటి కార్యకలాపాలపై కశింకోట పోలీసులు నిరంతరం ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు కొనసాగిస్తామని సీఐ అల్లు స్వామి నాయుడు హెచ్చరించారు.

మాకవరపాలెంలో మెగా పేరెంట్స్ డేకు స్పీకర్ అయ్యన్న హాజరు

మాకవరపాలెం జూలై 23 ప్రభాతవార్త

మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాని కి గౌరవ ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరవు తున్నారు. ఈమేరకు గురువారం మండల టిడిపి అధ్యక్షులు ఆర్వై పాత్రుడు స్థానిక విలేఖరులకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ్ంగా చేపట్టిన మెగా ఆత్మీయ సమావేశాల్లో భాగంగా మాకవరపాలెంలో అయ్యన్న పాల్గొనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో అయ్యన్న పాల్గొని పలు సూచనలు చేస్తానన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు, మాకవరపాలెం టిడిపి నాయకులు లాలం రాము, రుత్తల నాని తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అనకాపల్లి వైసీపీ నేతలు

అనకాపల్లి,జులై23, ప్రభాతవార్త



తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని గురువారం ఆపార్టీ అనకాపల్లి ముఖ్యనేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ లిరాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి మలసాల కుమార్ రాజా తదితర ప్రముఖులు వైస్ జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.పార్టీ ఉత్తరాంధ్ర పరిశీలకులు మాజీ మంత్రి కురసాల కన్నబాబు నేతృత్వంలో కలిసిన నేతలు పార్టీ బలోపేతం, అనకాపల్లి జిల్లా రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణ పై జగన్మోహన్ రెడ్డితో చర్చించారు.

శ్రీ రామునిగా దర్శనమిచ్చిన జగన్నాథ స్వామి!

ఆనందపురం, జూలై 23 ప్రభాతవార్త :



టర్నర్ సత్రంలో జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవాలలో భాగంగా గురువారం నాడు జగన్నాథ స్వామి శ్రీరాముని అవతారంలో భక్తులకు దర్శనమి చ్చారు. స్వామి వారిని పశ్చిమ నియోజక వర్గం ఎంఎల్ఎ గణబాబు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం, రామతీర్థం సహాయ కమిషనర్ మరియు ఈఓ వై.శ్రీనివాసరావు దంపతులురామతీర్థం దేవస్థానం నుండి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. వారికి ప్రధాన ఉత్సవ అధికారి టి అన్నపూర్ణ, ఈఓ టి రాజ గోపాల్ రెడ్డి, ధర్మ కర్తల మండలి చైర్మన్ ఎస్ రాజ్ కుమార్ మరియు సభ్యులు, అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్నం 1000 భక్తులకు అన్న ప్రసాద వితరణ, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

పారా ఒలింపిక్స్‌లో గిడిజాల దివ్యాంగ విద్యార్థి సత్తా

నాలుగు పతకాలు కైవసం.. జాతీయ స్థాయి పోటీలే లక్ష్యం

ఆనందపురం, జూలై 23 ప్రభాతవార్త :



విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పారా ఒలింపిక్స్ క్రీడా పోటీల్లో ఆనందపురం మండలం గిడిజాల ఉన్నత పాఠశాలకు చెం దిన దివ్యాంగ విద్యార్థి కళ్యాణపు శ్రీను అద్భుత ప్రతిభ కనబరిచి నాలుగు పతకాలు సాధించాడు. విశాఖపట్నంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన శ్రీను, విజయవాడలో జరిగిన పోటీల్లో 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెంలో రజత పతకాలు, 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, షాట్‌పుట్‌లో రజత పతకం సాధించాడు. రాష్ట్రస్థాయిలో నాలుగు పతకాలు సాధించి పాఠశాలకు, ఆనందపురం మండలానికి, విశాఖపట్నం జిల్లాకు గర్వకార ణంగా నిలిచిన శ్రీనును మండల విద్యాశాఖ అధికారులు వి. జోగేంద్రనాథ్, కె.గంగరాజు అభినందించారు. భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. గిడిజాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.ఎస్.ఎన్. పాత్రుడు, ఫిజికల్ డైరెక్టర్ ఏ.వి.ఎస్. శంకర్ అభినందనలు తెలుపుతూ క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను సైతం పొందాలని ఆకాంక్షించారు. సమగ్ర విద్యా ఉపాధ్యాయులు కలమట శ్రీనివాసరావు, ఐ. నాగమణి శ్రీనును అభినందించారు. తమ కుమారుడు రాష్ట్రస్థాయి పోటీల్లో నాలుగు పతకాలు సాధించడంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. క్రీడా ప్రతిభతో దివ్యాంగ విద్యార్థులకు శ్రీను స్ఫూర్తిగా నిలిచాడని పలువురు పేర్కొన్నారు.

గాజువాకలో 'టీబీ ముక్త భారత్' అవగాహన సదస్సు

గాజువాక,జూలై 23,ప్రభాతవార్త :



జీవీఎంసీ 66వ వార్డు అజీమా బాద్, నవాబ్ నగర్, కనితి రోడ్డు పరిసర ప్రాంతాల్లో 'టీబీ ముక్త భారత్' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలకు క్షయ (టీబీ) వ్యాధి పట్ల, ముం దస్తు జాగ్రత్తలపై వైద్య సిబ్బంది, నాయకులు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన వారికి ఉచితంగా చెస్ట్ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 66వ వార్డు తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్షయ వ్యాధిని ప్రారంభంలోనే గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా మైనారిటీ సీనియర్ నాయకులు అన్సర్ వల్లి, విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, తెదేపా మాజీ అధ్యక్షుడు స్వర్ణపుడి సత్యనారాయణ, మోతి మిశ్రా, స్థానిక నాయకులు అరుణ్, వలీల్, కిరణ్, మణికంత, షిరూన్ ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశా వర్కర్ సైరాబాను, అంగన్వాడీ టీచర్ మునీరా, టీబీ సూపర్వైజర్ అనిల్, టీబీహెచ్‌వీ లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

కోరమండల్ గేటు వద్ద సిఐటియు నిరసన

గాజువాక,జూలై 23, ప్రభాతవార్త :



కోరమండల్ కాంట్రాక్ట్ కార్మికు లకు ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం కంపెనీ గేటు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భం గా యూనియన్ అధ్యక్షుడు పి. పైడిరాజు, జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ.. కాంట్రాక్టర్లు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లింపుల్లో అవకతవకలకు పాల్పడుతున్నారని, తొలగించిన వారికి సెటిల్మెంట్, బోనస్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఇ.నరేష్, పెంటారావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలకు ప్రజాదరణ

గాజువాక, జూలై 23,ప్రభాతవార్త :



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. గాజువాకలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఏపీటీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దిగ్విజయంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన ప్రతిఒక్కరికీ 'తల్లికి వందనం' పథకాలను ప్రభుత్వం సమర్థంగా అందిస్తుండటం అభినందనీయమని శ్రావణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తో ప్రజల అనందంగా ఉన్నారని అన్నారు. సంక్షేమం,అభివృద్ధి కూటమి తోనే సాధ్యం అని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

సౌత్ సబ్ డివిజన్‌లో షీటర్లకు పోలీసుల వార్నింగ్!

గాజువాక,జూలై 23,ప్రభాతవార్త :



నేర ప్రవృత్తిని వదిలి సన్మార్గంలో నడవాలని, తేడా వస్తే చట్టం తన ప్రతాపం చూపిస్తుందని సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జి. దేవుడు బాబు పాత నేరస్థులను హెచ్చరించారు. విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముందస్తు నేర నివారణ చర్యల్లో భాగంగా గురువారం గాజువాక, దువ్వాడ, స్టీల్ ప్లాంట్ క్రైమ్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని కేడీ, బీసీ, డీసీ, సస్పెక్ట్ షీటర్లను స్టేషన్లకు పిలిపించి ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ దేవుడు బాబు మాట్లాడుతూ.. గతంలో చేసిన తప్పుల వల్ల జైలు పాలై కుటుంబ సభ్యులను, భార్యాపిల్లలను తీవ్ర మానసిక వేదనకు గురిచేశారని గుర్తుచేశారు. ఇప్పటికైనా గత తప్పిదాలను మరిచి, చట్టాన్ని గౌరవిస్తూ సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని సూచించారు. ఆస్తి సంబంధిత నేరాలు, దొంగతనాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, పీడీ చట్టం కింద కటకటాల వెనక్కి నెడతామని ఘాటుగా స్పష్టం చేశారు. ప్రవర్తనలో మార్పు తెచ్చుకుని సన్మార్గంలో నడిచే వారిపై ఉన్న షీట్లను నిబంధనల ప్రకారం మూసివేసేందుకు (క్లోజ్ చేయడానికి) సీపీ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు. దీంతో భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడబోమని, కష్టపడి పనిచేసి కుటుంబాలను పోషించుకుంటామని షీటర్లు పోలీసుల సమక్షంలో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గీతం వర్సిటీలో కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త :



భారత రాజ్యాంగం ప్రజల హక్కులు, బాధ్యత లను తెలియజేసే కరదీపిక అని ముఖ్యంగా ఇంజనీరింగ్, వైద్యం వంటి వృత్తి నిపుణులు సహితం రాజ్యాంగం పై అవగాహనతో ఉంటే తమ బాధ్యతలను సమాజ హితంగా నిర్వర్తిం చగలుగుతారని వాణిజ్య పన్నులశాఖ సహ య కమిషనర్ ఎన్.శ్రీకృష్ణ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో నూతనంగా ప్రవే శాలు పొందిన విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గీతం విశ్వవిద్యాల యంలో విద్యార్థులకు రాజ్యాంగం పై ప్రత్యేక కోర్సు నిర్వహించడం పట్ల ఆయన అభినం దించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడు పరిశుభ్రమైన గాలి, నీరు, వాతావరణంలో జీవించడం ప్రాథమిక హక్కుగా పేర్కొం టుందని ఇంజనీరింగ్ నిపుణులు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతను ఇస్తూ, చట్టాలను అనుసరిస్తూ దేశంలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలంటే రాజ్యాంగాన్ని గౌరవించాల న్నారు. భారత రాజ్యాంగం దేశంలో అన్ని కులాలు, మతాలు, వర్గాల వారు కలిసికటు ్టగా ఉండేలా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తోంద న్నారు. రాజ్యాంగం విలువను, తత్వాన్ని అర్థం చేసుకోవాలని ఆయన యువతకు పిలుపు నిచ్చారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ వంటి మహమహులు దేశ ప్రగతిని, సమగ్రతను దృష్టిలో ఉంచుకు భారత రాజ్యాంగాన్ని ఎంతో ఉన్నతంగా అందించారని తెలిపారు. జాతిని ఎకతాటిపై నడిపించే సత్తా రాజ్యాం గానికి ఉందన్నారు. యువతరం భారత రాజ్యాంగాన్ని చదివి అవగాహన చేసుకోవ డం ప్రస్తుత కాలంలో ఎంతో అవసరమ న్నారు. ఈ కార్యక్రమంలో గీతం విశ్వవిద్యా లయం ఉన్నతాధికారులు డాక్టర్. విక్రమ్, డాక్టర్. సాయి అధ్యాపకులు, వివిధ విభాగా లకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయిని వసంత కుమారి చొరవతో బడికి వచ్చిన నీరు

మాధవధార, జూలై 23, ప్రభాతవార్త :

జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము చొరవపై హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు





జీవీఎంసీ 49వవార్డు బర్మాక్యాంప్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బోరు పని చేయక నీరు రాకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అయ్యారు.అప్పటి నుంచి నీటి ఎద్దడి సమస్య కొనసాగుతోంది.సమీప ప్రాంతాల్లో నీటిని సేకరించి విద్యార్థుకు అవసరాలు తీర్చుకుంటూ వచ్చేవారు.అయితే ఈ ప్రక్రియతో విద్యార్థుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రధానోపాధ్యాయిని వసంత కుమారి జీవీఎంసీ కమీషనర్ కేతాన్ గార్గ్ కు పాఠశాల ప్రాంగణంలో నూతన బోర్,మున్సిపల్ కొళాయి ఏర్పాటు చేయాలనీ వినతి అందజేశారు. జీవీఎంసీ కమీషనర్ వెంటనే స్పందించి నార్త్ జోన్ జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము పర్యవేక్షణలో నూతన బోరు తవ్వించి కే సింగ్ పైపులు అమర్చి,కొత్త సబ్మెర్సిబుల్ మోటారును అమర్చి విద్యార్థులకు నీరు అందుబాటులోకి తీసుకొని వచ్చారు.జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము ప్రత్యేకంగా శ్రద్ధ వహించి భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా జీవీఎంసీ తాగునీటి సరఫరా విభాగం అధికా రులతో చర్చించి మంచినీటి కుళాయి కనెక్షన్ ను కూడా సమకూర్చినట్టు వసంత కుమారి తెలిపారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో ప్రవేశాలు పెరిగి విద్యార్థుల సంఖ్య 285కి చేరిందని, శుక్రవారం పాఠశా లలో మెగా పేరెంట్స్ – టీచర్స్ సమావేశం కూడా ఉండడంతో విద్యార్థులకు మంచి నీరు అందుబాటులోకి వచ్చిందని హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థుల నీటి అవసరాలు తీర్చగల గడం సంతృప్తి ఇస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాన్ని పరిగణలోకి తీసుకొని మంచి నీటి సమస్యకు పరిష్కారం చూపిన జీవీఎంసీ కమీషనర్ కేతాన్ గార్గ్ కు,జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము,మంచి నీటి విభాగం ఏఈ సుమన్ కు,వర్క్ ఇన్స్పెక్టర్ సీపాన సన్యాసి అప్పారావు, ప్రసాద్,ఈశ్వర్ రావు కు ఆమె అభినందనలు తెలిపారు.

2030 తర్వాతి నౌకాదళ స్టెల్త్ టెక్నాలజీలపై విశాఖలో మేధోమథనం

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త :

- ఎన్ఎస్‌టీఎల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి వర్క్‌షాప్..
- డీఆర్‌డీవో, నౌకాదళం, పరిశ్రమల ప్రతినిధుల భాగస్వామ్యం



భవిష్యత్ నౌకాదళ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2030 తర్వాతి స్టెల్త్ (గోప్యత) సాంకేతికతలపై విశాఖపట్నంలోని నేవల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లాబొరేటరీ (ఎన్ఎస్‌టీఎల్) ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ స్థాయి మేధోమథన సదస్సు నిర్వహించారు. జూలై 20, 21 తేదీల్లో జరిగిన ఈ వర్క్‌షాప్‌లో డీఆర్‌డీవో, భారత నౌకాదళం, రక్షణ నౌకానిర్మాణ సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొని భవిష్యత్ నౌకాదళ స్టెల్త్ సాంకేతికతలపై విస్తృతంగా చర్చించారు. ఈ సదస్సును డీఆర్‌డీవో డైరెక్టర్ జనరల్ (నేవల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్) డాక్టర్ ఆర్.వి. హర ప్రసాద్ ప్రారంభించగా, డైరెక్టర్ జనరల్ (వెపన్స్ అండ్ కాంబాట్ ఇంజినీరింగ్) రియర్ అడ్మిరల్ సుజిత్ బక్షీ, ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్, విశిష్ట శాస్త్రవేత్త డాక్టర్ అబ్రహం వర్గీస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నౌకల్లో వినియోగించే ఎల్ఎం--2500 గ్యాస్ టర్బైన్ ఇన్‌ఫ్రారెడ్ సప్రెషన్ సిస్టమ్ తయారీ, ఏర్పాటు, కమిషనింగ్‌కు సంబంధించిన సాంకేతికతను ఎన్ఎస్‌టీఎల్ నుంచి భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్)కు బదిలీ చేశారు.

వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా డీఆర్‌డీవో ప్రయోగశాలలు, భారత నౌకాదళం, రక్షణ నౌకానిర్మాణ సంస్థలు, పరిశ్రమలకు చెందిన 125 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. రాడార్ క్రాస్ సెక్షన్, ఇన్‌ఫ్రారెడ్ సిగ్నేచర్ మేనేజ్‌మెంట్, అకౌస్టిక్ స్టెల్త్, మాగ్నెటిక్ సిగ్నేచర్లు, సమీకృత మల్టీ స్పెక్ట్రల్ స్టెల్త్ కాన్సెప్ట్, 2030 తర్వాతి నౌకాదళ స్టెల్త్ సాంకేతికతలు వంటి కీలక అంశాలపై సాంకేతిక సమావేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

శృతిలయ భక్తి సంగీత విభావరి

విశాఖపట్నం జూలై 23 ప్రభాతవార్త



టర్నల్ సత్రంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం ఆలయ ఈవో టి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశావతార మహోత్సవాల్లో భాగంగా శృతిలయ భక్తి సంగీత సేవా సంస్థ వ్యవస్థాపకులు వి ప్రభాకర్ , కార్యదర్శి ఎం ఎస్ మాధవ్ , ప్రోగ్రాం కన్వీనర్ సిహెచ్వి సత్యనారాయణల ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి సంగీత విభావరి ఎంతగానో ఆకట్టుకుంది గాయనీ గాయకులు భక్తి గీతాలను అన్నమాచార్య సంకీర్తనలను మధురంగా గానం చేశారు . కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఎం.వి రాజశేఖర్ వ్యవహరిం చగా ఆలయ ఈవోటి రాజగోపాల రెడ్డి కళాకారులను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎస్ రాజ్ కుమార్ ధర్మకర్తల మండలి సభ్యులు కళాకారులు కళాభిమానులు పాల్గొన్నారు . గాయనీ గాయకులు. కదలి , పోలీసు నర్సింగ్ రావు ఎం కృష్ణమరాజు, రాజు మాస్టర్, కళ్యాణ్, రాజు, కందర్పరాధ, వరలక్ష్మి, వి ఎస్ ఎస్ కె లక్ష్మి , సరిత, ఎం లక్ష్మి, సత్యశ్రీ, హర్షిత, వర్షిత, శ్రీమతి రత్నం, పి నాగలక్ష్మి, జి రామకృష్ణ, లక్ష్మీ స్వరూప పాల్గొని భక్తి గీతాలను , సంకీర్తనలను ఆలపించారు .

తల్లికి వందనం పథకం అమలుపై అధికారుల నిర్లక్ష్యం

పద్మనాభం, జూలై 23, ప్రభాతవార్త :

తండ్రి ఖాతాలో జమ అయిన ఆర్థిక సాయం అధికారుల జోక్యం కోరుతున్న తల్లి



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం విజయనందపురం గ్రామంలో 'తల్లికి వందనం' పథకానికి సంబంధించి ఓ వివాదాస్పద ఘటన వెలుగులోకి వచ్చింది. పథకం నిబంధనల ప్రకారం తల్లి బ్యాంకు ఖాతాలో జమ కావాల్సిన ఆర్థిక సాయం, తండ్రి ఖాతాలో జమ కావడంతో బాధితురా లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విజయనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జంకాల తేజ తల్లి దేవి, పథకం కోసం అవసరమైన అన్ని పత్రాలతో పాటు తన బ్యాంకు ఖాతా వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేసినట్లు తెలి పింది. అయితే తన ఖాతాలో డబ్బు జమ కాకుండా, భర్త గోపాల్ బ్యాంకు ఖాతాలో నిధులు జమ అయ్యాయని ఆమె ఆరోపి స్తోంది. భార్యాభర్తల మధ్య కుటుంబ వివాదం ప్రస్తుతం కోర్టులో కొనసాగుతున్న నేపథ్యంలో, పిల్లలు కొంతకాలం తండ్రి వద్ద, మరికొంత కాలం తల్లి వద్ద ఉంటున్నారని తెలిపింది. ఈ పరిస్థితుల్లో తల్లికి అందాల్సిన ప్రయోజనం తండ్రి ఖాతాలోకి వెళ్లడం వల్ల తాను తీవ్రంగా నష్టపోయానని దేవి వాపోయింది. పథకం లక్ష్యం తల్లికి ఆర్థిక భరోసా కల్పించడమేనని, అయినప్పటికీ తనకు బదులుగా తండ్రి ఖాతాలో నిధులు జమ కావడం వెనుక కారణాలపై సమగ్ర విచారణ చేపట్టి, వెంటనే తన బ్యాంకు ఖాతాకు నిధులను బదిలీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె సంబంధిత అధికారులను కోరింది. ఈ ఘటనపై విద్యాశాఖ, సంబంధిత పథక అమలు అధికారులు స్పందించి, నమోదైన వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, డేటా నమోదు ప్రక్రియలో ఏదైనా పొరపాటు జరిగిందా లేదా అనే అంశాలపై విచారణ చేపట్టాల్సి ఉంది. ప్రస్తుతం ఈ అంశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

దక్షిణ మండల అథ్లెటిక్స్‌లో జీఐసీఈ విద్యార్థి సత్తా

400 మీటర్లలో స్వర్ణం.. 200 మీటర్లలో రజత పతకం సాధించిన మహీధర్ సాయి

పిఎం పాలెం, జూలై 23, ప్రభాతవార్త :



దక్షిణ మండల అంతర్ రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో విశాఖపట్నంలోని ప్రభుత్వ రసాయన ఇంజనీరింగ్ సంస్థ (జీఐసీఈ) విద్యార్థి పి. మహీధర్ సాయి విశేష ప్రతిభ కనబరిచి ఒక స్వర్ణ, ఒక రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. జీఐసీఈలో ఆయిల్ టెక్నాలజీ ఏడో సెమిస్టర్ చదువుతున్న మహీధర్ సాయి ఈ నెల 19న ఆర్‌పీఎఫ్ రైల్వే గ్రౌండ్‌లో నిర్వహించిన దక్షిణ మండల అంతర్ రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో విశాఖపట్నం జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 400 మీటర్ల పరుగుపందెంలో అద్భుత ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని, 200 మీటర్ల పరుగుపందెంలో రజత పతకాన్ని సాధించి కళాశాలకు గౌరవం తీసుకొచ్చాడు. ఈ విజయంపై కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మహీధర్ సాయిని అభినందించారు. సెప్టెంబర్‌లో పుదుచ్చేరిలో జరగనున్న దక్షిణ మండల అథ్లెటిక్స్ పోటీల్లోనూ ఇదే జోరు కొనసాగించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల విద్యార్థులు క్రీడల్లోనూ ప్రతిభ చాటడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.

పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్‌ను

మర్యాదపూర్వకంగా కలిసిన చింతకాయల విజయ్



న్యూఢిల్లీ, జూలై 23, ప్రభాతవార్త :

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో న్యూఢిల్లీలో తెలుగుదేశం పార్టీ నూతన ఎంపీలు గురువారం సెషన్ విరామ సమయంలో టీడీపీ ఎం పీలు సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింత కాయల విజయ్ కలిసి కేంద్ర సమాచార ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్‌ను మర్యాదపూ ర్వకంగా కలిశారు. ప్రస్తుత వర్షాకాల సమావేశాల నిర్వహణ తీరుతెన్నులు, రాజ్యసభ సెషన్స్‌లో చర్చకు రానున్న పలు కీలక ప్రజా సమస్యలు, బిల్లులు మరియు పార్లమెంటరీ సాంప్రదాయాలు, నిబంధనలపై ఈ సందర్భంగా వారు కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. పార్లమెంటరీ విధానాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు రాష్ట్ర ప్రయోజనాల సాధనకు సంబంధించిన పలు అంశాలు ఈ భేటీలో చర్చించారు.

కెప్టెన్ లక్ష్మీ సెహగల్‌కు నివాళి

గాజువాక,జూలై 23,ప్రభాతవార్త :



స్వాతంత్ర్య సమరయోధురాలు కెప్టెన్ లక్ష్మీ సెహగల్ వర్ధంతిని పురస్కరించుకుని గుల్లలపాలెంలో ఐద్వా ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జోన్ కార్యదర్శి ఆర్.విమల మాట్లాడారు. ఎంబీబీఎస్ పూర్తి చేసిన లక్ష్మీ సెహగల్.. పేదలకు ఉచిత వైద్యసేవలు అందించడంతో పాటు, నేతాజీ పిలుపుతో ఆజాద్ హింద్ ఫౌజ్ 'రాణి ఝాన్సీ రెజిమెంట్' కమాండర్‌గా పోరాటాల్లో కీలక పాత్ర పోషించారని స్మరించుకున్నారు. ఐద్వా వ్యవస్థాపకురాలిగా మహిళా హక్కుల కోసం నిరంతరం శ్రమించారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకటలక్ష్మి, నిర్మల, తిరుమల, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ ఛాంపియన్ మణికంఠ రెడ్డికి ఎమ్మెల్యే పల్లా అభినందనలు

రాష్ట్ర స్థాయి పోటీల్లో 5 స్వర్ణాలు సాధించిన క్రీడాకారుడు

గాజువాక,జూలై 23,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో ఐదు బంగారు పతకాలు సాధించిన స్థానిక క్రీడాకారుడు ఆశి మణికంఠ రెడ్డిని గాజువాక ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గురువారం ఘనంగా అభినందించారు. గాజువాక సమీపంలోని రెడ్డి తుంగ్లం గ్రామానికి చెందిన మణికంఠ రెడ్డి 25 మీటర్ల సెంటర్ ఫైర్ పిస్టల్, 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్, 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, 50 మీటర్ల ఫ్రీ పిస్టల్ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ఈ పతకాలను కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే తన కార్యాలయంలో క్రీడాకారుడిని శాలువాతో సత్కరించి మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో ఒకేసారి 5 స్వర్ణాలు సాధించి గాజువాక ప్రాంత ఖ్యాతిని పెంచాడని కొనియాడారు. రాబోయే జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లోనూ ఇదే రీతిలో రాణించి బంగారు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మణికంఠ రెడ్డి తల్లిదండ్రులు చందు రెడ్డి, కృష్ణవేణి, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పద్మనాభం దివ్యాంగ విద్యార్థి విజేతనము

పద్మనాభం, జూలై 23, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఏలూరు జిల్లాలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి దివ్యాం గుల క్రీడల పోటీల్లో పద్మనాభం భవిత కేంద్రం దివ్యాంగ విద్యార్థి విజయకేతనం ఎగరవేశారు. రాష్ట్ర సమగ్ర శిక్ష పీఎం శ్రీ, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఏలూరు జిల్లా తోటపల్లి లో గత మూడు గత మూడు రోజులండి ఒక ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన దివ్యాంగుల కిరాణా పోటీలకు పద్మనాభం భవిత కేంద్రం నుంచి హాజరైన పద్మనాభం చెందిన మంచాల దిలీపు ఒక సిల్వర్ రెండు బ్రాంచ్ మెడల్స్ ను సాధించినట్లు భక్తి కేంద్ర ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు చెప్పారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పి రమణ దిలీప్ ను అభినందించారు.

తాగునీటిని కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత సచివాలయ ఇంజనీర్లదే

పద్మనాభం, జూలై 23, ప్రభాతవార్త:



మండలంలో పలు గ్రామాల్లో ప్రజలు తాగుతున్న మంచినీటిని కలుషితము కాకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లపై ఉందని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరీష్ అన్నారు. గురువారము తమ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకులను, అలాగే మంచినీటి బోర్లను క్లోరినేషన్ చేయాలని ఆయన సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో పిల్ల లు తాగుతున్న నీటిని వారానికి ఒకసారి పరీక్షలు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రస్తుతం కురుస్తున్న అడపాదడపా వర్షాలు వల్ల తాగునీరు కలుషితం కాకుండా చూడాలని, మంచినీటిని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. అనంతరము నీటి పరీక్షల కిట్లను ఆయన అసిస్టెంట్ ఇంజనీర్లకు అందజేశారు.

బీఎంఎస్ 72వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త :



భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) 72వ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని గురువారం భెల్ (బీహెచ్ఈఎల్–హెచ్‌పీవీపీ) ప్రధాన గేటు వద్ద పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లోవారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికుల హక్కుల పరిరక్షణ, సంఘటిత శక్తి, దేశాభివృద్ధిలో కార్మికుల పాత్రపై ప్రసంగించారు. కార్యక్రమంలో ఐ. ముత్యాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ గత 72 సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కార్మికుల ఐక్యతే సంఘం బలమని, అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు, సంఘం నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ భారతీయ మజ్దూర్ సంఘ్--భెల్ కార్మిక సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

హుండీ సొమ్ము రికవరీ.. నిందితుల అరెస్టు



చోడవరం, జూలై 23, ప్రభాతవార్త

ఈనెల 18 అర్ధరాత్రి సమయంలో చోడవరం పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం శ్రీ రాములవారి దేవాలయాల్లో జరిగిన హుండీ చోరీ నేరాలకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి చోరీ చేసిన సొమ్మును వసూలు చేసినట్టు చోడవరం పోలీసులు బుధవారం తెలిపారు. ఒక కేసులో 6000 రూపాయలు నగదు చోరీ కాగా, 2,859 రూపాయలు, మరో కేసులో చోరీ జరిగిన 1200 రూపాయలు రికవరీ చేసినట్టు తెలిపారు. నిందితులు చోడవరం అన్నవరం వెంకయ్య గారి పేటకు చెందిన జేడిపల్లి భూపతి, తమిళనాడుకు చెందిన వర కార్తిక్, విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన నెల్లి లోకేష్‌లుగా పేర్కొన్నారు. వీరిలో భూపతిపై గంజాయితోపాటు, ఒక చోరీ కేసు కూడా నమోదయి ఉందన్నా రు. వీరిని కోర్టుకు హాజరు పరుస్తున్నట్టు తెలిపారు. ఈ కేసును చోడవరం ఇన్స్పెక్టర్ పి. అప్పలరాజు, ఆధ్వర్యంలో ఎస్.ఐలు బి.నాగ కార్తీక్, బి.జోగారావు, పి.సి సోమ శేఖర్, నరేంద్ర, హెచ్సీలు శ్రీను, కాశీ, బాలాజీలు నిర్వీరమంగా కృషి చేసి పై ముద్దాయిలును పట్టుకొని 2 కేసులును చేదించినట్టు సీఐ అప్పలరాజు తెలిపారు.

అమరావతి ఛాంపియన్ షిప్ -2026 నియోజవర్గ స్థాయి ఎంపిక

గొలుగొండ, జూలై 23, ప్రభాతవార్త

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో అమరావతి ఛాంపియన్ షిప్ -2026కు ఎంపిక ప్రక్రియ జరుగుతుంది అని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈమేరకు ఆయన గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హాకీ క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది ఆగస్టు 29న నిర్వహించే క్రీడా వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార శాఖ సంస్థ(షాప్) ఆధ్వర్యం లో అమరావతి ఛాంపియన్షిప్ జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు అండర్ -17, అండర్ -23,(బాలుర బాలికల) విభాగాలలో వేరువేరుగా ఎంపికలు జరుగుతాయి అన్నారు. ప్రధానంగా ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాట్మెంటన్, బాక్సింగ్, బాస్కెట్బాల్, చెస్,హాకీ, కబడ్డీ,కోకో, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్ క్రీడలతో పాటు యోగా పోటీలు నిర్వహించేందుకు యోగా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలు నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆసక్తి కలిగిన క్రీడాకారులు మండలం నుంచి అధిక సంఖ్యలో నమోదు చేసుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జూలై 28లోపు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని, జూలై 29 పోటీలలో పాల్గొనేందుకు సిద్ధం కావాలన్నారు. గొలుగొండ మండలం నుంచి క్రీడాకారులు పాల్గొని గుర్తింపు తీసుకురావాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు.

పుష్కరిణి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

చోడవరం, జూలై 23, ప్రభాతవార్త



భక్తుల సౌకర్యాలే మన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు అన్నారు. గురు వారం చోడవరం పట్టణంలోని శివాలయం పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు.

మద్యానికి బానిసై దొంగతనం చేసిన వ్యక్తి అరెస్టు



నక్కపల్లి, జూలై 23 ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం వెంకటాపురం గ్రామంలో ఈనెల 18వ తేదిన వాడపర్తి జోగయ్య ఇంట్లో చోరీ చేసిన నిందితున్ని అరెస్టు చేసామని సీఐ రామకృష్ణ, ఎస్ఐ రమేష్ తెలియ జేశారు. వివరాల్లోకి వెళితే ఈనెల 22వ తేదీన అందిన ఫిర్యాదు మేరకు విచారణ జరపగా అదే గ్రామానికి చెందిన కొప్పిశెట్టి వెంకటేష్ దొంగతనమునకు పాల్పడినట్లు గుర్తించి అరెస్టు చేసామన్నారు. అతని వద్ద నుండి సోరి సొత్తు ఆరువేల రూపాయలు నగదు, అర తులం బంగారం, చెవ్వ దిద్దులు, సిల్వర్ పట్టీలు స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యానికి బానిసై ఆ దొంగతనం చేశానని విచారణలో తెలిందన్నారు ముద్దాయి నుండి చోరీ సొత్తు ను తీసుకొని అతని రిమాండ్ నిమిత్తం ఎలమంచిలి కోర్టుకి హాజరు పరచడం జరిగిందన్నారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి

చోడవరం, జూలై 23, ప్రభాతవార్త



చోడవరం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

శ్రీకృష్ణ అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు



చోడవరం, జూలై 23, ప్రభాతవార్త

జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా స్వామి వారు పది రోజులు పాటు దశావతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు దానిలో భాగంగా లక్ష్మీవారం స్వామివారు శ్రీకృష్ణ అవతారంలో దర్శనమిచ్చారు ఈ కార్యక్రమం ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామా చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు జగన్నాథ స్వామి శ్రీకృష్ణ అవతారంలో భక్తులకు కనువిందు చేశారు ఈ సందర్భంగా భక్తులు జగన్నాథ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మునగాకుతో మేలైన ఆదాయం.. రైతులకు ఎమ్మెల్యే రాజు దిశానిర్దేశం

బుచ్చయ్యపేట జూలై 23 ప్రభాతవార్త



కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం రైతులకు మునగాకు సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు మాట్లాడుతూ మునగాకు సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. శాస్త్రీయ వ్యవసాయ విధానాలను పాటించడం ద్వారా పంట దిగుబడిని పెంచుకోవడంతో పాటు రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం కావచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం మునగాకు ఔషధ గుణాలకు విశేష ప్రాధాన్యం లభిస్తోందని, అనేక రకాల ఔషధాల తయారీలో మునగాకును వినియోగిస్తున్నారని వివరించారు. మార్కెట్లోనూ మునగాకు ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో రైతులు ఈ పంట సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, వెలుగు ఏపీడీ, డీపీఎం సత్యవేణి, బుచ్చయ్యపేట వెలుగు ఏపీఎం రాజబాబు, టీడీపీ మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ ఎడిటర్స్ కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. వార్తలో సబ్ ఎడిటర్స్‌గా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో 27-07-2026 సోమవారం ఉదయం 10గం.కు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

వార్త కార్యాలయం

జీవీఎంసీ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా, దుర్గా గణపతి గుడి వెనుక రోడ్డు, సీతమ్మపేట, విశాఖపట్నం, ఫోన్ నెం. 9848306312

బలరామ అవతారంలో జగన్నాథ స్వామి



అగనంపూడి, జూలై 23 ప్రభాత వార్త

బలరాం అవతారంలో జగన్నాథ స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం సనత్ నగర్ నుండి జగన్నాథ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు, బో గ్రమాంబ పారాయణ సభ్యులు ఆలయ ప్రాగణంలో పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పద్మావతి, మాజీ ఆలయ ఛైర్మన్ జరుపోతుల సమర, గురు మోహన్, గొల్లవిల్లి వెంకటరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ధర్మవరం అగ్రహారం గ్రామంలో సమస్యలపై ఎంపీడీవోకి వినతి

(నక్కపల్లి, ప్రభాతవార్త)



ఎస్.రాయవరం మండలం ధర్మవరం అగ్రహారం గ్రామానికి చెందిన నాయకులు గురువారం పలు సమస్యలు వివరించి ఎస్.రాయవరం ఎంపీడీవో మీనాకుమారి తో పాటు గ్రామం ప్రత్యేక అధికారి సతీష్‌కి వినతి పత్రం అందజేశారు. కలసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైయస్ఆర్ సీపీ గ్రామ అధ్యక్షులు కర్రి శీనిబాబు, నాయకులు పి.శ్రీనివాసరావు,ఏ.అంజి,పి.సాయి కుమార్, ఎస్.సాయి,బి.దుర్గాప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఐదు వారాలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



(నక్కపల్లి, ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వేంపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలకు గత ఐదు వారాలుగా వేతనాలు చెల్లించకపోవడంతో, ఈరోజు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి నవీన్ నాయకత్వం వహించారు. యాదగిరి నవీన్ మాట్లాడుతూ, ఉపాధి కూలీలు ప్రతిరోజూ కష్ట పడి పని చేసినా వారికి సకాలంలో వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరు గుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, కుటుంబ పోషణ, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు వంటి అవస రాలను తీర్చలేక కూలీలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యం వల్ల పేద కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయని, ఇది కూలీల జీవనో పాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఐదు వారాల వేతనాలను అత్యవసరంగా విడుదల చేసి కూలీల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇకపై వేతనాల చెల్లింపులో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షం లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మాజీ మంత్రి దాడిశెట్టి రాజాని పరామర్శించిన పలువురు వైకాపా నేతలు

విశాఖపట్నం, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత వైకాపా కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా నీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రాత్రి పరామర్శించారు. ఆరిలోవ అపోలో హాస్పిటల్‌లో స్వల్ప అనారోగ్యం కారణంగా చికిత్స పొందు తున్న దాడిశెట్టి రాజాను కలసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.పరామర్శించిన వారిలో నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శులు వీసం రామకృష్ణ, వాసిరెడ్డి జమీల్‌లు ఉన్నారు.

మెగా పి.టి.ఎమ్ 4.0కు సర్వం సిద్ధం : ఎం.ఈ.వో కే.నరేష్


(నక్కపల్లి, ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా తల్లిదండ్రుల సమా వేశానికి ప్రభుత్వ ఉన్నత ఎలిమెంటరీ పాఠశాలలతో పాటు కళాశాలలు సర్వం సిద్ధం చేశారు. ఈ మేరకు శుక్రవారం మండ లంలో అన్ని ప్రాథ మిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో నిర్వహించనున్న తల్లిదండ్రుల సమావేశం 4.0కు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఎంఈవో కే.నరేష్ విలేకరులకు తెలిపారు తెలిపారు. గురువారం ఆయన వివరాల తెలియజేస్తూ పెద్ద ఎత్తున నిర్వహించనున్న ఈ సమావేశానికి పాఠశాలలను మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుండి 9-30 వరకూ గ్రామపెద్దలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులకు స్వాగతం పలికడంతో కార్యక్రమం ప్రారంభమవుతుం దన్నారు. అనంతరం విద్యార్థి ప్రగతి, లీప్ యాప్, దీక్షా యాప్‌లపై తల్లిదండ్రులతో చర్చించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంపై తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించి పాఠశాల అభివృద్ధికి సహకరించేలా తల్లిదండ్రులతో సమావేశంలో చర్చించడం జరుగుతుంద న్నారు. విద్యాసంస్కరణలలో చోటు చేసుకుంటున్న అంశాలను వివరించడం జరుగుతుంద న్నారు. మధ్యాహ్నం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పరిశీలించి రుచికరమైన వంటలను వారికి అందించడం జరుగుతుందని ఎం.ఈ.వో కే.నరేష్ తెలిపారు. ఆయనతోపాటు అదనపు ఎంఈఓ నాగన్న దొర, తెలుగు ఉపాధ్యాయులు ఎన్‌విఎస్ ఆచార్యులు ఉన్నారు.

గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోతే ఊరుకునేది లేదు.. గ్రామస్తులు హెచ్చరిక

నక్కపల్లి, ప్రభాతవార్త



గ్రామానికి ఎప్పట్లాగానే రహదారి సౌకర్యం ఉండాలి తప్ప రహదారి సౌకర్యం లేకుండా చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని మండలంలోని పెద్ద దొడ్డిగల్లు శివారు సీతంపాలెం గ్రామానికి చెందిన ప్రజలు పోలవరం కాలువ అధికారులకు హెచ్చరిం చారు. మండలంలోని రేవల్ల కొత్తూరు, రమణయ్యపేట, రేబాకా గ్రామాలకు చెందిన ప్రజలు సీతంపాలెం మీదుగా జాతీయ రహదారి కి చేరుకునేందుకు వెదుళ్ళ పాలెం గ్రామానికి చేరుకుంటారని అటువంటిది ఐదు గ్రామాల ప్రజలు గ్రామాల ప్రజలు ప్రయాణించే రహదారిని తక్షణమే మూసివేస్తే ఎలా ప్రయాణిస్తామని గ్రామానికి చెందిన ఎంపీటీసీ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు, మాజీ సర్పంచ్ గొర్ల నాగప్పలరాజు, గూడుపు, మురళి తోపాటు పలువురు పోలవరం కాలువ అధికారులను నిలదీశారు. ఎప్పటిలాగానే ఈ రహదారి మీదుగా ప్రయాణాలు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని రహదారి మూసివేస్తే సరైనది కాదని అన్నారు. ప్రత్యేకంగా బ్రిడ్జి నిర్మించిన తర్వాత పక్క దారిలో ఉన్న రహదారి మార్గం తీసివేయలే తప్ప బ్రిడ్జి పూర్తి చేయకుండా పక్క దారిని మూసివేయడం న్యాయసమతమైనది కాదని తెలియజేశారు. పోలవరం కాలువ నిర్మాణం వలన మా గ్రామం మొత్తం నష్టపోయిందని కాలువ నిర్మాణానికి వ్యతిరేకం కాదు గాని ఇళ్లపైకి ధూళి రావడమే కాకుండా పేలుడ్ల వల్ల భయాందోళన గురవాల్సిన పరిస్థితి వచ్చినప్పటికీ కూడా ఏమీ అనలేదని కానీ ఈ విధంగా దారి లేకుండా చేయడం మంచిది కాదని అన్నారు. పనులు అడ్డుకున్న సమయంలో గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గోనగల రామకృష్ణ, ఈగల గూడూపు, గొర్ల రమణ, బొట్టా కాసులు, గోనగల బాబ్జి, ప్రసాదుల సింహాద్రి, గదుల శ్రీను,అల్లు ఫని గోపాల్,ఒమ్మి మురళి,ఈగల అప్పలనాయుడు, ఈగల తసు, గోనగల శ్రీను లు ఉన్నారు.

తాటిచెట్లపాలెంలో డెంగ్యూ కేసు

విశాఖసిటీ, జూలై 22,ప్రభాతవార్త



విశాఖ నగరంలోని ఎన్‌టీవోస్ కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్సీ) పరిధిలోని తాటిచెట్లపాలెం బజార్ ప్రాంతం లో రెండేళ్ల చిన్నారికి డెంగ్యూ నిర్ధారణ కావడంతో జిల్లా మలేరియా శాఖ అధికారులు వెంటనే స్పందించి వ్యాధి నియంత్రణ చర్యలు చేపట్టారు. జిల్లా మలేరియా అధికారి వరప్రసాద్ రెడ్డి, ఏఎంవో నాగభూషణరావు ఆధ్వర్యంలో బృందం బాధిత చిన్నారి నివాసాన్ని సందర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించింది. ప్రస్తుతం చిన్నారి కింగ్ జార్జ్ ఆస్పత్రి చిన్నారుల విభాగంలో చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. వ్యాధి వ్యాప్తి నివారణలో భాగంగా ఇంటింటా నీటి నిల్వ పాత్రల్లో అబేట్ మందును వేసి యాంటీ లార్వల్ ఆపరేషన్లు నిర్వహించారు. దోమల నిర్మూలన కోసం ఇండోర్ స్పేస్ స్ప్రే చేపట్టడంతో పాటు బహిరంగ కాలువల్లో యాంటీ లార్వల్ చర్యలు అమలు చేశారు. తనిఖీల్లో రెండు నీటి పాత్రల్లో దోమల లార్వాను గుర్తించి వెంటనే తొలగించారు. అదేవిధంగా ప్రజలకు డెంగ్యూ సహా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు.

మిలటరీ కాలనీ డ్రైనేజీ సమస్యకు మోక్షం

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చొరవతో పనులు ప్రారంభం

ఎలమంచిలి, జూలై 23, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు (మిలటరీ కాలనీ) నివాసితులు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో గురువారం మిలటరీ కాలనీలో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు. కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలంతో పాటు సాధారణ రోజుల్లోనూ మురుగునీరు రోడ్లపై నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక నాయకులు, ప్రజలు ఇటీవల ఎమ్మెల్యే విజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానికుల సమస్య పట్ల తక్షణమే స్పందించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన నిధులు, అనుమతులు మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పనులు ప్రారంభం కావడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు, మున్సిపల్ అధికారులకు మిలటరీ కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఈ సందర్భంగా కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, సుందరపు బాబ్జి, లంక రాజు, సత్యనారాయణ తదితరులతో పాటు మిలటరీ కాలనీ వాసులు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయులను కూలీలుగా మార్చొద్దు..

నిబంధనలు అమలు చేయాలి: యు.టి.ఎఫ్ డిమాండ్

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



మండలంలో విద్యాశాఖలో ప్రభుత్వ నిబంధనలు అమలు కావడం లేదని, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను స్కూల్ పాయింట్లకే చేర్చాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ నక్కపల్లి మండలంలో నిబంధనలు అమలు కావడం లేదని ఉపాధ్యాయులను కూలీలుగా మారుస్తు న్నారని ఇది సరైనది కాదని యుటిఎఫ్ మండల శాఖ ఆవేదన వ్యక్తం చేశారు. 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఈ రోజు వరకు 7సార్లు ప్రధానోపాధ్యాయులతోపాటు, ఉపాధ్యాయులను పాఠశాల సమయంలో మండల కేంద్రాలకు రమ్మని చెప్పి కిట్లను మోసేటట్లు చేస్తున్నారని తెలిపారు. పాఠశాల పనివేళల్లో బోధనేతర పనులపై పంపకూడదు అనే నిబంధనలు అమలలో ఉన్నప్పటికీ బియ్యం, చిక్కీలు, గుడ్లను పాఠశాల పాయింట్ కే పంపిస్తున్నారు. స్టూడెంట్ కిట్లను కూడా పాఠశాల పాయింట్ కే చేర్చాలని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జూన్ నెలలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, వాటిని మండల విద్యా శాఖ అధికారులు అమలు చేయడం లేదని విమర్శించారు. యు.టి.ఎఫ్. ఈ పద్ధతిని మార్చమని చెప్పినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. మండల కేంద్రం నుండి ప్రధానోపాధ్యాయులు సొంత ఖర్చులు పెట్టుకుని, ఆటోలు పెట్టుకుని వస్తున్నారని. ప్రధానోపాధ్యాయులను ఈ విధంగా ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదని,రాష్ట్ర స్థాయి అధికారుల ఆదేశాలను అమలు చేయాలని నక్కపల్లి మండల యు.టి.ఎఫ్. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోరారు.

పట్టణ డిజిటల్ మున్సిపల్ విధానాలపై 'గసాబ్' కమిటీ ప్రశంసలు

ఎలమంచిలి, జూలై 23, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న డిజిటల్ మున్సిపల్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ అకౌంటింగ్ సిస్టమ్స్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నా యని 'గవర్న మెంట్ అకౌంట్స్ స్టాండర్డ్స్ అడ్వైజరీ బోర్డు' అడ్వైజరీ కమిటీ సభ్యురాలు ఆల్కా రెహాణి భరద్వాజ్ కొని యాడారు. యలమంచిలి పురపాలక సంఘ కార్యాలయాన్ని 'గసాబ్' ఉన్నతాధికారుల బృందం గురువారం సందర్శించి, డిజిటల్ అకౌంటింగ్ విధానాలపై క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించింది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేశంలో ఐదు రాష్ట్రాల పర్యటనలో భాగంగా బుధవారం గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో, గురువారం ఎలమంచిలి పురపాలక సంఘంలో ఆర్థిక నిర్వహణను పరిశీలించామని తెలిపారు. తాము సందర్శించిన ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో అమలవుతున్న డిజిటల్ మున్సిపల్ ఫైనాన్స్ సిస్టమ్ అత్యంత సమర్థ వంతంగా ఉం దని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో గసాబ్ ప్రిన్సి పల్ డైరెక్టర్ జయ రాజ్ నాయక్, ఈ-గవర్నమెంట్ ఫౌండే షన్ ప్రతినిధి సతీష్ గౌడ, ఇతర కమిటీ సభ్యులు మరియు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, అధికారులు పాల్గొ న్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PULLELA SRI SATYA SWATHI W/O PULLELA BALA GANGADHAR TILAK, previously called PULLELA SWATHI R/O 3-150/2/2, DASPALLA LAYOUT, YENDADA, VISAKHAPATNAM, now changed my name from PULLELA SWATHI to PULLELA SRI SATYA SWATHI. Henceforth I will be called as PULLELA SRI SATYA SWATHI for all purposes.

(Ro.No. 16283)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

మహా విశాఖ నగరపాలక సంస్థ

రహదారి అభివృద్ధి ప్రణాళికపై పౌరుల అభ్యంతరాలు, సూచనలు

RC.No:2624/2023/Zone-V/ACP-V/G1 Dt: 23-07-2026

కమీషనర్, మహా విశాఖ నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారు NH-16 Marriot Hotel Junction నుండి Madhavadhara Junction వరకు అప్రూవ్ కాబడిన 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డును మొదటి పేజ్ నందు 80 అడుగులగా విస్తరించుటకు ప్రతిపాదించి RDP No: 26/2024/ACP-V నందు ఆమోదము తెలిపియున్నారు . ఇందుపై ఈ క్రింది ఉదహరించిన స్థలములు సదరు మాస్టర్ ప్లాన్ రోడ్డులో ఉన్నందున మరియు రోడ్డు అనుసంధానం నిమిత్తం సేకరించవలసి యున్నది అందుపై సదరు స్థల యజమానులకు G.O.Ms. No.119, dated 28-03-2017 మరియు దానిపై చేసిన సవరణల ప్రకారం మరియు గవర్నమెంట్ మెమో vide Govt. Memo. No: 2831058/M2/2025 Dt: 06/09/2025 ను అనుసరించి టి.డి.ఆర్లు మంజూరు చేయవలసియున్నది.

S.No	Name of the Road	Affected Property Owner Name	Survey Number	Effected Site Extent in Sq.mts
1	Marriot Hotel Junction to Madhavadhara Junction	Darlapudi Nagamani W/o Narasinga Rao	106/182 Part of Marripalem (V)	40.23
2		Kadavanchi madusudanarao S/o Kadavanchi satyavathi		12.21
3		Seela Vijaya W/o S.Pydi		24.80
4		Chebrolu Mery Sujatha		31.94

కావున, ప్రభుత్వము వారు నూతనముగా నడలించిన నిబంధనల ప్రకారము, పైన పేర్కొన్న రోడ్డు వెడల్పు చేయుటలో భూమిని కోల్పోయిన నిర్వాసితులకు టి.డి.ఆర్. (Transferable Development Rights) మంజూరు చేయు విషయమై ఎవరికైనా అభ్యంతరములు లేదా సూచనలు ఉన్న యెడల, ఈ నోటిఫికేషన్ జి.వి.యం.సి. ద్వారా వెలువడిన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు తమ అభ్యంతరములు / సూచనలను లిఖిత పూర్వకంగా గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్ (జి.వి.యం.సి.) వారికి సమర్పించవలెను. నిర్ణీత గడువులోగా ఎటువంటి అభ్యంతరములు లేదా సూచనలు అందని యెడల, సంబంధిత అభ్యర్థులకు అమలులోనున్న నిబంధనల ప్రకారము టి.డి.ఆర్. మంజూరు చేయుటకు ఆమోదం తెలుపబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కమీషనర్, జి.వి.యం.సి.

బాల గంగాధర్ తిలక్ జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, జూలై 23, ప్రభాతవార్త :



శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో బాల గంగాధర్ తిలక్ జయంతి వేడుకలు నిర్వహించారు. బాలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కే.సి.పూరి, ఉపాధ్యాయులు సురేఖ, పద్మజ, శ్రీధర్, రవి, శాంతి, యశోద, జయలక్ష్మి, ప్రమీల, మీనా, సరోజిని, పార్వతి, స్నేహ, శిరీష, రాజేశ్వరి ఇంటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ డి.హర్షవర్ధన్ రెడ్డి, సెక్రటరీ డి.భార్గవ్, ఎస్.పి.ఎల్. స్వాతి పాల్గొన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి కోసం రైల్వే డిఆర్ఎంకు విన్నపం

కంచిలి, జూలై 23, ప్రభాతవార్త :



సౌత్ కోస్ట్ రైల్వే వాల్టేర్ డివిజన్ మేనేజర్ లలిత్ బొహర గురువారం సోంపేట రైల్వే స్టేషన్ విజిట్ చేసే సందర్భంలో పుర ప్రముఖులు రైల్వే స్టేషన్ ఆవరణలో వేచి ఉన్నారు. అనివార్య కారణాలవల్ల డిఆరఎం ఇచ్ఛాపురం వెళ్లిపోవడం వల్ల కంచిలి ప్రజలు ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌కి వెళ్లి డిఆరఎంను కలిసి వివిధ సమస్యలపై మెమొరాండం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా శ్రీ కంచమ్మ తల్లి ఆలయంనకు భక్తులు వెళ్లేందుకు సౌకర్యార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జి కోసం విన్నవించడం జరిగింది. సానుకూలంగా స్పందించారు.

పీటీఎం-3.1 ఏర్పాట్లను పరిశీలించిన టెక్కలి ఆర్డీవో

కోటబొమ్మాళి, జూలై 23, ప్రభాతవార్త :



మండలం యలమంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనున్న పీటీఎం-3.1 కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం ఉదయం హాజరు కానున్నండడంతో ఆ ఏర్పాట్లును టెక్కలి ఆర్డీవో ఎన్.కృష్ణమూర్తి గురువారం పరిశీలించారు. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఉపాధ్యాయులకు, అధికారులను ఆయన సూచించారు. ఆయనతో పాటు తహసీల్దార్ చింతలపూడి ప్రసాదరావు, ఎంపీడీవో కిల్లారి నారాయణావు, మండల విద్యాశాఖాధికారి గోవింద్, ఉపాధిహామీ ఏపీవో జి.హరిప్రసాద్, టిడిపి సీనియర్ నాయకుడు రోణంకి లీలామోహన్ పాల్గొన్నారు.

ఆముదాలవలస నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : కూన

ఆముదాలవలస, జూలై 23, (ప్రభాతవార్త)



నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యమని ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువారం జడ్పీ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారితో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బూర్జ, పొందూరు, ఆముదాలవలస, సరుబుజ్జిలి మండలాలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలు, భూ వివాదాలు, పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన భూముల లభ్యత, నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ అంశాలు, పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న భూ సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూముల విషయంలో వేగంగా చర్యలు తీసుకోవాలని, నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఆముదాల వలస నియో జకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి, నీటి పారుదల సదుపాయాల విస్తరణతో పాటు ప్రజల రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు.

పారిశుధ్యం, అభివృద్ధిపై దృష్టిసారించండి : డీడీఓ

కవిటి, జూలై 23, ప్రభాతవార్త :



పారిశుధ్యం, అభివృద్ధిపై మండల పంచాయతీ అధికారులు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలంటూ డిడిఓ ఎం.సతీష్ పిలుపునిచ్చారు. పలాస డివిజన్ స్థాయిలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సతీష్ కవిటి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సంపూర్ణ పారిశుధ్యం, అభివృద్ధి, స్వచ్ఛ పదం స్వచ్ఛరథం, ఫ్రైడే డ్రై డే ఎస్ డబ్ల్యూ పిసి సెట్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారి డిడిఓ ఎం.సతీష్‌కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిడిఓ సతీష్ మాట్లాడుతూ గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం నిర్వహించాలని అలానే పంచాయతీకి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న విధి కార్యక్రమాలపై ఎవరు నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవంటూ తెలిపారు. కార్యక్రమంలో డిఎల్‌డిఓ ఐవి రమణ, ఎంపీడీవో ఎల్.త్రినాథ్, డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఎంజిఓ బిబిఎస్ రెడ్డి సీనియర్ సహాయకులు శ్రీధర్, పలువురు మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

స్వయం శక్తి సంఘాలకు అవగాహన అవసరం

ఇచ్ఛాపురం, జూలై 23, ప్రభాతవార్త :



మన డబ్బులు మన లెక్కల కోసం డ్వాక్రా సంఘ సభ్యులకు అవగాహన అవసరం అని 22వ వార్డు మాజీ కౌన్సిలర్ కాళ్ళ దిలీప్ యాదవ్ అన్నారు. మన డబ్బులు మన లెక్కలు కోసం యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. సభ్యులు గ్రూప్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు పొదుపు వివరాలు, బ్యాంక్ లింకేజ్, అప్పుల వివరాలు కూడా తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ ఉల్లంఘనపై చర్యలేవి?

సంతబొమ్మాళి, జూలై 23, ప్రభాతవార్త :



బైండోవర్ షరతులను ఉల్లంఘించిన వ్యక్తిపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని బాధితురాలు షాహుకారి పార్వతి ఆవేదన వ్యక్తం చేశారు. తమ పేరుపై చట్టబద్ధంగా ఉన్న వ్యవసాయ భూమికి సంబంధించి న్యాయస్థానం ఫైనల్ డిక్రీ జారీ చేసి, డిక్రీ అమలు పూర్తయిన అనంతరం భూమి తమ పేరుపై రిజిస్ట్రేషన్ అయిందని, రెవెన్యూ రికార్డులు కూడా తమ పేరుపైనే ఉన్నాయని ఆమె తెలిపారు. అయినప్పటికీ, తన మరిది షాహుకారి పురుషోత్తం వ్యవసాయ పనులు చేయకుండా అడ్డుకుంటున్న నేపథ్యంలో ఆయనపై తహసీల్దార్ కార్యాలయం బైండోవర్ చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. అయితే బైండోవర్ అమలులో ఉన్న సమయంలోనే జూలై 3న ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నేందుకు వెళ్లగా మళ్లీ అడ్డుకున్నారని, ఈ విషయమై నౌపద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా రసీదు నెం. 72/2026 జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం జూలై 17న బైండోవర్ ఉల్లంఘనపై సంతబొమ్మాళి తహసీల్దార్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు కూడా వినతిపత్రం సమర్పించి, తక్షణ విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరనున్నట్లు బాధితురాలు తెలిపారు.

రెండేళ్లు గడిచినా రోడ్డు లేదు.. లబ్బ ప్రజల నిరసన

కొత్తూరు, జూలై 23, ప్రభాతవార్త :



కొత్తూరు మండలం లబ్బ పంచాయతీ ప్రజల ఎన్నో ఏళ్ల రహదారి సమస్య మరోసారి రోడ్డెక్కింది. ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో లబ్బ పంచాయతీ ప్రధాన రహదారి కూడలి వద్ద గ్రామస్థులతో కలిసి ప్రజాసంఘాల నాయకులు సిర్ల ప్రసాద్, నిమ్మక అప్పన్న ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా లబ్బ, కారిగూడ పంచాయతీల ప్రజలకు ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. పూర్తిగా గుంతలమయంగా మారిన రహదారిపై విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, గర్భిణీలు, అత్యవసర సేవలు వినియోగించే ప్రజలు నిత్యం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించాలని, వెంటనే రహదారి నిర్మాణం చేపట్టకపోతే ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మాజీ సర్పంచ్ ప్రతినిధి తులసి, కె. నారాయణరావు, రామారావు, రాముడు, సుమన్, మహిళలు, యువకులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైల్వే సమస్యలు పరిష్కరించాలి

ఇచ్ఛాపురం, జూలై 23, ప్రభాతవార్త :



ఇచ్ఛాపురం, కంచిలి రైల్వే స్టేషన్లలో సమస్యలు పరిష్కరించాలని సౌత్ కోస్ట్ రైల్వే విశాఖపట్నం డివిజన్ డిఆర్ఎం లలిత్ బోహ్రాకి వినతిపత్రం అందజేశారు. జెడఆర్‌యుసిసి సభ్యులు శ్రీనివాస్ రౌళో, డిఆర్‌యుసిసి సభ్యులు కట్టా సూర్య ప్రకాశరావు వినతిపత్రాలు అందజేశారు. ఫ్లాట్ ఫారంలు అభివృద్ధి చేయాలని నూతన ట్రైన్‌లకి హాల్ట్ సౌకర్యం కల్పించాలని కోరారు. బీజేపీ జిల్లా కోశాధికారి వికే ప్రసాద్, బత్తుల తిరుమలరావు, జె సి ఐ సభ్యులు ఉన్నారు.

మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

-ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రణస్థలం, జూలై 23, ప్రభాతవార్త :



మహిళా సంఘాల పొదుపు లెక్కల్లో సంపూర్ణ పారదర్శకతను తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "మన డబ్బులు-మన లెక్కలు" యాప్ ఎంతగానో దోహదపడుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు స్పష్టం చేశారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో రణస్థలం, జి.సిగడాం మండల కేంద్రాల్లో నిర్వహించిన "మన డబ్బులు-మన లెక్కలు" అవగాహన ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మహిళా సంఘాల సభ్యులతో కలిసి ర్యాలీలో నడిచి, కొత్త డిజిటల్ సేవలపై అవగాహన కల్పించారు. మహిళలు పొదుపు చేసే ప్రతి రూపాయి వివరాలు, సంఘాల లావాదేవీల సమాచారం ఎప్పటికప్పుడు వారి చేతిలోనే ఉండేలా ఆధునిక డిజిటల్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిషిణి జగన్నాధం నాయుడు, డీజీఎం ఆనందరావు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, బిసి కార్పోరేషన్ డైరెక్టర్ గురజాపు రాము, రౌతు శ్రీనివాసరావు, కొప్పిశెట్టి లక్ష్మణరావు, దన్నాన లక్ష్మణరావు, కొత్తకోట్ల సత్యముప్పుడు, ఏపిఎం ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్, తిలక్ ఆశయాలు కొనసాగించండి

కవిటి, జూలై 23, ప్రభాతవార్త :



భారత స్వతంత్ర ఉద్యమంలో ఎనలేని కృషిచేసిన అజాజ్ చంద్రశేఖర్, బాలగంగాధర్ తిలక్ ఆశియాలను కొనసాగించాలని విద్యార్థి దశ నుంచే మహనీయుల సూచనలు బోధనలు అనుసరించాలని కళ్యాణి స్కూల్ ప్రిన్సిపాల్ బిందు మాధవి అన్నారు. గురువారం ఉదయం బాలగంగాధర్ తిలక్, ఆజాద్ చంద్రశేఖర్ జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏవో రాణి జ్యోతి ప్రజ్వలన చేయగా బిందు మాధవి పూలమాల అలంకరణ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మరియు ఏవో రాణి మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమంలో సాయుధ పోరాటం చేసి అమరులైన వ్యక్తి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. స్వరాజ్యం నా జన్మ హక్కు అంటూ స్వదేశీ, హోమ్ రూల్ వంటి ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి జాతీయ ఉద్యమ పితామహుడుగా పేరుపొందిన వ్యక్తి బాలగంగాధర్ తిలక్ అని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు వారి చిత్రపటాల వద్ద రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వారం రోజులు సమయం ఇవ్వండి... గ్రామం విడిచి వెళ్లిపోతాం

తహసీల్దార్‌కు మూలపేట గ్రామస్తులు వేడుకోలు

సంతబొమ్మాళి, జూలై 23, ప్రభాతవార్త :



మరో వారం రోజులు సమయం ఇస్తే గ్రామం మొత్తం ఖాళీ చేసి పునరావాస కాలనీకి వెళ్ళిపోతామని మూలపేట నిర్వాసితులు కోరారు. మూలపేట గ్రామంలో కొనసాగుతున్న ఇల్లు కూల్చివేతను పరిశీలించడానికి సోమవారం వచ్చిన తాసిల్దార్ హేమ సుందరావుకు స్థానిక మాజీ సర్పంచ్ జీరు బాబురావు ఆధ్వర్యంలో నిర్వాసితులు ఆవేదనను వెల్లబుచ్చారు. ఆషాడ మాసం కావడంతో గ్రామదేవతను ఇక్కడి నుంచి తీసుకుని వెళ్లలేమని శ్రావణంలో తీసుకుని వెళ్తామని అన్నారు. దీనికోసం వారం రోజులు గడువు కావాలని తహసిల్దారును కోరారు. ఇప్పటికే మీకు 6 నెలలు సమయం ఇచ్చామని, మరి గడువు ఇవ్వలేమని ఖాళీ చేసి పునరావాస కాలనీకి తరలిపోవాలని తహసిల్దార్ కోరారు. పునరావాస కాలనీలో కొళాయిల నుండి నీరు కూడా రావడం లేదని ఇంటి నిర్మాణానికి, త్రాగడానికి నీటిని కొనుగోలు చేస్తున్నామని నిర్వాసితులు వాపోయారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడానని పైప్ లైన్లు మరమ్మత్తులు చేసి కొళాయిల ద్వారా నీరు అందిస్తారని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా కూడా నీటిని సరఫరా చేయిస్తానని తహసిల్దార్ నిర్వాసితులకు భరోసా ఇచ్చారు. ఆ తర్వాత ఇల్లు కూల్చివేత ప్రక్రియను పరిశీలించి తహసిల్దార్ హేమసుందరరావు వెనుదిరిగారు.

ఇక నుంచి ఆర్టీవో సేవలన్నీ ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్ యాప్ ద్వారానే

జిల్లా రవాణాశాఖ అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి

వీరఘట్టం, జూలై 23, ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యాప్తంగా రవాణా వ్యవస్థ కు సంబంధించిన సేవలు అన్ని ఇక నుంచి ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్ యాప్ ద్వారా జరుగుతాయని జిల్లా రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ, ఏపీ మారిటైమ్ బోర్డు, యూనిఫైడ్ లాజిస్టిక్స్ ఇంటర్ ఫేస్ ప్లాట్ ఫాం, ఉలిప్ సంయుక్తంగా ఈ యాప్‌ను రూపొందించారని వెల్లడించారు. ఇది మొబైల్‌లో అనుసంధానం చేసుకోవచ్చు అన్నారు. జాతీయ లాజిస్టిక్స్ వ్యవస్థతో అనుసంధానమై ఉంటుందన్నారు. ఈ విధానం ఒక ప్రాంతం నుంచి బయలుదేరిన వాహనం ఎక్కడ ఉందో తెలుస్తుంది. అలాగే ఆ వాహనం తిరిగి ప్రయాణంలో ఏ లోడుతో వస్తుందో యజమాని తెలుసుకోవడానికి వీలుంటుంది. అలాగే డ్రైవర్లు వాహనాన్ని సరైన మార్గంలో తీసుకువస్తున్నారో లేదా అన్న విషయం సులువుగా కనిపెట్టగలరని వివరించారు. డ్రైవర్ లైసెన్స్‌ను చూసుకునే వీలుంటుందని తెలిపారు. భవిష్యత్తులో డిజిటల్ సేవలు వేగవంతం అవుతాయన్నారు. జిల్లాలో లారీ యజమానులు, రవాణా సంస్థ యాజమాన్యం, రవాణా దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాదక ద్రవ్యాలు వద్దు... విద్యే ముద్దు


వీరఘట్టం, జూలై 23, ప్రభాతవార్త :



మాదకద్రవ్యాలు వద్దు...విద్యే ముద్దు అనే నినాదంతో విద్యార్థులు విద్య నభ్యసించాలని స్థానిక ఎస్సై షణ్ముఖరావు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని నీలానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి వల్ల వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితాలపై పడి ప్రతికూల ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అలాగే డ్రగ్స్, గంజాయి, మద్యం మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం చట్టరీత్యా నేరమని, వాటి అక్రమ రవాణా మరియు వినియోగాన్ని అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరైనా మాదక ద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, సమాజాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి రవి ప్రసాద్ పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

పంట రుణం అందించిన రైతుకు బీమాతో రక్షణ కల్పించాలి


సంతబొమ్మాళి, జూలై 23, ప్రభాతవార్త :



వాణిజ్య బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా వ్యవసాయ రుణం మంజూరు చేసిన ప్రతీ రైతును పంటల బీమా ప్రీమియం ఆయా బ్యాంకుల ద్వారా చెల్లించేలా రైతులను ప్రోత్సహించాలని వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లను మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు విజ్ఞప్తి చేశారు. సంతబొమ్మాళి, కోటబొమ్మాళిలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ శాఖలు, పం జాబ్ నేషనల్ బ్యాంక్, భారతీయ స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంకు శాఖల మేనేజర్లు , ఫీల్డ్ ఆఫీసర్లను స్వయంగా కలిసి ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన (పంటల బీమా) పథకం విధివిధానాలను వివరించారు. ప్రస్తుతం నెలకొన్న అనిశ్చిత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతీ రైతునూ పంటల బీమా పరిధిలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల శ్రేయస్సు కోరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన (పంటల బీమా) పథకంలో ప్రతీ రైతును భాగస్వామి అయ్యేవిధంగా బ్యాంకుల వారు తమవంతు కృషిచేయాలని విజ్ఞప్తి చేసారు.

కూటమి పాలనలో గ్రామాలు అభివృద్ధి

కోటబొమ్మాళి, జూలై 23, ప్రభాతవార్త:



కూటమి పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని స్థానిక పీఏసీఎస్ అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు అన్నారు. ఆమె గురువారం దంత గరీబుల గెడ్డ నుండి సారవకోట మండలం జమచక్రం వరకు నిర్మాణం జరుగుతున్న రోడ్డుపై బిటి రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైకాపా పాలనలో ఎక్కడ రహదారులు పనులు జరిపిన దాఖలాలు లేవని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని గ్రామాలకు రహదారులతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించటం జరుగుతుందని ముఖ్యంగా మండలంలో మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో ప్రతి గ్రామానికి రహదారులు, సీసీరోడ్లు, ఇంటింటికి తాగునీరు సౌకర్యం కల్పించటం జరుగుతుందన్నారు. అలాగే గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు, గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్లు భవనాలు శాఖ ఈఈ రవికాంత్, సీనియర్ టీడీపీ కార్యకర్తలు నక్క క్రిష్ణారావు, చల్ల సింహాచలం, శిమ్మ వెంకటరావు, మండవెళ్ళి మోహనరావు, వెలమల అప్పారావు, వెలమల రాము, బోర రమణ, బోర ఆనంద్, శిమ్మ శ్రీను, లండ ఉమారావు, జనసేన కార్యకర్త నక్క సోమేశ్వర రావు, గుత్తేదారు శ్రీనివాస్ రెడ్డి, తాతరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

శ్రీకాకుళం వార్త



ఇనాం భూముల వేలంపాటను నిలిపివేయండి

-ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌కు వినతి పత్రం అందజేసిన గుర్రాలపాలెం రైతులు

లావేరు, జూలై 23, ప్రభాతవార్త :



ఇనాం భూముల వేలంపాటను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును కోరారు. జి.సిగడాం మండలంలో ఎన్‌జిఆర్ పురం రెవెన్యూ పరిధిలోని గుర్రాలపాలెం రైతులు గురువారం ఎమ్మెల్యేను తన క్యాంపు కార్యాలయంలో కలిసిన వినతిపత్రం అందజేశారు. తమకు జీవనాధారంగా ఉన్న ఇనాం భూముల వేలంపాటను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కోరుతూ ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. మేము అనేక సంవత్సరాలుగా ఈ భూములను నమ్ముకుని, సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నామని అయితే ప్రస్తుతం మాన్సాస్ ట్రస్ట్ అధికారులు ఈ భూములను బహిరంగ వేలం వేసేందుకు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్యేకు తెలిపారు. చిన్నపాటి రైతులమైన మేము వేలంలో భూములను కొనుగోలు చేసుకోవడానికి తగినంత సమయం కావాలి, ప్రస్తుతానికి వేలం ప్రక్రియను నిలిపివేసి ఆ భూములు తాము కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించేలా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడాలని ఎమ్మెల్యేను వారు కోరారు. రైతుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించి అప్పటికప్పుడే ఫోన్ ద్వారా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. ఇనాం భూముల వేలంపాట అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని, తరతరాలుగా ఈ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు అన్యాయం జరగకుండా తగిన సమయం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సానుకూల స్పందన కలెక్టర్‌ను కోరడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

నీటి సంఘాల అనుమతితోనే కాలువ నిర్మాణాలు

నీటి సంఘం అధ్యక్షులు బాలకృష్ణ

ఆమదాలవలస, జూలై 23, (ప్రభాతవార్త)



మిర్తిబట్టి కెనాల్‌పై నిర్మాణాలు ఇరిగేషన్ అధికారుల అనుమతితోనే నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని దూసి నీటి సంఘం అధ్యక్షుడు హనుమంతు బాలకృష్ణ అన్నారు. గురువారం టిడిపి కార్యాలయం రైతులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ మిత్తి బట్టి పై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపించడం తగదన్నారు. రైతులను బ్రోకర్లు అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రైతుల కోసం నిరంతరం కష్టపడుతున్న ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను వైకాపా నేత చింతాడ విమర్శించడం తగదన్నారు. మిర్తి బట్టి పై ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టడం లేదన్నారు. ఉన్నత అధికారులు ఆదేశాల మేరకే పనులు జరుగుతున్నాయన్నారు. మిత్తిబట్టి పై అధికారులు కాలువ నిర్మాణాలు చేపడుతుంటే ఎమ్మెల్యే రవికుమార్‌కి ఏమిటి సంబంధమని ప్రశ్నించారు. నారాయణపురం ఆనకట్టు చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, బుడుమూరు సీతారాం, తాండ్ర హరిబాబు, పొన్నాడ గణపతి, రైతులు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చిన పత్రిక 'వార్త'

రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని

ఆమదాలవలస, జూలై 23, (ప్రభాతవార్త)



ప్రజల మెచ్చిన పత్రిక వార్తా పత్రికని రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో వార్త 30వ వార్షికోత్సవ సంచికను ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు ఉంచిన పత్రిక వార్త అని అన్నారు. గత 30 సంవత్సరములుగా పేద, బడుగు బలహీన, కర్షక, కార్మిక, వర్గాల సమస్యల కోసం వ్రాసి ప్రజల మన్ననలు పొందిన పత్రిక వార్త అని అన్నారు. ప్రజల సమస్యలతో పాటు రాజకీయ విశ్లేషణతో పాటు పలు కోణాల్లో వివిధ రాజకీయ పార్టీ నాయకుల యొక్క మనోభావాలను ప్రజలకు వివరించడంలో వార్తా కథనాలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఇలాగే ప్రజల మన్ననలు పొంది ఇలాంటి వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నారాయణపురం ఆనకట్టు చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, కూన ఆంజనేయులు, పీవీకే రాజు, తదితరులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి పోలీసుల అదుపులో తిలక్

టెక్కలి, జూలై 23 ప్రభాతవార్త :



బుధవారం రాత్రి మాజీ మంత్రి అప్పలరాజు అక్రమ అరెస్ట్ సమయంలో పలాస వెళ్లిన తిలక్‌ను రాత్రి 9 గంటలకు పోలీసులు రహస్యంగా మెళియాపుట్టి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాత్రి ఆందోళన చెందిన వైసీపీ శ్రేణులు ఉదయానికి తిలక్ మెళియాపుట్టి పోలీస్ స్టేషన్‌లో ఉన్నారన్న విషయం తెలుసుకుని అక్కడకు వైసీపీ శ్రేణులు చేరుకున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, టెక్కలి పరిశీలకులు చల్ల రవికుమార్, జిల్లా స్థాయి వైసీపీ నాయకులు, టెక్కలి నియోజకవర్గ నాలుగు మండలాల ముఖ్య నాయకులు వచ్చారు.

త్వరలో టెక్కలిలో సులభ్ కాంప్లెక్స్ ప్రారంభం


టెక్కలి, జూలై 23 ప్రభాతవార్త :

టెక్కలిలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో నూతనంగా నిర్మాణం జరుపుతున్న సులభ్ కాంప్లెక్స్ మరికొద్ది రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మరియు అనుబంధ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా ప్రారంభం కానున్నది. పట్టణంలో రాకపోకలు సాగించే స్థానికులు, స్థానికేతర్లు కాలకృత్యాలు తీర్చుకునేందుకు గల అత్యాధునిక నిర్మాణాల్లో ఇది ఒక కల్కితురాయిగా చెప్పుకోవడానికి సిద్ధమవుతుంది.

రణస్థలం ఫ్లైఓవర్ పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోండి

-కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన ఎంపీ కలిశెట్టి

రణస్థలం, జూలై 23, ప్రభాతవార్త :




మండల కేంద్రం ఫ్లై ఓవర్ పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా న్యూఢిల్లీలో గురువారం కేంద్ర మంత్రిని ట్రాన్స్‌పోర్ట్ భవన్‌లో ఎంపీ మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పనులు మందకొడిగా సాగుతున్న అంశాన్ని ఎంపీ ఈ సందర్భంగా గడ్కరీ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఎంపీ హైవే రీజినల్ ఆఫీసర్ ఆర్.కె. సింగ్‌తో మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిశీలన చేసి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉత్తరాంధ్ర ప్రగతికి 'భోగాపురం' బాట

-ఆగస్టు 1న ప్రధాని మోదీ చేతుల మీదుగా అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం

-సాకారమవుతున్న దశాబ్దాల కల : మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, జూలై 23 ప్రభాతవార్త :



ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల నిరీక్షణ, ప్రాంతీయ అభివృద్ధికి నూతన బలాన్ని ఇచ్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం (అల్లూరి సీతారామరాజు)ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా వైభవంగా ప్రారంభం కానుండటం ఉత్తరాంధ్ర చరిత్రలోనే ఒక స్వర్ణాక్షర ఘట్టమని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిరంతర కృషి ఫలితంగానే ఈ చారిత్రక ప్రాజెక్టు కల రూపుదిద్దుకుందని ఆయన కొనియాడారు.గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ పండుగ వాతావరణాన్ని ఉత్తరాంధ్రులందరూ గర్వంగా స్వాగతించాలని పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్ట్ అప్రజాస్వామికం

రణస్థలం, జూలై 23 ప్రభాతవార్త

మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్ట్ చేయడాన్ని ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని శ్రీకాకుళం అసెంబ్లీ నియోజక పరిశీలకులు పిన్నింటి సాయికుమార్ కోరారు. ఆయన గురువారం స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మండల పార్టీ మాజీ అధ్యక్షులు మహంతి పెద రామునాయుడు, వైసిపి సీనియర్ నాయకులు మహంతి సత్యం, మాజీ సర్పంచ్ బొమ్మలాట శ్రీరాములు, గొర్లె కేశవ, పున్నాన శంకర్ తదితరులు పాల్గొన్నారు. దేశంలో చాలా ఘోరమైన రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి, కేవలం సీదిరి అప్పలరాజుపైన కక్షపూరితంగా పోలీసులు ఇలా వ్యవహరించడం మంచిది కాదన్నారు.

24 -7 Pg9th cheli.qxd:24 -7 Pg9th cheli.qxd 1/1/02 7:17 AM Page 1

ఆరోగ్యానికి ఉల్లికాడ

వంటకు రుచిని అందించే ఉల్లికాడలు ఆరోగ్యాన్నీ పరిరక్షిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు సహా పలుపోషకాలు మెండుగా ఉండే వీటివల్ల కలిగే మరిన్ని ప్రయోజనాలను తెలుసుకుందాం..



◆ రోజూ వంటల్లో ఈ కాడలను ఉపయోగించడం మంచిది. వీటిలోని విటమిన్లు యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచి సీజన్లలో వచ్చే అనారోగ్యాలను దరికి చేరనివ్వవు. అలాగే వీటిలోని యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు గురి కాకుండా పరిరక్షిస్తాయి. దగ్గు, జ్వరం ఉన్నప్పుడు ఈ కాడలతో చేసే సూప్ ఉపశమనాన్ని అందిస్తుంది.

◆ మెనోపాజ్ తర్వాత కాల్షియం లోపించడంతో ఎముకలు బలహీనపడతాయి. ఈ సమస్యను అధిగమించాలంటే తరచూ ఉల్లికాడలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వీటిలోని కాల్షియం, కె విటమిన్ ఎముకలను బలంగా ఉంచుతాయి. అలాగే వీటిలోని సి విటమిన్ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించి హృద్రోగాలను దరి చేరనివ్వదు.

◆. ఉల్లికాడల్లోని పీచు జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచుతుంది. దీనివల్ల మలబద్ధక సమస్య ఉండదు. అధికబరువుకు దూరంగా ఉండొచ్చు. అలాగే వీటిలోని ఎ,సి,కె విటమిన్లు, కెరోటినాయిడ్స్‌కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుతాయి. ◆ వీటిలోని బయోఫ్లావనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ ప్యాంక్రియాటిక్, పేగు కేన్సర్ వంటివి దరి చేరకుండా చేస్తాయి. అధిక ఈస్ట్రోజన్‌ను తొలగించే సామర్థ్యం ఉల్లికాడల్లో ఉంటుంది. ఇవి రొమ్ము కేన్సర్‌ను నిరోధిస్తాయి. ◆ ఈ కాడల్లోని యాంటీఆక్సిడెంట్స్, పొటాషియం చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిలోని అమినోయాసిడ్స్ చర్మకణాల ఉత్పత్తికి దోహదపడతాయి. సాగే గుణాన్ని, తేమని అందిస్తాయి. చర్మాన్ని పొడిబారకుండా ఉంచడంతో వృద్ధాప్య లక్షణాలు త్వరగా దరిచేరవు. ◆ వీటిలోని మెగ్నీషియం కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉల్లికాడల సూప్ తీసుకుంటే కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని పొందొచ్చు. అలాగే ఉల్లికాడల్లో పుష్కలంగా ఉండే సల్ఫర్ సమ్మేళనాలు మన శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతాయి. దీనివల్ల మధుమేహ సమస్యకు దూరంగా ఉండొచ్చు. ❑

వీటితో బోలెడు లాభాలు..



ఇంట్లో ఉంటే చాలు. ఇవి వంటింట్లో ఎన్నో రకాలుగా ఉపయోగ పడాయి. వీటిపై పొయ్యి మీద అన్నం ఉడుకుతోంది. మూత తీయడానికి సమయానికి హోల్డర్ కానీ, బట్ట కానీ లేదు. గాజు సీసా మూత బిగుసుకు పోయింది. ప్రయత్నిస్తుంటే చేతికి జారిపోతుంది. వెల్లుల్లిపై పొట్టు తియాలి. వీటన్నింటికి వేర్వేరు పరికరాలకోసం వెతక్కండి. సలికాన్ ట్రైవెట్స్ సెట్ ఒకటి ఉంటే చాలు. ఇవి వేడిపాత్రల్ని పట్టుకోవచ్చు. ఇవి వేడికి కరగవు. మూతలు తీయడానికి అనుకూలంగా ఉంటాయి. వెల్లుల్లి పొట్టుని వీటితో నలిపి తీయడం తేలిక. వేర్వేరు రంగుల్లో దొరుకుతాయి కాబట్టి డైనింగ్ టేబుల్‌పైన టీకప్పులు పెట్టుకొనే కోస్టర్లుగా కూడా పనికొస్తాయి. ✶



ఆమె సంకల్పానికి సెల్యూట్

కట్టుకున్నవాడు కళ్లెర్ర చేసాడని కన్నీళ్ల ధారతో బతికేలా నారీమణులెవ్వరూ లేరిక్కడ..
అది నిరూపించే ఓ నిదర్శనాన్ని చెప్పుకోవాలి. బాల్య వివాహానికి బలైన ఓ అబల జీవితంలో ఓడిపోయానని అనుకోలేదు. తమిళనాడుకు చెందిన



ఎస్.అంబిక 14 యేళ్ల వయసులో ఓ కానిస్టేబుల్‌ని వివాహం చేసుకుంది. అప్పటికి ఎస్ఎస్ఎల్సీ కూడా చదవలేదు. ఓ రోజున డిఐజి పెరేడ్ కోసం భర్త గ్రౌండ్స్‌కు వెళ్లగా తిరిగొచ్చిన తర్వాత పోలీసు రాజసాలను అడిగి తెలుసుకుంది. అప్పుడే ఆమె మనసులో తొలిసారి బీజం పడింది తానెందుకు 'పోలీసుదొరనవకూడదని. "కష్టపడతా నంటే తాను సహకరిస్తానని" భర్త అనగానే ఎగిరిగంతేసింది. ఒక పక్క పతి, పిల్లల సేవ; మరోపక్క 'ఐపిఎస్' కావాలనే కోర్కె బలీయంగా ఉండడంతో అదే గమ్యానికి చేరుకోవాలనే తపన పడింది. మూడుసార్లు పరీక్ష రాసింది. అయినా ఫలితం లేదు. "ఇక చాల్లే" అన్న భర్త పిలుపుకు మరో ఛాన్స్ చూద్దామని ఒప్పించింది. ఈసారి సాధించింది. 2008లో ఉత్తీర్ణత, ఆపై ప్రభుత్వ ట్రైనింగ్ పూర్తి చేసి ముంబై నార్త్ జోన్ డిసిపిగా ఉద్యోగ బాధ్యతలు తీసుకుంది. అంచెలంచెలుగా ఎదిగింది. "సాధించాలనే తపన ఉంటే తప్పక సాధించగలమనే" దానికి అంబిక ఉద్యోగపర్వం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి కలిగిస్తుంది. అంతగా ప్రోత్సహించిన పతిదేవుడుండడం అదృష్టమే మరి. ✶

ఓం లక్ష్మీదేవి అనుగ్రహం



ఎవరినో ఒకరిని అప్పు అడగవలసి వస్తూ ఉంటుంది. లక్ష్మీ మ్మదేవి అనుగ్రహం తమ యందు లేదని అప్పుడే అనుకోవడం జరుగుతూ ఉంటుంది. అమ్మవారి అనుగ్రహం కావాలంటే ఆ తల్లికి నచ్చేలా నడచుకోవలసి ఉంటుంది. ఇంట్లోని వారంతా ఉదయాన్నే నిద్రలేచి .. స్నానం చేసి పూజా మందిరంలో దీపారాధన చేయాలి. పూజా మందిరాన్ని పూలతో అలంకరించి ఆరాధన చేయాలి. ఆరోగ్యంగా వున్న వాళ్లంతా బద్ధకాన్ని వదిలిపెట్టి శ్రమించవలసి ఉంటుంది. ఇక ఇంట్లోని వాళ్లంతా కూడా ఎలాంటి గొడవలు పెట్టుకోకుండా ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలి. ఏ ఇల్లయితే పరిశుభ్రంగా .. మంగళ ప్రదంగా .. ప్రశాంతంగా ఉంటుందో, అక్కడ అమ్మవారు ఉండటానికి ఇష్టపడుతుంది. అహం భావాన్ని వదిలేసి .. అందరిపట్ల ఆత్మీయ భావనతో ఎవరైతే వుంటారో అలాంటివారి పట్ల అమ్మవారి అనుగ్రహం ఉంటుంది.

జీవితంలో ఆర్థికపరమైన సమస్యలు నిరాశా నిస్పృహాలను కలిగిస్తూ ఉంటాయి. అవసరాలకి సరిపోయేంత సంపాదన ఉన్నప్పటికీ, ఏదో ఒక ఆపదో .. అనారోగ్యమో వచ్చి అది ఖర్చు అవుతూ ఉంటుంది. ఆత్మాభిమానం పక్కన పెట్టేసి ..

జుట్టు రకాన్ని బట్టే తలస్నానం !



తలస్నానం చేసే విషయంలో అందరూ ఒకే పద్ధతిని అనుసరిస్తుంటారు. ఈ క్రమంలో కొందరు రెండు, మూడు రోజులకోసారి తలస్నానం చేస్తే.. మరికొందరు వారానికోసారి మాత్రమే తలస్నానం చేస్తుంటారు. కానీ.. జుట్టు రకాన్ని బట్టి తలస్నానం చేసే విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలి ఫలితంగా కుదుళ్లు బలహీనపడడం, జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం.. వంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడచ్చని వారు సూచిస్తున్నారు. మరి, జుట్టు రకాన్ని బట్టి తలస్నానం చేసే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుసుకుందాం. ..

సెమీ కర్లీ హెయిర్ .. సెమీ కర్లీ హెయిర్ ఉన్న వారు వారంలో రెండు లేదా మూడుసార్లు తలస్నానం చేయాలంటున్నారు సౌందర్య నిపుణులు. ఒక వేళ మీ జుట్టు బాగా ఒత్తుగా ఉన్నట్లయితే వారానికి రెండుసార్లు చేసినా సరి పోతుంది. అయితే ఈ క్రమంలో నూనె ఆధారిత షాంపూలను ఎంచుకోకపోవడమే మంచిది.

కర్లీ హెయిర్... కర్లీ ఎయిర్.. ఇలాంటి జుట్టు కావాలని ప్రతి ఒక్క అమ్మాయీ కోరుకుంటుంది. అందుకు కారణాలూ లేకపోలేదు. కర్లీ హెయిర్ ఉంటే జుట్టు కాస్త పలుచగా ఉన్నప్పటికీ.. ఒత్తుగా ఉన్నట్లు కనిపిస్తుంది. అంతేకాదు.. ఇలాంటి కురులు అలల్లా ఎగురుతూ అందరి దృష్టినీ ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదంతా బాగానే ఉంది కానీ ఉంగరాల జుట్టున్న వారికి ఎదురయ్యే సమస్యల్లా.. జుట్టు త్వరగా పొడిబారి పోవడమే..కాబట్టి గాఢత తక్కువగా ఉండే షాంపూతో వారానికి ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే తలస్నానం చేయడం మంచిది. అలాగే కురులు తేమను కోల్పోకుండా పట్టులా ఉండాలంటే తల స్నానం చేసే గంట లేదా రెండుగంటల ముందు జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు నూనెతో మసాజ్ చేసుకోవాలి.

పొడి జుట్టా? .. పొడిబారిన జుట్టు ఉన్న వారి సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ఇలాంటి జుట్టున్న వారు తమ కేశాలకు రంగు వేసుకున్నా, హెయిర్ డ్రయర్స్ వాడినా జుట్టు గడ్డిలా మారడం, కుదుళ్లలో దురద, అలర్జీలు రావడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి.

నిర్జీవమైపోవడం.. వంటి సమస్యలూ ఎదురవుతుంటాయి. అయితే ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టాలంటే సహజమైన షాంపూలను ఎంచుకోక తప్పదు. వీటిలో హానికారక రసాయనాలు ఉండవు కాబట్టి జుట్టుకు ఎలాంటి డ్యామేజ్ అయ్యే అవ కాశమే ఉండదు. అలాగే పొడి జుట్టు ఉన్న వారు వారానికి రెండు సార్లు తలస్నానం చేయడం,

ఆయిలీ హెయిర్... కుదుళ్లలో ఉండే నూనె గ్రంథులు అధికంగా నూనెలను ఉత్పత్తి చేయడం వల్ల కుదుళ్లు, జుట్టు జిడ్డుగా మారతాయి. ఫలితంగా చుండ్రు, దురద సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఆయిలీ హెయిర్ ఉన్న వారు రోజు విడిచి రోజు తలస్నానం చేయక తప్పదు. అలాగే నూనె ఆధారిత షాంపూలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. కండిషనర్‌ను కూడా జుట్టు చివర్లకు మాత్రమే రాసుకోవాలి. తద్వారా కుదుల్లలో అధిక నూనె ఉత్పత్తి కాకుండా నియంత్రించవచ్చు. ❑

సొరకాయ బర్ఫీ



కావలసిన పదార్థాలు: సొరకాయ ఒకటి (చిన్నది, లేతది), చక్కెర: ఒక కప్పు, కండెన్స్‌డ్ మిల్క్: అర కప్పు, చిక్కటి పాలు: అర కప్పు, యాలకుల పొడి: అర టీస్పూన్, నెయ్యి: అరకప్పు, గ్రీన్‌ఫుడ్ కలర్: చిటికెడు, తరిగిన బాదం పప్పు: పావు కప్పు.

తయారీ విధానం : సొరకాయ తొక్క, లోపల గుజ్జు కూడా తీసేసి సన్నగా తురమాలి. సొరకాయ తురుమును పల్చని గుడ్డలో వేసి, నీరు పోయేలా గట్టిగా తిప్పాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి పావు కప్పు నెయ్యివేసి వేడయ్యాక.. సొ ంకాయ తురుము వేసి, సన్నని మంటపై మూతపెట్టకుండా వేయించాలి. బాగా వేగిన తురుములో చక్కెర, కండెన్స్‌డ్ మిల్క్, పాలు, యాలకులపొడి వేసి దగ్గరపడేవరకు కలుపుతూ ఉడికించాలి. మిశ్రమం దగ్గరపడ్డాక గ్రీన్ ఫుడ్ కలర్, బాదం తరుగు, మిగిలిన నెయ్యి వేసి బాగా కలిపి నెయ్యి రాసిన ప్లేట్లో పరచాలి. చల్లారిన తర్వాత ముక్కల్లా కోసుకుంటే నోరూరించే సొరకాయ బర్ఫీ సిద్ధం. ✶

తారా

'స్పైడర్‌మ్యాన్: బ్రాండ్ న్యూ డే' ఫైనల్ ట్రైలర్ విడుదల



మార్వెల్ స్టూడియోస్ తెరకెక్కించిన 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' సినిమా ఫైనల్ ట్రైలర్ విడుదలైంది. టామ్ హాలండ్ స్పైడర్‌మ్యాన్‌గా నటిస్తున్న నాలుగో సోలో సినిమా ఇది. ఈ చిత్రం జూలై 30న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ ట్రైలర్‌లో 'స్పైడర్‌మ్యాన్: నో వే హోమ్' తర్వాత జరిగిన సంఘటనలను చూపిం చారు. అందరి జ్ఞాపకాల నుంచి పీటర్ పార్కర్ పూర్తిగా మాయమైన తర్వాత అతను ఒంటరిగా ఎలా జీవిస్తున్నాడో చూపించారు. అలాగే తన ప్రేమికురాలు ఎంజే (జెండయా)తో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యే సన్నివేశాలు ట్రైలర్‌లో ఉన్నాయి. దీంతో ఈ సినిమా ఎమోషనల్‌గా ఉండబోతుందనే విషయం మరోసారి స్పష్టమైంది. అలాగే ఈ ట్రైలర్‌లో మార్క్ రఫ్‌లో హల్క్ పాత్రలో కనిపించనున్నట్లు కూడా అధికారికంగా చూపిం చారు. దీంతో మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్‌లో మరో ఆసక్తికరమైన అధ్యాయానికి ఈ సినిమా నాంది పలకనుంది. ఈ చిత్రానికి డెస్టిన్ డేనియల్ క్రెట్టన్ దర్శకత్వం వహించారు. క్రిస్ మెకెన్నా, ఎరిక్ సోమర్స్, జస్టిన్ కురిట్జ్‌కెస్ కథను అందించగా కెవిన్ ఫైగీ, ఏమీ పాస్కల్, అవి ఆరాడ్, రాచెల్ ఓకానర్ నిర్మాతలుగా వ్యవహరించారు. ఈ సినిమాలో టామ్ హాలండ్, జెండయా, సేడీ సింక్, జేకబ్ బటాలన్, జాన్ బెర్న్తాల్, ట్రామెల్ టిల్మన్, మైకేల్ మాండో, మార్క్ రఫ్‌లో కీలక పాత్రల్లో నటించారు. 'స్పైడర్‌మ్యాన్: బ్రాండ్ న్యూ డే' జూలై 30న ఇంగ్లీష్, హిందీ, తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కానుంది.

'మారెమ్మ' సెప్టెంబర్ 10న గ్రాండ్ రిలీజ్



మాస్ మహారాజా రవితేజ సోదరుడి తనయుడు, నటుడు రఘు కుమారుడు మాధవ్ విలేజ్ యాక్షన్‌డ్రామా 'మారెమ్మ'తో హీరోగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్ర నిర్మాతలు సినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్‌ని ఖరారు చేశారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 10, 2026న థియేటర్లలో విడుదల కానుందని ప్రకటిం చారు. కొత్తగా విడుదలైన పోస్టర్‌లో మాధవ్ యుద్ధంలో పోరాడి వచ్చినట్టుగా ఇంటెన్స్ అవతార్‌లో ఆకట్టుకుం టున్నారు. ఈ పోస్టర్‌లో ఆయన పాత్రలోని రా ఇంటెన్సిటీతో పాటు భావోద్వేగాలను బలంగా చూపించారు. హీరోకు, పవిత్రమైన ఆవుకు మధ్య కనిపించే పేస్ ఆఫ్, ఈ సినిమా కథా నేపథ్యాన్ని ఆసక్తికరంగా ప్రజెంట్ చేస్తోంది. మారెమ్మ చిత్రంతో మంచాల నాగరాజ్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా, మోక్ష ఆర్ట్స్ సంస్థ ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మిస్తోంది. మయూర్ రెడ్డి బండారు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్, పాటలు, ఇటీవల విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌తో గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచడంలో మేకర్స్ విజయవంతమ య్యారు. గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కు తున్న 'మారెమ్మ' స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, బలమైన భావోద్వేగాలతో మేళవించిన యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. మాధవ్ తన నటనకు పూర్తి స్థాయిలో అవకాశం ఉన్న పాత్రలో, యాక్షన్‌తో పాటు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలను ఆవిష్క రించనున్నారు.ఈ చిత్రంలో దీపా బాలు కథా నాయికగా నటిస్తున్నారు. ప్రశాంత్ ఆర్. విహారి సంగీతం అందిస్తుండగా, ప్రశాంత్ అంకిరెడ్డి సినిమాటోగ్రఫీ, దేవ్ రాథోడ్ ఎడిటింగ్, రాజ్‌కుమార్ మురుగేసన్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.

నేడు 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రం విడుదల



హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా 'కలర్ ఫోటో', 'బేబీ') వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్ కేఎన్, సాయి రాజేశ్ కాంబినేషన్‌లో రూపొందు తున్న సినిమా 'చెన్నై లవ్ స్టోరీ'. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేశ్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ 'చెన్నై లవ్ స్టోరీ' సినిమాకు బ్లాక్ బస్టర్ మ్యూజిక్ అందిస్తున్నారు. నటుడు నరేష్ మాట్లాడుతూ 'చెన్నై లవ్ స్టోరీ' సినిమాలో నేనొక ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాను. ఈ చిత్రంలో నటించే అవకాశం కల్పించిన డైరెక్టర్ రవి కి థ్యాంక్స్. హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ మాట్లాడుతూ నా కెరీర్ బిగినింగ్ లోనే ఇలాంటి మంచి క్యారెక్టర్ దక్కడం సంతోషంగా ఉంది. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఈ శిల్పకళావేదికలో మెగాస్టార్, పవర్ స్టార్ సినిమాల ఎన్ని ఈవెంట్స్ చూసి ఉంటాం. ఎక్కడో మా ఊర్లో ఉండి టీవీలో మెగాస్టార్ సినిమా ఈవెంట్స్ చూసేవాడిని. ఇప్పుడు నేను హీరోగా నటించిన సినిమా ఈవెంట్ కు మెగాస్టార్ చిరంజీవిఅతిథిగా రావడం నా జీవితంలో మర్చిపోలేని సందర్భం.మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ చెన్నై లవ్ స్టోరీ టైటిల్ వినగానే నాకు చెన్నైతో ఉన్న అనుబంధం, ప్రేమ గుర్తుకువచ్చాయి. ఆ రోజుల్లో చెన్నై నగరానికి వెళ్లినప్పుడు అక్కడి స్టూడియోలు చూసినప్పుడు ఇక్కడ కదా మన ఆశలు నెరవేరేది అనిపించేది. ఈ స్టూడియోల్లో కదా మనం నటుడిగా పేరు తెచ్చుకుని నిలదొక్కుకోవాలి అనే ఆశ కలిగేది. అదే చెన్నై రోడ్ల మీద అవకాశాల కోసం తిరిగాం. అదే రోడ్ల మీద స్టార్స్ స్టేటస్ లో కార్లలో తిరిగాం. ఆ రోజులన్నీ చెన్నై లవ్ స్టోరీ టైటిల్ అనగానే మదిలో మెదిలాయి. ఈ టైటిల్ ఆ మ్యూజిక్ ఉంది. ప్రొడ్యూసర్ నవీన్ యెర్నేని మాట్లాడుతూ చెన్నై లవ్ స్టోరీ ఈవెంట్ కు గెస్ట్ గా వచ్చిన మెగాస్టార్ చిరంజీవికి థ్యాంక్స్. ఈ సినిమా గ్లింప్స్ చూసిన ప్పటి నుంచే ఇది సూపర్ హిట్ అనే నమ్మకం కలిగింది. ప్రొడ్యూసర్, స్టోరీ రైటర్ సాయి రాజేష్ మాట్లాడుతూ జులై 24 శుక్రవారం విడుదల కానున్న చెన్నై లవ్ స్టోరీ సినిమా ప్రేక్షకులను కన్నువిందు చేయనుందని బంపర్‌హిట్ కానుందని ఆశభావం వక్తం చేశారు.

'రోమాంచకం' 'రాధా రమణ' పాట రిలీజ్



సెప్టెంబర్ 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీబ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా "రోమాంచకం". సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన "రోమాంచకం" సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ ఆడియెన్స్ ను అట్రాక్ట్ చేసి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటున్నాయి. ఈ సినిమా సెప్టెంబర్ 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.ఈ రోజు "రోమాం చకం" సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'రాధా రమణ' రిలీజ్ చేశారు. ఈ పాటకు ప్రముఖ గీత రచయిత చంద్రబోస్ అందమైన సాహిత్యాన్ని అందించగా... మ్యూజిక్ డైరెక్టర్ వాసుకి వైభవ్ మెమొరబుల్ ట్యూన్‌తో కంపోజ్ చేసి శ్రావ్యంగా పాడారు. హీరో హీరోయిన్స్ మధ్య బ్యూటిఫుల్ పొయెటిక్ రొమాంటిక్ మేకింగ్ తో ఈ పాటను చిత్రీకరించారు. 'రాధా రమణ' పాట ఎలా ఉందో చూస్తే రాధా రమణ రాగాలు మనసున మోగే వేళలో..ఏదో తపన తాగేసి వయసులు ఊగే వేళలో..ఓ కన్నా నీ అందమే. .అలలై అలలై ముంచే, కన్నుల్లో అందుకే కలలే కథలే పెంచే, ఆవేశమే తెరచాటుగా లాగగా, బిడియాల ఆదేశమే పొరపాటనీ ఆపగా, ఈ ఊగిసలో, ఊయలలో, ఉందనా లేదనా..అని సాగుతూ ఈ పాట ఆకట్టుకుం టోంది. "రోమాంచకం" సినిమా ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలగలిపి ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించేందుకు తెరపైకి రాబోతోంది. ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా సెప్టెంబర్ 3వ తేదీ నుంచి ప్రేక్షకుల్ని థియేటర్స్ లో ఎంగేజ్ చేయబోతోందీ మూవీ.

'రంభ ఊర్వశి మేనక' 'నా కంటి మీద కునుకే' రిలీజ్



గత కొన్నేళ్లుగా విభిన్న పాత్రలు, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలతో ప్రేక్షకులను అలరించిన అల్లరి నరేష్, ఇప్పుడు తన మార్క్ కామెడీ జోనర్ 'రంభ ఊర్వశి మేనకతో సిద్ధమ య్యారు. చంద్ర మోహన్ చింతాడ దర్శకత్వంలో తెరకెక్కు తున్న ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌ను అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్లపై రాజేష్ దండా, నిమ్మ కాయల ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. Comedy Goes Cosmic అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందు తున్న ఈ సినిమా అల్లరి నరేష్ మార్క్ వినోదంతో మేళవించిన వినూత్న కథగా ప్రేక్షకుల ముందుకు రానుంది.ఈ సినిమా మ్యూజికల్ జర్నీకి శ్రీకారం చుడుతూ మేకర్స్ తొలి పాట 'నా కంటి మీద కునుకేను విడుదల చేశారు. అల్లరి నరేష్, సురభిపై చిత్రీకరించిన ఈ పాట సినిమాలోని రొమాంటిక్ కోణాన్ని పరిచయం చేస్తూనే, గ్రామీణ నేపథ్యంలో సాగే కథకు అందమైన అనుభూతిని అందిస్తోంది.పచ్చని పల్లె అందాల నడుమ తెరకెక్కిన ఈ పాటలో, తన కలల రాణిపై మనసుపడిన యువకుడు తన ప్రేమను, అభిమానాన్ని అందంగా ప్రజెంట్ చేశారు. అల్లరి నరేష్, సురభి మధ్య కనిపించే సహజమైన కెమిస్ట్రీ ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.సంగీత దర్శకుడు చైతన్ భరద్వాజ్ గ్రామీణ సంగీతవు మాధుర్యాన్ని మోడరన్ ఆర్కెస్ట్రేషన్‌తో మేళవిస్తూ హాయిగా సాగే మెలోడీని అందించారు. భాస్కరభట్ల రవికుమార్ సాహిత్యం ప్రేమలోని మధురమైన భావాలను అందంగా ఆవిష్కరించగా, ధనుంజయ్ సీపాన తన వోకల్స్‌తో పాటకు మరింత భావోద్వేగాన్ని తీసుకొచ్చారు. జిత్తు మాస్టర్ అందించిన కొరియోగ్రఫీ, అంద మైన లొకేషన్స్‌తో కలిసి కనుల విందుగా వుంది. ఈ చిత్రంలో వెన్నెల కిశోర్, వీకే నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్ తదితర ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

'సమ్మర్ హాలిడేస్'లో 'సమాజ నటి' జయసుధ


కథా బలమున్న చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్‌గా, డిస్ట్రిబ్యూటర్ గా పేరు తెచ్చుకున్నారు ధీరజ్ మొగిలినేని. ఆయన తన ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై 'సమ్మర్ హాలిడేస్' అనే చిల్డ్రన్ మూవీని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. "సమ్మర్ హాలిడేస్" సినిమాను మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ రూపొందిస్తు న్నారు. ఈ చిత్రంలో మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, బేబీ ఖుషి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. త్వరలోనే "సమ్మర్ హాలిడేస్" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్రం నుంచి సమాజ నటి జయసుధ క్యారెక్టర్ పోస్టర్ రిలీజ్ చేశారు. "సమ్మర్ హాలిడేస్" సినిమాలో అమ్మమ్మ సుశీలమ్మ పాత్రలో జయసుధ ఆకట్టుకోను న్నారు. ప్రేమానురాగాలు పంచే అమ్మమ్మ



సుశీలమ్మ పాత్ర ప్రేక్షకుల మనసుకి హత్తుకోనుంది.

24vzm15:24vzm15.qxd 24-07-2026 00:36 Page 1

ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పన



బొబ్బిలి, జూలై 23, ప్రభాతవార్త:

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ పెదవేగి వారి సహకారంతో కృషి విజ్ఞాన కేంద్రం రాస్తకుంటుబాయి ఆధ్వర్యంలో బొబ్బిలి ఉద్యాన ఫారంలో గురువారం ఆయిల్ పామ్ సాగుపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ ఆయిల్ పామ్ రీసెర్చ్ సెంటర్ , పెదవేగి నుంచి వచ్చిన ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.వి. ప్రసాద్ (అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్) డాక్టర్ కళ్యాణ్ బాబు (అగ్రికల్చరల్ బయోటెక్నాలజీ) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎం.వి. ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు నాణ్యమైన మొక్కల ఎంపిక, శాస్త్రీయ నాటే విధానాలు, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, అంతర పంటల సాగు సమగ్ర సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. అనంతరం డాక్టర్ కళ్యాణ్ బాబు ఆయిల్ పామ్‌లో సంభవించే ప్రధాన పురుగులు, తెగుళ్ళు, వాటి లక్షణాలు సమగ్ర నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో జిల్లాలో ఉన్న ఉద్యాన అధికారులు కేవీకే ఇన్‌చార్జ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్రీనివాస రాజు , శ్రీ లక్ష్మీ బాలాజీ ఆయిల్ పామ్ రాధికా వెజిటబుల్ ఆయిల్స్ రాయపు రాజు , శ్రీనివాస పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 150 మంది ఆయిల్ పామ్ రైతులు పాల్గొని, శాస్త్రవేత్తలతో ప్రత్యక్ష చర్చాగోష్టిలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సుమారు గంటపాటు సాగిన ఈ రైతు–శాస్త్రవేత్తల పరస్పర చర్చ రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.ఈ సందర్భంగా రైతులు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరుతూ నిర్వాహకులకు శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

పిరిడి జడ్పీహెచ్‌లో అమరావతి ఛాంపియన్స్ సెలక్షన్



బొబ్బిలి, జూలై 23, ప్రభాతవార్త:

మండలంలో పిరిడి జెడ్‌పిహెచ్ స్కూల్లో అమరావతి ఛాంపియన్స్ సెలక్షన్‌లు ఎంపీడీవో రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ కోకో కబడ్డీ చెస్ యోగ సెటిల్ బ్యాడ్మింటన్‌లు ఎంపిక జరిగింది. 300 మంది క్రీడాకారులు 60 మంది వ్యాయామ ఉపాధ్యాయులు తో పాటు విజయనగరం నుంచి డిఎస్ ఏ అబ్జర్వర్ గా రూపేష్ మురళి. పిరిడి గ్రామ ఎక్స్ సర్పంచ్ గ్రామ పెద్దలు వ్యాయామ ఉపాధ్యాయులు శివుని నాయుడు వెంకట్ నాయుడు సహకారంతో మధు సమక్షంలో ఈ టోర్నమెంట్ దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం దిగ్విజంగా పూర్తి చేశామని పిడి వెంకట్ నాయుడు తెలియజేశారు.

జీఓ నెంబర్ 396ను ఉప సంహరించుకోవాలి

దస్తావేజులేఖరుల నిరసనలు

శృంగవరపుకోట,జూలై23, ప్రభాతవార్త :

ప్రభుత్వం విడుదల చేసిన జీఓ ఎంఎస్ నెంబర్ 396ను వెంటనే ఉప సంహరించుకోవాలని దస్తావేజులేఖరులు,స్టాంప్ వండర్లు,డీటీపీ ఆపరేటర్లు ఎస్.కోట సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట గురువారం పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖను ప్రయివేటీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం జీఓను జారీ చేయడం అన్యాయమని మాబతుకులను బలి చేయద్దని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో కాలంగా వీటిపైనే మేము జీవనోపాధి పొందుతున్నామని ఇప్పుడు జీఓ నెంబర్ 396ను విడుదల చేయడం వలన రాష్ట్రంలో నాలుగు లక్షల నుండి ఆరు లక్షల వరకు కుటుంబాలు వీధిన పడతాయన్నారు.అందువలన ప్రభుత్వం దూరదృష్టితో అలోసించి వెంటనే జీఓను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈనెల 31వ తేదీ వరకు పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించనున్నామని దస్తావేజులేఖరులు,డీటీపీ ఆపరేటర్లు,స్టాంప్ వండర్లు తెలిపారు.

ఎమ్మెల్యే గారు.. మా కుటుంబాలను కాపాడండి



చీపురుపల్లి , జూలై 23, ప్రభావత వార్త :

రిజిస్ట్రేషన్ శాఖలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని చేస్తూ ప్రభుత్వం విడుదల చేస్తున్నాం జీవో నెంబర్ 396 తో మా కుటుంబాలను బలి చేయకుండా కాపాడండి అంటూ గురువారం నాడు చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావుకు వినతి పత్రం అందజేశారు... చీపురుపల్లి జాయింట్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలో గల దస్తావేజులేఖరులు వారి సహాయకులు స్టాంపు వండర్లు డిటిపి ఆపరేటర్లు చీపురుపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట నాలుగవ రోజు నిరసన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చీపురుపల్లి నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఏర్పాటు చేసిన ప్రజాదర్బారు కార్యక్రమానికి బాధితులు హాజరై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి తన వంతు నివేదిక సమర్పిస్తారని అన్నారు. బాధితులు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ షాంపుల శాఖను ప్రైవేట్ కరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న జీవో ఎంఎస్ నెంబర్ 396 వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు కుప్పిలి కాశీ విశ్వేశ్వరరావు, గంట్యాడ అప్పల రాములు, గంట్యాడ పోతన్న, గంట్యాడ విష్ణు, ఎలకల సూరిబాబు, రెల్లి సతీష్, కుమరాపు బాబురావు, పిసిని సత్యనారాయణ, ఈ వర్మ, స్టాంపులు డిటిపి పాల్గొన్నారు.

ఇంటింటికీ ప్రభుత్వం - ప్రజల వద్దకే అభివృద్ధి, సంక్షేమం : కళా



చీపురుపల్లి ,జూలై 23, ప్రభాతవార్త :

ఇంటింటికి ప్రభుత్వం ప్రజల వద్దకే అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చీపురుపల్లి శాసనసభ్యులు ఇమిడి కళా వెంకట్రావు అన్నారు. గురువారం నాడు చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు .45 రోజుల డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, ఉపాధి, అభివృద్ధి ఫలాలను ప్రతి కుటుంబానికి చేరవేయడమే లక్ష్యం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 45 రోజుల డోర్ టు డోర్ (ఇ2ఇ) ప్రచార కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామనాయుడు ,ధర్నా రామచంద్రుడు, గవిడి నాగరాజు, చీపురుపల్లి గరివిడి, మెరక ముడుదాం, గుర్ల మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా ఆజాద్ జయంతి ఉత్సవాలు



శృంగవరపుకోట,జూలై24,ప్రభాతవార్త :

చంద్రశేఖర్ ఆజాద్ జయంతి ఉత్సవాలను ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తులలో చంద్రశేఖర్ ఆజాద్ ఒకరని కొనియాడారు.25 సంవత్సరాల వయసులోనే భారత స్వతంత్ర ఉద్యమంలో ప్రత్యేక స్థానం సంపాదించాడని బ్రిటిష్ వారికి నిద్ర పట్టకుండా చేసిన అనేక తిరుగుబాటులో కోకారా, లాలా లజపతిరాయ్ కొట్టిన సాండర్స్ కాల్చి చంపడంలో చంద్రశేఖర్ ఆజాద్ ముందంజలో ఉన్నాడని తెలిపారు.భారతదేశంపై ప్రేమ అభిమానాలతో బ్రిటీష్ వారిని గడగడలాడించిన భారత జాతి ముద్దుబిడ్డ ఆజాద్ చంద్రశేఖర్ అని తెలియజేశారు.కార్యక్రమంలో ఎన్సీసీ అధికారి డాక్టర్ జి ఈరన్న,ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి.నాగబాబు,కామర్స్ ఉపాధ్యాయులు అచ్యుతరావు, అప్పలరాజు ఎన్ఎస్ఎస్ అధికారి చల్లా శ్రీనివాసరావు,విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన వారాహి అమ్మవారి నవరాత్రులు



శృంగవరపుకోట,జూలై23, ప్రభాతవార్త :

వారాహి అమ్మవారి నవరాత్రుల వేడుకలు గురువారంతో ఘనంగా ముగిశాయి.ఎస్.కోట దారగంగమ్మ ఆలయంలో వారాహి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల పాటు అమ్మవారి నవరాత్రుల వేడుకలు ఘనంగా నిర్వహించారు.రోజు సూర్యాస్తమయం తరువాత రాత్రి సమయంలో అమ్మవారికి ఎరుపు రంగు వస్త్రాలు సమర్పించి పసుపు గణపతికి,వారాహి దేవి మంత్రాలతో పూజలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఉదయం అమ్మవారికి,గణపతికి ప్రత్యేకంగా హోమాలు,పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.మొత్తం మీద వారాహి అమ్మవారి తొమ్మిది రోజుల నవరాత్రుల వేడుకలు ఆలయ పూజారులు అత్యంత ఘనంగా నిర్వహించారు.

చెరువు ఆక్రమణలను పరిశీలించిన రెవెన్యూ అధికారులు



రామభద్రపురం, జూలై 23,ప్రభాత వార్త:

రామభద్రపురం మండలంలోని రొంపల్లి పంచాయతీలోని పరగడ చెరువు ఆక్రమణలను గురువారం ఇన్చార్జి మండల సర్వేయర్ సత్యనారాయణ విఆర్ఓ అనిల్ రొంపిల్లి సర్వేయర్ వేణు పరిశీలించారు ఇన్చార్జి తాసిల్దార్ సాయి కృష్ణ మాట్లాడుతూ పరగడ చెరువు లో 60 సెంట్లు ఆక్రమణ జరిగిందని వీటిని తొలగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

30న ఆరు జిల్లాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం, జూలై 23, ప్రభాతవార్త:

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ఆగస్టు 1న ప్రారంభిస్తోన్న నేపథ్యంలో ఏపీలో ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 30న చేపట్టనున్నారు. రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గురువారం ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసిన అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌ను గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆగస్టు 1వ తేదీన ప్రారంభిస్తున్నారని.. ఈ క్రమంలోనే లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండానే ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల్లో రెండు రోజులు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. ఈ ఆరు జిల్లాల్లో మొత్తం 11,98,044 మంది లబ్ధిదారులకు రు. 514.42 కోట్లను పంపిణీ చేస్తారని... పెన్షన్ల పంపిణీ కోసం అవసరమైన నగదు ఉపసంహరణ కార్యక్రమాన్ని ఈ నెల 29నే పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ నెల ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం నేపథ్యంలో లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా రెండు రోజులు ముందుగా నే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

విశాఖ జగన్నాథ స్వామికి రామతీర్థం పట్టు వస్త్రాలు



నెల్లిమర్ల, జూలై 23,ప్రభాతవార్త:

విశాఖపట్నం శ్రీ జగన్నాధస్వామి వారికి రామతీర్థం శ్రీ రామస్వామి వారి పట్టు వస్త్రాలను దేవస్థానం ఈవో వై శ్రీనివాసరావు, అర్చకులు గురువారం సమర్పించారు.ప్రతీ సంవత్సరం ఆషాడ మాసంలో విశాఖపట్నం కొత్తరోడ్డు లో వేంచేసి ఉన్న శ్రీజగన్నాధ స్వామి వారు టౌన్ కొత్త రోడ్డు నుండి టర్నర్ చౌల్ట్రీ వరకు రథయాత్ర జరిపి టర్నర్ చౌల్ట్రీ వద్ద పది రోజులలో శ్రీజగన్నాధ స్వామి వారిని దశావతారములలో రోజు కొక అవతారంలో భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యాన్ని కలగజేస్తుంటారు. అందులో భాగంగా గురువారం శ్రీ జగన్నాధ స్వామి వారిని రామావతారం లో ఆలంకరించారు,ఈ రామావతారం రోజు రామతీర్థం దేవాలయం నుండి శ్రీ జగన్నాధ స్వామి వారికి పట్టు వస్త్రములు, పూల దండలు.. పళ్ళ,రామతీర్థం దేవస్థానం కార్యనిర్వాహనాధికారివై. శ్రీనివాసరావు ,అర్చకులు ఖండవిల్లి సాయి రామాచార్యులు, గొడవర్తి నరసింహాచార్యులు, తదితరులు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ సమర్పించారు.

సంతలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన



కురుపాం, జులై 23, ప్రభాతవార్త :

కురుపాం మండలం కురుపాం వారపు సంతలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు సబ్ ఇన్స్పెక్టర్ పి నారాయణ రావు అవగాహన కల్పించారు. గురువారం సంతలో ప్రజలకు అవగాహన కల్పిస్తే మాదగ ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటి వలన జరిగే అనర్ధాలను వివరించారు. ప్రతి ఒక్కరు సహకరిస్తే వాటిని నిర్మూలన పూర్తిగా చేయవచ్చునని ఆయన అన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.అలాగే వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనానికి సంబంధించిన నకలలు తప్పనిసరిగా ఉండాలని ఆయన వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజుల లేఖర్ల నిరసనకు మాజీ ఎమ్మెల్యే శంబంగి మద్దతు

బొబ్బిలి,జూలై 23 ,ప్రభాతవార్త:

రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ వ్యవస్థను ప్రైవేటీకరిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 396ను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజుల లేఖర్ల సంక్షేమ సంఘం పిలుపు మేరకు విజయనగరం జిల్లా బొబ్బిలి దస్తావేజుల లేఖర్ల సంఘం ఈ నెల 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు పెన్‌డౌన్ నిరసన చేపట్టింది. ఈ నిరసన కార్యక్రమానికి బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరై తమ సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేశంబంగి వెంకట చిన అప్పలనాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 1,40,000 మంది దస్తావేజుల లేఖర్లు మరియు వారి కుటుంబాలు ఈ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని, వారి జీవనోపాధిని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమంజసం కాదన్నారు.జీవో నెం. 396ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసిన ఆయన, ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున దస్తావేజుల లేఖర్లకు పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదే సమయంలో ప్రభుత్వానికి రావాల్సిన రిజిస్ట్రేషన్ ఆదాయం కూడా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అందువల్ల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే జీవో నెం. 396ను రద్దు చేయాలని కోరారు. బొబ్బిలి మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందుకు మద్దతు : ఎస్ఎఫ్ఐ



సాలూరు, జులై 23, ప్రభాతవార్త :

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ఇంకా మేధావులు అలాగే విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషని జిల్లాకమిటీ పిలుపునిచ్చింది.గురువారం ఉదయం ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి పండు మాట్లాడుతూ 2014 నుండి దేశవ్యాప్తంగా 152 పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయని దానివలన 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని స్పష్టం చేసారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఏమీ పట్టనట్టు వ్యవహరించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.అంతే కాకుండా కేంద్రప్రభుత్వం నైతికబాధ్యత వహించాలని స్పష్టం చేసారు.ఎస్ఎఫ్ఐ నాయకులు బాలు,ఆనంద్, శిల్పా తదితరులు పాల్గొన్నారు.


ఆటో నుంచి జారిపడి ఉపాధి హామీ కూలి మృతి



రామభద్రపురం, జులై 23,ప్రభాత వార్త:

పోలీస్ వారి కథనం ప్రకారం చింతల తిరుపతి o/శీ లేట్ అప్పలస్వామి శివాలయం వీధి రామభద్రపురం మండలం ఫిర్యాదు అమ్మగారైనటువంటి చింతల కన్నమ్మ (65)కూలి పనులు చేసుకుని జీవిస్తున్నట్లు ఈరోజ ఉదయం ఉపాధి హామీ పని నిమిత్త ఆటోలో రాణి బంధ చెరువు వైపు వెళ్లి అచ్చట పని ముగిసిన వెంటనే తిరిగి ఆటోలో రాంబద్రపురం వైపు వస్తుండగా సమయంలో పి ఎచ్ సి రామభద్రపురం దగ్గరలో ఉన్న మలుపు వద్ద ఫిర్యాదు అమ్మగారి కాలు చెప్పు జారిపోవడంతో దానికోసం వెనక కూర్చుని ఉన్న చింతల కన్నమ్మ ఆటో నుండి చెప్పు కోసం కిందకి దిగడం వల్ల రోడ్డు మీద పడిపోయి తలకు బలమైన గాయాలు అయ్యాయి వెంటనే పీహెచ్సి రామచంద్రపురం కి తీసుకెళ్లి అక్కడ మెరుగైన చికిత్స నిమిత్తం సి ఎచ్ సి బాడంగిలో చికిత్స పొందుతూ చనిపోయింది అని ఫిర్యాదు అంశంలు దీనిపైన కేసు నమోదు చేయడం జరిగింది.

జడ్పీ పాఠశాలను సందర్శించిన ఆర్డిఓ



మక్కువ, జులై 23, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాలను ఆర్డిఓ మాధురి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ముస్తాబు పురోగతిపై విద్యా ర్థులను అడిగి తెలుసుకున్నా రు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. వంట చెరుకుతో వంట చేయడం చూసి ఆమె సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు వడ్డించే పాత్రలను చూసి జైల్లో ఖైదీలకు కూడా ఇట్లాంటి పాత్రలో భోజనం పెట్టరని వెంటనే శుభ్రంగా ఉండే పాత్రలతో భోజనం వడ్డించాలని ఆమె సూచించారు. సరుకులు నిల్వచేసిన గోదామును పరిశీలించి స్థానిక సివిల్ సప్లై డిటికు స్టాక్ ను లెక్క సరిగా ఉందో లేదో చూసి ఆమెకు నివేదిక అందజేయమని ఆదేశించారు. అనంతరం పాఠశాలలో ఉన్న బాత్రూంలను పరిశీలించి శుభ్రంగా లేకపోవడంతో ఆమె పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పై మండిపడ్డారు. బాత్రూం పక్కనే సానిటరీ పాడ్స్ గుట్టగా పడి ఉండడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో రెండు రోజులలో శుభ్రం చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాల మొత్తం ఎక్కడ అపరిశుభ్రంగా ఉండడానికి వీలులేదని వెంటనే వాటిని శుభ్రపరచాలని ఆదేశించారు.

నేడు వారాహి పీఠంలో పూర్ణాహుతి

నెల్లిమర్ల, జులై 23 ప్రభాతవార్త :

పట్టణ పరిధిలోని బృందావన్ వ్యాలీ లేఅవుట్లో ఉన్న శ్రీ వారాహి అమ్మవారి పీఠంలో శుక్రవారం ఉదయం 9.59కి మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు భారీ అన్నసమారాధన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో గత తొమ్మిది రోజుల పాటు ఇక్కడ నిర్వహించిన అమ్మవారి గుప్త నవరాత్రులు ముగుస్తాయని అర్చకులు పప్పు సంతోష్ కుమార్ శర్మ తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

ఎరువుల దుకాణం సీజ్



మక్కువ, జులై 23, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గ్రంధి గున్న రాజు ఎరువుల దుకాణాన్ని వ్యవసాయ శాఖ అధికారులు గురువారం సీజ్ చేశారు. ఇటీవల సాలూరు మండలంలో అధిక మొత్తంలో పట్టుబడ్డ ఎరువులు శ్రీనివాసరావు అనే రైతు గోదాంలో పట్టుబడినప్పటికీ రైతు గుమస్తాలు ఆ సరుకు గ్రంధి గుణరాజు ట్రేడర్స్ దేనని తెలిపినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. అయితే డీలర్ను అడగ్గా ఆ సరుకు తనకు ఎటువంటి సంబంధం లేదని సమాధానమిచ్చినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా సాలూరు మండలంలో ఇటీవల పట్టుబడ్డ 315 ఎంటిపి అధిక మొత్తంలో ఒకే రైతుకు ఇవ్వడం, ఇదే దుకాణం నుండి కొనుగోలు చేసినట్లు ఆన్లైన్ పేమెంట్ కూడా ఉండడంతో దుకాణంపై దాడులు నిర్వహించాల్సి వచ్చిందని పార్వతీపురం మన్యం జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆర్ అన్నపూర్ణ, సాలూరు ఏ డి హెచ్ సత్యవతి, క్వాలిటీ కంట్రోల్ ఏవో రవీంద్ర తో దాడులు నిర్వహించారు. గ్రంధి గున్నరాజు ఎరువుల దుకాణం గోదాము తనిఖీ చేయగా ఆన్లైన్లో ఉన్న ఎరువులు కన్నా అధిక మొత్తంలో ఎరువులు గుర్తించమని డీలర్ను అడగ్గా సరైన సమాధానం రాకపోవడంతో గోదామును సీజ్ చేసామని స్థానిక ఏవో సిహెచ్ భారతి తెలిపారు. దాడులు నిర్వహిస్తున్న సమయంలో పార్వతీపురం మన్యం జిల్లా సబ్ డివిజనల్ అధికారి మాధురి రికార్డులను పరిశీలించారు. శాఖపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు ఆమె ఆదేశించారు. గోదామును స్వాధీన పరుచుకుని 6 ఏ కింద కేసు నమోదు చేస్తామని స్థానిక ఏవో తెలిపారు. దాడుల్లో తహసిల్దార్ భాను ప్రసాద్, పోలీసు సిబ్బంది స్థానిక వ్యవసాయ శాఖ సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

పార్లమెంట్ మార్చ్‌లో మృతి చెందిన విద్యార్థినికి జోహార్లు



గరివిడి, జూలై 23, ప్రభాత వార్త:

నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ సిజెపి విద్యార్థులు నిర్వహించిన పార్లమెంట్ మార్చ్‌లో అసువులు బాసిన విద్యార్థినికి యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ సత్య శ్రీనివాస్ జోహార్లు అర్పించారు. విద్యార్థిని మృతి చెందడం విచారకరమని ఆయన అన్నారు. ప్రభుత్వ తీరుని ఆయన గర్హించారు.

మహిళా ప్రాంగణంలో ఉచిత శిక్షణ, స్వయం ఉపాధి కల్పన

విజయనగరం, జూలై 23: ప్రభాతవార్త:

స్థానిక ఎన్.టి.ఆర్.సి.ఎస్.డి ఉ ఇ.డబ్ల్యు విజయనగరం – మహిళా ప్రాంగణం నందు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, గుంటూరు వారి సౌజన్యంతో మహిళలకు వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ స్వయం ఉపాధి కల్పన నిమిత్తం దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాంగణం జిల్లా మేనేజర్ బి.రెబెక్కా సామ్యూల్ తెలిపారు. అర్హులైన, ఆసక్తి గల 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల మహిళలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కోర్సులు :

అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ (75 రోజులు), సూయింగ్ మెషిన్ ఆపరేటర్ (50 రోజులు), హ్యాండ్ ఎంబ్రాయిడర్ (45 రోజులు), అసిస్టెంట్ క్రిచి కేర్ టేకర్ (75 రోజులు) మరియు జేరియాటిక్ కేర్ గివర్ (75 రోజులు) కోర్సులకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. ఈ శిక్షణకు దరఖాస్తులు సమర్పించడానికి ఆఖరుతేది30గానిర్ణయించారు.శిక్షణవిజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి అనంతరం ధృవపత్రాలు అందజేయబడతాయి. సద్వినియోగం చేసుకోవాలనుకునే ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కొరకు 08922-255619 నంబరును సంప్రదించాలని సూచించారు.

వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్



పార్వతీపురం, జూలై 23, ప్రభాతవార్త :


రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వైద్యులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం, రోగుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం స్థానిక జిల్లా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను, రోగులకు అందిస్తున్న సేవలు, ఆహారం తదితర ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు.అనంతరం వార్డులలోని చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది ప్రవర్తనపై రోగుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ప్రత్యేకంగా ప్రసూతి వార్డును సందర్శించి, గర్భిణీలకు, బాలింతలకు అందుతున్న సేవలను పరిశీలించారు. కాన్పుల వివరాలు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. పారిశుధ్యం మరింత మెరుగ్గా ఉండాలని, వార్డులు, టాయిలెట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆర్.ఎం.ఓ మరియు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు సరఫరా అవుతున్న ఆహారాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. వంటగది, స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి, భోజనం నాణ్యతను, వండే పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నాగ శివజ్యోతి, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా. జి. నాగభూషణరావు, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డైట్‌సెట్-2026 సీట్ అలాట్‌మెంట్ ఉత్తర్వులు విడుదల

నెల్లిమర్ల, జూలై 23,ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన డైట్ సెట్ 2026లో ఉత్తమ రాంకులు సాధించిన విద్యార్థులు డైట్‌సెట్-2026 సీట్ అలాట్‌మెంట్ ఆర్డర్స్ విడుదలైనట్లు ఇక్కడి వేణుగోపాలపురం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రామకృష్ణ రావు తెలిపారు.సీట్ అలాట్‌మెంట్ ఆర్డర్ పొందిన అభ్యర్థులందరూ ఈ నెల నుండి 29 తేదీల మధ్య తప్పనిసరిగా డైట్ వేణుగోపాలపురం కళాశాలలో రిపోర్ట్ చేసి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.అభ్యర్థులు రిపోర్టింగ్‌కు వచ్చే సమయంలో అవసరమైన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, సీట్ అలాట్‌మెంట్ ఆర్డర్ సంబంధిత పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు.అలాగే, డి.ఎల్.ఎడ్. మొదటి సంవత్సరం తరగతులు ఈ నెల 30 నుండి ప్రారంభమవుతాయని, విద్యార్థులు మొదటి రోజు నుంచే క్రమం తప్పకుండా హాజరుకావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణారావు తెలిపారు.

ఒకే కుటుంబంలో ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం డబ్బులు జమ




దత్తిరాజేరు, జులై 23, ప్రభాతవార్త

మండలంలోని ఎం లింగాలవలస గ్రామానికి చెందిన ఇనుముల లక్ష్మికి ముగ్గురు పిల్లలు శ్రావణ్ కుమార్ ఒకటో తరగతి మానస రెండో తరగతి రిషిత నాలుగో తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు ఒకే ఇంట్లో ఉన్న. ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం డబ్బులు వచ్చాయని ఆ గ్రామ టిడిపి నాయకుడు మండల మోహన్ తెలిపారు ఆనందం వ్యక్తం చేశారు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది చదువుకున్న పిల్లలున్న అంతమందికి తల్లికి వందనం డబ్బులు వేస్తామని మాటిచ్చారో మాట తప్పకుండా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత టీడీపీ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు లోకేష్ బాబుకే దక్కిందన్నారు ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం డబ్బులు రావడంతో తల్లి మొఖంలో తొంగి చూసిన ఆనందం మాట తప్పని ప్రభుత్వానికి కట్టుబడి ఉంటాం అన్న తల్లులు

24-07pg10.qxd:24-07pg10.qxd 1/1/02 7:16 AM Page 1

ప్రపంచ జూ. స్క్వాష్ క్వార్టర్ ఫైనల్‌కు అనాహత్



న్యూఢిల్లీ: ప్రపంచ స్క్వాష్ జూనియర్ వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ల మహిళల క్వార్టర్ ఫైనల్స్‌కు అనాహత్ సింగ్ చేరుకుంది. టాప్ సీడెడ్ భారత క్రీడాకారిణి అనాహత్ సింగ్ మలేషియాకు చెందిన డోయ్స్ యే సాన్ లీని సునాయాసంగా ఓడించింది. గత ఏడాది కాంస్య పతక విజేత అయిన అనాహత్, ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో తన 13/16వ సీడ్ ప్రత్యర్థిని 11-4, 11-8, 11-3 తేడాతో ఓడించి, తదుపరి ఈజిప్టుకు చెందిన 5/8వ సీడ్ హబీబా రిజ్క్‌తో తలపడనుంది. మహిళల విభాగంలో, ఈజిప్టుకు చెందిన హబీబా రిజ్క్ నాలుగు గేమ్‌ల పోరులో అమెరికాకు చెందిన షార్లెట్ స్టేజ్‌ను ఓడించగా, బెల్జియంకు చెందిన సవన్నా మోక్సామ్ వెనుకబడి ఉన్నప్పటికీ పుంజుకుని హాంకాంగ్, చైనాకు చెందిన ఎనా క్వాంగ్‌ను 3-1 తేడాతో ఓడించింది. మరో జిప్సీ క్రీడాకారిణి మాలికా ఎల్కరక్సీ, అమెరికాకు చెందిన దియా యాదవ్‌పై విజయంతో తదుపరి రౌండ్‌లోకి ప్రవేశించగా, నంబర్ 1 సీడ్ మొహమ్మద్ జకారియా పాకిస్థాన్‌కు చెందిన నౌమాన్ ఖాన్‌పై గెలిచి ముందంజ వేశాడు. ఫ్రాన్స్‌కు చెందిన అమీర్ ఖలీద్‌జౌస్సెలిన్, ఇంగ్లాండ్‌కు చెందిన రోనీ హిక్లింగ్‌పై వరుస గేమ్‌లలో విజయం సాధించగా, హాంకాంగ్, చైనాకు చెందిన హెలెన్ టాంగ్, మలేషియాకు చెందిన హార్లన్ టాన్‌పై విజయంతో ముందంజ వేసింది. పురుషుల విభాగంలో, టాప్‌ఎనిమిది సీడ్‌లకు సంబంధించి అనేక అనూహ్య ఫలితాలు నమోదయ్యాయి. భారత ఆటగాడు ఆర్యవీర్ దీవాన్ (5/8) అమెరికాకు చెందిన యాసీన్ షాలాబీ చేతిలో వరుస గేములలో ఓడిపోయాడు. ప్రస్తుత ఆసియా అండర్ 19 ఛాంపియన్ అయిన అతను అమెరికా ప్లేయర్ చేతిలో 4-11, 1-11, 5-11 తేడాతో పరాజయ పాలయ్యాడు.

చైనా ఓపెన్‌లో సింధు ఓటమి

ఆయుష్ శెట్టి, లక్ష్య సేన్ నిష్క్రమణ



న్యూఢిల్లీ: చైనా ఓపెన్ 2026, రౌండ్ ఆఫ్ 16లో చెన్ యుఫెయ్ చేతిలో భారత్ షట్లరున పీవీ సింధు ఓటమి పాలవ్వగా, ఆయుష్ శెట్టి, లక్ష్య సేన్ పరాజయం పాలై టోర్నీ నుండి నిష్క్రమించారు. చైనాకు చెందిన చెన్ యుఫెయ్ గురువారం భారత క్రీడాకారిణి పివి సింధును 16-21, 22-20, 21-18 తేడాతో ఓడించి, చైనా ఓపెన్ 2026 క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. రెండో గేమ్‌లో సింధుకు నాలుగు మ్యాచ్ పాయింట్లు లభించినప్పటికీ, చెన్ పుంజుకుని మ్యాచ్‌ను నిర్ణయాత్మక గేమ్‌కు దారితీసింది. చివరి గేమ్‌లో, భారత షట్లర్ ఆరంభంలో ఆధిక్యంలో ఉన్నప్పటికీ, చివరి దశలో చెన్ దూసుకువచ్చి టైను ముగించింది. ఇక భారత యువ ఆటగాడు ఆయుష్ శెట్టి ప్రస్థానం కూడా చివరి 16 రౌండ్‌లో ముగిసింది. అతను ఒక గేమ్ ఆధిక్యాన్ని కోల్పోయి ఐర్లాండ్‌కు చెందిన న్హాట్ గుయెన్ చేతిలో 21-15, 13-21, 20-22 తేడాతో ఓడిపోయాడు. ప్రపంచ 28వ ర్యాంకర్ శెట్టి, రెండో గేమ్ ఓడిపోయిన తర్వాత కోలుకుని, నిర్ణయాత్మక సెట్‌లో 19-15 ఆధిక్యం సాధించినప్పటికీ, తన ప్రత్యర్థిని ఆ స్థితి నుండి తొలగించలేకపోయాడు. కెనడాకు చెందిన విక్టర్ లాయ్ చేతిలో లక్ష్య సేన్ 19-21, 11-21 తేడాతో ఓడిపోవడంతో, చివర్లో టోర్నమెంట్‌లో భారత్ పోరాటానికి తెరపడింది. కెనడాకు చెందిన విక్టర్ లాయ్ చేతిలో లక్ష్య సేన్ 1921, 1121 తేడాతో ఓడిపోవడంతో, ఆ రోజు చివర్లో టోర్నమెంట్‌లో భారత్ పోరాటానికి తెరపడింది.

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్

ఫైనల్స్ ఖరారు

జూన్ 9న నుండి 13 వరకు



న్యూఢిల్లీ: ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2027లో జరగనుంది. దీనికి సంబంధించి ఫైనల్ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ ఫైనల్ లండన్‌లోని ఓవల్ స్టేడియంలో జరుగుతుంది. ఫైనల్ జూన్ 9న ప్రారంభమై జూన్ 13 వరకు కొనసాగుతుంది. ఈ టోర్నీ 2025లో ప్రారంభమైంది. టెస్ట్ ఛాంపియన్‌షిప్ రెండేళ్ల పాటు కొనసాగుతుంది. ఇందులో 9 జట్లు పాల్గొంటున్నాయి. అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు ఫైనల్ కు చేరుకుంటాయి. 2027 తర్వాత 2029, 2031 టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ల ఫైనల్స్ ఇంగ్లాండ్‌లో జరుగుతాయని ఐసీసీ ఇప్పటికే ప్రకటించింది. గత సంవత్సరం జూన్ 17న బంగ్లాదేశ్‌శ్రీలంక మ్యాచ్‌తో టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ ప్రారంభమైంది. ఆస్ట్రేలియా ప్రస్తుతం 8 మ్యాచ్‌లలో ఏడు విజయాలతో, 87.5 శాతం పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ దక్షిణాఫ్రికా 75 శాతం పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. 2023లో భారత్‌ను ఓడించి ఆస్ట్రేలియా టైటిల్ గెలుచుకోగా, 2025లో ఫైనల్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఓడిపోయింది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టుకు ఈ ఐసీసీ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సీజన్ అంతగా కలిసి రాలేదు. ఆ జట్టు తొమ్మిది మ్యాచ్‌లలో కేవలం నాలుగింటిలో మాత్రమే విజయం సాధించింది. గతేడాది ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌ను భారత్ డ్రా చేసుకోగా, వెస్టిండీస్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో గెలుచుకుంది. స్వదేశంలో జరిగిన సిరీస్‌లో దక్షిణాఫ్రికా భారత్‌ను క్లీన్ స్వీప్ చేసింది. భారత జట్టు ఇప్పుడు వచ్చే నెలలో శ్రీలంకతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది.

కామన్వెల్త్ గేమ్స్‌లో మాల్టాపై

భారత్ విజయం



న్యూఢిల్లీ: కామన్వెల్త్ గేమ్స్ 2026లో మహిళల బౌల్స్ జంటల ప్రారంభ మ్యాచ్‌లో మాల్టాపై భారత్ విజయం సాధించింది. గురువారం జరిగిన మహిళల జంటల విభాగంలో రూపా రాణి టిర్కీ, పింకీ సింగ్, మాల్టాకు చెందిన కోనీ రిక్సన్, రెబెక్కా రిక్సన్‌లను ఓడించడంతో, భారత్ తన కామన్వెల్త్ గేమ్స్ ప్రచారాన్ని విజయంతో ప్రారంభించింది. గ్రూప్ దశ ఆరంభ మ్యాచ్‌లో పోటీపడిన భారత ద్వయం, హోరాహోరీగా సాగిన పోరు అనంతరం టై బ్రేక్‌లో విజయం సాధించింది. పింకీ సింగ్ రాణించడంతో భారత్ ఉత్కంఠభరితమైన తొలి విజయాన్ని కైవసం చేసుకుంది. భారత్ తొలి అర్ధభాగంలో రెండు పాయింట్లు సాధించి బలమైన ఆరంభాన్ని అందుకుంది. ఆ తర్వాత మాల్టా రెండో అర్ధభాగంలో ఒక పాయింట్‌తో ఆధిక్యాన్ని తగ్గించింది. భారత జంట తొలి సెట్ మిగిలిన భాగమంతా ఆధిపత్యం కొనసాగించి, దానిని 7-1 తేడాతో సునాయాసంగా కైవసం చేసుకుంది. రెండవ సెట్‌లో మాల్టా బలంగా పుంజుకుంది. తొలి ఎండ్‌లో పింకీ సింగ్ అద్భుతమైన ఫైనల్ బౌల్ వేసి భారత్‌కు ఆరంభ ఆధిక్యాన్ని అందించగా, రెండవ ఎండ్‌లో మాల్టా పుంజుకుని స్కోర్లను సమం చేసింది. మూడో ఎండ్‌లో భారత్ మళ్లీ ఆధిక్యం సాధించగా, నాలుగో ఎండ్‌లో మాల్టా స్కోరును సమం చేసింది. ఆ తర్వాత మాల్టా ఐదో ఎండ్‌ను కైవసం చేసుకుని రెండో సెట్‌ను గెలుచుకోవడంతో, మ్యాచ్ టైబ్రేక్‌కు దారితీసింది. టైబ్రేక్ కూడా అంతే ఉత్కంఠభరితంగా సాగింది. మాల్టా మెరుగైన ఆరంభం చేసినప్పటికీ, పింకీ సింగ్ మరోసారి ఒత్తిడిలో రాణించి, కీలకమైన చివరి బంతితో భారత్ నిర్ణయాత్మక ఎండ్‌ను కైవసం చేసుకుని విజయాన్ని ఖాయం చేసుకోవడంలో సహాయపడింది.



కామన్వెల్త్‌లో తొలిపతకాన్ని ఖరారు చేసిన

బాక్సర్ లవ్లీనా

న్యూఢిల్లీ: స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో గురువారం జరిగిన ప్రారంభోత్సవానికి ముందే, మహిళల 75 కేజీల విభాగంలో బాక్సర్ లవ్లీనా బోర్గోహైన్ నేరుగా సెమీఫైనల్స్‌కు అర్హత సాధించడంతో, 2026 కామన్వెల్త్ గేమ్స్‌లో భారతదేశానికి తొలి పతకం ఖరారైంది. 28 ఏళ్ల లవ్లీనా పోటీపడనున్న విభాగంలో కేవలం ఐదుగురు మాత్రమే ఉన్నారు. ఫలితంగా, ఈ భారత క్రీడాకారిణికి సెమీఫైనల్స్‌కు నేరుగా ప్రవేశం లభించింది, ఇది ఆమెకు కనీసం కాంస్య పతకాన్ని ఖాయం చేస్తుంది. ఒలింపిక్ కాంస్య పతక విజేత లవ్లీనా జూలైలో జరిగే సెమీఫైనల్స్‌లో టువాలుకు చెందిన గిరీతీశి తాఫాకితో తలపడనుంది.

లవ్లీనాకు ఇది తొలి కామన్వెల్త్ గేమ్స్ పతకం. 2022లో బర్మింగ్‌హామ్‌లో జరిగిన గత ఎడిషన్‌లో, లోవ్లినా లైట్ మిడిల్‌వెయిట్ కేటగిరీ క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకుంది, అక్కడ ఆమె వేల్స్‌కు చెందిన రోసీ ఎక్లెస్ చేతిలో ఓడిపోయింది. వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చానుతో పాటు, గురువారం జరిగే ప్రారంభోత్సవానికి లవ్లీనాను భారత పతాకధారిగా ఎంపిక చేశారు.

మెర్సిడిస్ బెంజ్ కొత్త కారు విడుదల!



ముంబయి,జులై 23: లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంజ్ ఇండియా, భారత మార్కెట్లో తన ప్లగ్‌ఇన్ హైబ్రిడ్ పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేసింది. దేశంలోనే తొలి ఎలక్ట్రిఫైడ్ ఏఎమ్‌జీ ఈక్లాస్ సెడాన్ అయిన మెర్సిడెస్ఏఎమ్‌జీ ఈ 53 హైబ్రిడ్ 4మేటిక్‌ప్లస్‌ను గురువారం లాంచ్ చేసింది. ఏఎమ్‌జీ బ్రాండ్ అందించే అద్భుతమైన పనితీరుతో పాటు ప్లగ్‌ఇన్ హైబ్రిడ్ టెక్నాలజీ అందించే ఇంధన సామర్థం ఈ కారు సొంతం. ఈ కొత్త సెడాన్ రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంది. పెర్ఫార్మెన్స్ ఎడిషన్ ధర రూ. 1.45 కోట్లు కాగా, రేసింగ్ ఎడిషన్ ధర రూ. 1.48 కోట్లుగా (రెండు ధరలూ ఎక్స్‌షోరూమ్) కంపెనీ నిర్ణయించింది. పెట్రోల్ ఇంజిన్, ఎలక్ట్రిక్, ప్లగ్‌ఇన్ హైబ్రిడ్ వంటి విభిన్న పవర్‌ట్రెయిన్ ఆప్షన్లను వినియోగదారులకు అందించాలనే తమ వ్యూహంలో భాగంగా ఈ కారును విడుదల చేసినట్లు మెర్సిడెస్‌బెంజ్ పేర్కొంది. ఈ సందర్భంగా మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ, సీఈఓ సంతోశ్ అయ్యర్ మాట్లాడుతూ భారత ఆటోమోటివ్ పరిశ్రమలో ఈక్లాస్ సుదీర్ఘకాలంగా సేవలు అందిస్తున్న మోడల్. కొత్త ఏఎమ్‌జీ ఈ 53 హైబ్రిడ్, అద్భుతమైన పనితీరు, రోజువారీ వినియోగానికి అవసరమైన సౌలభ్యం, ఎలక్ట్రిక్ సామర్థం వంటి అంశాలను ఒకేచోట అందిస్తోంది. రేస్ ట్రాక్ మీద అవసరమైన పెర్ఫార్మెన్స్‌ను, రోజువారీ ప్రయాణాలకు కావాల్సిన ప్రాక్టికాలిటీని ఈ సెడాన్ సమన్వయం చేస్తుందని వివరించారు. మెర్సిడెస్ ఏఎమ్‌జీ ఈ 53 హైబ్రిడ్‌లో 3.0లీటర్ ఇన్‌లైన్ సిక్స్‌సిలిండర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చారు. ఇది 449 హార్స్‌పవర్ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. దీనికి ఏఎమ్‌జీ స్పీడ్‌షిఫ్ట్ టీసీటీ 9జీ ట్రాన్స్‌మిషన్‌లో అనుసంధానించిన 120 కిలోవాట్ల ఎలక్ట్రిక్ మోటార్‌ను జతచేశారు. ఈ రెండూ కలిసి ఏకంగా 585 హెచ్‌పీ (రేస్ స్టార్ట్ ఫంక్షన్‌తో 612 హెచ్‌పీ) శక్తిని, 750 ఫ్ఠి టార్క్‌ను విడుదల చేస్తాయి. ఈ కారు కేవలం 3.8 సెకన్లలో 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. దీని గరిష్ఠ వేగాన్ని ఎలక్ట్రానిక్‌గా గంటకు 250 కిలోమీటర్లకు పరిమితం చేశారు.

నాలుగోరోజూ సెన్సెక్స్, నిఫ్టీలకు

తప్పని నష్టాలు!

ముంబయి,జులై 23: మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న భౌగోళిక ఉద్రిక్తతలు, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరగడం ప్రభావంతో దేశీయ ఈక్విటీ మార్కెట్లు గురువారం వరుసగా నాలుగో ట్రేడింగ్ సెషన్‌లోనూ నష్టాలతో ముగిశాయి. రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్,మౌలిక వసతులు (ఇన్‌ఫ్రా), పీఎస్‌యూ బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. ఆటో మరియు మీడియా రంగాల షేర్లు మాత్రమే స్వల్ప లాభాలను నమోదు చేశాయి.బీఎస్‌ఈ సెన్సెక్స్ 363.66 పాయింట్లు క్షీణించి 76,391.39 వద్ద ముగియగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ50 సూచీ 126.65 పాయింట్లు పడిపోయి 23,896.60 వద్ద స్థిరపడింది. గత నాలుగు వరుస



ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ మొత్తం 2.25 శాతం, నిఫ్టీ 1.90 శాతం మేర నష్టపోయాయి. నిఫ్టీ పతనానికి ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతి ఎయిర్‌టెల్ షేర్లు కారణమయ్యాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ సూచీ 1.01 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.20 శాతం క్షీణించాయి. బిఎస్ఇలో మొత్తం 1,637 షేర్లు లాభపడగా, 2,585 షేర్లు నష్టపోయాయి. మరో 181 షేర్లు మార్పులేకుండా ముగిశాయి. అంతర్జాతీయ కమోడిటీ మార్కెట్‌లో సెప్టెంబర్ 2026 డెలివరీ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 4.01 డాలర్లు పెరిగి 98.08 డాలర్లకు చేరుకుంది. ముడిచమురు ధరల పెరుగుదలతో పాటు డాలర్ బలపడటంతో రూపాయి బలహీనపడింది. డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ 96.5600 వద్ద ట్రేడైంది. అంతకుముందు సెషన్‌లో ఇది 96.5300 వద్ద ముగిసింది. ఎంసీఎక్స్‌లో ఆగస్టు 5, 2026 గోల్డ్ ఫ్యూచర్స్ ధర 1%తగ్గి రూ.1,44,222కు చేరుకుంది. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో పలు కంపెనీల షేర్లలో భారీ కదలికలు నమోదయ్యాయి.ఎటర్నల్ షేరు 0.95 శాతం పెరిగింది.



ఇన్ఫోసిస్ తొలి త్రైమాసిక లాభం

8.6% తగ్గుదల

బెంగళూరు,జులై 23: దేశీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ తొలి త్రైమాసికంలో నికరలాభం 8.6 శాతం తగ్గి రూ.7,769 కోట్లకు చేరింది. గత త్రైమాసికంలో ఇది రూ.8,501 కోట్లుగా నమోదైంది. మార్కెట్ అంచనాలు రూ.7,774 కోట్లుగా ఉన్నాయి. అదే సమయంలో కంపెనీ ఆదాయం మాత్రం పెరుగుదలను నమోదు చేసింది. గత త్రైమాసికంలోని రూ.46,402 కోట్లతో పోలిస్తే 3.9 శాతం పెరిగి రూ.48,211 కోట్లకు చేరుకుంది. వడ్డీ, పన్నుల ముందు లాభం 4.3 శాతం పెరిగి రూ.10,163 కోట్లకు చేరగా, గత త్రైమాసికంలో ఇది రూ.9,743 కోట్లుగా నమోదైంది. కంపెనీ ఎబిడిటా మార్జిన్ 20.99 శాతం నుంచి 21.08 శాతానికి పెరిగి 9 బేసిస్ పాయింట్ల వృద్ధిని నమోదు చేసింది. రాబడులపరంగా 1.5 శాతం నుంచి 3.5 శాతం వృద్ధి ఉంటుందని పేర్కొనగా, తాజా అంచనాలో దానిని 1.5 శాతం నుంచి 3 శాతం మధ్యకు సవరించింది. ఆపరేటింగ్ మార్జిన్ మార్గదర్శకత్వాన్ని మాత్రం 20 నుంచి 22 శాతం వద్ద యథాతథంగా కొనసాగించింది.ఎఐ సేవల ద్వారా బలమైన వృద్ధికంపెనీ సీఈఓ సలిల్ పారేఖ్ మాట్లాడుతూ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి కొనసాగుతున్నప్పటికీ కృత్రిమ మేధస్సు ఆధారిత సేవలకు మంచి డిమాండ్ కొనసాగుతోందని తెలిపారు. జూన్ త్రైమాసికంలో స్థిర కరెన్సీ ప్రాతిపదికన కంపెనీ ఆదాయం 1 శాతం పెరిగిందని చెప్పారు. మొత్తం తొలి త్రైమాసిక ఆదాయంలో ఎఐ సేవల వాటా 8.2 శాతంగా నమోదైందనో కంపెనీ నాయకత్వ మార్పులో భాగంగా అశిష్ కుమార్ దాస్‌ను 2027 మార్చి 31 వరకు సిఇఒడిజిగ్నేట్‌గా నియమించింది. అనంతరం ఏప్రిల్ నుంచి ఆయన పూర్తి స్థాయి సీఈఓ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉద్యోగులకు రెండు విడతల్లో వేతన పెంపుఇన్ఫోసిస్ సిఎఫవో జయేష్ సంగ్రాజ్‌కా మాట్లాడుతూ, ఉద్యోగుల వార్షిక వేతన పెంపును రెండు విడతల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. షేర్ ధత్రైమాసిక ఫలితాల ప్రకటనకు ముందు బీఎస్ఈలో ఇన్ఫోసిస్ షేరు రూ.1,051.80 వద్ద స్వల్ప నష్టంతో ముగిసింది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు షేరు ధర 35 శాతానికి పైగా క్షీణించగా గత 12 నెలల్లో సుమారు 33.5 శాతం పడిపోయింది.

రాబడుల్లో వృద్ధి, తగ్గిన మీషో నష్టాలు!

ముంబయి,జులై 23: ఈకామర్స్ సంస్థ మీషో తొలి త్రైమాసికంలో తన పనితీరును మెరుగుపరుచుకుంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే కంపెనీ నికర నష్టం దాదాపు సగానికి తగ్గగా, ఆదాయం భారీగా పెరిగింది. కంపెనీ రూ.132.8 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ నష్టం రూ.289.3 కోట్లుగా ఉంది. మరోవైపు, కంపెనీ ఆదాయం 48.3 శాతం పెరిగి రూ.3,713 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంలో ఇది రూ.2,504 కోట్లు.వడ్డీ, పన్నులు, తరుగుదల, అమోర్టిజైజేషన్‌కు ముందు లాభనష్టం పరంగా కూడా కంపెనీ మెరుగుదల నమోదు చేసింది. ఎబిడిటా నష్టం రూ.264.4 కోట్ల నుంచి రూ.224.7 కోట్లకు తగ్గింది. వ్యాపార విస్తరణలో భాగంగా, తన అనుబంధ సంస్థ మీషో గ్రోసరీస్లో రూ.75 కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు ప్రకటించింది. జూన్ త్రైమాసికంలో కంపెనీ నెట్ మెర్చండైజ్ విలువ 34 శాతం పెరిగి రూ.11,614 కోట్లకు చేరుకుంది. మార్కెట్‌ప్లేస్ ఆదాయం 48 శాతం పెరిగి రూ.3,707 కోట్లకు చేరింది. వినియోగదారులు, ఆర్డర్లలో గణనీయమైన పెరుగుదమీషో వార్షిక లావాదేవీలు నిర్వహిస్తున్న వినియోగదారుల సంఖ్య 29 శాతం పెరిగి 27.4 కోట్లకు (274 మిలియన్లు) చేరింది. ఒక్కో వినియోగదారు ఏడాదికి చేసే కొనుగోళ్ల సగటు సంఖ్య 10.3 ట్రాన్సాక్షన్లకు పెరిగింది.అదే విధంగా, కంపెనీకి వచ్చిన మొత్తం ఆర్డర్లు కూడా 29 శాతం పెరిగి 72.5 కోట్లకు (725 మిలియన్లు) చేరాయి.నగదు ప్రవాహంలో మెరుగుదగత 12 నెలల ఫ్రీ క్యాష్ ఫ్లో మైనస్ రూ.633 కోట్ల నుంచి మైనస్ రూ.537 కోట్లకు మెరుగుపడింది. త్రైమాసికంలో షిప్ చేసిన ఆర్డర్లలో సుమారు 37 శాతం ప్రీపెయిడ్ ఆర్డర్లే ఉన్నాయని కంపెనీ వెల్లడించింది.త్రైమాసిక ఫలితాల ప్రకటనకు ముందు ఎన్ఎస్ఈలో మీషో షేరు 0.48 శాతం తగ్గి రూ.188.95 వద్ద ముగిసింది. అదే రోజు నిఫ్టీ సూచీ 0.53 శాతం క్షీణించింది. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో ఇప్పటివరకు మీషో షేరు దాదాపు 5 శాతం లాభపడింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.